

శుక్రవారం న్యూఢిల్లీలో రష్యా అధ్యక్షుడు పుతిన్‌కు రాష్ట్రపతి భవన్ వద్ద స్వాగతం పలికిన రాష్ట్రపతి ముర్ము

## రష్యా పౌరులకు 30 రోజులు ఉచిత వీసా: మీడియా మీట్‌లో ప్రకటించిన ప్రధాని మోడీ

2లో

epaper.vaartha.com
WWW.VAARTHA.COM
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
6-12-2025
శనివారం సంపుటి: 31 ,
సంచిక: 305
పేజీలు: 16
వెల: 6.50
విశాఖపట్నం
: fb.com/vaartha Digital
Published from Visakhapatnam, Vijayawada, Hyderabad, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

మీ నమ్మకమే మా తరగని సంపద
KAPIL GROUP
కపిల్ చిట్స్
Visit Us: www.kapilchits.com
కపిల్ చిట్స్ మీ కలలకు సాకారం

## భారత్, రష్యా ద్వైపాక్షిక వాణిజ్యం

# 100 బిలియన్ డాలర్లు

## 2030నాటికి ఉభయదేశాల లక్ష్యం

### రక్షణ, వాణిజ్యంతో పాటు అణు ఇంధన రంగంలోనూ భాగస్వామ్యం

### పుతిన్, మోడీ సమక్షంలో పలు కీలక ఒప్పందాలు

**న్యూఢిల్లీ, డిసెంబరు 5:** భారత్‌లో 25 గంటలపాటు పర్యటించిన రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్‌పుతిన్; ప్రధాని నరేంద్రమోడీల ద్వైపాక్షిక భేటీ అనంతరం ఇరువురి సమక్షంలో అనేక కీలక ఒప్పందాలు జరిగాయి. వాణిజ్యం, రవాణా, మొబిలిటీ వంటివి ఎక్కువ ఉన్నాయి. 2030 వరకూ ఆర్థిక పరస్పర సహకార కార్యాచరణ కొనసాగనున్నది. ద్వైపాక్షిక వాణిజ్యం 2030 నాటికి 100 బిలియన్ డాలర్లకు పెంచాలన్న లక్ష్యం ఉందని ఒప్పందంజరిగింది. రెండుదేశాల్లోని నేవీ, ఎయిర్‌ఫోర్స్, ఆర్మీ దళాలకోసం రెండుదేశాల ఓడరేవులు, ఎయిర్‌స్పేస్, లాజిస్టిక్స్ సహకారం తీసుకునేందుకు ఒప్పందం జరిగింది. నైపుణ్యం కలిగిన భారతీయ వృత్తినిపుణులు రష్యాకు వెళ్లేందుకు రెండుదేశాలు ఒప్పందంచేసుకున్నాయి. అలాగే రష్యా నిపుణులు వచ్చేందుకు వీలుగా 30రోజుల ఉచిత ఈటూరిస్టు వీసాలనున భారత్ అంగీకరిం >>2

## ఉక్రెయిన్‌పై శాంతియుత పరిష్కారం కోసమే రష్యా కృషి : పుతిన్

2లో



శుక్రవారం న్యూఢిల్లీలోని హైదరాబాద్ హౌస్‌లో రష్యా అధ్యక్షుడు పుతిన్‌తో ద్వైపాక్షిక చర్చలు జరుపుతున్న ప్రధాని మోడీ




# ఇండిగో సంక్షోభం

### వెయ్యి పైగా విమానాలు రద్దు

### ఉన్నత స్థాయి దర్యాప్తునకు కేంద్రం ఆదేశం

### మంత్రి రామ్మోహన్ నాయుడుతో కలిసి పరిస్థితిని సమీక్షించినకేంద్ర హోంమంత్రి అమిత్‌షా, వెంటనే కంట్రోల్ రూమ్ ఏర్పాటు

### డిజిసిఎ ఆంక్షలు సడలింపు

**న్యూఢిల్లీ, డిసెంబరు 5:** దేశీయ విమానయాన సంస్థ ఇండిగో సర్వీసుల్లో తీవ్ర అంతరాయం మరింత పెరుగుతోంది. శుక్రవారం వెయ్యికిపైగా విమానసర్వీసులు రద్దయ్యాయి. సంస్థ సిఇఒ పీటర్ ఎల్బర్స్ స్పందిస్తూ ప్రయాణీకులకు కలుగుతున్న అసౌకర్యానికి క్షమాపణలుచెప్పారు. శనివారం ఈసంఖ్య వెయ్యి కంటే తక్కువ ఉండేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఈనెల 10-15 మధ్యకాలంలో పరిస్థితులు సాధారణస్థితికి వచ్చే అవకాశం ఉందని విడియో సందేశం విడుదల చేసారు. ఫ్లైట్ డ్యూటీ టైమింగ్ >>2




శుక్రవారం చిలకలూరిపేట శారదజిల్లా పరిషత్ హైస్కూల్‌లో మెగా పేరెంట్స్ కమిటీ సమావేశంలో మాట్లాడుతున్న డి.సిఎం పవన్

# విద్యా వ్యవస్థలో కీలక మార్పులు

### డి.సిఎం పవన్ కల్యాణ్

**చిలకలూరిపేట (పల్నాడు జిల్లా), డిసెంబరు 5, ప్రభాతవార్త:** చిలకలూరిపేట శారద జిల్లా పరిషత్ హైస్కూల్‌లో మెగా పేరెంట్స్ కమిటీ సమావేశంలో డిప్యూటీ ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ హాజరయ్యారు. విద్యావ్యవస్థలో కీలకమైన మార్పులను ప్రభుత్వం తెచ్చిందని, దానికి రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ పూర్తి స్థాయిలో చర్యలు చేపట్టారన్నారు. దానిలో భాగంగానే >>2

# ఇక విద్యార్థుల 'కలలకు రెక్కలు'

### పావలా వడ్డీకే విదేశీ విద్యా రుణాలు

### త్వరలో స్టూడెంట్స్ ఇన్నోవేటర్స్ పార్టనర్ షిప్ సమ్మిట్

### రాష్ట్ర విద్యా విధానానికి మూడేళ్లలో గుర్తింపు దక్కాలి

### మెగా పేరెంట్ టీచర్ మీటింగ్‌లో సిఎం చంద్రబాబు




శుక్రవారం భామిని ఆదర్శపాఠశాలలో మెగా పేరెంట్ టీచర్‌మీటింగ్ 3.0 కార్యక్రమంలో విద్యార్థినితో ముచ్చటిస్తున్న సిఎం చంద్రబాబు. చిత్రంలో మంత్రి లోకేష్

**పార్వతీపురం (పార్వతిపురం మన్యం జిల్లా) డిసెంబరు 5 ప్రభాతవార్త ;** విద్యార్థుల ఉన్నత విద్యకు, విదేశీ విద్యకు ప్రభుత్వం సహకారం అందిస్తుందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. ఈ దిశగా కలలకు రెక్కలు పథకాన్ని ప్రారంభిస్తున్నామని ప్రకటించారు. విదేశీ విద్య కోసం ఎంత ఖర్చు అవుతుందో అంత మేర పావలా వడ్డీకే రుణం ఇప్పిస్తామని సీఎం ప్రకటించారు. ఉన్నత, విదేశీ విద్య అభ్యసించాలనే కోరికలు, ఆశలను విద్యార్థులు చంపుకోవాల్సిన అవసరం లేదని ఆయన విస్పష్టంగా పేర్కొన్నారు. శుక్రవారం పార్వతీపురం మన్యం జిల్లా పరిధిలోని పాలకొండ నియోజకవర్గం భామిని గ్రామం ఏపీ మోడల్ స్కూల్లో జరిగిన మెగా పేరెంట్ టీచర్‌మీటింగ్ 3.0కార్యక్రమంలో చంద్రబాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థినీ విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, విద్యార్థులతో సీఎం మాట్లాడారు. మోడల్ స్కూల్లో ఏర్పాటు చేసిన వివిధ ల్యాబ్స్‌ను ఆయన పరిశీలించారు. అలాగే క్లిక్కర్ టూల్ ద్వారా విద్యార్థులకు ఎలాంటి బోధన చేస్తున్నారనే అంశాన్ని స్వయంగా పిల్లలతో కలిసి వీక్షించారు. అనంతరం స్కూల్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన సభలో ముఖ్యమంత్రి మాట్లాడుతూ రాబోయే కాలంలో విద్యా వ్యవస్థలో ఎవ్వరూ ఊహించని ఫలితాలు వస్తాయన్నారు. మూడేళ్లలో దేశంలోనే నెంబర్ వన్ చేసేలా ఆంధ్రా స్కూల్ ఆఫ్ ఎడ్యుకేషన్ తెస్తానని మంత్రి లోకేష్ చెప్పారని తెలిపారు. పిల్లలను సానబెడితే అద్భుతాలు సాధిస్తారని, విద్యలో పిల్లల బలా బలాలు తెలుసుకునేందుకు స్కై, మౌంటెన్, స్టీమ్ అనే మూడు రకాలుగా ఆయన వర్గీకరించారు. క్లిక్కర్ అనే విధానం పిల్లలను మరింత ఆసక్తిగా చదువుకునేలా చేస్తోందని, తాను అనుకున్నదానికంటే విద్యా విధానం మెరుగ్గా ఉందని చంద్రబాబు వ్యాఖ్యానించారు. పిల్లలు మట్టిలో మాణిక్యాలని అభివర్ణిస్తూ సరైన గైడెన్స్ ఉంటే ఏదైనా సాధించగలరన్న ధీమా వ్యక్తం చేశారు. విద్యా విధానానికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, నిరంతరం ఫీడ్ బ్యాక్ తీసుకుంటోందని తెలిపారు. ఈ కారణంగానే మెగా పేరెంట్ టీచర్ మీటింగ్ విధానాన్ని ప్రవేశపెట్టామని పేర్కొన్నారు.

**కష్టంగా కాదు... ఇష్టంగా చదవండి:** ఒకప్పుడు పిల్లలు భారం అనుకునేవారని, కానీ ఇప్పుడు పిల్లలే ఆస్తి, పిల్లలే శ్రీరామ రక్ష, పిల్లలే భవిష్యత్ అని చంద్రబాబు పేర్కొన్నారు. >>2

## సాదాబైనామాల క్రమబద్ధీకరణకు

# ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్

## 2024 జూన్ 15 లోపు ఒప్పందాలకు మరో అవకాశం

**విజయవాడ,డిసెంబరు 5,పభాతవార్త ప్రతినిధి:**సాదాబైనామాల క్రమబద్ధీకరణకు ప్రభుత్వం పచ్చజెండా ఊపింది. 2024 జూన్ 15 వరకు తెల్లకాగితాలపై (రిజిష్టర్ కాని భూమి కొనుగోలు పత్రాలు) ఒప్పదాల ద్వారా వ్యవసాయ భూములు కొనుగోలు చేసిన చిన్న,సన్నకారు రైతులు 2027 డిసెంబరు 31 వరకు ధరఖాస్తు చేసేందుకు అవకాశం కల్పించింది. వీరికి స్టాంపుడ్యూటీ రిజిస్ట్రేషన్ ఫీజు లేకుండా హక్కులు కల్పిస్తారు. గతంలో పలు దఫాలుగా సాదాబైనామాల క్రమబద్ధీకరణకు ప్రభుత్వం అవకాశం ఇచ్చింది. ఇది 2023 డిసెంబరు 31తో ముగిసింది. రైతుల ఇబ్బందుల నేపథ్యంలో మరోసారి పొడిగించాలని నిర్ణయించింది. భూముల క్రమబద్ధీకరణకు రెవిన్యూశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సాయిప్రసాద్ గురువారం మార్గదర్శకాలు జారీ చేశారు. ధరఖాస్తు అందిన 90రోజుల్లోగా పరిష్కరించాలని, విచారణ తర్వాత అసలు ఒప్పంద(అన్‌రిజిష్టర్డ్) పత్రాల్ని సబ్‌రిజిస్ట్రార్ వద్ద దాఖలు చేయాలని, సర్టిఫికెట్ జారీ చేసి రైతులకు ఇవ్వాలని ఆదేశించారు. ధరఖాస్తు పరిష్కరించడం అంటే తుది ఉత్తర్వులు ఇవ్వడమేనని లేదంటే పెండింగ్‌లో ఉన్నట్లు అని పేర్కొన్నారు. అందులోని ప్రధానాంశాలు. గ్రామీణ ప్రాంతాల్లో సాగు భూములకే వర్తిస్తుంది. చిన్న (2.5 ఎకరాల మాగాణి లేదా 5 ఎకరాల మెట్ట),సన్నకారు (1.25ఎకరాల మాగాణి లేదా 2.5ఎకరాల మెట్ట) రైతులే అర్హులు. రైతుకు ఉన్న మొత్తం భూమితో సాదా బైనా >>2



శుక్రవారం తెలంగాణ గ్లోబల్ సమ్మిట్‌కు ఎపి సిఎం చంద్రబాబును ఆహ్వానిస్తున్న మంత్రి కోమటిరెడ్డి

## అమరావతికి భవిష్యత్తులో అంతర్జాతీయ గుర్తింపు

### రెండు తెలుగు రాష్ట్రాలు సమాంతరంగా అభివృద్ధి చెందాలి: మంత్రి కోమటి రెడ్డి

**విజయవాడ,డిసెంబరు 5,ప్రభాతవార్తప్రతినిధి:** చంద్రబాబు దూరదృష్టికి అనుగుణంగా ఎపి రాజధాని అమరావతి భవిష్యత్తులో అంతర్జాతీయం గుర్తింపును పొందుతుందని తెలంగాణ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి వ్యాఖ్యానించారు. రాజకీయాల్లో అనేకంఉంటాయి, అవి ఎన్నిక >>2

## పేద కుటుంబాలకు రూ.25లక్షల ఉచిత వైద్యం

### యూనివర్సల్ హెల్త్ పాలసీ అమలుకు చర్యలు

**విజయవాడ,డిసెంబరు 5,ప్రభాతవార్తప్రతినిధి:** పేద,ధనిక తేడా లేకుండా అందరికీ ఉచిత ఆరోగ్య భీమా అందుబాటులోకి వచ్చేలా రూపొందించిన 'యూనివర్సల్ హెల్త్ పాలసీ' సమర్థ అమలుకు ప్రభుత్వం చర్యలు చేపట్టింది. ఈ మేరకు ఎన్టీఆర్ వైద్య సేవ-ఏబీ పీఎంజెఏవై పథకం హైబ్రిడ్ మోడ్‌లో అమలుకు పిలిచిన టెండరులో ఆర్ఎఫ్‌పీ, డీసీఏలో కొన్ని సవరణలకు ఆమోదం తెలిపింది. ప్రీబిడ్ సమావేశాల ద్వారా చిన్న చిన్న సవరణలకు టెండరు కమిటీకి అనుమతి ఇచ్చిన ప్రభుత్వం ఆయా >>2



# శ్రీలక్ష్మిపై అభియోగాలకు ఆధారాలు

## తేలిన అంశంపై మళ్లీ పిటిషన్ చెల్లదు..

## 'పెన్నా' కేసులో తెలంగాణ హైకోర్టుకు నివేదించిన సిబిఐ

**విజయవాడ,డిసెంబరు 5,పభాతవార్త ప్రతినిధి:** ఐఎఎస్ అధికారిణీ వై.శ్రీలక్ష్మి జగన్ అక్రమాస్థుల వ్యవహారంలో భాగంగా ఉమ్మడి ఏపీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి సన్నిహితుడైన ప్రతాప్‌రెడ్డికి చెందిన పెన్నా సిమెంట్స్‌కు లీజుల మంజూరులో అప్పటి అధికార దుర్వినియోగానికి పాల్పడ్డారన్న అభియోగాలకు ఆధారాలున్నాయని సిబిఐ తెలంగాణ హైకోర్టుకు నివేదించింది. ఉమ్మడి ఏపీలో పరిశ్రమల శాఖ కార్యదర్శిగా వ్యవహరించిన శ్రీలక్ష్మిపై కేసును కొనసాగించడానికి సీబీఐ అన్ని ఆధారాలను సేకరించిందని తెలిపింది. అంతే కాకుండా గతంలో తేలిన అంశంపై మళ్లీ పిటిషన్ వేయడానికి వీల్లేదని పేర్కొంది. పెన్నా ప్రతాప్‌రెడ్డికి చెందిన పెన్నా సిమెంట్స్‌కు అనంతపురంజిల్లా యాడికిలో 231 ఎకరాల భూకేటాయింపు, ఉమ్మడి కర్నూలు జిల్లా ప్యాపిలి మండలం కౌలపల్లిలో 304.70 హెక్టార్లలో ప్రాస్పెక్టింగ్‌లీజు, రంగారెడ్డి జిల్లా తాండూరులో 822.13 ఎకరాల్లో లీజు రెన్యువల్‌తో పాటు హైదరాబాద్‌లో పయనీర్ హోటళ్ల నిర్మాణాలకు రాయితీల కల్పనలో నిబంధనల ఉల్లంఘన జరిగిందని, ఇందుకు గాను వైఎస్ రాజశేఖరరెడ్డి కుమారుడైన జగన్మోహనరెడ్డికి చెందిన కంపెనీల్లో ప్రతాప్‌రెడ్డి రూ.68 కోట్లు పెట్టుబడులు పెట్టినట్లు సిబిఐ కేసు నమోదు చేసిన విషయం విదితమే. ఇందులో నిందితురాలిగా ఉన్న అప్పటి పరిశ్రమల శాఖ కార్యదర్శి వై.శ్రీలక్ష్మి తనపై కేసును కొట్టివేయాలంటూ పిటీషన్ దాఖలు చేశారు. ఈ పిటీషన్‌పై జస్టిస్ జూలకంటి అనిల్‌కుమార్ గురువారం విచారణ చేపట్టారు. సీబీఐ ప్రత్యేక న్యాయవాది శ్రీనివాస్ కపాటియా వాదనలు వినిపిస్తూ అభియోగ పత్రాన్ని కాగ్నిజెన్స్ తీసుకుంటూ, సిబీఐ కోర్టు ఉత్తర్వులను సవాలు చేస్తూ శ్రీలక్ష్మి గతంలోనే పిటీషన్ దాఖలు చేశారని తెలిపారు. ఇరుపక్షాల వాదనలు పూర్తయి తీర్పు రిజర్వుఅయిన తర్వాత ఉపసంహరించుకున్నారన్నారు. అంటే అవే తుది ఉత్తర్వులని, మళ్ళీ అదే >>2



# సాగును దండగలా మార్చిన బాబు: జగన్

**విజయవాడ,డిసెంబరు 5,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో టిడిపి కూటమి అధికారంలోకి వచ్చిన తరువాత వ్యవసాయాన్ని దండగలా మార్చారని వైసిపి అధ్యక్షులు జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. "ఎక్స్" సామాజిక మాధ్యమం వేదికగా ఆయన రాష్ట్ర ప్రభుత్వంపై పలు ఆరోపణలు చేసారు. ఏ పంటకూ కనీస గిట్టుబాటు ధరలేదని మాజీ సిఎం, తాడేపల్లిలోని వైసిపి కేంద్ర కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. రైతుల సమస్యలు, ఫీజు రీయింబర్స్‌మెంట్, ఆరోగ్యశ్రీ, సంక్షేమహాస్టళ్లు, పిల్లల మరణాలు, మెడికల్ కళాశాలల పిపిపి, విశాఖ స్టీలు అమ్మకం, రెడ్‌బుక్ రాజ్యాంగం, అక్రమ కేసులు, టిటిడి తదితర అంశాలపై సుమారు రెండున్నరగంటలపాటు ఆయన మీడియాతో మాట్లాడారు. రాష్ట్రంలో పాలన చూస్తుంటే సేవ్ ఆంధ్రప్రదేశ్ అన్నట్లుగా ఉందని తెలిపారు. తుఫానులో నష్టపోయిన ఏ రైతుకూ పరిహారం అందలేదన్నారు. దాదాపు 15 లక్షల ఎకరాలు నష్టపోతే నాలుగు లక్షల ఎకరాలు మాత్రమే నష్టంలో చూపించారన్నారు. చంద్రబాబునాయుడు సిఎం అయ్యాక రాష్ట్రంలో 17 సార్లు తుఫాన్లు వచ్చాయని, ఒక్కసారి కూడా ఇన్‌పుట్ సబ్సిడీ ఇవ్వలేదని, దాదాపు రూ.1100 కోట్ల బకాయిలు ఇవ్వకుండా రైతులకు అన్యాయం చేశారని తెలిపారు. 84 లక్షల మంది రైతుల్లో 19 లక్షల మం దికే పంటలబీమా సదుపాయం ఉందని వివరించారు. ధాన్యం 75కిలోల బస్తా >>2

6-12pg2exHMNWJQE.qxd:6-12pg2exHMNWJQE.qxd 1/1/02 7:12 AM Page 1



## ఇక విద్యార్థుల 'కలలకు రెక్కలు'

>> డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనాన్ని రుచికరంగా, నాణ్యతతో అందిస్తున్నామని, స్టూడెంట్ కిట్లపై పార్టీ రంగులు, బొమ్మలు, ఫొటోలు లేకుండా అందిస్తున్నామని, విలువలతో కూడిన సమాజాన్ని అందించాలనే ఉద్దేశ్యంతో పని చేస్తున్నామని చెబుతూ ఈ దిశగా సహకరించాలని చాగంటి కోటేశ్వరరావును కోరామని తెలిపారు. చాగంటి ప్రవచనాల ద్వారా విలువలను విద్యార్థులు చక్కగా అర్థం చేసుకుంటున్నారని ఆయనన్నారు. గతంలో టీచర్లకు చాలా యాప్‌లు ఉండేవని, ఇప్పుడు అలాంటి ఇబ్బందులను తొలగించామన్నారు. 24 గంటలు రుద్దితే చదువు అబ్బదని వ్యాఖ్యానిస్తూ ఇష్టంతో తక్కువ సమయం చదివినా రాణిస్తారన్న అభిప్రాయాన్ని చంద్రబాబు వ్యక్తం చేశారు. చదువులో వెనుకబడ్డ పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ పెట్టామని, షైనింగ్ స్టార్స్ పేరుతో ప్రతిభా అవార్డులు ఇస్తున్నామని అన్నారు. ప్రపంచంలో ఉన్న బెస్ట్ లెర్నింగ్ విధానాలు అధ్యయనం చేస్తున్నామని పేర్కొన్నారు. మెగా డీఎస్సీని అడ్డుకునే ప్రయత్నం చేశారని, అయితే దాన్ని సమర్థంగా ఎదుర్కొని ఏడాదిలోనే ఉపాధ్యాయ ఉద్యోగాలను భర్తీ చేశామని అన్నారు. అలాగే సామాజిక బాధ్యతగా డ్రగ్స్ వ్యతిరేక ప్రచారాన్ని ముమ్మరంగా చేపట్టే బాధ్యత విద్యార్థులకూ ఉందని సీఎం సూచించారు. గతంలో టీచర్లను అవమానించారని, మద్యం షాపుల దగ్గర నిలబెట్టారని ఆక్షేపించారు. టీచర్లను గౌరవించే బాధ్యత తమదని, పిల్లలను ఉత్తమ విద్యార్థులుగా తీర్చిదిద్దే బాధ్యత టీచర్లదేనని పేర్కొన్నారు. గత ప్రభుత్వం విద్యా వ్యవస్థను అస్తవ్యస్థం చేసిందని, తాము సరి చేస్తున్నామని అన్నారు.

విద్యార్థులతో మాక్ అసెంబ్లీ నిర్వహించామని, పిల్లలు అదరగొట్టారని ప్రశంసించారు. వచ్చే ఏడాది జనవరిలో స్టూడెంట్ ఇన్నోవేటర్స్ పార్టనర్‌షిప్ సమ్మిట్ నిర్వహించాలని భావిస్తున్నామన్నారు.

**రాష్ట్రంలోని విద్యార్థుల బాధ్యత ఆ శాఖ మంత్రిదే:** మంత్రి లోకేష్ చదువుకునే రోజుల్లో ఎలా చదువుతున్నాడో విషయాన్ని తెలుసుకునేందుకు తాను ఎప్పుడూ స్కూలుకు వెళ్లలేదని, లోకేష్ కు చదువు చెప్పే టీచర్లతో తాను ఎప్పుడూ మాట్లాడలేదని, అంతా లోకేష్ తల్లి భువనేశ్వరే చూసుకునేవారని చంద్రబాబు పేర్కొన్నారు. రాజకీయాల్లోకి రమ్మని లోకేష్ ను తాను ఫోర్స్ చేయలేదని, వ్యాపారం మీద ఇంట్రెస్ట్ ఉంటే వ్యాపారమే చేసుకోవాలని కూడా సూచించానని తెలిపారు. కానీ లోకేష్ రాజకీయా ల్లోకి ఇష్టంతో వచ్చారని, విద్యా శాఖ చాలా కష్టంగా ఉంటుందని చెప్పినా విద్యా విధానాన్ని తీర్చిదిద్దేలా పని చేస్తానని లోకేష్ చెప్పారని చంద్రబాబు పేర్కొన్నారు. అందుకు అనుగుణంగానే విద్యాశాఖను సమర్థవంతంగా నిర్వహిస్తున్నందుకు మంత్రి లోకేష్‌ను అభినందిస్తున్నానన్నారు. భువనేశ్వరి లోకేష్ ను స్టాన్ ఫోర్డ్ వరకు తీసుకెళ్లారని, ఇప్పుడు రాష్ట్ర విద్యార్థులను కూడా ఆ స్థాయికి తీసుకెళ్లాల్సిన బాధ్యత విద్యా శాఖ మంత్రి లోకేష్‌దేనని ముఖ్యమంత్రి అన్నారు. పార్వతీపురం మన్యం జిల్లాలో అమలు అవుతున్న ముస్తాబు కార్యక్రమాన్ని రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలలన్నీ పాటించాలని ముఖ్యమంత్రి సూచించారు. సభ అనంతరం విద్యార్థు లతో కలిసి ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి లోకేష్ మధ్యాహ్న భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో మంత్రి లోకేష్, ఎమ్మెల్యే నిమ్మక జయకృష్ణ సహా విద్యా శాఖ ఉన్నతాధికారులు, జిల్లా కలెక్టర్ ప్రభాకరరెడ్డి కూడా పాల్గొన్నారు.



శుక్రవారం భామినిలో ఆదర్శ పాఠశాలలో విద్యార్థులతో కలిసి భోజనం చేస్తున్న సిఎంచంద్రబాబు, మంత్రి లోకేష్

## వారం - వర్జ్యం

**06-12-2025, శనివారం**

**శ్రీ విశ్వావసు నామ సంవత్సరం, మార్గశిరమాసం, దక్షిణాయణం హేమంత ఋతువు, కృష్ణపక్షం**

విదియ రా.9.30,జ్యేష్ఠ కార్తె

మృగశిర ఉ.8.50, ఆరుద్ర తె.6.13

వర్జ్యం : ఉ.6.31-9.25

దు.ఉ.6.24-7.57

శుభసమయం : ఉ.8.15-8.45

రాహుకాలం - ఉ.9.00-10.30

## వార్తాఫలం

**మేషం :** వృత్తి, ఉద్యోగ వ్యాపారము స్థితి చెప్పుకో తగిన స్థాయిలో మెరుగవుతుంది. క్రయ విక్రయాలలో ప్రోత్సాహము.

**వృషభం :** బంధు, మిత్రులతో చర్చించిన అభివృద్ధి కార్యక్రమములు ఆచరణలోనికి వస్తాయి. స్త్రీ మూలంగా ధనలాభం.

**మిథునం:** స్పెక్యులేషన్ వైపుకు మొగ్గు చూపే కన్నా స్థిరాస్తులు కొనుగోళ్ళ పైన పెట్టుబడిని మదుపును చేస్తారు. వాహనయోగం.

**కర్కాటకం :** ఆధునిక సాంప్రదాయ పద్ధతులను వ్యతిరేకిస్తారు. సనాతన సాంప్రదాయ విషయముల మీద ఆసక్తి కలుగుతుంది. వస్త్ర లాభం.

**సింహం:** వాగ్దాన భంగము చేసిన వ్యక్తులకు వారి బాధ్యతను ఇచ్చిన మాటను గుర్తు చేస్తారు. అయినా ఫలితం ఉండదు.పనులు సకాలంలో పూర్తిచేస్తారు.

**కన్య :** దూరప్రాంతముల లోని వారికి మీరు సహాయములను చేయవలసి వస్తుంది. శుభవార్తలు వింటారు.ఆర్థిక పరిస్థితి మెరుగవుతుంది.

**తుల :** బ్యాంక్ లావాదేవీలలో తేడాలను, లోపాలను పరిశీలించి మౌనంగా తగు చర్యలు తీసుకుంటారు. కుటుంబ సభ్యుల నుండి ప్రోత్సాహం లభిస్తుంది.

**వృశ్చికం:** నిలిపి వేసిన విద్యా, కళాసంబంధమైన వాటిని పునః ప్రారంభించే సూచనలు వున్నాయి. సోదరుల కలయిక.

**ధనుస్సు:** కార్యాలయంలో మీరు లేకపోయినా సక్రమంగా కార్యక్రమాలను నిర్వహించే వ్యక్తులను ఎంచుకుంటారు.వస్తులాభం.

**మకరం:** ఆర్థిక వ్యవహారాలు అనుకూలంగా ఉంటాయి. వివాదాస్పద అంశాలకు దూరంగా ఉండండి.సాంకేతిక విషయాలపై ఆసక్తి చూపుతారు.

**కుంభం:** దూరప్రాంత ప్రయాణాల వాయిదా వేయడం మంచిది. సంఘంలో గౌరవ ప్రతిష్ఠలు పెరుగుతాయి.ఉద్యోగయత్నాలు సాగిస్తారు.

**మీనం:** ప్రేమ విషయములో నిదానం అవసరం.ముఖ్య వ్యవహారాలన్ని గౌరవ మర్యాదలకు, ప్రతిష్ఠకు ఎక్కువ విలువను ఇస్తారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

## విద్యా వ్యవస్థలో కీలక మార్పులు

>> శారద జిల్లా పరిషత్తు హై స్కూల్లో మెగా పేరెంట్స్ మరియు టీచర్స్ సమావేశం నిర్వహించడం జరిగిందన్నారు. ఇదేవిధంగా రాష్ట్రవ్యాప్తంగా ఈ మెగా పేరెంట్స్ కమిటీ మీటింగ్ లో జరుగుతున్నాయని, వీటిలో రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు, శాఖ మంత్రి లోకేష్‌లు కూడా పాల్గొంటున్నారని ఈ సందర్భంగా వివరించారు. ఈ పేరెంట్స్ కమిటీ మీటింగ్లో ఉపాధ్యాయులు పిల్లలు ఎలా తీర్చిదిద్దుతున్నారనేది తెలుసుకోవడం జరుగుతుందన్నారు. ఉపాధ్యాయులను గౌరవించటం విద్యార్థులు నేర్చుకోవాలని పవన్ కళ్యాణ్ విద్యార్థులకు తెలియజేశారు. వారు ఉన్నత స్థాయికి వెళతారని ఆయన అన్నారు. విద్యార్థులకు స్కిల్ ఓరియెంటెడ్ శిక్షణకూడా ప్రభుత్వం ఇస్తుందన్నారు .శారదా ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు కావలసిన అన్ని విభాగాలలో శిక్షణ ఇస్తున్నారు అన్నారు. ఆడపిల్లలకు ఆత్మ రక్షణ కోసం కరాటే కూడా నేర్పించడం అభినందనీయమన్నారు. ఈ సందర్భంగా శారదా హైస్కూల్ విద్యార్థులు చేసిన కరాటే ప్రక్రియ తనకు ఎంతో ఆనందాన్ని ఇచ్చిందన్నారు వీరికి శిక్షణ ఇచ్చిన గౌస్యాన్ను ప్రత్యేకంగా అభినందించారు . చిలకలూరిపేట నియోజకవర్గ అభివృద్ధికి శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. రాష్ట్ర పంచాయతీరాజ్ కమిషనర్ మైలవరపు కృష్ణ తేజ చిలకలూరిపేట వాసి కావడం నాకు ఇప్పుడే తెలిసింది అన్నారు. వారి తాత మైలవరపు గుండయ్య కోట్లాది రూపాయలు చిలకలూరిపేట అభివృద్ధికి విరాళంగా అందజేసిన సంగతి తెలిసిందన్నారు ఈ సందర్భంగా వారి కుటుంబ సభ్యులందరినీ అభినందిస్తున్నానని అన్నారు.శారద జిల్లా పరిషత్ హై స్కూల్ కు కావలసిన లైబ్రరీ ఏర్పాటుకు తాను పూర్తి సహకారం అందిస్తానని తెలిపారు. అదేవిధంగా పాఠశాలకు 25 కంప్యూటర్లు కూడా తాను స్వయంగా అందజేస్తానని పవన్ కళ్యాణ్ సభలో ప్రకటించారు .హర్యానా రాష్ట్రం నుంచి జిల్లా కలెక్టర్ గా ఇక్కడికి విచ్చేసిన కృతిక శుక్ల తెలుగులో మాట్లాడటం తనకు ఎంతో ఆనందాన్ని కలిగించిందన్నారు. పేరెంట్స్ టీచర్స్ మేళాలో రాష్ట్ర విద్యాశాఖ కమిషనర్ రంజిత్ భార్గవ, రాష్ట్ర పంచాయతీరాజ్ కమిషనర్ మైలవరపు కృష్ణ తేజ, పల్నాడు జిల్లా కలెక్టర్ కృత్తికా శుక్ల, జిల్లా ఎస్పీ కృష్ణారావు ఆర్డీవో మధులత డి.ఎస్.పి హనుమంతరావు డిఇఓ చంద్రకళ ఐ ఎన్ పి ఆర్ డి డి దీప్తి, పట్టణ సిఐపి రమేష్ జనసేన ఉమ్మడి జిల్లా కన్వీనర్ గాది వెంకటేశ్వర్లు నియోజకవర్గం జనసేన నియోజకవర్గ యువ నాయకులు మండలనేని చరణ తేజ కూటమి నాయకులు మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని, చిలకలూరిపేట మండల విద్యాశాఖ అధికారి సత్యనారాయణ సింగ్ విద్యాశాఖకు సంబంధించిన అధికారులు. నియోజకవర్గ పరిధిలోని పోలీస్ రెవెన్యూ అధికారులు విద్యార్థుల తల్లిదండ్రులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. తొలుత పట్టణంలో జనసేన యువ నాయకులు మండలిని చరణ్ తేజ ఆధ్వర్యంలో ఉపముఖ్యమంత్రి పవన్‌కు భారీ స్వాగత ఏర్పాటు చేశారు.

## సాగును దండగలా మార్చిన బాబు: జగన్

>> 1200కు అడుగుతున్నారని పేర్కొన్నారు. వైసిపి ప్రభుత్వ హయాంలో అనంతపురం, తాడిపత్రి నుండి ఢిల్లీకి రైళ్లు నడిపామని తెలిపారు. పులివెందులలో 600 టన్నులతో కోల్డ్ స్టోరేజీ నిర్మిస్తే నిర్వహించడం లేదని అన్నారు. సూపర్‌సిక్స్ అమలు చేయలేదని, నిరుద్యోగభృతి, ఆడబిడ్డనిధి, 50 ఏళ్లకే పెన్షన్ ఇవ్వడం లేదన్నారు. తల్లికి వందనంలో 30లక్షల మందిని తగ్గించారని, రూ.30 వేలు ఇవ్వాల్సి ఉంటే రూ.10వేలు చొప్పున ఇచ్చారన్నారు. ఉచిత సిలిండర్లు మూడు మాత్రమే ఇస్తున్నారని పేర్కొన్నారు.విద్యావ్యవస్థ దెబ్బతిందని, జిఇఆర్ తగ్గిందని, డ్రాపవుట్స్ పెరిగాయని, ఫీజు రీయింబర్స్‌మెంట్‌లేదని, 8క్వార్టర్లు రూ.5600 కోట్లు పెండింగ్‌లో ఉన్నాయని అన్నారు. ఉచిత బస్సు కొన్నిట్లోనే అనుమతి ఇస్తున్నారని, ఇది మోసం కాదా అని ప్రశ్నించారు. ప్రభుత్వ స్కూళ్లను నాశనం చేశారని, హాస్టళ్లలో కలుషిత ఆహారం, నీటివల్ల 18 నెలల్లో 28 మంది పిల్లలు చనిపోయారని అన్నారు. ఆరోగ్యశ్రీ సేవలు బంద్ అయ్యాయని, రూ.5కోట్ల టర్నోవర్ కూడా లేనిసంస్థకు 108, 104 నిర్వహణ బాధ్యతలు ఇచ్చారని తెలిపారు.మెడికల్ కళాశాలలను ప్రైవేటుకు అప్పగించి అందులో పనిచేసే సిబ్బందికి రెండేళ్లపాటు ప్రభుత్వం జీతం ఇస్తుందని, ఇదో పెద్ద కుంభకోణమని పేర్కొన్నారు. లాభాలు ప్రైవేటుకు ఇచ్చి భారం ప్రభుత్వానికి వేస్తున్నారని వివరించారు. మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణపై ఈనెల 16న గవర్నర్‌కు వినతి పత్రం ఇవ్వనున్నట్లు తెలిపారు. ప్రభుత్వ ఉద్యోగులకు ఐదు డిఎలు పెండింగ్‌లో ఉంటే ఒకటి మాత్రమే ఇచ్చారని అన్నారు. డిఎ బకాయిలు పదవీ విరమణ తరువాత ఇస్తామని చెప్పిన ప్రభుత్వం చరిత్రలో లేదని అన్నారు. ఎన్నో పోరాటాలతో ఏర్పడిన విశాఖ ఉక్కును పద్ధతి ప్రకారం దెబ్బతిస్తున్నారని అన్నారు.

**పల్నాడు ఘోర రోడ్డు ప్రమాదంపై జగన్ దిగ్భ్రాంతి:** ఎంతో ఉన్నత భవిష్యత్తు ఉన్న విద్యార్థులు ప్రమాదంలో మరణించడం తనను తీవ్రంగా కలచివేసిందని వైఎస్.జగన్ పేర్కొన్నారు. దీనికి సంబంధించి శుక్రవారం ఆయన ఓ ప్రకటన విడుదల చేశారు. నాదెండ్ల మండలం గణపవరం వద్ద బైపాస్ రహదారిపై గురువారంరాత్రి ఓ కారు కంటెయినర్‌ను ఢీకొట్టింది. ఈ ఘటనలో అయ్యప్పమాలధారణ వేసిన ఐదుగురు బీటెక్ విద్యార్థులు మృతి చెందారు. ఈ ఘటనపై వైఎస్ జగన్ స్పందిస్తూ ఎంతో ఉన్నత భవిష్యత్తు ఉన్న విద్యార్థులు ఇలా ప్రమాదంలో మరణించడం తీవ్రంగా కలచి వేసిందన్నారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

## శ్రీలక్ష్మిపై అభియోగాలకు ఆధారాలు

>> కాగ్నిజెన్స్ ఉత్తర్వులను సవాలు చేసూప్త మళ్ళీ వేయడానికి వీల్లేదన్నారు. ప్రాసిక్యూషన్‌కు అనుమతిస్తూ కేంద్రం జారీ చేసిన ఉత్తర్వుల్లపై అభ్యంతరాలుంటే కింది కోర్టులో తేల్చుకోవాలని, ఈ కోర్టులో కాదని తెలిపారు. అందువల్ల పిటీషన్‌ను కొట్టివేయాలని కోరారు. శ్రీలక్ష్మి తరపున సీనియర్ న్యాయవాది కె.వివేక్‌రెడ్డి వాదనలు వినిపిస్తూ గతంలో పిటీషన్‌లో వాదనలు పూర్తయ్యాక ప్రాసిక్యూషన్‌కు అనుమతి మంజూరైందని,ఇదే విషయాన్ని న్యాయమూర్తి దృష్టికి తీసుకెళ్ళి పిటీషన్‌ను ఉపసంహరించుకొని మళ్ళీ దాఖలు చేసినట్లు తెలిపారు. అంతేకాకుండా ప్రస్తుతం అవినీతి నిరోధక చట్టం కింద మాత్రమే అనుమతి ఉందని, ఐపీసీ కింద అభియోగాలపై విచారణకు అనుమతి మంజూరు కాలేదన్నారు. ఐపీసీ,పీసీ చట్టాల కింద అనుమతులు ఉండాల్సిందేనని,దీనికి సంబంధించి సుప్రీంకోర్టు వెలువరించిన తీర్పులను ప్రస్తావించారు. ఇరుపక్షాల వాదనలను విన్న న్యాయమూర్తి ఉత్తర్వుల నిమిత్తం విచారణను ఈ నెల 11వ తేదీకి వాయిదా వేశారు.

### మున్సిపాలిటీలకు నిధుల బొనాంజా

## 15వ ఆర్థిక సంఘం నిధులు రూ.281.89 కోట్లు విడుదల

**విజయవాడ, డిసెంబరు 5 ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలోని పలు మునిసిపాలిటీలకు రూ.281.89 కోట్ల నిధులు ప్రభుత్వం విడుదల చేసింది. పది లక్షలు, ఆ పైబడి ఉన్న పురపాలక సంస్థలకు 15వ ఆర్థిక సంఘం రెండో విడత నిధులు విడుదల చేసినట్లు ప్రభుత్వం ఒక ప్రకటనలో తెలిపింది. ఈ నిధులతో పట్టణాల్లో ప్రాథమిక సదుపాయాల అభివృద్ధి, రోడ్లు, వీధిలైట్లు, పారిశుధ్యం, నీటి సరఫరా పనులకు వినియోగించుకోవాలని సూచించింది. అలాగే యునైటెడ్ మరియు టైడ్ గ్రాంట్ల రూపంలో నిధులు కేటాయింపు చేసినట్లు పేర్కొంది. ప్రతి పట్టణానికి అవసరాల ఆధారంగా వినియోగించుకోవాలని ప్రభుత్వం మార్గదర్శకాలు జారీ చేసింది.

## బర్మింగ్‌హామ్‌లో అగ్నిప్రమాదం: ఇద్దరు తెలుగు విద్యార్థులు దుర్మరణం



**బర్మింగ్‌హామ్, డిసెంబరు 5:** అమెరికాలోని అలబామా రాష్ట్రంలోని బర్మింగ్‌హామ్‌లో అగ్నిప్రమాదం సంభవించింది. తెలుగు విద్యార్థుల ఉంటున్న అపార్ట్‌మెంట్‌లో శుక్రవారం ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. వెంటనే ఘటనా స్థలికి చేరుకున్న అగ్నిమాపక సిబ్బంది మంటల్లో చిక్కుకున్న విద్యార్థులను సురక్షితంగా బయటకు తీసుకొచ్చారు. ఈ ప్రమాదంలో ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. వారిని సమీపంలోని ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ఏపీ, తెలంగాణకు చెందిన 10 మంది విద్యార్థులు బర్మింగ్‌హామ్‌లో ఉంటూ అలబామా యూనివర్సిటీలో చదువుతున్నారు. శుక్రవారం వీరు ఉంటున్న అపార్ట్‌మెంట్‌లో అగ్నిప్రమాదం జరిగింది. సమాచారం తెలియగానే రంగంలోకి దిగిన అగ్నిమాపక సిబ్బంది మంటల్ని ఆర్పేసి విద్యార్థులను బయటకు తీసుకొచ్చారు. అయితే ఈ ఘటనలో తీవ్రంగా గాయాలైన ఇద్దరిని ఆస్పత్రిలో చేర్పించారు. బర్మింగ్‌హామ్‌లో అగ్ని ప్రమాదం వార్త తెలియగానే అమెరికాలోని తెలుగు సంఘాలు, అలబామా యూనివర్సిటీ అధికారులు వెంటనే స్పందించారు. ప్రమాదంలోంచి బయటపడినతీవ్రంగా గాయపడిన వారికి అవసరమైన సహాయం చేస్తున్నారు. ఇదిలా ఉంటే ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఇద్దరు తెలుగు విద్యార్థులు మృతిచెందారు. ఉడుముల సహజరెడ్డి, కూకట్‌పల్లికి చెందిన మరొక విద్యార్థి ఉన్నట్లు తేలింది. వీరు అలబామా వర్సిటీలో ఉన్నత విద్యనభ్యసిస్తున్నట్లు గుర్తించారు.

## అంతర్జాతీయ గుర్తింపు

>> లకు పరిమితం అన్నారు.ఇరుగుపొరుగు రాష్ట్రాలు అనేకంశాల్లో కలిసి ఉండాలన్నారు.ఏపీ,టీజీ సమాంతరంగా అభివృద్ధి చెందాలన్నారు. పరిస్థితులను బట్టే ప్రత్యర్థి పార్టీనేతలపై విమర్శలుంటాయి. రాజకీయ కోణంలోనే గతంలో ఎపి డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్‌పై విమర్శలు చేసానన్నారు.ఇక కోనసీమపై తమ పవన్ వ్యాఖ్యలు సరికాదన్నారు. ఎపి,టిజి మధ్య మంచి సంబంధాలే ఉన్నాయి.అవి అలాగే కొనసాగుతాయి. తెలంగాణ గ్లోబల్ సమ్మిట్‌కు సిఎం చంద్రబాబును ఆహ్వానించేందుకు తాను అమరావతికి వచ్చానని తెలిపారు. తెలుగు రాష్ట్ర రాజకీయాల్లో ఆసక్తికర పరిణామం చోటుచేసుకుంది. తెలంగాణ ప్రభుత్వం నిర్వహిస్తున్న తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్-2025కు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును ఆ రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఆహ్వానించారు. డిసెంబర్ 8,9 తేదీల్లో హైదరాబాద్‌లో జరప తలపెట్టిన ఈ కార్యక్రమానికి రావాల్సిందిగా ముఖ్యమంత్రిని కోమటిరెడ్డి వెంకటరెడ్డి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తరపున కోరారు. శుక్రవారం క్యాంపు కార్యాలయంలో ముఖ్యమంత్రిని కలిసిన కోమటిరెడ్డి వెంకటరెడ్డి 'తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్-2025'ను దావోస్ సమ్మిట్ తరహాలో నిర్వహిస్తున్నామని తెలిపారు. ప్రపంచవ్యాప్తంగా ప్రముఖ సంస్థల ప్రతినిధులు, వ్యాపారవేత్తలు, వివిధ రంగాల నిపుణులు సదస్సుకు హాజరవుతున్నట్టు ముఖ్యమంత్రికి కోమటిరెడ్డి వెంకటరెడ్డి వివరించారు. తెలుగు రాష్ట్రాలకు సంబంధించిన పలు కీలక అంశాలపై చర్చించినట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలో మీడియాతో మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి.మాట్లాడుతూ హైదరాబాద్‌లో హైటెక్ సిటీ ఏర్పాటయ్యాక పక్కనే రహేజా మైండ్ స్పేస్‌లో ఐదు లక్షల మంది ఉద్యోగులు పనిచేస్తున్నారని వివరించారు. బెంగళూరు తర్వాత హైదరాబాద్ ఐటీ రంగంలో రెండో స్థానంలో ఉందని చెప్పుకొచ్చారు. తెలంగాణ ప్రభుత్వం గ్లోబల్ సమ్మిట్ నిర్వహిస్తోందన్నారు.ఈ క్రమంలోనే అన్ని రాష్ట్రాల సిఎంలను ఆహ్వానిస్తున్నామని పేర్కొన్నారు. ఇందులో భాగంగా ఎపి ముఖ్యమంత్రి, సీనియర్ నేత చంద్రబాబు నాయుడును ఆహ్వానించేందుకు వచ్చానని తెలిపారు. సిఎం చంద్రబాబు తప్పకుండా సమ్మిట్‌కు హాజరవుతారనే తాము భావిస్తున్నామని పేర్కొన్నారు. తెలంగాణలో కోకాపేట ఏరియాలో భూముల విలువ రూ.100 కోట్లు పలుకుతున్నాయని వివరించారు. అందుకే ఆదిభట్ల వద్ద ఫ్యూచర్ సిటీ నిర్మాణానికి తమ ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని వ్యాఖ్యానించారు. తమ ప్రభుత్వం స్కిల్ యూనివర్సిటీని ఏర్పాటు చేస్తోందని తెలిపారు. ఇప్పుడు ఇంజనీరింగ్ పూర్తయిన విద్యార్థుల్లో స్కిల్స్ ఉండటం లేదని... వారికి పలు అంశాలపై అవగాహన కల్పించేలా తమ ప్రభుత్వం కార్యక్రమాలు చేపడుతోందని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి పేర్కొన్నారు.

## ఇండిగో సంక్షోభం

>> లిమిటేషన్స్ పరంగా డిజిసిఎ తీసుకున్న ఉపశమన చర్యలు కొంత దోహదం చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఇండిగో రోజూ 2300కిపైగా సర్వీసులు నడుపుతోంది. కొన్నిరోజుల్లోనే వందలకొద్దీ సర్వీసులు రద్దుకాగా శుక్రవారం ఒక్కరోజే వెయ్యిదాటింది. సాంకేతిక లోపాలు,ప్రతికూల వాతావరణపరిస్థితులు, షెడ్యూలు మార్పులు అప్‌డేట్‌చేసిన సిబ్బంది రోస్టరింగ్ నియమాలఅమలువంటి అంశాలు ఈసంక్షోభానికి కారణం అయ్యాయి.

**రంగంలోకి దిగిన కేంద్రం**

ఐదురోజులుగా ఇండిగోలో నెలకొన్న సంక్షోభంపై కేంద్రం రంగప్రవేశంచేసింది. శుక్రవారం ఉన్నతస్థాయి విచారణకు ఆదేశించింది. బాధ్యులను గుర్తించి తగు చర్యలు తీసుకుంటామని వెల్లడించింది.మొత్తం నలుగురుసభ్యులతో కూడిన కమిటీని పౌరవిమానయానశాఖ ఏర్పాటుచేసింది. కమిటీలో డిజిసిఎ జాయింట్ డైరెక్టర్ సంజయ్ కె్రబహ్మనే, డిప్యూటీ డైరెక్టర్ జనరల్ అమిత్‌గుప్తా, సీనియర్ ఆపరేషన్స్ ఇన్‌స్పెక్టర్ కెప్టెన్ కపిల్ మాంగ్లిక్, ఫ్లైట్ ఆపరేషన్స్ ఇన్‌స్పెక్టర్ లోకేష్ రాంపాల్‌లు ఉన్నారు. ఇక తాజా పరిస్థితులపై మంత్రిత్వశాఖ నిరంతర మీక్ష జరుపుతోంది. కేంద్ర హోంమంత్రి అమిత్‌షా పౌరవిమానయానమంత్రి రామ్మోహన్‌నాయుడుతో సమీక్ష నిర్వహించారు. అలాగే ప్రయాణీకులకు అప్‌డేట్లు అందించేందుకు వీలుగా 24 గంటలు అందుబాటులో ఉండేలా కంట్రోల్‌రూమ్ ఏర్పాటుచేసింది. విమానయాన సంస్థలతో సమ న్వయం ప్రస్తుత సమస్యలకు తక్షణ పరిష్కారంచూపించే లక్ష్యంతో అందుబాటులోకి తెచ్చారు. కంట్రోల్ రూమ్‌కు 011-24610843, 24693963, నెంబర్లతోపాటు 09650391859ను కూడా ఏర్పాటుచేసినట్లు డిజిసిఎ వెల్లడించింది.

**డిజిసిఎ ఆంక్షల సడలింపులు**

ఇండిగోలో వెయ్యికిపైగా విమానసర్వీసులు రద్దుకావడంతో డిజిసిఎ జోక్యంచేసుకుంది. ఫ్లైట్‌డ్యూటీటైమ్ లిమిటేషన్స్‌నుంచి ఉపశమనం కల్పించింది. వారం రోజుల విశ్రాంతిని సెలవుగా పరిగణించనున్నట్లు డిజిసిఎ ప్రకటించింది. ఎఫ్‌డిటిఎల్‌కొత్తనిబంధనల ప్రకారం వీక్లీరెస్ట్‌ను సెలవుగా పరిగణించే అవకాశంలేదు. వీక్లీరెస్ట్ పీరియడ్, సెలవులను వేరువేరుగా చూసేవారు. పైలట్ల అలసట సమస్యను పరిష్కరించేందుకు ఈ కఠిన రూల్స్‌తెచ్చారు. ఇండిగో సర్వీసులరద్దునేపథ్యంలో ఈ ఆంక్షలు సడలించారు. అలాగేపైలట్ల రాత్రివిధులపై ఉన్న నిబంధనలపరంగా కూడా సడలింపులు ఇచ్చింది. పైలట్లు వరుసగా రెండుకంటే ఎక్కువ రాత్రి షిఫ్ట్‌లు చేయకూడదనే నిబంధనను తాత్కాలికంగా ఉపసంహరించింది. వారంలో ఆరునైట్‌డ్యూటీలు నిర్వహించే అవకావం కల్పించింది. ఈ మినహాయింపులు వచ్చే ఏడాది ఫిబ్రవరి 10వ తేదీవరకూ అమలులో ఉంటాయని తెలిపింది. ప్రతి పక్షంరోజులకోసారి సమీక్ష నిర్వహిస్తామని తెలిపింది.

## ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్

>> భూమినీ కలిపి పరిగణనలోకి తీసుకోవాలి. సంబంధిత భూమి క్రమబద్ధీకరణకు ధరఖాస్తు చేసిన వ్యక్తి స్వాధీనంలోనే ఉండాలి.అడంగల్‌లో అనుభవదారుగా నమోదై ఉంటే సరిపోతుంది. ఇతర ఆధారాలు అక్కరలేదు. రికార్డు లేకపోతే శిస్తు రసీదులు,ఈ క్రాప్ట్ నమోదు పరిశీలనలోకి తీసుకోవచ్చు.

## రూ.25లక్షల ఉచిత వైద్యం

>> ప్రతిపాదనలను ఆమోదించింది. ఈ మేరకు వైద్యారోగ్య కుటుంబ సంక్షేమ శాఖ కార్యదర్శి సౌరభ్ గౌర్ గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. ఏటా రూ.5 లక్షల వరకు ఆదాయం ఉన్న పేద వర్గాలకు (బీపీఎల్) చెందిన కుటుంబాలకు రూ.2.50 లక్షల వరకు ఇన్సూరెన్స్ మోడ్‌లో అంతకంటే ఎక్కువ అవసరమైతే రూ.25 లక్షల వరకు ఎన్టీఆర్ వైద్యసేవ ట్రస్ట్ ద్వారా ఉచిత వైద్య సేవలు అందిస్తామని ప్రభుత్వం ప్రకటించింది. ఏపీఎల్ కుటుంబాలు (ఈహెచ్‌ఎస్,వర్కింగ్ జర్నలిస్టు స్కీం మినహా) రూ.2.50 లక్షల వరకు భీమా వర్తిస్తున్నట్లు పేర్కొంది. ఈ మేరకు భీమా కంపెనీలకు సెప్టెంబరు 9న ప్రభుత్వం టెండర్లు ఆహ్వానించింది. టెండరు నిబంధనల్లో మార్పులతో తాజా ఉత్తర్వులు జారీ అయ్యాయి.రాష్ట్రంలో ఈహెచ్ ఎస్,వర్కింగ్ జర్నలిస్ట్ స్కీం మినహా మిగిలిన అన్ని కుటుంబాలు యూనివర్సల్ హెల్త్ పాలసీ పరిధి లోకి వస్తాయి. పీఎం జేవై,ఎన్టీఆర్ వైద్యసేవ లబ్దిదారుల కుటుంబాల్లోని సభ్యులు ఈ పథకం పొందడానికి అర్హులు. ఏడాది పొడవునా అస్పత్రుల నమోదుకు ధరఖాస్తులు స్వీకరిస్తారు. ఏడాదికి రెండుసార్లు జాబితాలో నమోదు ప్రక్రియ జరుగుతుంది.భీమా కంపెనీలు పన్నులు మినహాయించి ప్రీమియం ధర చెల్లించవచ్చు క్లెయిమ్ రేషియో 120 శాతం దాటితే ప్రీమియం మించిన అదనపు ఖర్చులో 50 శాతం ట్రస్ట్ 50 శాతం భీమా కంపెనీ భరిస్తాయి.ప్రభుత్వ ఆస్పత్రులకు ప్రత్యేకంగా కేటాయించిన 521 వ్యాధులకు సంబంధించిన సేవలకు మొదట భీమా కంపెనీ భరిస్తుంది. బిల్లులు పరిశీలించి ట్రస్ట్ సొమ్ము చెల్లిస్తుంది.రాష్ట్ర జిల్లా,ఆస్పత్రుల స్థాయిలో ప్రస్తుతం సేవలందిస్తున్న వైద్య మిత్రులు,ట్రస్ట్‌లో పనిచేస్తున్న పొరుగు సేవల ఒప్పంద సిబ్బందిని అవసరాల మేరకు భీమా కంపెనీ కొనసాగించాల్సి ఉంటుంది.

## 100 బిలియన్ డాలర్లు

>> చింది. మానవతా ధృక్పథంతో వీటిని అమలుచేస్తున్నారు. భారత ఓడరేవులు, షిప్పింగ్ జలవనరులు శాఖ రష్యా మారిటైమ్‌బోర్డులు రెండూ కూడా నిపుణులను మరింత శిక్షణ ఇచ్చేందుకు ఒప్పందంచేసుకున్నాయి. పోలార్ జలాల్లో కూడా నౌకలు నడిపేవిధంగా నిపుణులకు శిక్షణ ఇచ్చేందుకు నిర్ణయించాయి. అలాగే రష్యాకు చెందిన యూరియా ప్లాంట్‌లో భారత్‌కు సరఫరాచేసేందుకుగాను యూరియా ఉత్పత్తి ఒప్పందం కూడా జరిగింది. కస్టమ్స్ శాఖపరంగా కేంద్ర పరోక్షపన్నులబోర్డు, రష్యా ఫెడరల్ కస్టమ్స్ మధ్య పర్సర సహకారం ఒప్పందం జరిగింది. ద్వైపాక్షిక ఒప్పందంలో భాగంగా రెండుదేశాల తంతి తపాలాశాఖలు పరస్పరం సహకరించుకోవాలనినిర్ణయించాయి. భారత్ యూరోసియన్ ఎకనమిక్ యూనియన్‌లమధ్య జరుగుతున్న స్వేఛ్ఛా వాణిజ్య ఒప్పందంతో మరిన్ని ఒప్పందాలు జరుగుతాయని ఇరువురు అగ్రనేతలు వెల్లడించారు. కీలక ఒప్పందాల్లో మరో ఐదు స్క్వాడ్రన్‌ల ఎస్-400 క్షిపణి వ్యవస్థలు కూడా కొనుగోలు ఒప్పందం జరిగింది. 2030వరకూ కొనసాగే ఆర్థిక ఒప్పందంతోపాటు రెండువైపులా కీలక ఒప్పందాలపై సంకాలుచేసారు. ఆరోగ్యం, మొబిలిటీ, వాణిజ్యం, విద్య, రక్షణరంగాల్లో అనేక ఒప్పందాలు జరిగాయి. అలాగే సముద్రజలాల్లో తేలియాడేవిధమైన ఫ్లోటింగ్ న్యూక్లియర్ పవర్‌ప్లాంట్లు, చిన్నచిన్న మాడ్యులర్ న్యూక్లియర్ రియాక్టర్ల నిర్మాణం కోసం కూడా ఒప్పందాలుజరిగాయి. భారత్‌కు నిరంతరాయంగా ఇంధన సరఫరా చేస్తుందని రష్యా అధ్యక్షుడు పుతిన్ ఇప్పటికే వెల్లడించిన సంగతి తెలిసిందే.

## రష్యా పౌరులకు 30 రోజులు ఉచిత వీసా

**న్యూఢిల్లీ, డిసెంబరు 5:** భారత్, రష్యా మధ్య సాంస్కృతిక, ప్రజా సంబంధాలను మరింత బలోపేతం చేసే దిశగా కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. రష్యా పౌరులకు 30 రోజుల పాటు ఉచిత ఈటూరిస్ట్ వీసా, 30 రోజుల గ్రూప్ టూరిస్ట్ వీసాను త్వరలో ప్రారంభించనున్నట్లు ప్రధాని నరేంద్ర మోడీ ప్రకటించారు. రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌తో ఢిల్లీలోని హైదరాబాద్ హౌస్‌లో జరిగిన చర్చల అనంతరం సంయుక్త మీడియా సమావేశంలో ఆయన ఈ విషయాన్ని వెల్లడించారు. ఇరు దేశాల ద్వైపాక్షిక సంబంధాలలో ప్రజల మధ్య సంబంధాలకు ఎల్లప్పుడూ ప్రత్యేక స్థానం ఉందని ప్రధాని మోడీ అన్నారు. దశాబ్దాలుగా ఇరుదేశాల ప్రజల మధ్య లోతైన ఆప్యాయత, గౌరవం, అభి మానం ఉన్నాయి. ఈబంధాలను మరింతగా పటిష్టం చేయడానికి పలు కొత్త చర్యలు తీసుకుంటున్నా మని ఆయన పేర్కొన్నారు. ఈ సంబంధాలను మరింత సులభతరం చేసేందుకు ఇటీవల రష్యాలో రెండు కొత్త భారత కాన్సులేట్లను (యెకాటెరిన్‌బర్గ్, కజాన్) ప్రారంభించినట్లు గుర్తుచేశారు.

## ఉక్రెయిన్‌పై శాంతియుత పరిష్కారం కోసమే రష్యా కృషి : పుతిన్

**న్యూఢిల్లీ, డిసెంబరు 5:** ఉక్రెయిన్‌లో శాంతియుత పరిష్కారం కోసం రష్యా కృషి చేస్తోందని, అందుకు సంబంధించిన ప్రతిపాదన వివరాలను భారత్‌తో పంచుకున్నామని రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ తెలిపారు. ఢిల్లీలో ప్రధాని నరేంద్ర మోడీతో జరిగిన సమావేశం అనంతరం ఇరువురు నేతలు సంయుక్త ప్రకటన చేశారు. సైనిక ఘర్షణ కాకుండా చర్చలు, దౌత్య మార్గాల ద్వారానే సమస్యకు పరిష్కారం లభించాలని భారత్ కోరుకుంటున్నట్లు ప్రధాని మోడీ ఈ సందర్భంగా పునరుద్ఘాటించారు. శుక్రవారం ఉదయం ఢిల్లీలోని హైదరాబాద్ హౌస్‌లో పుతిన్, మోదీ భేటీ అయ్యారు. భారత్ రష్యా నుంచి చమురు దిగుమతి చేసుకోవడంపై అమెరికా వంటి దేశాలు ఆంక్షలు విధిస్తున్నా, భారత్ తన వాణిజ్యాన్ని కొనసాగిస్తోంది. అమెరికా కూడా తమ దేశం నుంచి అణు ఇంధనాన్ని కొనుగోలు చేస్తోందని పుతిన్ గుర్తుచేశారు. వారు మా నుంచి ఇంధనం కొనగలిగినప్పుడు, భారత్ ఎందుకు కొనకూడదని ఆయన ప్రశ్నించారు. రెండు రోజుల పర్యటన కోసం గురువారమే భారత్‌కు చేరుకున్న పుతిన్‌కు ప్రధాని మోదీ ఆత్మీయ ఆలింగనంతో ఘనస్వాగతం పలికారు. పుతిన్ తన ప్రత్యేక సాయుధ కారు ఆరస్ సెనెట్ ను కాదని, ప్రధాని మోదీ వ్యక్తిగత వాహనంలో ప్రయాణించడం వారి మధ్య ఉన్న బలమైన స్నేహబంధానికి నిదర్శనమని విశ్లేషకులు చెబుతున్నారు.

### ఎపిఎండిసి జిఎం

## సూర్యకళ సస్పెన్షన్

### ఆదాయానికి మించిన ఆస్తుల కేసులో చర్యలు

**విజయవాడ,డిసెంబరు 5,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ వైద్య సేవలు,మౌలిక వసతుల అభివృద్ధి సంస్థ (ఏపీఎండీసీ) జనరల్ మేనేజర్ మల్లాది విజయ సూర్యకళను ప్రభుత్వం సస్పెండ్ చేసింది. ఆదాయానికి మించిన ఆస్తుల కేసులో సూర్యకళపై అనిశా అధికారులు నవంబరు 20న కేసు నమోదు చేశారు. 21న విశాఖ,విజయవాడ,హైదరాబాద్‌లలో ఉన్న సూర్యకళతో పాటు ఆమె కుటుంబీకుల నివాసాల్లో సోదాలు సాగాయి. వారి పేరిట 27 స్థిరాస్థులున్నట్లు,మొత్తం రూ.6 కోట్ల మేర అక్రమాస్తులు కూడబెట్టినట్లు అనిశా అధికారులు గుర్తించారు. అదే రోజు ఆమెను అరెస్ట్ చేసి విజయవాడ లోని ఎసిబి స్పెషల్ కోర్టులో హాజరుపర్చారు. న్యాయమూర్తి డిసెంబరు 5 వరకు జ్యుడీషియల్ రిమాండ్ విధించారు. ప్రభుత్వ ఉద్యోగి 48 గంటలకు పైగా జ్యుడీషియల్ రిమాండ్‌లో ఉండటంతో ఏపీ సివిల్ సర్వీసెస్ నిబంధనల ప్రకారం సస్పెండ్ చేస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. నవంబరు 21నుంచి సూర్యకళ సస్పెన్షన్ అమల్లోకి వస్తుందని రెవిన్యూ (విజిలెన్స్) శాఖ ఉత్తర్వుల్లో పేర్కొంది.

## నేటి నుంచి మంత్రి లోకేష్ విదేశీ పర్యటన

**విజయవాడ, డిసెంబరు 5 ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్ర ఐటి, విద్య శాఖ మంత్రి నారా లోకేష్ నేటి నుండి ఐదు రోజులపాటు విదేశీ పర్యటనకు వెళ్లనున్నారు. ఈ నెల 6వ తేదీ నుంచి 10వ తేదీ వరకు 5రోజుల పాటు అమెరికా, కెనడాల్లో పర్యటించ ను న్నారు. రాష్ట్రానికి పెట్టుబడులు సాధనే లక్ష్యంగా మంత్రి లోకేష్ పర్యటన సాగనుం దని అధికార వర్గాలు వెల్లడించాయి.

06-12Pg3exHMNWJQETKL.qxd:06-12Pg3exHMNWJQETKL.qxd 1/1/02 7:14 AM Page 1



# వైకుంఠద్వార దర్శనాలు సామాన్య భక్తులకే ప్రాధాన్యత



## - ఆ పదిరోజులు అన్ని ప్రత్యేక దర్శనాలు రద్దు :టిటిడి ఇఒ సింఘాల్

**తిరుమల,డిసెంబర్ 5ప్రభాతవార్తప్రతినిధి:** వైకాసన ఆగమంప్రకారం పూజలందుకుంటున్న తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో పదిరోజుల వైకుంఠద్వారదర్శనాలు అధికసమయం సామాన్యభక్తులకే ప్రాధాన్యతనిస్తున్నట్లు టిటిడి ఇఒ అనిల్‌కుమార్‌సింఘాల్ తెలిపారు. డిసెంబర్ 30వతేదీ వైకుంఠ ఏకాదశి, 31న ద్వాదశి ,2026 నూతన ఆంగ్ల సంవత్సరం జనవరి 1న దర్శనాలకు సంబంధించి పూర్తిగా ఆన్‌లైన్ విధానంలో ఇ డిప్ ద్వారా 1.76లక్షల సర్వ దర్శన టోకెన్లు జారీ చేశామన్నారు. ఈ టోకెన్లు కలిగి ఉన్న వారిని మాత్రమే ఆ మూడు రోజులు వైకుంఠద్వార దర్శనాలు కల్పిస్తామన్నారు. జనవరి 2వతేదీ నుండి 8వతేదీ వరకు వారంరోజులు ఎటువంటి దర్శన టిక్కెట్లు, టోకెన్లు లేకుండా నేరుగా తిరుమలకు వచ్చిన సామాన్యభక్తులను యధావిధిగా వైకుంఠమ్ 2 నుండి సర్వదర్శనంలో అనుమతిస్తామన్నారు. వివిఐపిలు, వివిఐపిలు స్వయంగా వస్తేనే వారికి వైకుంఠద్వార దర్శనాలు కల్పిస్తామన్నారు.జనవరి 2వతేదీ నుండి 8వరకు ఆన్‌లైన్‌లో 300 రూపాయల ప్రత్యేక ప్రవేశదర్శనాల టిక్కెట్లురోజుకు 15వేలు, శ్రీవాణి ట్రస్ట్ దర్శనాలు రోజుకు వెయ్యిటిక్కెట్ల ఆన్‌లైన్‌లో విడుదల చేశామన్నారు. శుక్రవారం ఉదయం తిరుమల అన్నమయ్యభవనంలో "డయల్ యువర్ ఇఒ"కార్యక్రమం జరిగింది. టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ల వెంకయ్య చౌదరి, సిఇ సత్యనారాయణ, సివిఎస్‌ఒ, కెవి మురళీకృష్ణ, సిపిఆర్‌ఒ డాక్టర్‌తలారి రవి, డిప్యూటీ ఇఒలు లోకనాథం, భాస్కర్, రాజేంద్ర, సోమన్నారాయణ, వెంకయ్య, ఉద్యానవన విభాగం డైరెక్టర్ శ్రీనివాసులు, డిఎఫ్ఒ,ఐటి జిఎం ఫణికుమార్‌నాయుడు, వింగ్ విఎస్ఒ ఎవ్వి రామ్‌కుమార్, పిఆర్ఒ నీలిమ తదితరులతో కలసి డిసెంబర్ 30నుండి జనవరి 8వరకు పదిరోజుల వైకుంఠద్వార దర్శనాలు ఏర్పాట్లు, భక్తులకు సౌకర్యాలపై ఇఒ సింఘాల్ వివరించారు. డిసెంబర్ 30వతేదీ వైకుంఠ ఏకాదశిన ఉదయం స్వర్ణరథం, 31న ద్వాదశిన చక్రతీర్థం జరుగుతాయన్నారు. ఆ పదిరోజులు వైకుంఠద్వార దర్శనాలు 182 గంటలు దర్శన సమయంలో 164 గంటలు సామాన్యభక్తులకే కటాయించామన్నారు. తొలిమూడురోజులు ఎస్ఇడి టిక్కెట్లు, శ్రీవాణి టిక్కెట్లు రద్దుచేశాం. అన్ని ఆర్జితసేవలు,ప్రత్యేక దర్శనాలు పదిరోజులునిలుపుదలచేశాం. అలాగే తిరుపతిలో ఆఫ్‌లైన్‌లో జారీచేసే ఎస్ఎస్‌డి టోకెన్లు కూడా నిలుపుదలచేశాం. తిరుపతి, తిరుమల, చంద్రగిరి, రేణిగుంట వాసులకు జనవరి 6,7,8వతేదీల్లో వైకుంఠద్వార దర్శనాలకు రోజుకు ఐదువేల టోకెన్లు మొదట వచ్చినవారికి మొదట అనే విధానంలో 10వతేదీ ఆన్‌లైన్‌లో టోకెన్లు జారీచేస్తామన్నారు. భక్తులు సంయమనం పాటించి వైకుంఠద్వార దర్శనాలను ప్రశాంతంగా చేసుకోవాలని ఇఒ సింఘాల్ కోరారు.

## జగన్, వివేకా హత్యతో సంబంధం లేదని అంగీకరించగలరా?: మంత్రి సంధ్యారాణి

**విజయవాడ,డిసెంబరు 5,ప్రభాతవార్తప్రతినిధి:** జగన్...వివేకా హత్యతో సంబంధం లేదని అంగీకరించగలరా?,గత ప్రభుత్వంలో తప్పులు చేసి మమ్మల్ని విమర్శిస్తారా !అని మంత్రి సంధ్యారాణి వ్యాఖ్యానించారు. పదేపదే అబద్ధాలు ఆడటం మాజీ సిఎం జగన్‌కు అలవాటుగా మారిందని విమర్శించారు. వైకాపా హయాంలో బకాయిలుగా ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్,డైట్ బిల్లులు తామే చెల్లించాలన్నారు. భోజనం,యూనిఫాం, పుస్తకాలు, కార్పొరేట్ పిల్లలకు పంపిణీ చేస్తున్నామని చెప్పారు. 'వివేకా హత్యతో సంబంధం లేదని మీరు అంగీకరించగలరా? తల్లి,చెల్లిని ఇంట్లోంచి గెంటేసింది మీరు కాదా? గిరిజనుల మరణాలపై శవ రాజకీయాలు చేస్తున్నారు. గిరిజనులకు మలకన వేసి అబద్ధాలు మాట్లాడితే ఊరుకోం. పరకామణి కేసులో చోరీ జరిగింది. రూ.75 వేలే కదా అని జగన్ అంటున్నారు. రూ.75వేలు అయితే దొంగతనం చేయవచ్చా?' అని సంధ్యారాణి నిలదీశారు.

## కొత్త వైద్య కళాశాల్లో పిజి కోర్సుల ఫీజులు ఖరారు : మంత్రి సత్యకుమార్

**విజయవాడ,డిసెంబరు 5,ప్రభాతవార్తప్రతినిధి:** కొత్త ప్రభుత్వ వైద్య కళాశాలల్లో ఈ ఏడాది జరగనున్న పోస్ట్ గ్రాడ్యుయేషన్(పిజి) ప్రవేశాలకు ఫీజులను రాష్ట్రప్రభుత్వం నిర్ధారించిందని వైద్య,ఆరోగ్య శాఖమంత్రి సత్యకుమార్ యాదవ్ వెల్లడించారు. ప్రభుత్వ కోటా సీట్లకు రూ.30 వేలు, సెల్ఫ్ ఫైనాన్సింగ్ సీట్లకు రూ.9 లక్షలు, ఎన్ఆర్ఐ సీట్లకు రూ.29 లక్షలుగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆమోదించారని గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. 202526 ఏడాదిలో ఐదు కొత్త ప్రభుత్వ వైద్యకళాశాలల్లో నాలుగు కోర్సుల్లో 60 పిజి ప్రవేశాలకు భారత వైద్య మండలి (ఎన్ఎంసి) అనుమతి ఇచ్చిందని తెలిపారు. రాజమండ్రి, నంద్యాల కళాశాలల్లో 16, విజయనగరం, మచిలీపట్నం కళాశాలల్లో 12, ఏలూరు కళాశాలలో 4 పిజి చొప్పున పిజి ప్రవేశాలు జరుగుతాయని పేర్కొన్నారు.

# తిరుమల సమాచారం

## జనవరి ఆఖరుకు బయోగ్యాస్ ప్లాంట్ పూర్తి

### - ఐఒసిఎల్ ప్రతినిధులతో టిటిడి అదనపు ఇఒ వెంకయ్యచౌదరి



**తిరుమల,డిసెంబర్ 5ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమలలోని డంపింగ్‌యార్డు వద్ద ఐఒసిఎల్ సంస్థ ఏర్పాటుచేస్తున్న బయోగ్యాస్ ప్లాంట్ నిర్మాణ పనులు జనవరిఆఖరుకుపూర్తిచేయాలని టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ల వెంకయ్య చౌదరి అధికారులను ఆదేశించారు. ఇందుకు అవసరమైన సహకారం అందించాలని ఇంజనీరింగ్ అధికారులకు ఆదేశాలిచ్చారు. అలాగే ఘనవ్యర్థాలను తొలగించడంపై కూడా సంబంధిత అధికారులతో చర్చించారు. శుక్రవారం సాయంత్రం తిరుమల పద్మావతి అతిథిగృహంలో బయోగ్యాస్ ప్లాంట్ నిర్మాణ పనుల పురోగతి, ఘనవ్యర్థాల నిర్వహణపై అదనపు ఇఒ వెంకయ్యచౌదరి టిటిడి సిఇ సత్యనారాయణ, ఈఈ వాటర్‌వర్క్స్ సుధాకర్, , ఆరోగ్యవిభాగం డిప్యూటీ ఇఒ సోమన్నారాయణ, ఐఒసిఎల్ ఇడి పీయూష్‌మిట్టల్(వర్చువల్), ఇంజనీరింగ్ సిజిఎం ఎలమరన్, సిఎస్‌ఆర్ డిజిఎం కైలాశ్‌కాంత్,డివిజనల్ హెడ్ జయంత్‌కుమార్, ఇంజనీరింగ్ ఇన్‌ఛార్జి స్వరూప్ తదితరులతో సమీక్షించారు.తిరుమలలో అన్నప్రసాదాలు తయారీ వెంగమాంబ భవనంలోని వంటశాలకు బయోగ్యాస్ సరఫరా చేయాలని సూచించారు. టిటిడి రవాణా విభాగం సమన్వయంతో ట్రక్కులకు రిజిస్ట్రేషన్ ప్రక్రియ వేగవంతంగా జరిగేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఐఒసిఎల్ చేపట్టే బర్నర్ సవరణచేసే పనులకు అయ్యే ఖర్చును టిటిడి వెచ్చించేందుకు ఆయన అంగీకారం తెలిపారు.

## తిరుమల శిలాతోరణం వద్ద డ్రోన్ కెమెరా కలకలం

### - ప్రవాసభారతీయులుగా గుర్తించిన విజిలెన్స్

**తిరుమల,డిసెంబర్ 5ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల పుణ్యక్షేత్రం పవిత్రతను కాపాడటంలో నిషేధిత వస్తువులు గానీ, నిషేధిత షూటింగ్‌లు గానీ జరపరాదు, అందుకు డ్రోన్‌కెమెరాలు కూడా ఎగురవేయకూడదు. అయితే నిబంధనలకు విరుద్ధంగా ఇద్దరు ఇస్కాన్ భక్తులు,ప్రవాస భారతీయులు సులక్షణదాస్, అర్జున్‌దాస్‌లు ఏకంగా డ్రోన్‌కెమెరాలను సంచుల్లో పెట్టుకుని శుక్రవారం ఉదయం తిరుమలకు చేరారు. అలిపిరి తనిఖీ కేంద్రంలో బ్యాగ్‌లు తనిఖీ చేసుకోకుండా వాహనంలో తిరుమలపైకి రావడంతో శిలాతోరణం పరిసర ప్రాంతాలు చిత్రీకరించారు. స్థానిక భక్తులు గమనించి విజిలెన్స్ సెక్యూరిటీ సిబ్బందికి సమాచారం అందించారు. వెంటనే ఏవిఎస్ఒ, తిరుమల 2టౌన్ పోలీసులు అక్కడకు చేరుకుని డ్రోన్ కెమెరాను స్వాధీనం చేసుకున్నారు. ఆ ఇద్దరినీ అదుపులోకి తీసుకుని విచారణ చేస్తున్నారు. కాగా ఇద్దరూ ప్రవాసభారతీయులు కావడం,పైగా తిరుమల సుందరీకరణ చిత్రీకరించడం నిషేధం అమలులో ఉన్న సమయంలో ఇలా చిత్రీకరణపై టిటిడి తీవ్రంగా చర్యలకు ఉపక్రమిస్తోంది. తిరుమల 2టౌన్ పోలీసులు డ్రోన్‌కెమెరాను పరిశీలించారు. తిరుమల పరిసరాలు, శిలాతోరణం సందర్శనీయ ప్రాంతాలు చిత్రీకరించడం పెద్ద వివాదంగా మారింది.

## అక్కగార్ల ఆశీస్సులతో కనుమదారిలో సురక్షిత ప్రయాణం : టిటిడి రవాణా విభాగం



**తిరుమల,డిసెంబర్ 5ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల నుండి తిరుపతికి వెళ్ళే మొదటికనుమదారిలో పూజలందుకుంటున్న అక్కగార్ల దేవత ఆశీస్సులతో యాత్రికులు సురక్షిత ప్రయాణం చేస్తున్నారని అర్చకులు, టిటిడి రవాణావిభాగం విశ్వాసం వ్యక్తం చేసింది. కార్తీకమాస శుక్రవారం రోజు ఏడుగురు అక్కగార్లదేవతలకు టిటిడి రవాణశాఖ ప్రత్యేక పూజలు నిర్వహించడం ఆనవాయితీ. శుక్రవారం ఉదయం కనుమదారిలోని గుడిలో టిటిడి సివిఎస్ఒ మురళీకృష్ణ, అన్నప్రసాదం డిప్యూటీ ఇఒ రాజేంద్ర, రవాణావిభాగం డిఎం లక్ష్మీప్రసన్న భక్తులు పాల్గొని పూజలు చేశారు. భక్తులకు ప్రసాద వితరణ జరిగింది.

## 23,29తో బాటు ఆ పదిరోజులు విఐపి బ్రేక్ దర్శనాలు రద్దు

**తిరుమల,డిసెంబర్ 5ప్రభాతవార్తప్రతినిధి:** ఏడుకొండల వేంకటేశ్వరస్వామి ఆలయంలో తిరుమలలో పదిరోజులు డిసెంబర్ 30నుండి 2026 జనవరి 8వతేదీ వరకు విఐపి బ్రేక్ దర్శనాలు రద్దుచేసినట్లు టిటిడి తెలిపింది. తిరుమల శ్రీవారి ఆలయంలో జరిగే అనేక పర్వదినాల నేపథ్యంలో విఐపి బ్రేక్ దర్శనాల రద్దుచేయడం జరిగిందని పేర్కొంది. డిసెంబర్ 23న కోయిల్ ఆళ్వార్‌తిరుమంజనం .29వతేదీ వైకుంఠ ఏకాదశికి ముందురోజు,ఆ తరువాత పదిరోజులు జనవరి 25న రథసప్తమి కారణంగా ప్రోటోకాల్ ప్రముఖులకు మినహాయించి విఐపి బ్రేక్ దర్శనాలు రద్దుచేయడం జరిగిందని తెలిపారు. భక్తులు ఈ సూచనలు పాటించి టిటిడికి సహకరించాలని కోరారు. ప్రకటించిన రోజుల ముందురోజుల్లో సిఫార్సు లేఖలు స్వీకరించబడవని తెలిపింది.

## రెండు రాష్ట్రాల ప్రజలు సంతోషంగా ఉండాలి: ప్రముఖులు



**తి రు మ ల , డి సెం బ ర్ 5ప్రభాతవార్తప్రతినిధి:** కలి య ుగ ప్ర త్య క్ష దై వ మ ్ ు తిరుమల శ్రీవేంకటేశ్వర స్వామి ఆశీస్సులతో తె లు గు ప్ర జ ల ం ద ర ూ సంతోషంగా ఉండాలని శ్రీవారిని వేడుకున్నట్లు ప్రముఖులు తెలిపారు. శుక్రవారం ఉదయం శ్రీవారిఆలయంలోనికి ఆంధ్రప్రదేశ్ స్వచ్ఛాంధ్రకార్పొరేషన్ ఛైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభిరామ్, తెలంగాణ ఎమ్మెల్యేమైనంపల్లి రోహిత్ వేర్వేరుగా ఆలయంలోనికి చేరుకున్నారు . టిటిడి అధికారులు స్వామివారి దర్శనం చేయించారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. టిటిడి ఆలయ అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

# పరకామణి, కల్తీనెయ్యికేసుల్లో విచారణ పేరుతో బెదిరించే ప్రయత్నం

## - గిఫ్ట్‌డీడ్ అని రవికుమార్ చెబుతున్నా అబద్ధాలు ప్రచారం : టిటిడి మాజీ ఛైర్మన్ భూమన



**తిరుపతి,డిసెంబర్ 5ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల పరకామణిలో చోరీ కేసు విషయం, కల్తీనెయ్యికేసుల్లో న్యాయస్థానాల ఆదేశాలతో కొందరు పోలీసు అధికారులు విచారణ పేరుతో బెదిరించే ప్రయత్నం చేస్తున్నారని, ఫోన్‌లోనే విచారణ చేయడం ఎంతవరకు సమ్మతమని మాజీ టిటిడి ఛైర్మన్, వైసిపి నేత భూమన కరుణాకర్‌రెడ్డి మండిపడ్డారు. పరకామణిలో జరిగిన చోరీ ఘటన తరువాత రవికుమార్ ఆస్తులను భగవంతునిపై విశ్వాసంతో గిఫ్ట్‌డీడ్ క్రింద దేవునికి రాసిస్తే దాన్ని రాజకీయం చేయడం ఎంతవరకు సమంజసమన్నారు. రవికుమార్ నుండి చిన్నపాటి టీ తాగినట్లు రుజువుచేసినా రాజకీయ సన్యాసం తీసుకుంటానని భూమన సవాల్ విసిరారు. కల్తీనెయ్యిపై సుప్రీంకోర్టులో, పరకామణి చోరీ కేసుపై హైకోర్టులో విచారణలు జరుగుతున్న సమయంలో శుక్రవారం తిరుపతిలో భూమన కరుణాకర్‌రెడ్డి మీడియా సమావేశం నిర్వహించి పలు అంశాలను వెల్లడించారు. పరకామణి కేసులో విచారణ జరగుతున్నట్లు న్యాయస్థానాలపై గౌరవం ఉన్న వ్యక్తిగా తన ఆవేదన చెబుతున్నాన్నన్నారు. న్యాయస్థానం ఆదేశాలతో సిఐడి ,ఏసిబి విచారణ చేయడం నిజమన్నారు.అయితే న్యాయస్థానం సూచించిన మేరకు విచారణ జరగలేదని ఆయన తెలిపారు. ఆధారాలు ఉన్నాయని అంటున్న వారిని ఎందుకు విచారణకు పిలవలేదని ఆయన ప్రశ్నించారు. ఆధారాలు ఉన్నాయని చెబుతున్న వారిని న్యాయస్థానం విచారణ చేయాలని కోరారు. ఎవరైతే ప్రభుత్వాన్ని ఇరుకున పెడుతున్నారో వారినే సిబిఐ అధికారులు విచారణకు పిలిచారని ,అందుకే ఈ విచారణ వక్రమార్గంలో జరిగిందని విమర్శించారు. విచారణ జరిగిన సమయంలో ఏం జరిగిందనే వివరాలు రాబడితే రహస్యంగా ఉంచాలిగానీ మరుసటిరోజే రాయిస్తున్నారని మండిపడ్డారు.

## ఆంధ్ర సరిహద్దు తమిళనాడులో మూడు ఏనుగులు మృతి

**కుప్పం, డిసెంబర్ 5 ప్రభాతవార్త** ఆంధ్రరాష్ట్ర సరిహద్దుల్లోని తమిళనాడు వేలూరు జిల్లాలో ఓ ప్రైవేట్ అటవీ ప్రాంతంలో మూడు ఏనుగులుమృతి చెందిఉండడాన్ని అక్కడి అటవీ అధికారులు గుర్తించిన సంఘటన వెలుగు చూసింది. ఏనుగుల కబేళాలుసంఘటనా స్థలిలో పడి ఉన్నట్లు గుర్తించారు. స ంఘటనపై తమిళనాడు అటవీశాఖ చీఫ్ వైల్డ్‌లైఫ్ వార్డెన్ రాకేష్‌కుమార్ వేలూరు జిల్లా అటవీ అధికారికి నివేదికఅందించారు. సంఘటనా స ్థలినుంచి అటవీ శాఖ ఉన్నతాధికారులు, అటవీ వెటర్నరీ అధికారులు ఫోరెన్సిక్ శాంపుళ్లనుసేకరించారు. ఈ సంఘటన భైమల ప్రాంతంలో జరిగినట్లు సమాచారం. సంఘటనా స్థలం తమిళనాడు వేలూరు సమీపంలోని కొండపల్లి రిజర్వ్ ఫారెస్ట్ పరిధిలో ఉండడంతో పాటు ఆంధ్ర ప్రాంతంలో ఉన్న కౌ ండిన్య వైల్డ్‌లైఫ్ శాంక్చురీకి దగ్గరగా ఉ ంది. ఈసంఘటన విషయం తెలుసుకున్న ఆంధ్ర రాష్ట్ర ప్రిన్సిపల్ చీఫ్ కన్జర్వేటర్ తమిళనాడు అటవీ అధికారులకు సహకారం అందించాలని అనంతపురం సిసిఎఫ్‌కు సూచించగా అనంతపురం సిసిఎఫ్ చిత్తూరు డివిజన్‌కుచెందిన పదిమంది అటవీ అధికారులతో ఓ బృందాని ్న నియమించారు.

# ఇంధన పరిరక్షణపై 14నుండి తొమ్మిది జిల్లాల్లో విద్యార్థులకు పోటీలు

## - ఎస్‌పిడిసిఎల్ సిఎండి శివశంకర్



**తిరుపతి,డిసెంబర్ 5ప్రభాతవార్తప్రతినిధి:** ఇంధన పరిరక్షణ ఆవశ్యకత అంశంపై ఎస్‌పిడిసిఎల్ పరిధిలోని తొమ్మిదిజిల్లాల్లో ప్రభుత్వ పాఠశాలల 9,10 తరగతుల విద్యార్థులకు పోటీలు నిర్వహిస్తున్నట్లు ఎస్‌పిడిసిఎల్ సిఎండి శివశంకర్ లోతేటితెలిపారు. శుక్రవారం ఆయన ఇంధన పరిరక్షణ ఆవశ్యకతపై కొన్ని వివరాలు తెలిపారు. సంస్థ పరిధిలోని తిరుపతి,చిత్తూరు, నెల్లూరు, కడప,అన్నమయ్య, అనంతపురం, సత్యసాయి,కర్నూలు, నంద్యాల జిల్లాల్లోని ప్రభుత్వ పాఠశాలల్లో 9,10తరగతులు చదువుతున్న విద్యార్థులకు ఈ పోటీల్లో పాల్గొనాలన్నారు. ఈ వారోత్సవాల్లో భాగంగా ఈనెల 14వతేదీ ఇంధన పరిరక్షణ అంశంపై వివిధ ప్రభుత్వ కార్యాలయాల వద్ద హోర్డింగ్‌లు ఏర్పాటు,కరపత్రాల పంపిణీ,14,15తేదీల్లో తిరుపతిలో సైన్స్ ఎగ్జిబిషన్‌లో స్టాల్స్ ఏర్పాటు జరుగుతుందన్నారు. 16వతేదీ పాఠశాలల్లో విద్యార్థులకు క్విజ్,వక్తృత్వపోటీలు ఉంటాయాన్నారు. 17వతేదీ ఆధునికసాంకేతికతతో స్మార్ట్ వీధిదీపాల నిర్వహణ, నీటిసరఫరా వ్యవస్థ అంశాలపై అవగాహన కల్పించేదుకు కళాశాలల విద్యార్థులకు సదస్సులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వారోత్సవాల సందర్భంగా తొలుత సంస్థ పరిధిలోని 9 జిల్లాల్లో డివిజనల్,సర్కిల్ స్థాయిల్లో నిర్వహించే క్విజ్, వక్తృత్వపు పోటీల్లో పాల్గొని గెలుపొందిన విద్యార్థులకు 16వతేదీ తిరుపతి నుండి ఆన్‌లైన్ ద్వారా ఫైనల్ రౌండ్ పోటీలు నిర్వహించడం జరుగుతుందన్నారు. 20వతేదీన బహుమతుల ప్రదాన కార్యక్రమం ఉంటుందన్నారు. ఈ పోటీల్లో పాల్గొనేందుకు 9,10తరగతులు చదువుతున్న విద్యార్థులు తమ పేరు, చిరునామా,మొబైల్ నంబర్,ఈమెయిల్ తదితర వివరాలను వాట్సాప్ నంబర్లు 8712480430కు 10వతేదీ సాయంత్రం 5గంటలలోపు ,సృజనాత్మకత ఆలోచనలతో తెలుగు,ఆంగ్ల భాషల్లో 2నిమిసాల నిడివితో వీడియోస్‌ను 8712480431కు డిసెంబర్ 16వతేదీ సాయంత్రం 5గంటల లోపు పంపించాలన్నారు.

## రాష్ట్ర అధికార భాషా సంఘం అధ్యక్షుడిగా సీనియర్ జర్నలిస్టు పూల త్రివిక్రమరావు ప్రభుత్వ ఉత్తర్వులు జారీ

**విజయవాడ,డిసెంబరు5,ప్రభాతవార్తప్రతినిధి:** మండలి వెంకట కృష్ణారావు ఏపీ అధికార భాషా సంఘానికి అధ్యక్షుడిగా సీనియర్ జర్నలిస్టు పూల త్రివిక్రమరావు(విక్రమ్)ను నియమిస్తూ ఏపీ ప్రభుత్వం గురువారం ఉత్తర్వులు జారీ చేసింది.విక్రమ్ పదవీ బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి రెండేళ్ళపాటు ఈ పదవిలో కొనసాగుతారని ఆదేశాల్లో వివరించింది.వీటితో పాటు అధికార భాషా సంఘం చేయాల్సిన కార్యకలాపాలపై ప్రభుత్వం మార్గదర్శకాలు జారీ చేసింది.అధికార కార్యక్రమాల్లో తెలుగు వినియోగంలో ప్రగతిని ఎప్పటికప్పుడు సమీక్షించాలని ప్రభుత్వం నిర్దేశించింది.అధికార భాషాభివృద్ధికి కోసం తగిన సిఫార్సులతో ప్రభుత్వానికి నివేదిక సమర్పించాలని ఆదేశించింది.ప్రభుత్వ కార్యాలయాలు,సంస్థలో తెలుగు వినియోగంపై తనిఖీలు చేయాలని ఆదేశించింది.ఈ మేరకు యువజన ,పర్యాటక, సాంస్కృతిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అజయ్ జైన్ ఉత్తర్వులు జారీ చేసారు,విక్రమ్ ఇటీవల సీఎం చంద్రబాబును తనను అధికార భాషా సంఘం ఛైర్మన్ నియమించారు.

## మెరుగైన విద్యాబోధనకే ఉన్నత ఆశయంతో పిటిఎం

### - తిరుపతిలో స్వచ్ఛాంధ్రకార్పొరేషన్ ఛైర్మన్ పట్టాభి



**తిరుపతి,డిసెంబర్ 5ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్‌లో ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన,నాణ్యతతోకూడిన విద్యాబోధనకే తల్లిదండ్రులు ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశం జరుపుకోవడం శుభపరిణామమని రాష్ట్ర స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ఛైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభిరామ్ తెలిపారు. ఇలాంటి కార్యక్రమాల ద్వారా మరింతగా ఉపాధ్యాయులను ప్రోత్సహించినట్లవుతుందన్నారు. పిల్లలను పాఠశాలలకే పంపుతున్నామనే భావనతో గాకుండా మన పిల్లలు ఏం చదువుతున్నారు, వారి విద్యాభ్యాసం, వారిలోని మేధస్సును నేరుగా తెలుసుకునే అవకాశం కలుగుతుందన్నారు. రాష్ట్రంలో ప్రతిచిన్నారి చదువుకోవాలనే ఆశయంతో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, రాష్ట్రవిద్యాశాఖమంత్రి నారాలోకేశ్ ప్రతి పాఠశాలకు మౌలిక వసతులు కల్పించారన్నారు. విద్యార్థులను చదువుపైనేగాక క్రీడల్లోనూ రాణించేలా అవసరమైన సౌకర్యాలు కల్పిస్తున్నారన్నారు. తన చిన్నవయస్సులో పాఠశాలలో చదువుకున్న రోజులను పట్టాభి విద్యార్థులను చూసి గుర్తుచేసుకున్నారు. శుక్రవారం ఉదయం తిరుపతిలోని జవహరలాల్ నెహ్రూ ఉన్నతపాఠశాలలో జరిగిన పిటిఎంలో అనంతరం విద్యార్థులను పలకరించి వారు చదువుకున్న అంశాలను, ఉపాధ్యాయుల విద్యాబోధన తెలుసుకున్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర పచ్చదనం, సుందరీకరణ ఛైర్‌పర్సన్ ఎం.సుగుణమ్మ, ఎమ్మెల్యే శ్రీనివాసులు, తిరుపతి జిల్లాకు చెందిన టిడిపి రాష్ట్రపార్టీ, జిల్లా పార్టీ నాయకులు వి.పుష్పావతియాదవ్, వట్టికుంట చిన్నబాబు, బుల్లెట్‌రమణ, ఊట్లసురేంద్రనాయుడు, ఆర్‌సి మునికృష్ణ, మునిశేఖర్‌రాయల్, మన్నెం శ్రీనివాసులు, సుబ్రమణ్యం, కెవి రమణ, విశ్వనాథం, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## విధుల్లో నిరక్ష్యంపై నరసరావుపేట ప్రభుత్వ వైద్యుడి సస్పెన్షన్

### సిఎం చంద్రబాబు ఆదేశాల మేరకు వైద్య ఆరోగ్య శాఖ చర్యలు

**విజయవాడ,డిసెంబరు5,ప్రభాతవార్తప్రతినిధి:** విధుల్లో తీవ్ర నిరక్ష ్యం వహించిన నరసరావుపేట ప్రభుత్వ ఆస్పత్రిలోని సివిల్ అసిస్టెంట్ సర్జన్ డాక్టర్ టి. నారాయణ స్వామిని ప్రభుత్వం సస్పెండ్ చేసింది. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు వైద్యారోగ్య శాఖ ఈ ఉత్తర్వులు జారీ చేసింది. గత నెల 26 తేదీన నరసరావుపేట ప్రభుత్వ ఆస్పత్రిలో ఓ మహిళకు ట్యూబెక్టమీ ఆపరేషన్ నిర్వహించి నిరక్ష ్యంగా వ్యవహరించిన ఘటనపై విచారణ జరిపిన అనంతరం ప్రభుత్వం ఆయన పై సస్పెన్షన్ వేటు వేసింది. ఆపరేషన్ చేసి మహిళ శరీరంలో తీవ్ర నిరక్ష ్యంతో సర్జికల్ బ్లేడ్ ను వదిలేసినట్టు తరువాత జరిపిన వైద్య పరీక్షల ద్వారా వెలుగు చూసింది. ఆపరేషన్ చేసిన డాక్టర్ నారాయణ స్వామి తన విధుల్లో తీవ్ర నిరక్ష ్యం వహించారని ప్రాథమిక విచారణ నివేదిక పేర్కొంది. ఘటన గురించి తెలుసుకున్న ముఖ్యమంత్రి చంద్రబాబు విధుల్లో నిరక్ష ్యం వహించిన వైద్యుడిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. సీఎం ఆదేశాల మేరకు నరసరావుపేట ప్రభుత్వ ఆస్పత్రి సివిల్ అసిస్టెంట్ సర్జన్ డాక్టర్ టి.నారాయణ స్వామిని సస్పెండ్ చేస్తూ వైద్యారోగ్య శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. బాలయ్యనగర్‌కు చెందిన రమాదేవి (22) అనే యువతి గత నెల 25న చిన్న ఆపరేషన్ కోసం ఆసుపత్రిలో చేరారు. డాక్టర్ నారాయణ స్వామి ఆమెకు శస్త్రచికిత్స చేశారు. అయితే, ఆపరేషన్ సమయంలో ఆయన, సిబ్బంది తనతో కఠినంగా వ్యవహరించారని, చెంపపై కొట్టారని బాధితురాలు కన్నీటిపర్యంతమైంది. ఆపరేషన్ తర్వాత తొడలో తీవ్రమైన నొప్పి వస్తోందని చెప్పినా, అది సహజమే అని డాక్టర్లు కొట్టిపారేశారు. నొప్పి భరించలేక ఈ నెల 5న (శుక్రవారం) స్కానింగ్ తీయించగా, కుటుంబ సభ్యులు షాక్ అయ్యారు. ఆమె తొడ భాగంలో ఒక సర్జికల్ బ్లేడు ఉండిపోయింది. దీనిపై బాధితురాలి బంధువులు ఆసుపత్రి వద్ద ఆందోళనకు దిగారు. ఉచిత వైద్యం అని చెప్పి రూ.2,500 లంచం కూడా తీసుకున్నారని ఆరోపించారు. ఈ విషయంలో సీఎం చంద్రబాబు తీవ్రంగానే స్పందించారు.ఆయన ఆదేశాలపై వైద్యారోగ్య శాఖ డాక్టర్‌ను సస్పెండ్ చేసింది.

# కలకటవారిపల్లెలో స్క్రబ్ టైపస్ కేసు!

**సదుం, డిసెంబర్ 5 ప్రభాతవార్త :** మండల పరిధిలోని అమ్మగారిపల్లి పంచాయతీ కలకటవారిపల్లెలో స్క్రబ్ టైపస్ కేసును గుర్తించినట్లు చెరుకువారిపల్లె పీహెచ్సీ వైద్యాధికారి డాక్టర్ చరణ్ తెలిపారు. దీని నివారణ కోసం వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో నివారణ చర్యలు చేపట్టినట్లు ఆయన పేర్కొన్నార. ప్రస్తుతం కేసు ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉందని వ్యాధిపై అవగాహన కల్పించారు.

గ్రామం యందు మలాథిన్ క్రిమి సంహారక ద్రావణం పిచికారి చేయించారు. ప్రజలకు ఆరోగ్య విద్య ద్వారా అవగాన కల్పించారు. కార్య క్రమంలో మలేరియా సబ్ యూనిట్ అధి కారి విద్యా సాగర్, ఆరోగ్య పర్య వేక్షణ అధి కారి నీల కంత, పంచా యతీ కార్య దర్శి చలపతి ,ఆరోగ్య కార్యకర్త సర స్వతి, ఆశా కార్య కర్తలు హేమ లత, మానస పాల్గొన్నారు

# పరకామణి కేసులో కీలక ట్విస్ట్!

## లోక్‌అదాలత్‌లో రాజీ చిన్నవిషయం కాదన్న ధర్మాసనం -11వతేదీకి విచారణ వాయిదా

**తిరుపతి,డిసెంబర్ 5ప్రభాతవార్తప్రతినిధి:** భక్తులు కానుకలుగా సమర్పించి లెక్కించే పరకామణిభవనం నుండి అమెరికన్ డాలర్లు చోరీ కేసులో హైకోర్టు ధర్మాసనం ఆదేశాలు ఉక్కిరిబిక్కిరి చేస్తోంది. ఈ చోరీ కేసులో లోక్‌అదాలత్‌తో రాజీకుదుర్చుకోవడం చిన్నవిషయమేమీ కాదని హైకోర్టు డివిజన్ బెంచ్ కీలక వాఖ్యలు చేసింది. ఈ కేసులో సింగిల్ జడ్జి ఇచ్చిన ఉత్తర్వులను సవాల్‌చేస్తూ నిందితుడు రవికుమార్ దాఖలు చేసిన అప్పీల్‌పై ధర్మాసనం విచారణ చేపట్టింది. విచారణలో సతీశ్‌కు సంబంధించిన కేసు లోక్‌అదాలత్‌లో రాజీకి అవకాశం లేదని సింగిల్ జడ్జి ఇచ్చిన తీర్పును ధర్మాసనం సమర్థించింది. సింగిల్‌జడ్జి ఉత్తర్వుల్లో తప్పేముందని, అది కేవలం ప్రాథమిక అభిప్రాయం మాత్రమేనని పిటిషనర్‌ను ప్రశ్నించింది. ఆలయాల ప్రయోజనాలను కాపాడటంలో కోర్టులే మొదటిసంరక్షకులుగా వ్యవహరిస్తాయని ధర్మాసనం స్పష్టంచేసింది. పరకామణి చోరీ వంటి తీవ్రమైన కేసులో రాజీకుదుర్చుకోవడాన్ని అంత తేలిగ్గా తీసుకోలేమని అభిప్రాయపడింది. రవికుమార్ దాఖలు చేసిన అప్పీలుపై తదుపరి విచారణను ఈనెల 11వతేదీగురువారానికి వాయిదా వేసింది.

# దేవ్ జీ, మల్లా రాజిరెడ్డి మాతోనే ఉన్నారు, వారు లొంగిపోయేందుకు ఎలాంటి ఒప్పందం చేసుకోలేదు

## - విజయవాడ వ్యాపారస్తుల కుట్ర కారణంగానే హిడ్మాను పోలీసులు హత్యచేసారు: మావోయిస్టుల లేఖ

**విజయవాడ,డిసెంబరు 5,ప్రభాతవార్తప్రతినిధి:** మావోయిస్టు అగ్రనేత హిడ్మా మృతిపై ఆ పార్టీ దండకారణ్య స్పెషల్ జోనల్ కమిటీ (డీకేఎస్‌జడ్‌సీ) సంచలన విషయాలు వెల్లడించింది. కమిటీ కార్యదర్శి వికల్ప్ పేరుతో విడుదల చేసిన ఓ లేఖలో, హిడ్మాది ఎన్‌కౌంటర్ కాదని, అది పక్కా ప్రణాళికతో చేసిన హత్యేనని ఆరోపించింది. హిడ్మా ఆచూకీని దేవ్ జీ పోలీసులకు చెప్పారన్న వార్తలను పార్టీ తీవ్రంగా ఖండించింది. "దేవ్ జీ, మల్లా రాజిరెడ్డి మాతోనే ఉన్నారు. వారు లొంగిపోయేందుకు ఎలాంటి ఒప్పందం చేసుకోలేదు. హిడ్మా సమాచారాన్ని దేవ్ జీ పోలీసులకు చెప్పారనేది పూర్తిగా అవాస్తవం" అని లేఖలో స్పష్టం చేశారు. హిడ్మా హత్యకు నలుగురు వ్యక్తులు కారణమని, వారిలో అడవి నుంచి బయటకు వచ్చిన కోసాల్ అనే వ్యక్తి ప్రధాన సూత్రధారి అని పేర్కొన్నారు. అతనితో పాటు విజయవాడకు చెందిన ఓ కలప వ్యాపారి, ఫర్నిచర్ వ్యాపారి, మరో కాంట్రాక్టర్ ఉన్నారన్నారు.

GREATER VISAKHAPATNAM MUNICIPAL CORPORATION
Tender Notice No.29/2025-26/CE/SE(Works- III)/EE-VB/GVMC, Dt:03.12.2025(Item 01 to 02)

| | |
|---|---|
| No. of Works | : 02 Nos (Two), |
| Value of Works (ECV) | : Rs.6,61,93,147/- |
| Downloading Starting Date | : 05.12.2025 @ 10.00 P.M., |
| Date of Opening Tenders | : 20.12.2025 @ 02.00 P.M., |

Further details at http://www.apeprocurement.gov.in
O/o the Chief Engineer, GVMC. Sd/- Commissioner, GVMC

తెలంగాణ ప్రభుత్వం
అటవీ శాఖ - ములుగు జిల్లా
పత్రికా ప్రకటన
ఆర్.సి.నం. 2328/2025/యస్ 5, తేది: 04.12.2025
ఈ కార్యాలయము పత్రికా ప్రకటన తేది: 22.11.2025నకు కొనసాగింపుగా ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా గ్రామ పంచాయతీ ఎన్నికల కారణంగా అటవీ మండలాధికారి, ములుగు, తాద్వాయి మరియు ఏటూరు నాగారం డివిజన్ పరిధిలో గల ప్రభుత్వ అక్రమ కలప మరియు ఇసుక రవాణా చేయుచూ పట్టుబడి ప్రభుత్వపరము చేయబడిన (29) వాహనములు, తేది: 18.12.2025 రోజున అవి ఉన్న యదాస్థితిలో టెండరు ద్వారా వేలము చేయబడుచున్నవి. వేలమునకు సంబంధించిన నియమ నిబంధనలను టెండరు 2328/2025/S5, తేది: 22.11.2025లో పొందు పరుచబడినది. టెండరు దరఖాస్తు ఫారములను జిల్లా అటవీ అధికారి కార్యాలయము, ములుగు యందు కార్యాలయ పని వేళలలో పొందగలరు. కావున వేలములో పాల్గొనదలచిన వారు తేది: 17.12.2025 సా.05.00 గం.లలోపు టెండర్లను జిల్లా అటవీ అధికారి, ములుగు వారి కార్యాలయములోని టెండరు డబ్బాలో వేయగలరు. అట్టి టెండర్లను తేది: 18.12.2025 రోజు ఉ.11.00 గం.లకు తెరువబడును. సం/- జిల్లా అటవీ అధికారి, ములుగు జిల్లా
DIPR.No.11750-PP/CL/Advt/1/2025-26, తేది: 05.12.2025

6 -12 pg4FF.qxd:6 -12 pg4FF.qxd 1/1/02 6:46 AM Page 1



జాతీయ ప్రగతి అంటే వ్యక్తుల శ్రమ, శక్తి, నిజాయితీ, జాతీయ పతనం అంటే వ్యక్తుల సోమరితనం, స్వార్థం, దుర్గుణం.

-మార్షల్

# 'ఇండిగో' పరీక్ష!

దేశీయ విమానసర్వీసుల్లో నెలకొన్న అంతరాయం దేశవ్యాప్తంగా విమాన ప్రయాణీకులకు తీరని ఇక్కట్లు తెచ్చిపెట్టాయి. చౌకధరల విమానయానసంస్థగా పేరున్న ఇంటర్‌గ్లోబ్ ఏవియేషన్ సంస్థ నడుపుతున్న ఇండిగో విమానసర్వీసులకు తీవ్రస్థాయిలో అంతరాయం కలిగింది. అంతేకాకుండా నాలుగురోజులుగా వందలాది విమాన సర్వీసులు నిలిచిపోయాయి. ప్రయాణీకులు ఎయిర్‌పోర్టుల్లోనే పడిగాపులు పడి వేచి ఉంటున్నా సమస్యకు పరిష్కారం లభించలేదు. ఎక్కువ ధరలతో విమానయానం చేయవచ్చని తలపోసిన సర్కారు దేశంలోకి అనేక సంస్థలను ప్రోత్సహించింది. మరికొన్ని అయితే దేశీయ సంస్థలతో జతకట్టి మనీవచ్చాయి.మొత్తం జెట్ ఇన్ అయిన తర్వాత విమాన సర్వీసులు రద్దుచేస్తున్నట్లు ప్రకటించడం అసహనం పెంచింది. సిబ్బంది కొరత, పైలట్లకు శిక్షణలో డైరెక్టర్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ డిజిసిఎ విధించిన ఆంక్షలు వంటివి ఇండిగో సర్వీసులకు అడ్డంకులు తెచ్చిపెట్టాయని కంపెనీ వాదిస్తోంది. గడచిన నెలలోనే ఈసంస్థకు చెందిన మొత్తం 1232 విమాన సర్వీసులు రద్దయ్యాయి. వివిధ విమానాశ్రయాల్లోని పార్కింగ్ ప్రాంతాలను కూడా ఇండిగో విమానాలు ఆక్రమించుకోవడంతో ఇతర ఎయిర్‌లైన్స్‌కు సైతంవిపరీత జాప్యం కలిగింది. పైలట్లకు విశ్రాంతి, విధుల్లో నిబంధనల నుంచి ఫిబ్రవరి మొదటి వారం వరకూ మినహాయింపు ఇవ్వాలంటూ ప్రభుత్వం కోరింది. ఈలోపు సిబ్బంది కొరత, శిక్షణ పొందిన పైలట్లు రావడంలో జాప్యం వంటివి ఇండిగోకు తీరని నష్టాలు తెచ్చిపెట్టింది. ప్రణాళికా లోపాలవల్ల తగినంతమంది సిబ్బందిని రాబట్టుకోలేకపోయింది. దీనికితోడు ఇటీవల తరచూ జరుగుతున్న సాంకేతిక లోపాలు, విమాన ప్రమాదాలు, అత్యవసర ల్యాండింగ్ సంఘటనలతో డిజిసిఎ విమానయాన సంస్థలకు ఖచ్చితమైన మార్గదర్శకాలు జారీచేసింది. ఒక్క దేశీయ సర్వీసుల్లోనే ఇలా జాప్యం, లేదా రద్దుచేయడం వంటివి సంభవించడం వ్యూహాత్మకంగానే జరిగాయని ప్రయాణీకులు ఆక్రోశిస్తున్నారు. అంతర్జాతీయ సర్వీసుల్లో ఆదాయం ఎక్కువగా ఉంటున్నందున ఆ సర్వీసులను మినహాయించి కేవలం దేశీయ సర్వీసులపైనే విధించడం కంపెనీ వ్యూహాత్మక చర్యలేనన్న ప్రయాణీకుల ఆరోపణలకు ఇండిగో జవాబుదారీ కాలేకపోయింది. రానురాను ఇండిగో సర్వీసుల సమస్య ప్రస్తుత శీతాకాల సమావేశాలను కూడా కుదిపేసేస్థాయికి చేరింది. హోంమంత్రి, పౌరవిమానయాన మంత్రులు ఎప్పటికప్పుడు సమీక్షించినా పరిస్థితిలో మార్పులు రాలేదు. గడచిన నాలుగు రోజుల్లోనే 550కిపైగా విమానసర్వీసులు అప్రకటితంగా రద్దుచేయడంపై ప్రజాప్రతినిధులు సైతం జవాబుదారీ కావాల్సివస్తోంది. పౌరవిమానయాన చరిత్రలో ఇంతభారీ ఎత్తున విమానసర్వీసులు రద్దుకావడం ఇదేప్రథమం. ఫ్లైట్ డ్యూటీ టైమ్ లిమిటేషన్స్(ఎఫ్‌డిటిఎల్)నుంచి ఉపశమనం కావాలని మొదటినుంచి ఇండిగో పట్టుబడుతోంది. పైలట్లకు విశ్రాంతి సమయం 36నుంచి 48 గంటలకు పెంచింది. ఇప్పుడు ఈ వీక్లీరెస్ట్‌ను సెలవుగా పరిగణిస్తున్నట్లు డిజిసిఎ ప్రకటించింది. అయితే ఎఫ్‌డిటిఎల్ ప్రకారం వీక్లీ రెస్ట్‌ను సెలవుగా పరిగణించడానికిలేదు. వీక్లీరెస్ట్‌పీరియడ్, సెలవులు వేర్వేరుగా చూస్తారు.పైలట్ల అలసట సమస్య పరిష్కారానికి డిజిసిఎ ఈ కఠిన నిబంధనలు తెచ్చింది. అలాగే పైలట్లు వరుసగా రెండుకంటే ఎక్కువ రాత్రి షిఫ్ట్‌లు పనిచేయకూడదన్న నిబంధనను ప్రస్తుతం పక్కన పెట్టింది. ప్రతి పక్షం రోజులకు ఒక పర్యాయం నిబంధనలు సమీక్షించే డిజిసిఎ కొంతమేర దిగివచ్చినా పరిస్థితుల్లో మార్పురాలేదు. దేశీయ సర్వీసుల్లో గిట్టుబాటు కావడం లేదన్న సాకుతో సర్వీసులు,నిబంధనల పేరిట వందలాది సర్వీసులు రద్దుచేసారని ప్రయాణీకులు చెప్తున్నారు. ఇండిగో ప్రభావం ఇప్పుడు దేశంలోని మెట్రోనగరాల సర్వీసులపై పడింది. ఢిల్లీ, ముంబయి, చెన్నై, కోల్‌కత్తా, అహ్మదాబాద్, లక్నో, హైదరాబాద్ వంటి నగరాల్లోని ప్రయాణీకులకు తీవ్ర అసహనం రేకెత్తిస్తోందనే చెప్పాలి. రౌండ్‌ట్రిప్ టికెట్ ధరలు కూడా ఒక్కసారిగా పెరిగిపోయాయి. రూ.20 వేలనుంచి ఏకంగా రౌండ్‌ట్రిప్ ఏకంగా రూ.92 వేలవరకూ ఉంది. ఇండిగో వెబ్‌సైట్‌నుపరిశీలిస్తే సుమారు 2200 సర్వీసులవరకూ నడుపుతోంది. దిగ్గజ సంస్థ ఎయిరిండియా కంటే రెండురెట్లు ఎక్కువే. ఈ కంపెనీకి సాంకేతిక సమస్యలు, సిబ్బంది కొత్తరోస్టర్‌నియమాలు వంటి వాటితో సతమతమవుతోంది.ఇండిగో పరిస్థితి శీతాకాల పార్లమెంటు సమావేశాల్లో విపక్షాలకు పెద్ద అస్త్రం లభించినట్లయింది. ప్రభుత్వరంగ గుత్తాధిపత్యమే కారణమంటూ విపక్షనేతలు అస్త్రాలుసంధిస్తున్నారు.విమానయాన సంస్థల్లో కేవలం ఒక్క ఇండిగోకు మాత్రమే ఈ సమస్య ఎందుకు వచ్చింది. నిన్నమొన్నటివరకూ విండోస్ బ్రేక్‌డౌన్ కారణంగా ప్రధాన ఎయిర్‌పోర్టుల్లో సర్వీసులు స్తంభించిపోయాయి.ఈ సమస్య నుంచి గట్టెకుతున్న తరుణంలో కేవలం ఒక్క ఇండిగోలోనే వందలాది సర్వీసులు నిలిచిపోవడం దేశంలోని 50శాతానికిపైగా ప్రయాణీకులకు అపారనష్టం కలిగించిందనడంలో సందేహం లేదు. ప్రభుత్వపరంగా ప్రవేశపెట్టిన కొత్త నిబంధనలే ఇందుకు కారణమా? విమానసంస్థల మధ్య నెలకొన్న పోటీ, గుత్తాధి పత్యమే కారణమా? లేక ఏదైనా కుట్రకోణం ఉందా? లేక సిబ్బంది కొరత ఆ సంస్థను పట్టిపీడిస్తోందా అన్నఅంశాలపై ఇప్పటికీ స్పష్టతరాలేదు. ఆలస్య మైనా ప్రభుత్వం స్పందించి ఉన్నతస్థాయి దర్యాప్తునకు ఆదేశించడం కొంత ఊరటనిచ్చే అంశం. అలాగే పూర్తిస్థాయిలో కంట్రోల్ రూమ్‌ను కూడా ప్రారంభించి తక్షణ పరిష్కారానికి పూనుకోవడంద్వారా విమర్శల నుంచి తప్పించుకోగలిగిందని భావించవచ్చు.

గొప్ప పనులు చేయాలంటే కావలిసింది శక్తి కాదు, ఓపిక, ఆత్మవిశ్వాసం.



ఐ.జాన్సన్

ఎక్కువ మంది విమర్శిస్తారు, కొద్ది మంది ప్రశంసిస్తారు, బహుకొద్ది మంది ప్రోత్సహిస్తారు.



రామకృష్ణ పరమహంస

# ప్రజావాక్కు



### దేశం పట్ల ఐక్యత ఉండాలి

హైదరాబాద్‌లోని రవీంద్రభారతి ప్రాంగణంలో పద్మభూషణ్ శ్రీపతిపండితారాధ్యుల బాలసుబ్రహ్మణ్యం విగ్రహం ఏర్పాటు చేయకూడదనే కొందరి నిరసనలు విస్మయం కలిగిస్తున్నాయి. బాలసుబ్రహ్మణ్యంప్రఖ్యాత గాయకుడిగా ఆయన కీర్తి విశ్వవిదితం. అలాంటి వ్యక్తివిగ్రహం ఏర్పాటు విషయంలో ప్రాంతీయ భావనలు రేకెత్తటం పట్ల అనేకులు ఆందోళనలో ఉన్నారు.బాలసుబ్రహ్మణ్యం గళం వినని తెలుగువాడు ఉండడు. తన గాత్రంతో ఎంతో మందిని ఆహ్లాదపరచి, స్వాంతన చేకూర్చినటువంటి వ్యక్తి మన బాలసుబ్రహ్మణ్యం. సంగీతానికి,కళలకు ప్రాంతీయత ఆపాదించటం ఆమోదించదగ్గ పరిణామం కాదు. తమిళనాడు రాజధాని చెన్నై మహానగరంలో ఒక వీధికి బాలసుబ్రహ్మణ్యం పేరు పెట్టి అక్కడి ప్రభుత్వం గౌరవించింది. రెండు రాష్ట్రాలుగా విడిపోయిన తెలుగువారు తెలంగాణా రాష్ట్రంలో ఆంధ్రా ప్రాంత వ్యక్తి విగ్రహం ఏర్పాటును వ్యతిరేకించటం ఎంతో విచారకరం.

- కప్పగంతు వెంకట రమణమూర్తి, సికింద్రాబాద్

### మందుబాబుల ఆగడాలు

బహిరంగ ప్రదేశాల్లో మద్యంప్రియుల ఆగడాలు శృతిమించిపోతూ వున్నాయి. బహిరంగ మద్యపానం చేస్తే చర్యలు తప్పవు. ఎవరూ ఆరుబయట ప్రదేశాల్లో తాగొద్దు. మద్యం మత్తులో వాహనాలు నడపొద్దని అధికారులు హెచ్చరిస్తూనే ఉన్నారు.అయినా,క్షేత్రస్థాయిలో ఎలాంటిఫలితం కనిపించడంలేదు.దీనికితోడు అధికారులతనిఖీలు అంతంతమాత్రమే. దీంతో మందుబాబులకు పూర్తిస్వేచ్ఛ లభించినట్లయింది. కాస్త చీకటిపడితే జనావాసాల్లోనే మద్యం తాగుతున్నారు.

- కామిడి సతీష్ రెడ్డి, భూపాలపల్లి జిల్లా

### ప్రజల సహకారంతోనే మార్పు సాధ్యం

పర్యావరణం అంటే మనందరి ప్రాణాధారం.అది కేవలం ప్రకృతితో సంబంధంఉన్న విషయంకాదు,మన ఆరోగ్యం, మన భవిష్యత్తు అంతా దానిపైనే ఆధారపడి ఉన్నాయి. కాలుష్య గాలి, మలిన జలాలు, నాశనమవుతున్న భూమి ఇవన్నీ ప్రకృతిని మాత్రమే కాదు, మన సమాజాన్నీ నిశ్శబ్దంగా దెబ్బతీస్తున్నాయి.అనారోగ్యాలు పెరుగుతున్నాయి. జీవనప్రమాణాలు తగ్గిపోతున్నాయి. నిజమైన మార్పు ప్రజల సహకారంతోనే సాధ్యం అవుతుంది.

- కె.రామారావు, నల్గొండ

### ఎంత ఉపయోగమో అంత ప్రమాదకరం

దేశపురోభివృద్ధికి ఈ కృత్రిమమేథ ఎంతగానో తోడ్పడుతుందని మేధావులు, రాజకీయ నాయకులు స్పష్టంగా చెబుతున్నారు. ఇది నాణేనికి ఒక ప్రక్కమాత్రమే. ఈమేథను సైబర్ క్రిమినల్స్ మరింత ఎక్కువగా ఉపయోగిస్తున్నారు.ప్రజలను ఏలా మోసం చేసి వారిబ్యాంకుల్లో ఉన్న డబ్బును సులభంగా దొంగిలించాలో అనేక కొత్త పద్ధతులను కని పెడుతున్నారు. డిజిటల్ అరెస్టులు అనేవి లేవు. మొర్రో అని ప్రభుత్వాలు, పోలీసులు అన్ని మీడియాల ద్వారా ఎలుగెత్తి చాటుతున్నా బాగా చదువుకున్న ఆడవారు, మగవారు క్రిమినల్స్ ఉచ్చులో పడుతున్నారు. ఆడవారి ఫోటోలను సంపాదించి మార్ఫింగ్ చేసి అసభ్యంగా చూపిస్తూ బ్లాక్ మెయిల్ చేసి భయపెట్టి డబ్బు గుంజు కొంటున్నారు. కృత్రిమ మేధ ఎంత ఉపయోగకరమో అంతకన్నా ఎక్కువ ప్రమాదకరం అనే వాస్తవాన్ని సాంకేతిక నిపుణులు కూడా తమ వ్యాసాలలో వ్యక్తం చేశారు.

-ఎన్. రామలక్ష్మి సికింద్రాబాద్

### ఆరోగ్య కేంద్రాలను ఏర్పాటు చేయాలి

గ్రామీణ ప్రాంతాలలో ప్రాథమిక ఆరోగ్యకేంద్రాల స్థాయిని బలోపేతంచేయడం సుస్థిరమైన గ్రామీణ ఆరోగ్యానికి మూలాధారం. దేశంలో సుమారు 70శాతం ప్రజలు గ్రామాలలో నివసిస్తున్నప్పటికీ,అక్కడ నాణ్యమైన ఆరోగ్య సదుపాయాల కొరత తీవ్రంగా ఉంది.ఈకొరత కారణంగానే అనేక ఆరోగ్య సమస్యలు ఉత్పన్నమవుతున్నాయి. ప్రభుత్వం వివిధకార్యక్రమాల ద్వారా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల అభివృద్ధికి నిరంతరం ప్రయత్నిస్తోంది. నేషనల్ రూరల్ హెల్త్ మిషన్, ఆయుష్మాన్ భారత్ వంటి ప్రతిష్టాత్మక కార్యక్రమాలు గ్రామీణప్రాంతాల్లో ఆరోగ్య కేంద్రాలను మెరుగు పరచడంపై ప్రత్యేకంగా దృష్టి సారించాయి. నాణ్యమై సేవలకు చర్యలు అవసరం.

-సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

### మానవ వనరుల వినియోగం అవసరం

గత ఐదేళ్లలో అయిదుగురు ప్రధానులు మారి చైనా వేసిన వలకు చిక్కిన నేపాల్ చేప లాగా గిలగిల కొట్టుకొని ఒడ్డున పడి ఇప్పుడు ఇప్పుడే తెరుకుంటున్న తరుణంలో నిరుద్యోగ సమస్య పులి మీద పుట్రా లాగా సంభవించింది. ఏ దేశమైన అభివృద్ధి సాధించాలి అంటే మానవ వనరుల వినియోగం తప్పనిసరి. మానవ వనరుల వినియోగం సాధించాలి అంటే వారి జీవికకు ఉద్యోగం అవసరం. ఉపాధి కల్పనతో యువ వనరులను ఉపయోగించుకోవచ్చు.

-అవినాష్ భారత్, జనగాం

మన వి | ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు e-mail: editpage@vaartha.com

# పాలకుల నిర్వాకంతో వెక్కిరిస్తున్న ధరలు

**ముఖ్యంగా అదుపు తప్పిపోతున్న ధరలను నియంత్రించడంలో పాలకులు ఘోరంగా విఫలమవుతున్నారు. ప్రతిపక్షాలు కూడా ఈ విషయంలో ఆశించిన మేరకు శ్రద్ధచూపడం లేదు. చివరకు ప్రజాసమస్యలను కూలకషంగా చర్చించి పరిష్కారం వైపు అడుగులు వేయడానికి చేయూతనిచ్చే ప్రజాస్వామ్యానికి పట్టుగొమ్మలైన శాసనసభలు, లోక్‌సభ, రాజ్యసభల్లో కూడా ధరల సమస్య చర్చకు చోటు దక్కడం లేదు. సమగ్ర చర్చల సంగతి దేవుడెరుగు. కనీసం ఇటీవల కాలంలో ప్రస్తావన కూడా రాకపోవడం దురదృష్టకరం. ఉన్న డబ్బును ఎలా ఖర్చుపెట్టాలో తోచనివారికి నల్లధనస్వాములకు ఏ వస్తువు ధర ఎంత పెరిగినా, చీకుచింత ఉండకపోవచ్చు కానీ, కూలినాలి చేసుకునేవారు, రెక్కాడితే డొక్కాడనివారు, నెల జీతం మీదనే ఆధారపడి జీవనం సాగించే మధ్యతరగతి పరిమితి ఆదాయం గలవారిదే సమస్య అంతా.**

దామెర్ల సాయిబాబ

పాలక, ప్రతిపక్ష పార్టీల నేతలు వ్యూహాలు, ప్రతి వ్యూహాలతోనే కాలం గడుపుతున్నారే తప్ప సామాన్య ప్రజలకు ఆందోళన కలిగించే సమస్యలపై దృష్టి సారించలేకపోతున్నారు. ప్రజలపై ఎలా భారం వేసి ఆదాయాన్ని పెంచుకోవాలన్నదే ధ్యేయంగా ప్రభుత్వంలోని నేతలు ఆలోచిస్తుంటే వేసిన భారాన్ని ప్రభుత్వానికి వ్యతిరేకంగా మార్చడానికి ప్రతిపక్ష నేతలు సకల ప్రయత్నాలు చేస్తున్నారు. అంతేకానీ సమస్యల పరిష్కారానికి రాజకీయాలకు అతీతంగా త్రికరణశుద్ధిగా పనిచేయలేకపోతున్నారు. ఇటీవల కాలంలో అవీఇవి అని కాదు, అన్ని వస్తువుల ధరలు పెంచే కార్యక్రమం ఉధృతమైంది. గతప్రభుత్వాల కాలంలో పెంపు కార్యక్రమం లేదని చెప్పడం లేదు. అప్పుడు కూడా ఉంది. గతంలో పాలకులు విద్యుత్, బస్సు చార్జీలు పెంచినప్పుడు ఆనాడు ప్రతిపక్షంలో ఉన్న పార్టీలు ఇది అన్యాయం, అక్రమం అంటూ నినదించి ప్రజలను సమీకరించి ఉద్యమానికి నడుంకట్టారు. కేంద్రప్రభుత్వ పరిధిలోని వస్తువుల ధరలు పెరిగినప్పుడు ప్రతిపక్షంలో ఉన్న పార్టీలు ఆ ధరలకు వ్యతిరేకంగా ఉద్యమించారు. నాయకులు ప్రకటనల మీద ప్రకటనలు గుప్పించారు. పరిస్థితుల దృష్ట్యా మారిన కాలానికి అనుగుణంగా పెరుగుతున్న ద్రవ్యోల్బణం తదితర కారణాలతో ధరలు పెంచక తప్పడం లేదని ఆనాడు అధికారంలో ఉన్న పెద్దలు సెలవిచ్చారు. పెట్రోలు, డీజిల్ ధరలు ఇష్టానుసారంగా పెంచినప్పుడు ఇదే పరిస్థితి.అయితే ఆనాడు ప్రతిపక్షంలో ఉండి ఈ ధరలను ఉద్యమాలతో తీవ్రంగా వ్యతిరేకించిన పెద్దలే అధికారంలోకి రాగానే ధరలు పెంచని తప్పని పరిస్థితులు ఏర్పడ్డాయని చిలకపలుకులు పలికారు. కేంద్రస్థాయిలో పరిస్థితి అలా ఉంచితే రాష్ట్ర ప్రభుత్వాలు కూడా ఎక్కడవీలైతే అక్కడ ప్రభుత్వ ఆదాయాన్ని పెంచుకోవడం కోసం రిజిస్ట్రేషన్‌లతోపాటు భూముల విలువలు లాంటివి పెంచుతూ ఆదాయాన్ని ఇబ్బడిముబ్బడిగా పెంచుకునేందుకు ప్రయత్నాలు చేస్తూనే ఉన్నారు. విద్యుత్ రేట్లను పెంచేందుకు ప్రయత్నాలు తెలంగాణ ప్రభుత్వం చేస్తున్నదనే వార్తలు ఆందోళన కలిగిస్తున్నాయి. విద్యుత్ కానీ, పెట్రోలు, డీజిల్, బస్సుచార్జీలు పెంచడం పరోక్షంగా అనేక రంగాలపై ప్రభావం చూపుతూ సామాన్యుడి జీవితాన్ని మరింత దుర్భరం చేస్తాయి. ఇతర సమస్యల మాట ఎలాఉన్నా రోజురోజుకు పెరిగిపోతున్న ధరలు ప్రజాజీవితాలను నరకప్రాయంగా మారుస్తున్నా నిత్యావసర వస్తువుల ధరలను అదుపులో పెట్టే ఆలోచన కానీ, ప్రయత్నం కానీ, దాదాపు జరగడంలేదనే చెప్పొచ్చు. అదేమంటే సంక్షేమం, అభివృద్ధి అంటారు. అందుకే ఉచిత పథకాలు ఇష్టానుసారంగా ప్రకటిస్తున్నారు. కొత్త కొత్త ప్రాజెక్టులకు శ్రీకారం చుడుతున్నారు. ఓట్ల కోసం, సీట్ల కోసం, అధికారం కోసం అడిగినవే కాదు అడగని వరాలు కూడా ఇస్తున్నారు. దారిద్ర్యరేఖకు దిగువనున్న నిర్భాగ్యులకు చేయూత నివ్వాల్సిందే. అందులో మరో అభిప్రాయానికి తావులేదు. చేపలు ఉచితంగా పంపిణీ చేయడం కాదు చేపలు పట్టుకోవడం నేర్పించాలన్నట్లు జీవనోపాధికి ఉపయోగపడే పథకాలు,విద్య,శిక్షణలు అందివ్వాలి. ఆ కోణంలో మాటలు చెపుతున్నా చేతల్లో మాత్రం శూన్యమనే చెప్పచ్చు. ఇక ఆ విషయం అలా వదిలిపెడితే పూటగడవని సామాన్యుడి సమస్యల పరిష్కారం వైపు దృష్టి సారించకపోవడం దురదృష్టకరం. ముఖ్యంగా అదుపు తప్పిపోతున్న ధరలను

ఒక్క మాట

నియంత్రించడంలో పాలకులు ఘోరంగా విఫలమవుతున్నారు. ప్రతిపక్షాలు కూడా ఈ విషయంలో ఆశించిన మేరకు శ్రద్ధచూపడం లేదు. చివరకు ప్రజాసమస్యలను కూలకషంగా చర్చించి పరిష్కారం వైపు అడుగులు వేయడానికి చేయూతనిచ్చే ప్రజాస్వామ్యానికి పట్టుగొమ్మలైన శాసనసభలు,లోక్‌సభ,రాజ్యసభల్లో కూడా ధరల సమస్య చర్చకు చోటు దక్కడం లేదు. సమగ్ర చర్చల సంగతి దేవుడెరుగు. కనీసం ఇటీవల కాలంలో ప్రస్తావన కూడా రాకపోవడం దురదృష్టకరం. ఉన్న డబ్బును ఎలా ఖర్చుపెట్టాలో తోచనివారికి నల్లధనస్వాములకు ఏ వస్తువు ధర ఎంత పెరిగినా, చీకూచింతా ఉండకపోవచ్చు కానీ, కూలీనాలీచేసుకునేవారు, రెక్కాడితే డొక్కాడనివారు, నెల జీతం మీదనే ఆధారపడి జీవనం సాగించే మధ్యతరగతి పరిమితి ఆదాయం గలవారిదే సమస్య అంతా. ఇంటి పన్నులు పెంచుతున్నారు. అద్దెలు పెరిగిపోతున్నాయి. కరెంటు చార్జీలు అద్దెలో దాదాపు మూడోవంతు చేరుకున్నాయి. గ్యాస్ ధరనే తీసుకుందాం. ఓ పక్క గ్యాస్‌ను నిరుపేదలకు అందించాలని ఎంతో కొంత సబ్సిడీ ఇస్తూనే మరొకపక్క మధ్యతరగతి వారికి అందకుండా పెంచుకుంటూపోతున్నారు. 1980 సంవత్సరంలో గ్యాస్ ధర యాభైఆరు రూపాయలు ఉంటే ఎనభైఆరు నాటికి ఆరు రూపాయలు మాత్రమే పెరిగింది. ఆ తర్వాత అదుపులేకుండా పోయింది. నేడు తొమ్మిది వందలకు చేరుకున్నది. ఇక కిరోసిన్ పరిస్థితి చెప్పాల్సిన పనిలేదు. గ్రామీణ ప్రాంతాల్లో నిరుపేదలకు అందాల్సిన కిరోసిన్ ఎలా పెట్రోల్‌లోకి చేరుకుంటుందో తెలియంది కాదు. ఒకపక్క గ్రామాలు సైతం కట్టెల పొయ్యిని మరిచిపోతున్నారు.రానురాను కట్టెలు దొరకడం కూడా కష్టమైంది. మరొకపక్క కిరోసిన్ అందుబాటులో లేకుండాపోతున్నది. కాల పరిస్థితులకు అనుగుణంగా మనుషులఅలవాట్లు కూడా మారిపోయాయి.ఇంకా మారుతూనే ఉన్నాయి.ఒకటి, రెండు రోజులు భోజనం లేకుండా అయినా ఉండగలుగుతారు కానీ టీ, కాఫీ లేకుండా ఉండలేని పరిస్థితుల్లో సామాన్యులు సైతం ఇరుక్కుపోయారు. పప్పుబెల్లాలే కాదు,ఉప్పు, మిరపకాయలు కూడా భగ్గున మండుతున్నాయి. పప్పుదినుసుల పరిస్థితి చెప్పక్కర్లేదు. అదీ, ఇదీ అనితేడా లేకుండా అన్ని వస్తువుల ధరలు విపరీతంగా పెరిగాయి. గత నెలలో ఉన్న ధర ఈనెలలో ఉండడం లేదు. ఇప్పుడు ఉన్నధర వచ్చే నెల ఉండదు. ఇలా ధరలను ఇష్టానుసారంగా పెంచుతూనే ఉన్నారు.అయితే ఒక్కడ ఒక విషయం గమనించాలి. రైతుల వద్ద సరుకులు ఉన్నప్పుడు మాత్రం ధరలు పాతాళలోకంలో ఉంటున్నాయి. బియ్యం విషయం తీసుకున్నా ఇది స్పష్టమవుతుంది. ఉత్పత్తిదారుల నుండి, వినియోగదారుడి వద్దకు వచ్చేసరికి రెట్టింపు అయిపోతున్నాయి. పోని వ్యాపారస్తులైనా సంతోషంగా ఉన్నారంటే అదీలేదు. వెనుక రాజకీయ అండలు ఉన్నవారు తప్ప వ్యాపారులు కూడా రకరకాల ఇబ్బందులు పడుతున్నారు. ఉత్పత్తిదారునికి, వినియోగదారుడికి మధ్య వ్యత్యాసం నిత్యావసర వస్తువుల్లో దేనిని తీసుకున్నా దేశవ్యాప్తంగా వేలాది కోట్లలో తేడా ఉండవచ్చు. ఇదంతా ఎటుపోతున్నది? ఎవరి జేబుల్లోకి చేరుతుంది? తదితర విషయాలన్నీ తెలియనివి కావు. ఇటీవల కూరగాయల పరిస్థితి మరీవిచిత్రంగా తయారైంది. చిల్లర సామానుల కంటే కూరగాయల ధరలు నిప్పులు లేకుండానేమండిపోతున్నాయి. సామాన్యమైన చిక్కుడు, బెండ,బీర,లాంటివి కూడా కిలోవంద రూపాయలకుపైగా అమ్ముతున్నారు. ఆకుకూరల ధరలు అందుబాటులో లేవు. మరొకపక్క కూరగాయలు పండించే రైతులు ఏమాత్రం సంతోషంగాలేరు.రానురాను కూరగాయల సాగు తగ్గిపోతున్నది. ఇతర పంటల మాదిరి కాదు. ఎప్పటికప్పుడు మార్కెట్‌కు తీసుకుపోయి కూరగాయలను అమ్ముకోవాల్సి ఉంటుంది. రవాణా సౌకర్యాలు లేవు. బతిమాలో, భంగపడో అంతోఇంతో దళారులకు దక్షిణ సమర్పించుకొంటే తప్ప మార్కెట్‌లో అమ్ముకోలేనిపరిస్థితి. మార్కెట్లలో కనీసవసతులు కూడా లేవు. దళారుల దౌర్జన్యాలు పెరిగాయి. ఇన్నిబాధలు పడలేక మధ్యతరగతి రైతులు కూరగాయల సాగుకు మంగళం పాడేరు, పాడుతున్నారు. రైతు బజారులు ఏర్పాటు చేశారు. రైతులే నేరుగా తాము పండించిన కూరగాయాలు తీసుకువచ్చి వినియోగ దారులకు అమ్మేందుకు ఉద్దేశించిన రైతు బజార్లు నేడు అధికశాతం దళారులు ఆక్రమించుకొన్నారు. ధరల పెరుగుదల బాధ అందరిది. సంసారాన్ని సరిదిద్దుకోలేక ఎందరో గృహిణుల ఆవేదన వర్ణనాతీతం. ధరలను అదుపు చేస్తామని ఉపన్యాసాలు ఇస్తున్నారు. కమిటీలు వేస్తున్నారు. రివ్యూలు చేస్తున్నారు. ఫలితం మాత్రం శూన్యం.

# జేబులు గుల్ల చేస్తున్న మొబైల్ యాప్‌లు!

డా.పోలం సైదులు

సమాజ పరిణామక్రమంలో భాగంగా శాస్త్ర, సాంకేతిక రంగాలలో సంభవిస్తున్న మార్పుల కారణంగా రోజు రోజుకు టెలి కమ్యూనికేషన్ వ్యవస్థలో వస్తున్న మార్పులు అందరికీ తెలిసిందే. దేశంలో పేద, ధనిక అనే తారతమ్యం లేకుండా ఫోన్ల వినియోగం కొనసాగుతుందనడంలోఎలాంటి అనుమానం అక్కర్లేదు. కుటుంబంలో ఎంతమంది సభ్యులుంటే అన్ని ఫోన్లు వాడుతున్నారన్న ఆశ్చర్యం అక్కర్లేదు. ఎందుకంటే బడికెళ్లే పిల్లలు సైతం ఆన్‌లైన్ క్లాసులంటూ ఫోన్లు కొనుగోలు చేస్తున్నారనడంలో నిజం లేకపోలేదు. ఎప్పుడైతే 4జి, 5జి అంటూ ఇంటర్నెట్ మొబైల్ డేటా అందరికీ అందుబాటులోకి వచ్చాక వాట్సాప్, యూట్యూబ్, ఫేస్బుక్, ఇన్స్టాగ్రామ్,స్నాప్‌చాట్, థ్రెడ్స్ లాంటి సామాజిక మాధ్యమాల వాడకం చాలాపెరిగి,అవసరానికంటే ఆనందం, కాలక్షేపం కోసం వాడకం ఎక్కువైపోయింది. విచిత్రకరమైన విషయమేమిటంటే ఏవైనా కొత్తవస్తువులు కొన్న, అందంగా రెడీ అయినా,ఏ చిన్నపని చేసిన, ఆనందకరమైన లేదా విచారకరమైన విషయాలైన కూడా చిత్ర, విచిత్రంగా సామాజిక మధ్యమాలలో అప్లోడ్ చేసి లైక్స్,కామెంట్స్ కోసం ఎదురుచూడాల్సిందే. ఇంకా చదువు,సాంకేతిక పరిజ్ఞానంతో సంబంధం లేకుండా రీల్స్ చేస్తున్నారు. ఎంతలా అంటే మానవ సంబంధాలు ప్రత్యక్షంగా కంటే సామాజిక మధ్యమాలలోనే ఎక్కువగా కొనసాగుతున్నాయన్నాడంలోఎలాంటి అతిశయోక్తిలేదు. ఇదిలా ఉంటే ప్రస్తుతం ఆర్థిక లావాదేవీలన్నీ ఫోన్లద్వారా ఫోన్ పే, గూగుల్ పే, పేటియం లాంటి యాప్‌లనుపయోగించి చేస్తున్నారు. మొదట్లో ఇది కేవలం నగరాలకే పరిమితమైనప్పటికి పరిణామం చెంది నేడు చిన్న




పల్లెలో సైతం స్మార్ట్ ఫోన్ కలిగివున్న ప్రతిఒక్కరు బ్యాంకు అకౌంట్ కలిగి నగదురహిత బదిలీలు జరుపుతున్నారన్న విషయం అందరికీ తెలిసిందే. ఫోన్‌లో ఏమైనా వీడియోలు చూస్తున్నప్పుడు గానీ లేదా గేమ్స్ ఆడుతున్నప్పుడు మధ్య మధ్యలో అడ్వర్టైజ్మెంట్స్ (యాడ్స్) వస్తుంటాయి. గతంలో కస్టమర్లను ఆకర్శించి ఏవో వస్తువులు అమ్ముకోవడానికి యాడ్స్ చేసేవారు. కానీ ఇప్పుడు అలాకాకుండా క్షణాలలో మోసపోయే విధంగా,అవికూడా చదువురాని అమాయక ప్రజలను, పేదలను టార్గెట్ చేసేవిధంగా యాడ్స్ వస్తున్నాయి. ఎలా అంటే వారంరోజులు ఫ్రీ ట్రయిల్ లేదా ఒక్క రూపాయితో నెలరోజుల గడువులంటూ యాప్స్ డౌన్లోడ్ చేసుకోండి. దాని ద్వారా కోటీశ్వర్లు కాండీ, ఇంగ్లీష్ నేర్చుకోండి, ఫేస్బుక్, యూట్యూబ్‌లలో వీడియోలు చూస్తూ, చేస్తూ లక్షలు సంపాదించుకోండి అంటూ కొన్ని యాప్స్, ఇష్టమైన పాటలు వినొచ్చంటూ పలురకాల యాప్స్ కోసం ఎన్నో అడ్వర్టైజ్మెంట్స్ వస్తుంటాయి.పొరపాటున ఉచితమనో లేదా కేవలం ఒక్క రూపాయే కదా! అనీ క్లిక్ చేసి ఫోన్ పే లేదా గూగుల్ పే ద్వారా ఒక్క రూపాయి చెల్లిస్తే చాలు, మొదట ఒక్క రూపాయి కట్ అయ్యి యాప్ ఆక్టివేట్ అవుతుంది.అదేవిధంగా ప్రతివారం 180లేదా200 రూపాయలు ఆటోమెటిక్‌గా చెల్లించేటట్లు సెట్టింగ్స్ మారి తెలియకుండానే డబ్బులు వెళ్లిపోవడం జరుగుతుంది. వీటిపై అవగాహనలేని ప్రజలు మాత్రమే మోసపోవడం కాకుండా అన్ని తెలిసిన వారు సైతం ఏదో చూద్దామని మోసపోవడం గమనార్హం. ఈవిధంగా ప్రజలను మోసంచేసే యాప్స్ నిర్వాహకులపై ప్రభుత్వం చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉన్నది.అలాగే ఊరికనే ఏదిఉచితంగా రాదు. కష్టపడకుండా ఎవరు రాత్రిరాత్రికే కోటీశ్వర్లు కాలేరు.కావున ఇలాంటివి నమ్మి మోసపోకుండా జాగ్రత్తగా ఉండాల్సిన అవసరం ఉంది.

# విద్యార్థుల్లో వైజ్ఞానిక ప్రతిభ

దాడిశెట్టి శ్యామ్ కుమార్

విజ్ఞాన శాస్త్ర ప్రస్థానంలో నాటి భారత దేశంలోని వైజ్ఞానిక శాస్త్రవేత్తల అనుభవాల సారాన్ని అధ్యయనం చేస్తూ ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఒడిసి పట్టుకుని విచక్షణతో కూడిన ఆలోచనత్మక విధానాలతో నూతన ఆవి ష్కరణలకు శ్రీకారం చుడుతూ భారత దేశం ప్రపంచంలో అగ్రగామిగా నిలవడానికి శ్రద్ధ, ఆసక్తితో నేటి తరం సైన్స్ పరిజ్ఞానం వైపు దృష్టి సారిస్తూ ఉండడం విశేషం. ఈ క్రమంలో పాఠశాల విద్యా స్థాయి నుండే బోధనాభ్యసనం లో భాగంగా శాస్త్ర విషయాలపై ఆధునిక సాంకేతిక పరి జ్ఞాన అంశాలపై విద్యార్థులకు బోధకులచే అవగాహన కల్పిస్తూ విద్యార్థుల్లో అంతర్గతంగా దాగివున్న విజ్ఞాన ప్రతి భను సృజనాత్మక ఆలోచన ధోరణిలను వెలికి తీసేందుకు కేంద్ర,రాష్ట్రప్రభుత్వాలు వివిధ రకాల విద్యాసంస్థలు క్షేత్ర స్థాయిలో విద్యార్థులకు విద్యార్థి దశ నుండి అనేక రకాలై నటువంటి వైజ్ఞానిక వేదికలను పరిచయం చేస్తూ విద్యా సంవత్సరంలో భాగంగా వైజ్ఞానిక ప్రదర్శనలు నిర్వహిస్తుం డడం విద్యార్థులు నైపుణ్యాలను ప్రదర్శించడానికి అవకాశం ఉంటుందేమో. ఆయా కాలాల్లో ఎదురయ్యే సమస్యలకు పరిష్కారంకోసం పరిశోధనలు చేసే ప్రయత్నంలో నిస్వార్థం గా తన జీవితంలో కనుగొన్న కొత్త విషయాల ఆవిష్కరణల ను ప్రపంచ వ్యాప్తం చేస్తూ భావితరాలకు మరింత సులభ తరం చేసే విధంగా భారతదేశ శాస్త్రవేత్తలు చేస్తున్న కృషి అనిర్వచితమైనది. ఇలాంటి శాస్త్రవేత్తలస్ఫూర్తితో నేటితరం ముందుకు పురోగామించాల్సిందే. అవసరాలను సులభంగా తీర్చే సాంకేతిక ఉపకరణాల వినియోగంతో జీవన విధానా లు కొనసాగాటానికి మానవ మేధస్సు ఎప్పటికీ కుతూహలం గానే ఉంటుంది. దీనికి ప్రధానంగా విద్యావ్యవస్థలో అక్షరాస్యత పెరుగుదల అతి ముఖ్యమైనది.ఈ క్రమంలో దేశంలో అన్నిరంగాల్లో సాంకేతికతను అనుసంధానం చేస్తుండడంతో సమాజంలో విద్యావ్యవస్థలో అనేక మౌలిక మార్పులు గోచరిస్తూనే ఉన్నాయి. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, కంప్యూటర్, డ్రోన్, రోబోటిక్ సిస్టం లాంటి అనేకమైనటువంటి ఉపకరణాలు రాబోవు కాలంలో మరింత రూపాంతరంచెంది మానవుని అవసరాలను సులభతరం చేస్తాయి అనడంలో అతిశయోక్తి లేదు. సహజంగా విద్యార్థి దశలో విద్యార్థులు తమ చుట్టూఉన్న పరిసరాలపై విషయాలపట్ల ఆసక్తిని ప్రదర్శిస్తుంటారు. కొత్త విషయాలను తెలుసుకోవాలనే కుతూహలం ఎక్కువగా ఉంటుంది. విద్యార్థుల అభిరుచి, నైపుణ్యాలను పెంపొందించే విధంగా వారి ఆలోచనలు సమాజానికి దేశానికి ఉపయోగపడే విధంగా విద్యావ్యవస్థలు కూడా



ఉపయోగంగా ఉంటాయి. అంతేకాకుండా వైజ్ఞానిక అంశాలపై తర్ఫీదు పొందిన విద్యార్థుల మేధస్సు దేశానికి సమాజానికి ఏదో చేయాలని తపన కలిగి ఉంటుంది. మేధావులుగా శాస్త్రవేత్తలుగా దేశ భక్తులుగా ఎదుగుతూ కార్యదీక్షతో ఎనలేని సేవలను స్వదేశానికి అందించడానికి దోహదం చేస్తుంటాయి. భారతదేశ స్వాతంత్ర్యానంతరం అక్షరాభ్యాసం మెరుగుపడుతున్న క్రమంలో విద్యావ్యవస్థలు శాస్త్రపరిజ్ఞానం వైపుగా కొత్త విషయాలపట్ల విద్యార్థులు అవగాహన పెంచు కునేందుకు అనుభవజ్ఞులైన బోధకుల పర్యవేక్షణలో అనేక అంశాల్లో విషయ పరిజ్ఞానం అందించుటకు దోహదంచేస్తుం డడం విశేషం. భారతదేశంలో ఉన్నశాస్త్రవేత్తల పరిజ్ఞానాన్ని మరింత అవగాహన చేసుకుని నేటితరం రేపటి తరానికి స్ఫూర్తిదాయకంగా మారాలి. ప్రాచీన కాలంలోనే భారతదేశంలో విద్యాపరంగా విలసిల్లిన నలంద విశ్వవిద్యాలయంఅంతర్జాతీయంగా గుర్తింపు ఉండేదని వివిధ దేశాల నుండి ఎందరో ఇక్కడికి వచ్చి అన్ని అంశాల్లో విజ్ఞాన పరిశోధనాత్మక అంశాలు తెలుసుకునే వారని చరిత్రకారులు చెబుతుంటారు. అలాంటి భారతదేశంలో చారిత్రక పరిశోధనలపై మరింత లోతుగా అధ్యయనం చేసి ఆనాటి శాస్త్రవేత్తల ఆలోచనాత్మక విధానాలకు మరింత మెరుగులు దిద్దాల్సిన ఆవశ్యకత నేటి తరానికి ఎంతైనా ఉంది.ప్రస్తుత భారతదేశం ఆధునిక శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానంలో ఆరితేరిన శాస్త్రవేత్తల వల్ల ప్రపంచ స్థాయిలో మంచి గుర్తింపు పొందడం జరిగింది. శాస్త్ర పరిజ్ఞాన అభివృద్ధిలో భారతదేశంలో వస్తున్న అనేక మార్పులు చేర్పులు యువతను శాస్త్ర పరిజ్ఞాన వైపు దృష్టిని సారించే విధంగా చేస్తున్నాయి. స్వశక్తితో భారతదేశం ఎదుగుతూ విజ్ఞాన పురోగతి సాధిస్తూనే ఉంది.ఖగోళ అంతరిక్ష పరిశోధనలు చంద్రయాన్ లాంటి ప్రయోగాలు విజయవంతం కావడం భవిష్యత్తు కాలాల్లో ప్రపంచంలోనే భారత దేశాన్ని అగ్రగామి దేశంగా నిలబెడుతున్న విధానంలో శాస్త్ర వేత్తల కృషి అధికంగానే ఉంటుంది.సమస్యలకు పరిష్కారం కోసం కొత్త విషయాలను కనుగొనేందుకు సమాజం కొరకు శాస్త్రవేత్తలు చేసే కృషి ఫలితాలు సమస్య సాధనలో ఎంతో సహాయపడుతుంది. శాస్త్రవేత్తలు ఎన్నోఏళ్లు కష్టపడి నిస్వార్థంగా తన జీవితంలో కనుగొన్న అనేక కొత్త ఆవిష్కరణలు ఫలితాలు సమస్య సాధనలో మరింత సులభతరం చేసే విధంగా భావితరాలకు ప్రేరణగా నిలుస్తున్న శాస్త్రవేత్తల కృషి అమోఘమైనదే. శాస్త్రవేత్తల పరిశోధన ఆవిష్కరణలు మార్గదర్శకంగా రాబోవు కాలాల్లో ఉన్నతమైన సమాజం శ్రేయస్సు కొరకు విద్యార్థి దశ నుండే విద్యార్థుల ఆలోచన ధోరణులను వెలికితీసేందుకు విద్యావ్యవస్థలో తార్కిక, పరిశీలన, ప్రయోగాత్మక విధానాలను ప్రతిబింబించే విధంగా మండల స్థాయి, జిల్లా స్థాయి, రాష్ట్రస్థాయి, జాతీయస్థాయిలో విద్యార్థులకు సైన్స్ పట్ల మక్కువ పెంచుకునేందుకు ఇన్స్పైర్ అవార్డ్స్, వైజ్ఞానిక ప్రదర్శనలు, సైన్స్ సెమినార్స్ లాంటి అనేక కార్యక్రమాలలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సంబంధిత విద్యాశాఖ ఆధ్వర్యంలో విద్యార్థులను భాగస్వామ్యం చేస్తుండడం అభినందనీయం. ఏది ఏమైనా కాలంతో పాటు తరం మారుతున్నా భారతదేశ సంస్కృతి సంప్రదాయాలు ఆచార వ్యవహారాలను విస్మరించకుండా దేశ భవిష్యత్తు నిర్మాణంలో విద్యార్థులు విద్యావ్యవస్థలో బోధకుల అనుభవాల మార్గదర్శకత్వంతో సమాజ శ్రేయస్సు కొరకు విజ్ఞాన శాస్త్ర సాంకేతిక రంగాల్లో స్వదేశీ పరిజ్ఞానంతో



శుక్రవారం న్యూఢిల్లీలోని రాజ్‌ఘాట్ వద్ద బాపూజీకి నివాళులర్పిస్తున్న రష్యా అధ్యక్షుడు పుతిన్

## రాజ్‌ఘాట్ వద్ద బాపూజీకి పుతిన్ ఘన నివాళి

**న్యూఢిల్లీ, డిసెంబరు 5:** భారత పర్యటనకు విచ్చేసిన రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ పర్యటనలో భాగంగా ఆయన రాజ్‌ఘాట్‌ను సందర్శించి జాతిపిత మహాత్మా గాంధీకి నివాళులర్పించారు. గాంధీ సమాధి వద్ద పుష్పగుచ్ఛం ఉంచి ఆయన శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా పుతిన్ వెంట కేంద్ర విదేశాంగ శాఖ సహాయ మంత్రి కీర్తి వర్ధన్ సింగ్ ఉన్నారు. అనంతరం పుతిన్ అక్కడి సందర్శకుల పుస్తకంలో సంతకం చేశారు. అంతకుముందు రాష్ట్రపతి భవన్ ప్రాంగణంలో పుతిన్‌కు సంప్రదాయబద్ధంగా గౌరవ వందనంతో స్వాగతం పలికారు. ప్రధాని నరేంద్ర మోదీ, రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆయన్ను సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో ఇరు దేశాల ఉన్నతాధికారులను ఒకరికొకరు పరిచయం చేసుకున్నారు. ఈ పర్యటనలో భాగంగా ప్రధాని మోదీ, అధ్యక్షుడు పుతిన్ హైదరాబాద్ హౌస్‌లో భారత్ రష్యా ఫోరమ్ ద్వైపాక్షిక భేటీ జరిగింది. ఈ భేటీలో రక్షణ, ఇంధన రంగాల్లో సహకారం, ప్రాంతీయ భద్రత, దీర్ఘకాలిక ఆర్థిక భాగస్వామ్యం వంటి కీలక అంశాలపై చర్చించారు.

## పాకిస్థాన్ సిడిఎఫ్‌గా ఆసిమ్ మునీర్ నియామకం

### నోటిఫికేషన్ విడుదల చేసిన అధ్యక్ష కార్యాలయం



**ఇస్లామాబాద్, డిసెంబరు 5:** పాకిస్థాన్ ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. ఆ దేశ ఆర్మీ చీఫ్‌గా పనిచేసిన ఫీల్డ్‌మార్షల్ ఆసిమ్‌మునీర్‌ను చీఫ్ ఆఫ్ డిఫెన్స్ ఫోర్సెస్ (సిడిఎఫ్)గా నియమించింది. ఈ మేరకు పాక్ అధ్యక్ష కార్యాలయం నోటిఫికేషన్ విడుదల చేసింది. ఆసిమ్ మునీర్‌కు సిడిఎఫ్ రూపంలో అపరిమిత అధికారాలను కట్టబెట్టింది. ఒక విధంగా చెప్పాలంటే, ప్రభుత్వానికి సమాంతర వ్యక్తిగా, పౌర ప్రభుత్వం కన్నా ఎక్కువగా ఆయన అధికారాలు ఉంటున్నాయి. ఈ సిడిఎఫ్ పదవిలో మునీర్ ఐదేళ్లపాటు కొనసాగుతారు. పాక్ చీఫ్‌గా పనిచేసిన మునీర్ పదవీకాలం గత నెల 29వ తేదీతో ముగిసింది. ఇదిలా ఉండగా పాక్ ఆర్మీ, నేవీ, ఎయిర్‌ఫోర్స్ దళాలను ఏకీకృతం చేసేందుకు పాక్ ప్రభుత్వం 27వ రాజ్యాంగ సవరణ ద్వారా సిడిఎఫ్ పదవిని సృష్టించింది. 'ఏడేళ్ల కాలానికి ఏకకాలంలో సైనిక దళాల చీఫ్‌గా వ్యవహరించేందుకు సిడిఎఫ్ పదవికి ఆసిమ్ మునీర్‌ను నియమించాలని పాక్ ప్రధాని సమర్పించిన సిఫారసును అధ్యక్షుడు అలీ జర్దారీ ఆమోదించారు' అని అధ్యక్ష కార్యాలయం వెల్లడించింది.

**పాక్ న్యూక్లియర్ బటన్ అసిమ్ చేతిలో..**

సిడిఎఫ్ పదవి ద్వారా ఆయన ఆర్మీ, నేవీ, ఎయిర్‌ఫోర్స్‌లకు అధిపతిగా ఉంటారు. దేశంలో అణ్వాయుధాలు, క్షిపణి వ్యవస్థలను నిర్వహించే నేషనల్ స్ట్రాటజిక్ కమాండ్ కంట్రోల్ పర్యవేక్షణ ఈయన ఆధీనంలో ఉంటుంది. దీంతో, మునీర్ పాక్‌లో అత్యంత శక్తివంతమైన సైనిక వ్యక్తిగా నిలిచారు. అసిమ్ మునీర్‌కు ఆ దేశ అధ్యక్షుడితో సమానంగా చట్టపరమైన రక్షణ కల్పించింది. అధ్యక్షుడి లాగే ఫీల్డ్‌మార్షల్ అయిన అసిమ్ మునీర్‌కు జీవితకాలంపాటు ప్రాసిక్యూట్ చేసే అవకాశం కూడా ఉండదు. వైమానిక దళం, నావికా దళాధిపతులకు కూడా ఇది వర్తిస్తుంది. సైన్యంపై పూర్తి పర్యవేక్షణ ఇకపై పాక్ ప్రభుత్వానిది కాదు. అసిమ్ మునీర్ చేతిలోనే పూర్తి సైన్యం ఉంటుంది. పాక్ మీడియా నివేదికల ప్రకారం, సిడిఎఫ్‌కు ఇప్పుడు చీఫ్ ఆఫ్ ఆర్మీ స్టాఫ్ (విసిఒఎఎస్) పదవి నియామకాల్ని చేపట్టే అధికారం ఉంటుంది.

## రష్యాకు ఫ్లాగ్‌షిప్ ప్రాజెక్టుగా కూడంకుళం అణువిద్యుత్కేంద్రం

### అంతర్జాతీయ మీడియాతో రష్యా అధ్యక్షుడు పుతిన్



**న్యూఢిల్లీ, డిసెంబరు 5:** భారత్‌లో అతిపెద్ద అణు విద్యుత్ కేంద్రమైన కూడంకుళం ప్రాజెక్టు నిర్మాణంలో రష్యా పూర్తిస్థాయిలో సహకరిస్తోందని ఆ దేశ అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ స్పష్టం చేశారు. రెండు రోజుల భారత పర్యటనలో భాగంగా ప్రధాని నరేంద్ర మోదీతో కలిసి న్యూఢిల్లీలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. కూడంకుళం అణు విద్యుత్ కేంద్రం నిర్మాణం మా ఫ్లాగ్‌షిప్ ప్రాజెక్ట్. తమిళనాడులోని ఈ ప్లాంట్‌లో మొత్తం ఆరు రియాక్టర్లలో ఇప్పటికే రెండు పనిచేస్తుండగా, మరో నాలుగు నిర్మాణ దశలో ఉన్నాయి. ఈ ప్లాంట్ పూర్తి సామర్థ్యంతో పనిచేయడం మొదలుపెడితే, భారత ఇంధన అవసరాలకు ఇది ఎంతగానో దోహదపడుతుందని పుతిన్ అన్నారు. కూడంకుళంలోని మూడో రియాక్టర్ కోసం రష్యా నుంచి తొలి విడత అణు ఇంధనం భారత్‌కు చేరిన నేపథ్యంలో పుతిన్ ఈ వ్యాఖ్యలు చేయడం ప్రాధాన్యత సంతరించుకుంది. భారత ఆర్థిక వ్యవస్థ వేగంగా అభివృద్ధి చెందుతోందని, దీనికి అవసరమైన చమురు, గ్యాస్, బొగ్గు వంటి ఇంధనాలను నిరంతరాయంగా సరఫరా చేస్తామని పుతిన్ హామీ ఇచ్చారు. "చిన్న తరహా మాడ్యులర్ రియాక్టర్లు, నీటిపై తేలియాడే అణు విద్యుత్ కేంద్రాల నిర్మాణంపై కూడా చర్చలు జరుపుతున్నాం. అలాగే, వైద్యం, వ్యవసాయం వంటి రంగాల్లో అణు సాంకేతికత వాడకంపై కూడా దృష్టి సారిస్తామని ఆయన తెలిపారు.

## పుతిన్ భారత్‌పర్యటనపై చైనా మీడియా విస్తృత కవరేజి

**న్యూఢిల్లీ, డిసెంబరు 5:** రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ భారత పర్యటనపై చైనా మీడియా ఆసక్తికర వ్యాఖ్యలు చేసింది. రష్యా చమురు సహా వివిధ ఉత్పత్తులపై అమెరికా ఆంక్షలు, అధిక సుంకాలు విధించడం వంటి పరిణామాల నేపథ్యంలో ఆయన భారత్ పర్యటన ప్రాధాన్యత సంతరించుకుంది. రష్యా, భారత్ మధ్య బలమైన వ్యూహాత్మక భాగస్వామ్యంపై ఈ పర్యటన స్పష్టమైన సందేశాన్ని పంపిస్తుందని చైనా అధికారిక పత్రిక గ్లోబల్ టైమ్స్ పేర్కొంది. ఈ రెండు దేశాలు పాశ్చాత్య ఒత్తిడికి తలొగ్గవని తెలిపింది. ప్రపంచంలో ఏ దేశమూ ఒంటరి కాదన్న సందేశాన్ని పుతిన్ పర్యటన చాటుతోందని చైనా మీడియా పేర్కొంది. చైనా ఫారెన్ అఫైర్స్ యూనివర్సిటీలోని ప్రొఫెసర్ లీ హైడాంగ్ గ్లోబల్ టైమ్స్‌తో మాట్లాడుతూ, భారత్, రష్యా దేశాలు ఎవరిపైనా ఆధారపడకుండా, తమ సామర్థ్యాలను తామే సొంతంగా, మరింత శక్తిమంతంగా తయారు చేసుకోవాలని నిర్ణయించుకున్నాయని అర్థమవుతోందని అన్నారు. ఇరుదేశాల మధ్య సమన్వయం, సహకారమే అందుకు నిదర్శనమని పేర్కొన్నారు. ఉభయ దేశాలు పరస్పర మద్దతుతో బలమైన బంధాన్ని ఏర్పరచుకున్నాయని వ్యాఖ్యానించారు. అమెరికాసహా పశ్చిమదేశాల ఆంక్షలు, ఒత్తిడి ఫలించకపోవచ్చని అభిప్రాయపడ్డారు.

# పాన్ మసాల కంపెనీలపై సెస్సు

### బిల్లుకు లోక్‌సభ ఆమోదం
### పదేళ్లలో రైల్వేలో 5.08లక్షల ఉద్యోగాల భర్తీ: మంత్రి అశ్వినీ వైష్ణవ్
### న్యాయవ్యవస్థ ఎఐ వినియోగం ప్రతిపాదన లేదు: కేంద్ర మంత్రి
### కార్తీకదీపంపై లోక్‌సభలో రగడ
### రాజ్యసభలో ఇండిగోపై రభస



**న్యూఢిల్లీ, డిసెంబరు 5:** పాన్ మసాలా తయారీ యూనిట్లపై సెస్సు విధించి, ఆ వచ్చే నిధులను జాతీయ భద్రతను బలోపేతం చేయడానికి, ప్రజారోగ్యాన్ని మెరుగుపరచడానికి ఉపయోగించాలని ప్రతిపాదించే హెల్త్ సెక్యూరిటీ సె నేషనల్ సెక్యూరిటీ సెస్సు బిలు 2025ను లోక్‌సభ శుక్రవారం ఆమోదించింది. పాన్ మసాలా కంపెనీలపై సెస్సును ప్రతిపాదిస్తూ రూపొందించిన బిల్లును పార్లమెంట్ శీతాకాల సమావేశాల ప్రారంభంలోనే ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌లో సభలో ప్రవేశపెట్టిన విషయం తెలిసిందే. బిల్లుపై చర్చకు మంత్రి నిర్మలా సీతారామన్ శుక్రవారం సమాధానమిస్తూ, ప్రజారోగనయం రాష్ట్రం అంశం కాబట్టి సెస్సును రాష్ట్రాలతో పంచుకుంటామన్నారు. దీంతో పార్లమెంటు దిగువ సభలో ఈబిల్లును మూజువాణి ఓటు ద్వారా ఆమోదించారు.

గత పదేళ్ల కాలంలో భారత రైల్వేలు 5.08 లక్షల మందిని నియమించుకున్నాయని, ఇది గత దశాబ్దంతో పోలిస్తే 23.6శాతం పెరిగిందని రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్ పార్లమెంటులో ప్రకటించారు. ఇందులో 2024, 2025 వార్షిక క్యాలెండర్ సంవత్సరాలకు 1,20,579 ఖాళీల నియామకం కూడా ఉందన్నారు. ఈ శ్రామిక శక్తి పెంపుదల కార్యాచరణ, సాంకేతిక మరియు వినూత్న అవసరాలను తీరుస్తుందని మంత్రి పేర్కొన్నారు. న్యాయవ్యవస్థలో ఎఐ (కృత్రిమ మేథ) వినియోగాన్ని అన్వేషించడానికి సుప్రీంకోర్టు ఒక కమిటీని ఏర్పాటు చేసింది, అయితే ఎఐ ఆధారిత పరిష్కారాలు, నియంత్రిత పైలట్ దశలోనే ఉన్నందున న్యాయ ప్రక్రియలో ఎఐ సాధనాలను స్వీకరించడానికి ఎటువంటి అధికారిక విధానం, మార్గదర్శకాలు లేవని కేంద్ర న్యాయ శాఖ మంత్రి అర్జున్ రామ్ మేఘ్‌వాల్ లోక్‌సభలో ప్రకటన చేశారు. ఈ-కోర్టుల దశ-3 వివరణాత్మక ప్రాజెక్టు నివేదిక ఆమోదించబడిన ప్రాంతాల్లో మాత్రమే అధికారులు ఎఐని ఉపయోగిస్తారని మంత్రి పేర్కొన్నారు.

**కార్తీకదీపం రగడ:** మధురైలోని తిరుపుండ్రం కొండపై కార్తీక దీపాన్ని వెలిగించకుండా స్థానిక ప్రభుత్వం భక్తులను అడ్డుకుంటోందని లోక్‌సభలో బిజెపి, డిఎంకె సభ్యుల మధ్య వాగ్వాదం జరిగింది. ఒకరిపై ఒకరు ఆరోపణలు, ప్రత్యారోపణలు చేసుకున్నారు. సుబ్రమణ్య స్వామి ఆలయ శిఖరంపై ప్రతి ఏడాది తరహాలో కార్తీక దీపాన్ని వెలగించేందుకు వెళ్లిన భక్తులను ఎందుకు అడ్డుకున్నారని బిజెపి సభ్యులు నిలదీశారు. ఆ ఆరోపణలను డిఎంకే నేత టిఆర్ బాలు ఖండించారు. తమిళనాడులో బిజెపి మత విద్వేషాలు రెచ్చగొడుతున్నదని ఆరోపించారు. ఆ ఆరోపణలను కేంద్ర మంత్రి ఎల్ మురుగన్ కొట్టిపారేశారు. ఆరాధించే హక్కును తమిళనాడు సర్కారు నొక్కిపెడుతోందన్నారు. తిరుపుండ్రం కొండపై వెలిగించే కార్తీక దీపం అంశాన్ని లేవనెత్తేందుకు డిఎంకె సభ్యులు ఇవాళ లోక్‌సభ వెల్‌లోకి దూసుకెళ్లారు. సభలో గందరగోళం నెలకొనడంతో ప్రశ్నోత్తరాల సమయాన్ని వాయిదా వేశారు. ఇదే అంశాన్ని మళ్లీ జీరో అవర్‌లో లేవనెత్తారు. తిరుపుండ్రం కొండపై కార్తీక దీపాన్ని వెలిగించుకోవచ్చు అని మద్రాసు హైకోర్టు ఆదేశాలు ఇచ్చినా.. దాన్ని తమిళనాడు సర్కారు వ్యతిరేకిస్తున్నది. కొండపై దీపాన్ని ఎవరు వెలిగించాలి, హిందూ దేవాదాయశాఖ బోర్డు సభ్యులా లేక హైకోర్టు జడ్జి తీర్పును పట్టుకుని తిరుగుతున్నవాళ్లా అని బాలు అడిగారు. జడ్జి ఐడియాలజీతో తీర్పు ఇచ్చినట్లు ఆయన కామెంట్ చేయడాన్ని కేంద్ర మంత్రి మురుగన్ తప్పుపట్టారు. పూజా హక్కును తమిళనాడు ప్రభుత్వం అణిచివేసిందని మంత్రి ఆరోపించారు. బిజెపి- డిఎంకె సభ్యుల మధ్య తీవ్రవాగ్యుద్ధం చోటుచేసుకోగా, సభను కొద్దిసేపు వాయిదా వేశారు.

**రాజ్యసభలో ఇండిగోపై రభస:** దేశవ్యాప్తంగా ఇండిగో దాదాపు 500కు పైగా విమానాలను రద్దు చేయడంపై రాజ్యసభ దద్దరిల్లింది. ప్రభుత్వం ఏకపక్ష విధానాలతోనే సమస్య తలెత్తిందని కేంద్రం తీరుపై ప్రతిపక్షాలు ఆరోపణలు గుప్పించారు. కాంగ్రెస్ ఎంపి ప్రమోద్ తివారీ జీరో అవర్‌లో ఈ అంశాన్ని లేవనెత్తుతూ, గత మూడురోజులుగా వందలాది విమానాలు రద్దు చేయడంతో పార్లమెంటు సభ్యులతోపాటు సాధారణ పౌరులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని తెలిపారు. ఒక ఎయిర్‌లైన్స్ గుత్తాధిపత్యం కారణంగానే ఈ సమస్య తలెత్తిందని, ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఏ చర్యలు తీసుకుంటున్నారో సభకు తెలియజేయాలని కోరారు. పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజు స్పందిస్తూ, ఇండిగో వ్యవహారంపై ప్రభుత్వం సమగ్ర దర్యాప్తుకు ఆదేశించిందని తెలిపారు. ఇదే సందర్భంగా శివసేన(యుబిటి) ఎంపి ప్రియాంక చతుర్వేది రూల్ 180 కింద నోటీసు ఇచ్చారు.

## అమెరికాలో శరణార్థులకు షాక్.. వర్క్ పర్మిట్లు కుదింపు

**వాషింగ్టన్, డిసెంబరు 5:** వలసదారులపై కఠిన విధానాలు అమలుచేస్తోన్న అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రభుత్వం తాజాగా మరో సంచలన నిర్ణయం తీసుకుంది. శరణార్థులకు ఇచ్చే వర్క్ పర్మిట్‌ల కాలవ్యవధిని కుదిస్తున్నట్లు యుఎస్ సిటిజన్‌షిప్, ఇమిగ్రేషన్ సర్వీసెస్ (యుఎస్‌సిఐఎస్) ఓ ప్రకటనలో తెలిపింది. శరణార్థులు, ఆశ్రయం పొందాలనుకునేవారు, గ్రీన్‌కార్డు కోసం ఎదురుచూస్తున్న వారు అమెరికాలో ఉద్యోగం చేసుకునేందుకు ఎంప్లాయిమెంట్ ఆథరైజేషన్ కార్డ్ (ఇఎడి) కింద అనుమతులు జారీ చేస్తారు. దీనికి అయిదేళ్ల కాలవ్యవధి ఉండేది. తాజా సవరణలతో దాన్ని 18 నెలలకు కుదించారు. భద్రతా కారణాలతోనే ఈ నిర్ణయం తీసుకున్నట్లు యుఎస్‌సిఐఎస్ తెలిపింది. ఇటీవల అధ్యక్ష భవనానికి సమీపంలో ఇద్దరు నేషనల్ గార్డులపై ఓ దుండగుడు కాల్పులు జరిపిన సంగతి తెలిసిందే.

## ఆలయాల సొమ్మును బ్యాంకుల మనుగడకోసం వాడొద్దు

### సుప్రీం కోర్టు కీలక వ్యాఖ్యలు

**న్యూఢిల్లీ, డిసెంబర్ 5:** ఆలయాలకు చెందిన డబ్బును ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న కో ఆపరేటివ్ బ్యాంకులను రక్షించేందుకు ఉపయోగించవద్దంటూ సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. ఆ సొమ్ము పూర్తిగా దేవుడికి చెందినదని తేల్చి చెప్పింది. ఆ నిధులను ఆలయ ప్రయోజనాలకు మాత్రమే ఉపయోగించాలని స్పష్టం చేసింది. ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జోయ్‌మాల్య బాగ్చిలతో కూడిన ధర్మాసనం శుక్రవారం ఈ వ్యాఖ్యలు చేసింది. సహకార బ్యాంకులకు ఆదాయ వనరుగా లేదా అవి మనుగడ సాగించేందుకు ఆలయ నిధులు ఉపయోగించవద్దని సర్వోన్నత న్యాయస్థానం తేల్చి చెప్పింది. కేరళలోని తిరునెల్లి దేవస్థానం చేసిన ఫిక్స్‌డ్ డిపాజిట్లను తిరిగి చెల్లించాలని కేరళ హైకోర్టు గతంలో ఆదేశించింది. దీనిని సవాలు చేస్తూ మనాంతవాడి కో ఆపరేటివ్ అర్బన్ సొసైటీ లిమిటెడ్, తిరునెల్లి సర్వీస్ కో ఆపరేటివ్ బ్యాంక్ లిమిటెడ్ సహా కొన్ని సహకార బ్యాంకులు సుప్రీంకోర్టును ఆశ్రయించాయి. ఈ పిటిషన్‌ను విచారిస్తూ న్యాయస్థానంపై వ్యాఖ్యలు చేసింది. మీరు ఆలయ డబ్బును ఉపయోగించి బ్యాంకును రక్షించాలనుకుంటున్నారా? కష్టాల్లో ఉన్న ఒక సహకార బ్యాంకులో డబ్బు ఉంచే బదులు, ఎక్కువ వడ్డీ ఇచ్చే జాతీయ బ్యాంకుకు ఆ నిధులను మార్చాలని ఆదేశించడంలో తప్పేముంది? అని జస్టిస్ సూర్యకాంత్ ప్రశ్నించారు. హైకోర్టు ఇచ్చిన ఆదేశాల వల్ల ఇబ్బందులు ఎదురవుతున్నాయని బ్యాంకుల తరఫు న్యాయవాదులు కోర్టుకు తెలిపారు. ఆ వాదనలతో ధర్మాసనం ఏకీభవించలేదు. మీరు ప్రజల్లో విశ్వసనీయత పెంచుకోవాలి. కస్టమర్లను, డిపాజిట్లను ఆకర్షించలేకపోతే అది మీ సమస్య అని ఘాటుగా వ్యాఖ్యానించింది.

## రష్యన్‌భాషలో ఉన్న భగవద్గీతను పుతిన్‌కు బహూకరించిన మోడీ



**న్యూఢిల్లీ, డిసెంబరు 5:** భారత పర్యటకు వచ్చిన రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్‌పుతిన్‌కు రష్యన్ భాషలో అనువదించిన పవిత్ర గ్రంథం భగవద్గీతను ప్రధానిమోడీ బహూకరించారు. ఢిల్లీ చేరుకున్న పుతిన్‌ను స్వాగతించిన అనంతరం, ఇరువురు నేతలు ఒకే కారులో ప్రధాని అధికారిక నివాసం 7, లోక్ కల్యాణ్ మార్గ్‌కు వెళ్లారు. అక్కడ పుతిన్ గౌరవార్థం మోదీ ప్రత్యేక విందు ఏర్పాటు చేశారు. ఈ పర్యటనపై ప్రధాని మోదీ ఎక్స్ వేదికగా స్పందించారు. "నా మిత్రుడు, అధ్యక్షుడు పుతిన్‌కు భారత్‌కు స్వాగతం పలకడం ఎంతో ఆనందంగా ఉంది. మా చర్చల కోసం ఎదురుచూస్తున్నాను. భారత్‌రష్యా స్నేహం కాలపరీక్షకు నిలిచిందని పేర్కొన్నారు. విదేశీనేతలు భారత్ పర్యటనకు వచ్చిన మన దేశ సంస్కృతి సాంప్రదాయాలుప్రతిబింబిచే గుర్తులను వారికి అందించడం సాంప్రదాయంగా వస్తోంది. అలాగే ప్రధానిమోడీ విదేశీ పర్యటనల్లో కూడా ఆదేశాధినేతలు మోడీకి తమ దేశ తీపి గుర్తులను అందిస్తుంటారు. కాగా భారత్‌కు నాలుగోసారి పర్యటనకు వచ్చిన పుతిన్‌కు భారత్ అపురూప ఆతిథ్యం ఇచ్చింది. అడుగడుగునా బందోబస్తుతోపాటు ఇరువురునేతలు ఒకే కారులో ప్రయాణించి ప్రపంచ నేతలనుకూడా ఆకర్షించారు.

## ప్రధాని మోడీ ఎవరి ఒత్తిళ్లకు తలొగ్గరు

### మోడీకి రష్యా అధ్యక్షుడు పుతిన్ ప్రశంసలు



**న్యూఢిల్లీ, డిసెంబరు 5:** ప్రధాని నరేంద్ర మోదీతో రెండు రోజుల శిఖరాగ్ర సదస్సు కోసం భారత్‌కు వచ్చిన రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్, భారత ప్రధానిపై ప్రశంసల వర్షం కురిపించారు. ప్రధాని మోడీ ఎవరి ఒత్తిళ్లకూ సులభంగా తలొగ్గరని, ఆయన నాయకత్వాన్ని చూసి భారత ప్రజలు గర్వపడాలని వ్యాఖ్యానించారు. భారత్‌రష్యా బంధం ఏ మూడో దేశానికీ వ్యతిరేకం కాదని, కేవలం ఇరు దేశాల జాతీయ ప్రయోజనాల ఆధారంగానే తమ భాగస్వామ్యం కొనసాగుతోందని పుతిన్ స్పష్టం చేశారు. ప్రధాని మోడీతో భేటీకి కొన్ని గంటల ముందు ఓ ప్రముఖ మీడియా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో పుతిన్ ఈ కీలక వ్యాఖ్యలు చేశారు. అమెరికా వైఖరిపై అడిగిన ప్రశ్నకు బదులిస్తూ కొన్ని బాహ్య శక్తుల నుంచి ఒత్తిళ్లు ఎదురవుతున్నప్పటికీ, నేనూ, ప్రధాని మోదీ ఎప్పుడూ ఎవరికీ వ్యతిరేకంగా పనిచేయాలని భావించలేదు. మా లక్ష్యాలు వేరు. ఇరు దేశాల ప్రయోజనాలను కాపాడుకోవడంపైనే మా దృష్టి ఉంటుందని పుతిన్ వివరించారు. ఇంధన రంగంలో భారత్‌తో పెరుగుతున్న సహకారాన్ని చూసి కొందరు ప్రపంచ ఆటగాళ్లు అసంతృప్తితో ఉన్నారని ఆయన అమెరికాను దృష్టిలో పెట్టుకుని వ్యాఖ్యానించారు. ఆంక్షలు ఉన్నప్పటికీ ఇరు దేశాల మధ్య ఇంధన సహకారం స్థిరంగా కొనసాగుతోందన్నారు. వాణిజ్య లావాదేవీలు కూడా ఎక్కువగా పాశ్చాత్య బ్యాంకింగ్ వ్యవస్థలకు దూరంగా, జాతీయ కరెన్సీలలోనే జరుగుతున్నాయని తెలిపారు. ప్రధాని మోదీ దేశం ముందు, తన ముందు చాలా సవాలుతో కూడిన లక్ష్యాలను నిర్దేశించుకుంటారు.

## సంక్షిప్తంగా..

### ట్రావెల్‌బ్యాన్ 30 దేశాలకు పెంచే యోచనలో అమెరికా



**వాషింగ్టన్, డిసెంబరు 5:** అమెరికా తన ప్రయాణ ఆంక్షల పరిధిని భారీగా విస్తరించేందుకు సిద్ధమవుతోంది. ప్రస్తుతం 19 దేశాలపై ఉన్న ఈ నిషేధాన్ని 30కి పైగా దేశాలకు పెంచాలని యోచిస్తున్నట్లు యూఎస్ హోంల్యాండ్ సెక్యూరిటీ సెక్రటరీ క్రిస్టీ నోయెమ్ వెల్లడించారు. జాతీయ భద్రతను దృష్టిలో ఉంచుకొని ఈ నిర్ణయం తీసుకుంటున్నట్లు ఆమె స్పష్టం చేశారు. నిషేధిత దేశాల సంఖ్యపై కచ్చితమైన అంకె చెప్పనప్పటికీ, ఆ సంఖ్య 30కి పైగానే ఉంటుందని తెలిపారు. కొన్ని దేశాల ప్రభుత్వాలు తమ పౌరుల గుర్తింపును ధ్రువీకరించలేని పరిస్థితుల్లో ఉన్నాయి. అలాంటి దేశాల నుంచి వచ్చేవారిని తనిఖీ చేయడం కష్టం. కాబట్టి వారిని మా దేశంలోకి ఎందుకు అనుమతించాలని ఆమె ప్రశ్నించారు. ఇటీవల వాషింగ్టన్ డీసీలో ఇద్దరు నేషనల్ గార్డ్ సభ్యులను కాల్చి చంపిన ఘటనే ఈ నిర్ణయానికి తక్షణ కారణంగా తెలుస్తోంది.

### పార్లమెంటులో గందరగోళం సృష్టించొద్దు: శశిథరూర్



**న్యూఢిల్లీ, డిసెంబర్ 5:** పార్లమెంట్ శీతాకాల సమావేశాలు సోమవారం ప్రారంభమైన విషయం తెలిసిందే. ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ, ఇతర అంశాలపై ప్రతిపక్షాలు ఆందోళనలు లేవనెత్తుతుండడంతో పార్లమెంట్ సమావేశాల్లో అంతరాయాలు నెలకొంటుండడంపై కాంగ్రెస్ నేత శశిథరూర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. సమస్యలను పార్లమెంట్‌లో చర్చించడానికి గందరగోళం సృష్టించాల్సిన అవసరం లేదని ప్రతిపక్షాలను విమర్శించారు. ఇక్కడ దేశం కోసం, ప్రజల కోసం మాట్లాడాలే తప్ప అరిచి గందరగోళం సృష్టించవద్దని సహచర ఎంపిలకు సూచించారు. నేను మొదటినుంచి ఇదే చెబుతున్నాను. సోనియాగాంధీతో సహా నా పార్టీల నాయకులకు ఈ విషయం బాగా తెలుసు. పార్టీలో నేను ఒంటరిని కావచ్చు. కానీ, ప్రజలు తమకు పార్లమెంట్‌లో ప్రాతినిథ్యం వహించడానికి నన్ను ఎన్నుకున్నారు. అంతేకానీ ఇక్కడ అరవడానికి, గందరగోళం ృష్టించడానికి కాదు. వారి కోసం,దేశం కోసం నా తెలివితేటలు ఉపయోగించి మాట్లాడాలనే ఉద్దేశంతో నన్ను ఇక్కడికి పంపారు అని శశథరూర్ వ్యాఖ్యానించారు.

### ప్రపంచవ్యాప్తంగా నిలిచిపోయిన కీలక వెబ్‌సైట్లు

**చికాగో, డిసెంబరు 5:** ప్రపంచంలో అతిపెద్ద కంటెంట్ డెలివరీ నెట్‌వర్క్ (సిసిఎన్) సంస్థ క్లౌడ్‌ఫ్లేర్‌లో మరోసారి సాంకేతిక సమస్యలు తలెత్తాయి. ప్రపంచ వ్యాప్తంగా కీలక వెబ్‌సైట్లు, యాప్‌ల సేవలు నిలిచిపోయాయి. భారత్‌లో క్యాన్వా, బుక్‌మైషో, గ్రో, జెరోధా వంటి కీలక సంస్థల సేవలతో పాటు అంతర్జాతీయంగా లింక్డ్‌ఇన్, స్పేస్‌ఎక్స్, కాయిన్‌బేస్ వంటి సైట్లు యూజర్లకు అందుబాటులో లేకుండా పోయాయి. ఈ అంతరాయంపై క్లౌడ్‌ఫ్లేర్ వెంటనే స్పందించింది. తమ డ్యాష్‌బోర్డ్, ఏపీఐలలో సమస్యలు తలెత్తినట్లు గుర్తించామని, వెంటనే పరిష్కార మార్గాలను అమలు చేశామని తెలిపింది. ప్రస్తుతం పరిస్థితిని నిశితంగా పరిశీలిస్తున్నట్లు వెల్లడించింది. ఇలా అంతరాయం కలగడం నెలరోజుల వ్యవధిలో ఇది రెండోసారి. నవంబర్ 18న కూడా ఇలాంటి అంతరాయం ఏర్పడిన సంగతి తెలిసిందే.

### గడువుకు ముందే సోషల్‌మీడియాలో మైనర్ల ఖాతాలు బ్లాక్!




**కాన్‌బెర్రా, డిసెంబరు 5:** 16 ఏళ్ల లోపు పిల్లలు సోషల్ మీడియాను ఉపయోగించకుండా ఆస్ట్రేలియా ప్రభుత్వం చట్టం తీసుకువచ్చింది. డిసెంబర్ 10వ తేదీ నుంచి దీనిని అమలు చేయనుంది. దీనితో గడువుకు ముందే ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్ మొదలైన సోషల్ మీడియాల్లో అక్కడి పిల్లలను మెటా బ్లాక్ చేస్తోంది. తమ నిర్ణయంపై ఆస్ట్రేలియా ఇంటర్నెట్ రెగ్యులేటరీ స్పందిస్తూ, పిల్లలను సోషల్ మీడియా యాప్‌లకు దూరంగా ఉంచేందుకు తాము తీసుకుంటున్న చర్యలను ప్రపంచ దేశాలు అనుసరించాలని సూచించింది. పదహారేళ్ల లోపు పిల్లలను సోషల్ మీడియాకు దూరంగా ఉంచాలనే నిర్ణయం గురించి మొదట తాను ఆందోళన చెందానని, కానీ ఈ విధానాన్ని చాలామంది తల్లిదండ్రులు స్వాగతిస్తుండటంతో తన ఆలోచనను మార్చుకున్నానని సేఫ్టీ కమిషనర్ జూలీ ఇన్మాన్ గ్రాంట్ పేర్కొన్నారు.

## ప్రియురాలితో జపాన్ పర్యటనకు వెళ్లిన కెనడా మాజీ పిఎం జస్టిన్ ట్రూడో



**టోక్యో, డిసెంబరు 5:** కెనడా మాజీ ప్రధాని జస్టిన్ ట్రూడో .. అమెరికన్ పాప్‌స్టార్ కేటీ పెర్రీతో డేటింగ్‌లో ఉన్నట్లు వార్తలు వస్తున్న వేళ తాజాగా ఆసక్తికర పరిణామం చోటుచేసుకుంది. వీరు జపాన్ పర్యటనకు వెళ్లారు. ఈ సందర్భంగా ఆ దేశ మాజీ ప్రధాని ఫ్యుమియో కిషిదాతో భేటీ అయ్యి, ఆయన ఇచ్చిన విందులో పాల్గొన్నారు. ఈ విషయాన్ని తెలియజేస్తూ కిషిదా ఎక్స్ వేదికగా పోస్టు పెట్టారు. 'ట్రూడో తన భాగస్వామి పెర్రీతో కలిసి జపాన్ సందర్శించారు. మాతో కలిసి భోజనం చేశారు. ఆయన ప్రధానిగా ఉన్నప్పుడు.. దేశాల అధినేతలుగా మేము అనేకసార్లు కలిశాము. అప్పుడు ఇరు దేశాల ద్వైపాక్షిక సంబంధాల బలోపేతానికి మేం కలిసి పనిచేశాం. మా స్నేహాన్ని ఇలాగే కొనసాగించడం ఆనందంగా ఉంది' అని రాసుకొచ్చారు. ట్రూడో పెర్రీతో కలిసి దిగిన ఫొటోను కూడా ఆయన పంచుకున్నారు. ఇక, కిషిదా పోస్టును ట్రూడో రీపోస్టు చేశారు. జపాన్ మాజీ ప్రధానితో భేటీ కావడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. దాదాపు దశాబ్దం పాటు కెనడా ప్రధానిగా ఉన్న జస్టిన్ ట్రూడో.. ఈ యేడాది ప్రారంభంలో తన పదవికి రాజీనామా చేసిన సంగతి తెలిసిందే. జూలైలో ట్రూడో-పెర్రీలు రెస్టారెంట్‌లో తొలిసారి కనిపించారు.

6-12Pg6exHMNWJQE.qxd:6-12Pg6exHMNWJQE.qxd 1/1/02 6:27 AM Page 1



## వైద్యుణ్ణి కావాలన్న కోరిక నెరవేరలేదు, రోగులకు సేవ చేసే భాగ్యం దక్కింది

### మంత్రి సత్యకుమార్ యాదవ్

విజయవాడ, డిసెంబరు 5 ప్రభాతవార్త ప్రతినిధి: డాక్టర్ కావాలన్నది నా కోరిక, అది నేరవేరలేదు, మరో రీతిలో రోగులకు సేవ చేసే అవకాశం దక్కిందని వైద్యారోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ అన్నారు. తన తల్లి, సోదరి క్యాన్సర్‌తో చనిపోయారని, తనకు వైద్యుడిగా చూడాలని సోదరి కోరినా నెరవేర్చలేకపోయానని గుర్తు చేశారు. వైద్యుణ్ణి కాలేకపోయినా ఆ శాఖకు మంత్రిగా సేవచేసే అవకాశం వచ్చిందని పేర్కొన్నారు. ప్రాణం పోసేవాడు దేవుడైతే ప్రాణం నిలిపేవాడు వైద్యుడు. అలాంటి పవిత్రమైన వైద్య వృత్తిని ఉద్యోగంలా కాకుండా సేవాభావంతో, మానవతా థృక్పథంతో చూడాలని కోరారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యుల సంఘం అధ్వర్యంలో విజయవాడలో నిర్వహించిన ఏపీ ప్రజారోగ్య కుటుంబ సంక్షేమ శాఖ వైద్యుల ఆత్మీయ సమావేశంలో మంత్రి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. గ్రామీణ పేదలకు అందుబాటులో ఉండాల్సిన కొందరు వైద్యులు పిహెచ్‌సీల్లో ఉండడం లేదని, కమీషనర్ తనిఖీల్లోనూ తాళాలు వేసి ఉన్నట్లు గుర్తించారని తెలిపారు. వైద్యుల నిర్లక్ష్యం వల్ల ఒక్క ప్రాణమైనా పోయిందన్న మాట రాకూడదన్నారు. ఎంబీబీఎస్ వైద్యులకు ఇన్‌సర్వీస్ కోటా, పదోన్నతులు, నోషనల్ ఇంక్రిమెంట్లు, గిరిజన అలవెన్సులు, తదితర హామీల అమలు దస్త్రం ఆర్థిక శాఖ వద్ద ఉందన్నారు. వైద్యారోగ్య శాఖ కమీషనర్ వీరపాండ్యన్ ప్రజారోగ్య శాఖ సంచాలకులు పద్మావతి, పీహెచ్‌సీ వైద్యుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ రవీంద్ర నాయక్, కోశాధికారి డాక్టర్ వినోద్ తదితరులు మాట్లాడారు.

## 64యేళ్ల వృద్ధుణ్ణి ... బ్రతికున్నపుడే శ్రీవారిదర్శనం కల్పించండి



● 'డయల్ యువర్ ఇఒ'కు దివ్యాంగ భక్తుడి ఆవేదన ● తిరుమల వాహనాల్లో భక్తిపాటలు వినిపించండి ● క్యూలైన్లలో అన్నప్రసాదాలు వృధా కాకుండా చూడండి

తిరుమల, డిసెంబరు 5 ప్రభాతవార్త ప్రతినిధి: వయస్సు 64ఏళ్ళు దాటుతోంది... ఎక్కువ కాలం బ్రతకను.. ఉన్నప్పుడే ఆ ఏడుకొండల వేంకటేశ్వరస్వామి దర్శనం కల్పించండి అని వేడుకుంటూ ఓ దివ్యాంగ భక్తుడు చేసిన విజ్ఞప్తితో టిటిడి అధికారులు ఒక్కసారిగా నిర్ఘాంతపోయారు. తాను బ్రతికున్నపుడే ఒక్కసారి ఆ దేవుని దర్శనం కల్పించండని కోరారు. తిరుపతి జిల్లా వెంకటగిరికి చెందిన మహేశ్వరయ్య శుక్రవారం ఉదయం తిరుమల అన్నమయ్య భవనంలో జరిగిన "డయల్ యువర్ ఇఒ" కార్యక్రమానికి ఫోన్‌చేసి ఆ దేవదేవుని దర్శనం చేసుకోవాలని కోరడం భక్తిభావాన్ని చాటింది. తన వయస్సు 64ఏళ్ళని, దివ్యాంగుడినని, రెండు మూడేళ్ళకు మించి బ్రతకనని అయితే ఆ శ్రీవారి దర్శనం చేసుకునేందుకు అవకాశం కల్పించాలని కోరారు. దీనిపై స్పందించిన టిటిడి ఇఒ అనిల్‌కుమార్ సింఘాల్ శ్రీవారి దయతో మీకు దీర్ఘాయుష్షు ఉండాలని ప్రార్థిస్తున్నానన్నారు. దివ్యాంగులకు ప్రత్యేకంగా ఆన్‌లైన్‌లో టోకెన్లు విడుదల చేస్తున్నాం. దివ్యాంగుల దర్శనం పై అధికారులు మీకు అవగాహన కల్పిస్తారని ఓదార్చారు. ఏడుకొండల వేంకటేశ్వరస్వామి దర్శనం కోసం ప్రతి భక్తుడు తమ అభిప్రాయాలను వెల్లడించడం సహజమేనని, అయితే అందుబాటులో ఉన్న సమయం, యాత్రికుల సంఖ్య దృష్టిలో ఉంచుకుని నిర్ణయాలు తీసుకుంటామన్నారు. భీమవరం నుండి దుర్గాప్రసాద్ మాట్లాడుతూ ఆన్‌లైన్‌లో దివ్యాంగులకు, వృద్ధులకు ఒకేసారి దర్శనం స్లాట్ ఇవ్వడం వల్ల టోకెన్లు బుక్ చేసుకోలేకపోతున్నామని, ఆఫ్‌లైన్ ద్వారా దివ్యాంగులకు టోకెన్లు కేటాయిస్తే బాగుంటుందని కోరారు. ఇందుకు ఇఒ సమాధానమిస్తూ అన్ని వర్గాల భక్తులను దృష్టిలో ఉంచుకుని సాఫీగా, ప్రశాంతంగా దర్శనం చేసుకునేందుకు ఆన్‌లైన్‌లో టోకెన్లు కేటాయించాలని నిర్ణయం తీసుకోవడం జరిగిందన్నారు. హైదరాబాద్ నుండి శ్రీనివాసులు మాట్లాడుతూ తిరుమలలో నాదనీరాజనం వేదికపై భారతం, రామాయణం, అన్నమయ్య కీర్తనలను పఠించే కార్యక్రమాలు చేపడితే బావుంటుందన్నారు. ఇందుకు ఇఒ సమాధానంగా దీనిపై ఇప్పటికే ఒక నిర్ణయం తీసుకుంటున్నామని, అధికారులు పరిశీలిస్తున్నారన్నారు. ఢిల్లీ నుండి శర్మ మాట్లాడుతూ లక్షరూపాయలు విరాళంగా ఇచ్చిన దాతలకు దర్శనాలు దొరకడం లేదని ఆవేదన చెందారు. దీనిపై స్పందించిన సింఘాల్ మూడునెలల ముందుగానే దాతల కోటాను ఆన్‌లైన్‌లో విడుదల చేస్తామన్నారు. విశాఖపట్నం నుండి శివశంకర్ మాట్లాడుతూ తిరుమలలో ఆలయంలో టిటిడి ఉద్యోగులు, శ్రీవారి సేవకులు భక్తులను గోవిందా అనే సంభోదించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ ప్రశ్నకు ఇఒ ఎకె సింఘాల్ సమాధానంగా మరింత పటిష్టంగా అమలుచేస్తామని తెలిపారు. వనపర్తి నుండి సందీప్ మాట్లాడుతూ గోవిందకోటి రాసిన వారందరి పేర్లను ప్రచారం కల్పిస్తే బాగుంటుందని సూచించారు. ఈ సూచనకు ఇఒ తగిన విధంగా పరిశీలిస్తామన్నారు. తెలంగాణ నుండి రామ్మోహన్ మాట్లాడుతూ వైకుంఠద్వార దర్శన టోకెన్లు ఆన్‌లైన్‌లో కేటాయించడం చాలా మంచి ఆలోచన అని, మధ్యాహ్నం సమయంలో శ్రీవారిమెట్టు మార్గంలో చిన్నపిల్లలను అనుమతించడంలేదని, ఫెన్సింగ్ ఏర్పాటుచేసి అనుమతిస్తే బావుంటుందని సూచించారు. ఈ విషయంపై ఇఒ స్పందిస్తూ శ్రీవారిమెట్టు మార్గంలో వన్యప్రాణులకు ఇబ్బంది లేకుండా భక్తులకు భద్రత కల్పించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. హైదరాబాద్ నుండి రాజ్యలక్ష్మి మాట్లాడుతూ ఆన్‌లైన్‌లో లక్కీడిప్‌లో అంగప్రదక్షణ టోకెన్లు లభించాయని, 60ఏళ్ళు కావడంతో అంగప్రదక్షిణ చేయగలమా అనే అసౌకర్యంగా ఉందన్నారు. ఇందుకు ఇఒ సింఘాల్ సమాధానమిస్తూ స్వామివారి కృపతో మీకు అదృష్ట అవకాశం కలిగినందుకు సంతోషం. అంగప్రదక్షిణ చేయడం పూర్తిగా మీ వ్యక్తిగతమని అన్నారు. చెన్నై నుండి ప్రీతి మాట్లాడుతూ ఆలయం లోపల దర్శన సమయంలో సిబ్బంది, శ్రీవారి సేవకులు భక్తులను నెట్టేస్తున్నారని, ఏకాదశిరోజున భక్తులందరూ ఉపవాసం ఉంటారని అందుకు తగిన విధంగా ప్రసాదాలు పంచితే మంచిదని కోరారు. దీనిపై సింఘాల్ సమాధానమిస్తూ భక్తులందరికీ ఎక్కువ సమయం శ్రీవారిని చూడాలనే కోరిక ఉంటుందని, స్వామివారి దర్శనం కోసం భక్తులు గంటలకొద్దీ వేచి ఉంటారన్నారు. ఆలయ సాంప్రదాయం ప్రకారం మాత్రమే అన్నప్రసాదాలు భక్తులకు అందిస్తున్నామన్నారు. ఏలూరు నుండి వేంకటేశ్వరరావు మాట్లాడుతూ స్థానిక కల్యాణ మండపాన్ని ఆధునీకరించి శ్రీనివాస కల్యాణాలను పునరుద్ధరిస్తే బాగుంటుందని కోరారు. దివ్యాంగుల దర్శన కోటాను పెంచాలన్నారు. ఇందుకు స్పందించిన ఇఒ కల్యాణ మండపం ఆధునీకరణకు చర్యలు తీసుకుంటామని, వృద్ధులు దివ్యాంగుల కోటా పెంచితే ఇతర భక్తులు ఇబ్బంది పడతారని తెలిపారు. డయల్ యువర్ ఇఒలో సమస్యలు, సూచనలు, సలహాలకు అవకాశం రాని భక్తులు ఈ మెయిల్, వాట్సాప్, కాల్‌సెంటర్, సామాజిక మాధ్యమాల ద్వారా కూడా తమ సలహాలు, సూచనలు అందిస్తే వాటిపై కూడా చర్యలు చేపడతామని ఇఒ అనిల్‌కుమార్ సింఘాల్ తెలిపారు. ఈ కార్యక్రమంలో టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి, సిఇ సత్యనారాయణ, సివిఎస్ఓ కెవి మురళీకృష్ణ, సిపిఆర్ఓ డాక్టర్‌తలారి రవి, డిప్యూటీ ఇఒలు లోకనాథం, భాస్కర్, రాజేంద్ర, సోమన్నారాయణ, వెంకటయ్య, ఉద్యానవన విభాగం డైరెక్టర్ శ్రీనివాసులు, డిఎఫ్ఓ, ఐటి జిఎం ఫణికుమార్ నాయుడు, వింగ్ విఎస్ఓ ఎస్టీవి రామ్‌కుమార్, పిఆర్ఓ నీలిమ తదితరులు పాల్గొన్నారు.

## ఏలూరులో దారుణం

## ఇంట్లో నుంచి లాక్కెళ్లి యువతిపై అత్యాచారం

### వివరాలు వెల్లడించిన డిఎస్పీ శ్రావణ్ కుమార్




ఏలూరు క్రైమ్, డిసెంబరు 5 ప్రభాతవార్త: ఏలూరు జిల్లా కేంద్రంలో ఈనెల రెండో తేదీన దారుణం జరిగింది. అర్ధరాత్రి ఇంట్లో నుంచి మహిళను ఈడ్చుకెళ్లి అత్యాచారం చేసిన సంఘటన పట్టణంలో సంచలనం రేకెత్తించింది. ఈ మేరకు ఏలూరు డిఎస్పి శ్రావణ్ కుమార్ నిందితులను అదుపులోకి తీసుకున్నారు. అనంతరం శుక్రవారం నిర్వహించిన పాత్రికేయ సమావేశంలో డీఎస్పీ తెలిపిన వివరాల ప్రకారం ఏలూరు పట్టణంలో ఓ ఇంట్లో ఉన్న ఇద్దరు మహిళలను పసికట్టిన రౌడీ షీటర్లు వారిలో ఒక యువతిపై నిర్ధాక్షణంగా దాడి చేసి అనంతరం అత్యాచారానికి పాల్పడ్డారు.

అత్యాచారానికి పాల్పడిన నిందితులు జగదీశ్, భవాని కుమార్ లపై గతంలోనే రౌడీ షీట్ తోపాటు సుమారు 10 కేసులు ఉన్నాయని తెలిపారు. నిందితుడు జగదీష్ మంగళగిరిలో ప్రైవేట్ ట్రావెల్స్ బస్ డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. ఈ క్రమంలో ఈనెల 2వ తేదీన ఒక చోరీ కేసులో కోర్టుకు హాజరు కావడానికి జగదీష్ ఏలూరు వచ్చాడు. ఇదే నేపథ్యంలో ఏలూరు రెండవ పట్టణ ప్రాంతానికి చెందిన ఓ యువతితో అతనికి అక్రమ సంబంధం ఉండేది. ఈ నేపథ్యంలో ఈ నెల రెండో తేదీ అర్ధరాత్రి ఆమె ఇంటికి వెళ్లి నిందితులు జగదీష్, భవాని కుమార్ ఘర్షణకు దిగారు. ఘర్షణ పెరగడంతో అక్కడే ఉన్న వేరే యువతిని బలవంతంగా ఈడ్చుకెళ్లి జగదీష్ అనేవ్యక్తి అత్యాచారానికి పాల్పడ్డాడు.

ఈ సంఘటనపై ఏలూరు రెండో పట్టణ పోలీస్ స్టేషన్‌లో 3వ తేదీన బాధితులు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు యువతిని వైద్య చికిత్స నిమిత్తం ఏలూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

## జగ్గయ్యపేటలో యువకుడి దారుణ హత్య

విజయవాడ, డిసెంబరు 5 ప్రభాతవార్త ప్రతినిధి: ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేటలో ఒక దారుణ సంఘటన చోటు చేసుకుంది. పుట్టినరోజు వేడుకలో తలెత్తిన చిన్న వివాదం ఒక సస్పెక్ట్ షీటర్ హత్యకు దారితీసింది. స్నేహితుడినే అత్యంత దారుణంగా హత్య చేసిన నిందితుడు, ఆ వీడియోలను సోషల్ మీడియాలో పోస్ట్ చేసి, తానే ఒక వాంటెడ్ క్రిమినల్స్ అని ప్రకటించుకోవడం స్థానికంగా కలకలం రేపుతోంది. వివరాల్లోకి వెళ్తే, విజయవాడ కృష్ణలంక పోలీస్ స్టేషన్‌లో రౌడీ షీటర్‌గా నమోదైన పిల్ల సాయి తన స్నేహితులతో కలిసి చిల్లకల్లులో ఒక పుట్టినరోజు పార్టీలో పాల్గొన్నాడు. ఈ కార్యక్రమానికి భవానీపురం పీఎస్‌లో సస్పెక్ట్ షీటర్‌గా ఉన్న అలవల నవీన్‌రెడ్డి కూడా హాజరయ్యాడు. పార్టీ జరుగుతున్న సమయంలో పిల్ల సాయి, నవీన్ రెడ్డి మధ్య మాట మాట పెరిగి ఘర్షణ మొదలైంది. ఈ క్రమంలో తీవ్ర ఆగ్రహానికి గురైన పిల్ల సాయి, నవీన్ రెడ్డిపై కత్తితో విచక్షణారహితంగా దాడి చేశాడు. తీవ్ర రక్తస్రావంతో నవీన్ రెడ్డి కుప్పకూలిపోగా, పిల్ల సాయి అనుచరులు అతడిని జగ్గయ్యపేట ప్రభుత్వ ఆస్పత్రికి తీసుకెళ్లి గేటు బయట వదిలేసి పరారయ్యారు. కొద్దిసేపటికే నవీన్ రెడ్డి మృతి చెందాడు. అనంతరం, నవీన్ రెడ్డిని పొడుస్తున్న వీడియోలను పిల్ల సాయి తన ఇన్‌స్టాగ్రామ్‌లో పోస్ట్ చేశాడు. "నేనే వాంటెడ్ క్రిమినల్" అంటూ క్యాప్షన్ పెట్టి పలువురికి షేర్ చేశాడు. పోలీసులు కేసు నమోదు చేసుకుని నిందితుడి కోసం గాలిస్తున్నారు.



## పెరిగిన శివయ్య హుండీ రాబడి

● సంస్కరణలతో సత్ఫలితాలు ● ఆలయ ఇఓ డి.బాపిరెడ్డి

శ్రీకాళహస్తి, డిసెంబరు 5 ప్రభాతవార్త: తిరుపతి జిల్లా శ్రీకాళహస్తీశ్వరాలయంలో అమలు చేస్తున్న పలు సంస్కరణలు సత్ఫలితాలు ఇస్తున్నాయని ఆలయ ఇఓ డి.బాపిరెడ్డి అన్నారు. శుక్రవారం శ్రీకాళహస్తీశ్వరాలయంలో వెలసిన స్వామి అమ్మవార్లతో పాటు పరివార దేవతల ఆలయాల వద్ద ఏర్పాటు చేసిన హుండీల్లో భక్తులు సమర్పించిన కానుకలను లెక్కించారు. 23 రోజుల్లో హుండీల్లో రూ.1కోటి 41లోల 30వేల 77 లు వచ్చినట్లు వివరించారు. తాను ఇఓగా బాధ్యతలు చేపట్టిన తరువాత స్థానిక శాసనసభ్యుడు బొజ్జల వెంకట సుధీర్‌రెడ్డి సూచనలతో ఎన్నో సంస్కరణలు అమలు చేస్తున్నామన్నారు. ముఖ్యంగా ఆలయంలో దళారుల బెడదకు చెక్ పెట్టామన్నారు. ఆలయంలో చేపట్టిన సంస్కరణల్లో రాబోవు రోజుల్లో ఆన్‌లైన్ అమలు చేస్తున్నట్లు వివరించారు. తాము ఇక్కడ చేపట్టిన సంస్కరణలతో ఇటీవల ప్రభుత్వం నిర్వహించిన సర్వేల్లో భక్తులు సదుపాయాలకు సంబంధించి 72 శాతం సాధించి రాష్ట్రంలో శ్రీకాళహస్తీశ్వరాలయానికి మంచి పేరు వచ్చిందన్నారు.

శ్రీకాళహస్తీశ్వరాలయంలో చేపట్టిన పలు సంస్కరణలకు సంబంధించి వివరిస్తూ రాబోవు రోజుల్లో ఆలయ ప్రాకారం లోపల ఎలాంటి కౌంటర్లు ఉండవని ఒకే చోట సేవా టిక్కెట్లుతో పాటు రాహుకేతుదోష నివారణ పూజల టిక్కెట్లు జారి చేయటానికి 8కౌంటర్లు రెండవ గోపురం వద్ద ఏర్పాటు చేస్తున్నట్లు వివరించారు. కాగా అభిషేకాలు, హోమాలకు సంబంధించిన టిక్కెట్లును ఆన్‌లైన్ ద్వారా ఏర్పాటు చేసామని ఇఓ బాపిరెడ్డి వివరించారు. హుండీల ఆదాయాలు పెరుగుదలతో పాటు రాహుకేతు దోష నివారణ పూజలకు ఉపయోగించే వెండి నాగపడగల రూపంలో 375కిలోల 800 గ్రాములు, బంగారు 034 గ్రాములు వచ్చిందన్నారు. అమెరికా డాలర్లు 19, మలేషియా కరెన్సీ 13, వెరసి 108 నెంబర్లు వచ్చాయని తెలిపారు. హుండీల లెక్కింపులో డిప్యూటి ఇఓ ఎన్ఆర్ కృష్ణారెడ్డి, ఆలయ ధర్మకర్తల మండలి చైర్మన్ కొట్టె సాయిప్రసాద్, ధర్మకర్తల మండలి సభ్యులు పాల్గొన్నారు.

## శ్రీ తిరుపతమ్మతల్లి ఆలయంలో ఆర్జేసి తనిఖీలు



విజయవాడ, డిసెంబరు 5 ప్రభాతవార్త ప్రతినిధి: రాష్ట్రంలో అత్యంత ప్రసిద్ధి చెందిన కృష్ణా జిల్లా పెనుగంచిప్రోలులోని శ్రీ తిరుపతమ్మతల్లి ఆలయం నిర్వహణలో సిబ్బంది వ్యవహార సరళిపై ఆరోపణలు తీవ్రంగా వెల్లువెత్తున్నాయి. ఏపీ, తెలంగాణ, మహారాష్ట్ర, ఒడిశా, తమిళనాడు రాష్ట్రాల నుంచి ఇక్కడికి భారీగా భక్తులు తరలివస్తారు. ఆలయం నిత్యం భక్తులతో రద్దీగా ఉంటుంది. అయితే ఆలయాన్ని మరింత అభివృద్ధి చేయాలని, క్షేత్రస్థాయిలో ఇక్కడ జరుగుతున్న అవినీతిపై విచారణ జరపాలని భక్తుల నుంచి డిమాండ్ చేస్తున్నారు. ఈ క్రమంలో రాష్ట్రంలో దేవాదాయ శాఖపై సీఎం చంద్రబాబు, ప్రభుత్వ ప్రధానకార్యదర్శి సమీక్షలో తిరుపతమ్మ ఆలయంలో భక్తులకు సౌకర్యాల కల్పనలో ఆఖరి స్థానంలో ఉందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆలయం వద్ద ప్రస్తుత పరిస్థితుల గురించి తెలుసుకోవడానికి రీజనల్ జాయింట్ కమిషనర్ ఆజాద్ ఇక్కడ ప్రత్యేకంగా తనిఖీలు చేపట్టారు. మొదట అమ్మవారిని దర్శించుకుని పూజలు చేశారు. అనంతరం ఆలయంలో అన్ని విభాగాలను పరిశీలించారు. ఈ క్రమంలోనే అక్కడ చేపట్టాల్సిన మార్పులపై ఆలయ అధికారులతో చర్చించారు. అమ్మవారి ఆలయం వద్దనే ఆలయ ఈవో కార్యాలయం ఉండాలని ఆదేశించారు. దీనికి విరుద్ధంగా అమ్మవారి సత్రాల్లో ఈవో కార్యాలయం ఉండటం ఏంటి అని ప్రశ్నించారు. ఆలయం వద్ద ఉండటం వల్ల భక్తుల సమస్యలను తెలుసుకోవటానికి వీలుగా ఉంటుందని అన్నారు. భక్తుల సౌకర్యాన్ని దృష్టిలో పెట్టికుని క్యూలైన్‌లో ఏర్పాటు చేసిన లడ్డుప్రసాదాల కౌంటర్లను ఉత్తరం వైపుకు మార్చాలన్నారు. అదే విధంగా ఆలయ పరిసరాలలో ఉన్న దుకాణాలను తొలగించి దూరంగా ఏర్పాటు చేయాలని అన్నారు. వాటిని తొలగించటం వల్ల మరింత ఖాళీ స్థలం ఏర్పడి, దర్శనం అనంతరం భక్తులు కూర్చోవటానికి వీలైతుందన్నారు. అనంతరం అమ్మవారి సత్రాలను, ప్రచార రథాన్ని తనిఖీ చేశారు. సత్రాలు వద్ద సెక్యూరిటీ పెంచాలని నిర్దేశించారు. ఆలయ గుత్తేదారులు, వారి వద్ద పని చేసే వారికి గుర్తింపు కార్డులు ఇవ్వాలని కోరారు. భక్తుల కోసం సత్రాల్లోని గదులను మరమ్మతులు చేయించి, రంగులు వేసి శుభ్రంగా తయారు చేయాలని తెలిపారు. ఆలయం వద్ద హోంగార్డులు సక్రమంగా విధులు నిర్వహించట్లేదని విశ్రాంత ఎస్పై ముండ్లపాటి ప్రభాకరరావు ఆర్జేసీ దృష్టికి తీసుకొచ్చారు. దీనివల్ల ట్రాఫిక్ సమస్యలు వస్తున్నాయని చెప్పారు. దీనిపై తగిన చర్యలు తీసుకోవాలన్నారు. ఆలయం, సత్రాల వద్ద భక్తులను ఇబ్బందిపెట్టకుండా పోలీసు అధికారుల సహకారంతో పనిచేయాలని కోరారు. ఈ తనిఖీల్లో ఆలయ ఈవో మహేశ్వరరెడ్డి, ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ రమ, ఆలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

## ఆలయాల వ్యవహారాల్లో ప్రభుత్వం పక్షపాత ధోరణి: శ్యామల

విజయవాడ, డిసెంబరు 5 ప్రభాతవార్త ప్రతినిధి: ఆలయాలకు సంబంధించిన వ్యవహారాల్లో ప్రభుత్వం పక్షపాత ధోరణితో వ్యవహరిస్తోందని వైసీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, యాంకర్ శ్యామల తీవ్రస్థాయిలో విమర్శించారు. "రాజు గారికి ఒక న్యాయం, రెడ్డి గారికి మరొక న్యాయమా?" అంటూ ఆమె ప్రభుత్వాన్ని సూటిగా ప్రశ్నించారు. ఈ మేరకు "ఎక్స్' వేదికగా పోస్టు చేసారు. తిరుమల, సింహాచలం దేవస్థానాల్లో జరిగిన దొంగతనాల విషయంలో ప్రభుత్వం రెండు రకాలుగా వ్యవహరిస్తోందని ఆరోపించారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో తిరుమల పరకామణిలో రూ.72 వేల విలువైన డాలర్లు దొంగతనం జరిగితే, నిందితుడి నుంచి న్యాయమూర్తుల సలహా మేరకు రూ.14 కోట్ల విలువైన ఆస్తిని టీటీడీ పేరిట రాయించారని శ్యామల పేర్కొన్నారు. కానీ గత టీటీడీ చైర్మన్లుగా ఉన్న వైవీ సుబ్బారెడ్డి, భూమన కరుణాకర్ రెడ్డిలపై నిందలు వేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అదే సమయంలో, సింహాచలం దేవస్థానం హుండీలో రూ.55 వేలు దొంగతనం జరిగితే దేవస్థానం చైర్మన్ అశోక్ గజపతిరాజును అందలం ఎక్కిస్తున్నారని విమర్శించారు. ఆ దొంగతనం చేసిన వ్యక్తి నుంచి ఏమైనా రికవరీ చేశారా..? దీనిపై ఎందుకు మాట్లాడటం లేదని మండిపడ్డారు. ఇదే క్రమంలో బీఆర్ నాయుడు (టీటీడీ చైర్మన్) తిరుమల ఏడు కొండలు కాదని, ఎనిమిది కొండలని అంటున్నారు... ఎనిమిదోది "చెత్త కొండ" అని వ్యాఖ్యానించారని శ్యామల ఆరోపించారు. దీనిపై పిఠాపురం పీఠాధిపతి పీపీపీ స్పందన ఏమిటో చెప్పాలని ఆమె డిమాండ్ చేశారు. ఈ మేరకు డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, సీఎం చంద్రబాబు, మంత్రి లోకేశ్‌లను ట్యాగ్ చేశారు.



## విలువలతో కూడిన పాత్రికేయ వ్యవస్థ అవసరం

### మీడియా అకాడమీ ఛైర్మన్ ఆలపాటి సురేష్

విజయవాడ, డిసెంబరు 5 ప్రభాతవార్త ప్రతినిధి: విలువలతో కూడిన పాత్రికేయ వ్యవస్థ సమకాలీన పరిస్థితుల్లో అవవసరమని ఏపీ సి.ఆర్. మీడియా అకాడమీ ఛైర్మన్ ఆలపాటి సురేష్ అన్నారు. మీడియా రంగంలో నిపుణతను పెంచేందుకు పాత్రికేయులకు పునశ్చరణ తరగతులు, సర్టిఫికెట్ కోర్సులను నిర్వహిస్తున్నామన్నారు. మీడియా రంగానికి సమాచార శాఖ మంచి తోడ్పాటును ఇవ్వాలన్నారు. శుక్రవారం సమాచార, పౌర సంబంధాల శాఖ డైరెక్టర్ కె.ఎస్. విశ్వనాథన్ సి.ఆర్. మీడియా అకాడమీ ఛైర్మన్ ఆలపాటి సురేష్ కుమార్‌ను మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. స్థానిక మీడియా అకాడమీ కార్యాలయంలో జరిగిన ఈ సమావేశంలో అకాడమీ ఆధ్వర్యంలో జరిగిన పలు కార్యక్రమాల వివరాలను ఛైర్మన్ వివరించారు. అకాడమీ నిర్వహణపై పలు అంశాలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో ఛైర్మన్ వ్యక్తిగత కార్యదర్శి ఎస్.శ్రీనివాస జీవన్, అకాడమీ అకౌంట్స్ అధికారి జి.శాంతారాం, లైబ్రేరియన్ వి.శేఖర్, ఇతర సిబ్బంది జాలిరెడ్డి, ఆదిత్య తదితరులు పాల్గొన్నారు.

## పోలవరం, రాజధాని అంతులేని, ముగింపులేని కథలు


### - మాజీ మంత్రి అంబటి రాంబాబు



విజయవాడ, డిసెంబరు 5 ప్రభాతవార్త ప్రతినిధి: పోలవరం ప్రాజెక్టు, రాజధాని అమరావతి అంతులేని, ముగింపులేని కథలని మాజీ మంత్రి అంబటి రాంబాబు విమర్శించారు. తాడేపల్లిలోని వైసిపి కేంద్ర కార్యాలయంలో శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడారు. పోలవరాన్ని 41 మీటర్లకే పరిమితం చేసి బ్యారేజీ స్థాయికి చేర్చారని, దీనిపై ఎందుకు మాట్లాడటం లేదని ప్రశ్నించారు. పోలవరాన్ని ఏటిఎంలా వాడుతున్నారని ఆరోపించారు. విభజన చట్టం ప్రకారం కేంద్రం పూర్తి చేయాల్సి ఉంటే చంద్రబాబు తీసుకున్నారని, కాఫర్‌డ్యామ్ కట్టకుండా డయాఫ్రం వాల్ కట్టారని, అది కొట్టుకుపోవడంతో రూ.వెయ్యి కోట్ల నష్టం జరిగిందని, స్పిల్‌వే నిర్మిస్తే డబ్బులు రావని వదిలేశారని తెలిపారు. తొలిదశ నిర్మాణానికి రూ.12,175 కోట్లు ఎన్నికలకు ముందే రిలీజ్ కావాల్సి ఉందని, చంద్రబాబు కుట్రపన్ని రాకుండా చేశారని అన్నారు. 45.72 మీటర్లు కట్టకపోతే ఉత్తరాంధ్రకు నీరు వెళ్లదని పేర్కొన్నారు. అమరావతి గురించి మాట్లాడే చంద్రబాబు ఇప్పటి వరకూ ఎందుకు ఇల్లు కట్టుకోలేదని ప్రశ్నించారు. అడ్డగోలుగా అంచనాలు పెంచుకుంటూ పోతున్నారని, దోపిడీకి పరాకాష్టగా అమరావతి నిలుస్తుందని విమర్శించారు. ధాన్యం సేకరించడం చేతగాని నాదెండ్ల మనోహర్ కూడా జగన్‌ను విమర్శిస్తున్నారని పేర్కొన్నారు. రేషన్ బియ్యంలో కమీషన్లు దండుకుంటున్నారని ఆరోపించారు. డిప్యూటీ సిఎం పవన్‌కల్యాణ్ సీజ్ చేయాలన్న షిప్‌ను సీజ్ చేశారా? అని ప్రశ్నించారు. ఆస్పత్రుల్లో సరైన వైద్యం అందించలేకపోతున్న మంత్రి సత్యకుమార్ కూడా విమర్శలు చేస్తున్నారని అన్నారు. అలాగే పులివెందుల ఎమ్మెల్యే అని సంబోధిస్తున్న వారందరూ ఎక్కడో ఒక్కచోట నుండి ఎమ్మెల్యేలే అనే విషయాన్ని మర్చిపోతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

## సిఎం చంద్రబాబు, డిసిఎం పవన్‌లవన్నీ అసత్యాలు

### వైస్సార్సీ పంచాయతీరాజ్ విభాగం రాష్ట్ర అధ్యక్షుడు వెన్నపూస రవీంద్ర రెడ్డి



విజయవాడ, డిసెంబరు 5 ప్రభాతవార్త ప్రతినిధి: రాష్ట్ర ప్రజలను ఏపీ సీఎం చంద్రబాబు, డీసీఎం పవన్ కల్యాణ్ అసత్యాలతో మభ్యపెడుతున్నారని వైస్సార్సీపీ పంచాయతీరాజ్ విభాగం రాష్ట్ర అధ్యక్షుడు వెన్నపూస రవీంద్ర రెడ్డి ఆరోపించారు. డీఎల్‌డీవోలని డీడీఓగా పేరు మార్చి ప్రజలను తాము కొత్తగా ఏదో చేసామని నమ్మించే ప్రయత్నాన్ని చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని తెలియజేశారు. రవీంద్రరెడ్డి మీడియాతో మాట్లాడుతూ డీఎల్‌డీవోల పదవిని డీడీఓగా మార్చడం ద్వారా ప్రభుత్వం ప్రమోషన్ అని ప్రచారం చేయడం దారుణమన్నారు. ఇది ప్రజలను పూర్తిగా తప్పుదారి పట్టించే చర్యని అన్నారు. ఇది ఉద్యోగులను మోసం చేయడం తప్ప మరేదీ కాదన్నారు. వేతనం పెరగదు, బాధ్యతలు మారవు, కేడర్ మారదు అయినా దీన్ని పదోన్నతిగా చూపించడానికి ప్రయత్నించడం అధికార పరిపాలనపై ప్రజల నమ్మకాన్ని కూడా దెబ్బతీసే పనే అంటూ కూటమి ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు.



## లో ఓల్టేజ్ సమస్య పరిష్కరించండి

### వినియోగదారులకు సమస్యలు రానివ్వద్దు

### ఎపిసిపిడిసిఎల్ సిఎండి పి.పుల్లారెడ్డి

విజయవాడ, డిసెంబరు 5 ప్రభాతవార్త ప్రతినిధి: విద్యుత్తు వినియోగదారుల ఇబ్బందులపై వచ్చే సమస్యలను తక్షణం పరిష్కారించాలని ఏపీసీపీడీసిఎల్ సర్కిల్ ఆఫీస్ సీఎండీ పి.పుల్లారెడ్డి తెలిపారు. వినియోగదారులు ఏ సమస్యను సిబ్బంది దృష్టిలోకి తీసుకుని వస్తే వాటిపై స్పందించాల్సిన అవసర ముందన్నారు. విద్యుత్తు రంగంలో సమస్యల పరిష్కారానికి సంబంధించి అలసత్వం సరికాదన్నారు. స్థానిక అంబేద్కర్ స్వరాజ్ మైదానం సమీపంలోని ఏపీసీపీడీసిఎల్ సర్కిల్ ఆఫీస్ సీఎండీ పి. పుల్లారెడ్డి శుక్రవారం గుంటూరు, కృష్ణా, ఎన్టీఆర్, బాపట్ల, పల్నాడు, ప్రకాశం జిల్లాల ఎస్ఈ, డీఈ, ఈఈ, ఎస్ఏఓలతో నిరంతరాయ విద్యుత్, పీఎం సూర్య ఘర్, రెవెన్యూ కలెక్షన్స్‌పై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వినియోగదారులకు త్వరితగతిన సర్వీసు ఇవ్వాలని, రెవెన్యూ కలెక్షన్స్ నూరు శాతం సాధించాలని, లో ఓల్టేజ్ సమస్య పరిష్కరించాలని, ఫీడర్స్ అన్నీ బ్రేక్ డౌన్ లేకుండా నిరంతరంగా పర్యవేక్షి ంచాలని ఆదేశాలు ఇవ్వటం జరిగిందన్నారు. ఈ సమీక్ష సమావేశంలో డైరెక్టరు టెక్నికల్ మురళీకృష్ణ యాదవ్, డైరెక్టరు ప్రాజెక్టు టీవిఎస్ఎన్ మూర్తి, డైరెక్టర్ ఫైనాన్స్ వెంకటేశ్వర్లు, సి.జి.ఎమ్‌లు, జిఎమ్‌లు పాల్గొన్నారు.

6-12P□g7exHMNWJQE.qxd:6-12P□g7exHMNWJQE.qxd 1/1/02 6:42 AM Page 1






# ఎమిరేట్స్ విమానానికి బాంబు బెదరింపు

**హైదరాబాద్, డిసెంబరు 5:** దుబాయ్ నుంచి హైదరాబాద్ వస్తున్న ఎమి రేట్స్ విమానానికి బాంబు బెదిరింపు వచ్చింది. విమానాన్ని పేల్చేస్తామంటూ రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయానికి చెందిన ఎయిర్‌పోర్ట్ కస్టమర్ సపోర్ట్ కేంద్రానికి ఈమెయిల్ ద్వారా సమాచారం అందింది. అప్రమత్తమైన అధికా రులు విమానాన్ని సురక్షితంగా ల్యాండ్ చేసి ప్రయాణికులను కిందకు దించారు. విమానాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేయగా ఇప్పటి వరకు ఎలాంటి అను మానాస్పద వస్తువులు లభించలేదు. హైదరాబాద్ నగరానికి వచ్చే విమా నాలను లక్ష్యంగా చేసుకుని ఇటీవల బాంబు బెదిరింపులు వస్తున్నాయి. గురు వారం కూడా వివిధ ప్రాంతాల నుంచి హైదరాబాద్ వచ్చే విమానాలను లక్ష్యంగా బాంబు బెదిరింపులు వచ్చాయి. సౌదీ అరేబియాలోని మదీనా నుంచి హైదరాబాద్‌కు వస్తున్న విమానంలో బాంబు పెట్టినట్లు బెదిరింపు రావడంతో దానిని అహ్మదాబాద్‌కు మళ్లించి తనిఖీలు నిర్వహించారు. షార్జా నుంచి నగరానికి వస్తున్న మరో విమానానికి కూడా బాంబు బెదిరింపు వచ్చింది.

# గిరిజన సంస్కృతికి ప్రతిబింబం ఉద్భవ్


జ్యోతి ప్రజ్వలన చేస్తున్న మంత్రులు కందుల, గుమ్మడి, డోలా

- మంత్రులు దుర్గేష్, సంధ్యారాణి, బాలవీరాంజనేయస్వామి
- ముగిసిన ఏకలవ్య గిరిజన ఆశ్రమ పాఠశాలల విద్యార్థిని, విద్యార్థుల సంస్కృతి, సంప్రదాయ సమ్మేళనం

విజయవాడ, డిసెంబరు 5 ప్రభాతవార్త ప్రతినిధి: గిరిజన పల్లె బ్రతుకుల్ని చిన్నారులు ప్రపంచానికి చాటారని మంత్రి గుమ్మిడి సంధ్యారాణి వెల్లడించారు. దేశవ్యాప్తంగా వివిధ ఏకలవ్య గిరిజన ఆశ్రమపాఠశాలల విద్యార్థిని, విద్యార్థుల సంస్కృతి, సంప్రదాయ సమ్మేళనం ఉద్భవ్-2025 శుక్రవారం ముగిసింది. చివరి రోజు విద్యార్థులకు మార్గదర్శనం చేసేందుకు భారీ సభను నిర్వహించారు. ఈ సభను గుంటూరు జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి కందుల దుర్గేష్, ఎస్సీ, ఎస్టీ సంక్షేమ శాఖ మంత్రి డోలా శ్రీబాలవీరాంజనేయులతో కలసి మంత్రి సంధ్యారాణి జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ భిన్న సంస్కృతులు, విభిన్న సంప్రదాయాలున్నా మన మంతా ఒక్కటేనని ఈ ఉద్భవ్ ద్వారా ఎలుగెత్తి చెప్పారని ఆమె గిరిజన బాలబాలికలను మెచ్చుకున్నారు. ఆదివాసీలు ఏరంగంలోనూ తక్కువ కాదని నిరూపించేలా ఎదగాలని ఆకాంక్షించారు. స్వాతంత్ర్య సమరయోధులు అల్లూరి సీతారామరాజు, బిర్సా మొండా లాంటి వారు ఆదర్శంగా తీసుకుని ముందుకుసాగాలన్నారు. ఇలాంటి సాంస్కృతిక కార్యక్రమాలు మరిన్ని నిర్వహిం చే దిశగా భవిష్యత్ లో పెద్దపీట వేస్తామని ఆమె స్పష్టం చేశారు. గిరిజన బిడ్డల్లోకళా నైపుణ్యాలను ప్రోత్సహించి వారిని మరింత ఉన్నతస్థాయికి తీసుకెళ్లేందుకు ఉద్భవ్2025 వేడుక నరైన వేదికని జిల్లా ఇన్ చార్జి మంత్రి కందుల దుర్గేష్వెల్లడించారు. దేశవ్యాప్తంగావిద్యార్థులు తరలివచ్చి ప్రతిభ చూపడం అసాధారణ విషయమన్నారు. అడవిలో పుట్టి పెరిగిన వారు సైతం అత్యున్నతశిఖరాలుఅధిరోహించాలనిఆకాంక్షించారు. ముఖ్యమంత్రిచంద్రబాబునాయకత్వంలోఎన్నో అంతర్జాతీయస్థాయికార్యక్రమాలకుఏపీ వేదికవుతోందని సాంఘికసంక్షేమ శాఖ మంత్రి డోలా బాలవీరాంజనేయ స్వామి వెల్లడించారు. గిరిజనులుగా గర్వపడండి.. గిరిజన సంప్రదాయాన్ని దశదిశలకు వ్యాపింపజేయాలని మంత్రి డోలా పిలుపునిచ్చారు. మూడు రోజుల పాటు జరిగిన మొత్తం 49 ఈవెంట్లలో 300 మంది ఈఎంఆర్ఎస్ విద్యార్థులు పతకాలు సాధించారని సాంఘిక, గిరిజన సంక్షేమ శాఖ ముఖ్య కార్యదర్శి, ఎం.మల్లికార్జున నాయక్ వెల్లడించారు. ఉద్భవ్‌లో పాల్గొన్న ప్రతి ఒక్కరికీ ప్రశంసా పత్రం అందించనట్లు స్పష్టం చేశారు. 22 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల నుంచి 1558 విద్యార్థులు ఉద్భవ్2025లో పాల్గొన్నారని నెస్ట్స్ జాయింట్ కమిషనర్ బిపిన్ రాటూరు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఏపీటీఏసీ సభ్యులు దారూ నాయక్, ఎస్టీ కమిషన్ సభ్యులు కె.మల్లేశ్వర రావు, సాంఘిక, గిరిజన సంక్షేమ శాఖ ముఖ్య కార్యదర్శి ఎం. మల్లికార్జున నాయక్, గిరిజన శాఖ సంచాలకులు ఎస్. భార్గవి, ఏపీటీడబ్ల్యూ ఆర్ఈఐఎస్ కార్యదర్శి ఎం.గౌతమి, నెస్ట్స్ జాయింట్ కమిషనర్ బిపిన్ రాటూరు, ఐటీడీఏ ప్రాజెక్ట్ ఆఫీసర్ స్మరన్ రాజ్, కేఎల్ యూనివర్శిటీ ప్రొఫెసర్ ఎన్. వెంకటరామ్, తదితరులు హాజరయ్యారు.

# అవకాశం వస్తే చంద్రబాబు బయోపిక్‌లో నటిస్తా

## - కన్నడ సినిమా బాక్సాఫీస్ బాద్‌షా శివరాజ్‌కుమార్



విజయవాడ, డిసెంబరు 5 ప్రభాతవార్త ప్రతినిధి: అవకాశం వస్తే ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు బయోపిక్‌లో నటిస్తానని కన్నడ చిత్రసీమ బాక్సాఫీస్ బాద్‌షా శివరాజ్ కుమార్ అన్నారు. శివరాజ్ కుమార్ విజయవాడలో సందడి చేశారు. కనకదుర్గమ్మను ఆయన దర్శించుకున్నారు. అమ్మవారిని దర్శించుకోవడం చాలా సంతోషంగా ఉందని, తెలుగు ప్రజల అభిమానం మరువలేనిదని ఆయన పేర్కొన్నారు. కేవలం దైవదర్శనమే కాదు, తన సినిమా విశేషాలను, భవిష్యత్తు ప్రాజెక్టులను పంచుకుంటూ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ముఖ్యంగా సీఎం చంద్రబాబు బయోపిక్‌పై ఆయన చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు చర్చనీయంశంగా మారాయి. శుక్రవారం ఉదయం శివరాజ్‌కుమార్ ఇంద్రకీలాద్రికి చేరుకున్నారు. ఆయనకు దుర్గా మల్లేశ్వరస్వామి దేవస్థానం పాలకమండలి ఛైర్మన్ బొర్రా రాధాకృష్ణ స్వయంగా స్వాగతం పలికారు. అంతరాలయంలో అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వేద పండితులు ఆయనకు ఆశీర్వచనాలు అందించారు. ఈ సందర్భంగా శివరాజ్ కుమార్ తన తెలుగు సినిమా విశేషాలను పంచుకున్నారు. ప్రముఖ రాజకీయ నాయకుడు, నిరాడంబర జీవి గుమ్మడి నర్సయ్య జీవిత చరిత్ర ఆధారంగా తెరకెక్కుతున్న చిత్రంలో ఆయన నటిస్తున్నారు. ఇందులో గుమ్మడి నర్సయ్య పాత్రను స్వయంగా శివరాజ్‌కుమారే పోషిస్తున్నారు, విలువలతో కూడిన ఒక గొప్ప వ్యక్తి బయోపిక్‌లో నటించడం నాకు దక్కిన గౌరవం అని ఆయన అన్నారు. శనివారం పాల్వంచలో ప్రజల సమక్షంలోనే ఈ సినిమా షూటింగ్ ప్రారంభోత్సవం జరగనుందని వెల్లడించారు. రామ్ చరణ్ చాలా మంచి నటుడు. తనతో కలిసి పెద్ది సినిమాలో నటించడం మంచి అనుభూతిని ఇస్తోంది. తెలుగులో నాకు మంచి అవకాశాలు వస్తున్నాయి. ప్రేక్షకుల ఆదరణ ఉంటే మరిన్ని సినిమాలు చేస్తానని అన్నారు. ఇక నటసింహం బాలకృష్ణతో తనకున్న బంధాన్ని గుర్తుచేసుకున్నారు. బాలయ్య నాకు బ్రదర్ లాంటి వ్యక్తి. మా మధ్య చాలా సాన్నిహిత్యం ఉంది అని చెప్పారు.

# ప్రభుత్వ పాఠశాలను అంతర్జాతీయ ప్రమాణాలతో తీర్చిదిద్దుతాం

## - నెల్లూరులో మంత్రి నారాయణ



నెల్లూరు, డిసెంబరు 5 ప్రభాతవార్త: ప్రభుత్వ పాఠశాలలను అంతర్జాతీయ ప్రమాణాలతో సిద్ధం చేయాలనేదే తమ ముఖ్య లక్ష్యమని రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ పేర్కొన్నారు. నెల్లూరులోని ప్రభుత్వ పాఠశాలలో శుక్రవారం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించిన మెగా పీటీఎం కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. మాక్ అసెంబ్లీలో ప్రతిభ చాటి సీఎం వద్ద ప్రశంసలు పొందిన మల్లెల సంజీవయ్య స్కూల్ విద్యార్థినీ మేమ హర్షితను మంత్రి నారాయణ సన్మానించారు. అదే విధంగా జాయతీ స్థాయి క్రీడా పోటీలకు సెలెక్ట్ అయిన ఆరుమంది విద్యార్థినీ, విద్యార్థులను కూడా అభినందించారు. తమ బంగారు భవిష్యత్తుకు బాటలు వేస్తున్న మంత్రిని విద్యార్థులు ఘనంగా సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. వీఆర్‌సీ హైస్కూల్లో మధ్యాహ్నం భోజనాన్ని మంత్రి నారాయణ పరిశీలించారు. భోజన నాణ్యతపై విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులతో కలిసి నేలపై కూర్చుని మంత్రి భోజనం చేశారు. తమతో పాటు కలిసి భోజనం చేసిన మంత్రికి విద్యార్థులకు థాంక్యూ సార్ అంటూ స్లోగన్స్ ఇచ్చారు. సౌక్యాలు సదుపాయాలతో పాటు విద్యాబోధన బాగుందని మంత్రికి చిన్నారులు తెలిపారు. అనంతరం రాష్ట్ర మంత్రి పొంగూరు నారాయణ మీడియాతో మాట్లాడుతూ యువనేత లోకేష్ సహకారంతో మరో పదిహేను హైస్కూల్స్‌ని వచ్చే విద్యాసంవత్సరానికి వీఆర్సీ తరహాలో రెడీ చేస్తామనాన్నరు. సీఎం ప్రవేశపెట్టిన పీ 4 ద్వారా పేదల అభ్యున్నతికి కృషి చేస్తున్నామన్నారు. నుడా చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి, డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్, కార్పొరేషన్ కమీషనర్ నందన్, డీఈఓ బాలరాజు, బీజేపీ రాష్ట్ర కార్యదర్శి ఆంజనేయరెడ్డి, మాజీ మున్సిపల్ ఛైర్‌పర్సన్ తాళ్ళపాక అనురాధ, మాజీ జడ్పీటీసీ విజేతారెడ్డి, కార్పొరేటర్ కర్తం ప్రతాప్‌రెడ్డి, రాష్ట్ర బ్రాహ్మణ కార్పొరేషన్ డైరక్టర్ ఉచ్చి భువనేశ్వర ప్రసాద్, టీడీపీ నగర అధ్యక్షులు మామిడాల మధు, హెడ్ మాస్టర్లు మోహన్‌రెడ్డి, హరి ప్రసాద్, మధుసూదన్‌బాబు, వెంకటరావు, డీఎస్ఆర్ గ్రూపు ప్రతినిధి కృష్ణ ప్రసాద్, అనిల్, వీపీఆర్ కనస్ట్రక్షన్స్ గ్రూపు ప్రతినిధి కృష్ణారెడ్డి, స్థానిక టీడీపీ నేతలు తదితరులు పాల్గొన్నారు.



# విద్యాశాఖలో నూతన సంస్కరణలు

## - మంత్రి ఆనం రామనారాయణరెడ్డి

చేజర్ల (నెల్లూరు), డిసెంబరు 5 ప్రభాతవార్త: రాష్ట్రంలో విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ నేతృత్వంలో విద్యారంగంలో ఎన్నో సంస్కరణలు అమలు జరుగుతున్నాయని రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి పేర్కొన్నారు. చేజర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం నిర్వహించిన మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్‌లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. విద్యతోపాటు విద్యార్థులలో ఉన్న నైపుణ్యాలను పెంచే దిశగా పనిచేయాలని ఆయన ఉపాధ్యాయులకు సూచించారు. విద్యార్థుల ప్రోగ్రెస్, రిపోర్టులను పరిశీలించి తల్లిదండ్రులతో మాట్లాడారు. అలాగే లెర్నింగ్ టూల్స్ ద్వారా విద్యార్థుల సామర్థ్యాలను స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ విద్యార్థులకు విలువలతో కూడిన విద్యాను అందించడం తమ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. కేవలం ఉపాధ్యాయుల పర్యవేక్షణ మాత్రమే కాకుండా ఇంట్లో కూడా తల్లిదండ్రులు తమ బిడ్డలపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని సూచించారు. క్రమశిక్షణ, పట్టుదల, ఆత్మవిశ్వాసంతో విద్యార్థులు తాము ఎంచుకున్న లక్ష్యాలను అధికమించి పాఠశాలకు, సమాజానికి మంచి పేరు ప్రఖ్యాతులు తీసుకొనిరావాలని సూచించారు. ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహాలను విద్యార్థులు అందిపుచ్చుకొని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని కోరారు. పాఠశాలలో ఉత్తమ ప్రతిభ కనబరచిన విద్యార్థులకు మంత్రి చేతుల మీదుగా జ్ఞాపికలు అందజేశారు. అనంతరం విద్యార్థులతో కలిసి సహపంక్తి భోజనం చేశారు. ఈకార్యక్రమంలో ఆత్మకూరు ఆర్‌డిఓ పావని, డిడిఒ రమణయ్య, డిప్యూటి డిఇఒ జానకిరామ్, ఎంపిడిఒ అమర్, తహసిల్దారు మస్తానయ్య, ఎంఇఒలు ఇందిరా మస్తానయ్య, పాఠశాల హెచ్ఎం శ్రావణ్, అసిస్టెంట్ హెచ్ఎం రమేష్‌బాబు, స్థానిక ప్రజాప్రతినిధులు, పాఠశాల ఉపాధ్యాయులు సిబ్బంది, తల్లిదండ్రులు పాల్గొన్నారు.




# రూ.1.03లక్షల కోట్లతో బిపిసిఎల్ రిఫైనరీ ప్లాంట్

## - జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల

కందుకూరు (నెల్లూరు), డిసెంబరు 5 ప్రభాతవార్త: సుమారు లక్ష మూడు వేల కోట్ల రూపాయలతో ఐదువేల పైచిలుకు ఎకరాలలో ప్రతిపాదిత బీపీసీఎల్ రిఫైనరీ కంపెనీ గుడ్లూరు మండలం చేవూరు గ్రామం వద్ద ఏర్పాటు చేయడం జరుగుతున్నదని జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా పేర్కొన్నారు. శుక్రవారం రామాయపట్నం పోర్టు సమీపంలో బిపిసిఎల్ ఏర్పాటుచేసిన పర్యావరణ ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో చేవూరు, రావూరు, చెన్నయ పాలెం, రుద్రకోట తదితర గ్రామాల నుండి ప్రజలు విస్తృత స్థాయిలో పాల్గొని అభిప్రాయాలు వెల్లడించారు. ప్రజలు, స్థానిక శాసనసభ్యులు లేవనెత్తిన పలు అంశాలు మొత్తం రికార్డు చేయబడిందని సదురు రికార్డు రూపంలో రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వానికి పంపిస్తామని జిల్లా కలెక్టర్ తెలిపారు. బిపిసిఎల్ వల్ల రాబోయే 25,30 సంవత్సరములలో గణనీయమైన అభివృద్ధి జరుగుతుందని అభిప్రాయపడ్డారు. శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు మాట్లాడుతూ రైతుల తరఫున మాట్లాడిన 19 మంది రైతుల అభిప్రాయాలను వివరిస్తూ నైపుణ్యత శిక్షణ సంస్థను ఏర్పాటు చేసి యువతకు కంపెనీలో అవకాశాలు ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని, అలాగే పచ్చదనం పెంపొందించేందుకు, కంపెనీ అవసరమైన చోట మహిళల అవసరాన్ని గుర్తించి వారికి సరైన ఉపాధి అవకాశం కల్పించాలన్నారు. భూములు కోల్పోయిన రైతులకు న్యాయం చేయాలని, అలాగే రైతు కూలీలను మత్స్యకారులను ఆదుకోవాలని అన్నారు. బిపిసిఎల్ కంపెనీ ప్రతినిధులు మాట్లాడుతూ బిపిసిఎల్ కంపెనీ పై ఎటువంటి ఆపోహలు లేకుండా చేయడం జరుగుతుందన్నారు. స్థానికులకు ఉపాధి కల్పనలో 70% శాతం ప్రాధాన్యత ఇస్తామని, కంపెనీ ఏర్పాటు ద్వారా ప్రత్యక్షంగా పరోక్షంగా చాలామందికి జీవనోపాధి ఏర్పడుతుందన్నారు. పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ ఈఈ అశోక్ కుమార్ నేతృత్వంలో పర్యావరణ ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కందుకూరు సబ్ కలెక్టర్ హిమ వంశీ, కావలి రెవెన్యూ డివిజనల్ అధికారి చైతన్య వివిధ శాఖల అధికారులు కంపెనీ ప్రతినిధులు రైతులు తదితరులు పాల్గొన్నారు.



# గ్లోబల్ సమ్మిట్‌కు రండి

## జార్ఖండ్ సిఎం సోరెన్‌ను ఆహ్వానించిన డిసిఎం భట్టి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, డిసెంబరు 5:** భారత్ ఫ్యూచర్ సిటీలో ఈనెల 8, 9 తేదీల్లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న తెలంగాణ రైజింగ్-2047 గ్లోబల్ సమ్మిట్‌కు హాజరు కావాలని జార్ఖండ్ సీఎం హేమంత్ సోరెన్‌ను డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ప్రత్యేకంగా ఆహ్వా నించారు. జార్ఖండ్ సీఎం నివాసంలో జరిగిన ఈ భేటీలో రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా ముద్రించిన గ్లోబల్ సమ్మిట్ ఆహ్వాన పత్రికను సీఎం హేమంత్ సోరెన్‌కు డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క అందజేశారు. 3 ట్రిలి యన్ డాలర్ల ఆర్థికవృద్ధి లక్ష్యంగా తెలంగాణ భవిష్యత్తు సంకల్పంతో ముం దుకు సాగుతుందని డిప్యూటీ సీఎం వివరించారు. దీనికి అనుగుణంగా అన్ని రంగాల వృద్ధి లక్ష్యాలు, అనుసరించే భవిష్యత్తు ప్రణాళికలను విశ్లేషిం చేలా తెలంగాణ రైజింగ్ 2047 విజన్ డాక్యుమెంట్‌ను రూపొందించినట్లు ఈ భేటీలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క వివరించారు. నీతి అయోగ్ సల హాలు సూచనలతోపాటు అన్ని రంగాల నిపుణుల మేధోమథనంతో తయారు చేసిన ఈ విజన్ డాక్యుమెంట్‌ను గ్లోబల్ సమ్మిట్‌లో ఆవిష్క రించనున్నట్లు డిప్యూటీసిఎం భట్టి విక్రమార్క జార్ఖండ్ సిఎంకు వివరించారు.

# కూతురికి సమాజంలో రక్షణ లేదని 20 యేళ్లుగా గృహనిర్బంధం

## ఛత్తీస్‌గఢ్‌లో వెలుగుచూసిన హృదయవిదారక ఘటన

**రాయ్‌పూర్, డిసెంబరు 5:** తన కూతురును ఏమైనా చేస్తారనే భయంతో ఓ తండ్రి 20 యేళ్లుగా ఇంట్లో బంధించేశాడు. కట్టుకున్న భార్య కన్ను మూ సింది. ఉన్న ఒక్కగానొక్క కుమార్తె (ఆరేళ్ల వయస్సు)ను కాపాడుకోవాలనే తాపత్రయంతో చీకటి గదిలో నిర్బంధిం చాడు. తాజాగా ఇరుగుపొరుగు వారు అనుమానించి అధికారులకు సమాచారమిచ్చారు. దీంతో ఈ హృదయ విదార కరమైన ఘటన విషయం వెలుగులోకి వచ్చింది. ఈ ఘటన ఛత్తీస్‌గఢ్‌లోని బస్తర్ జిల్లా బకావండ్‌లో చోటుచేసుకుంది. అధికా రులు గృహనిర్బంధం నుంచి బాలికను రక్షి ంచి బయటకు తీసుకురాగా, సుదీర్ఘకాలం వెలుగు చూడకపోవడంతో ఆమె తన కంటిచూపును పూర్తిగా కోల్పోయింది. వివరాల్లోకి వెళితే.. బకావండ్ గ్రామానికి చెందిన లీసా అనే యువతికి ఆరేళ్ల వయసులో ఈ నరకం మొదలైంది. 2000 సంవత్సరంలో ఆమె రెండో తరగతి చదువుతున్నప్పుడు, గ్రామస్థుడు ఒకరు ఆమెను చంపేస్తానని బెదిరించాడు. ఆ బెదిరింపుతో తీవ్ర భయాందోళనకు గురైన లీసా, బయటకు రావాలంటేనే జంకేది. భార్యను కోల్పోయి, ఒంటరివాడైన ఆమె తండ్రి.. తన కూతురిని ఎలా కాపాడుకోవాలో తెలియక, ఆమెను ఇంట్లోని ఓ కిటికీలు లేని గదిలో బంధిం చాడు. గత 20 యేళ్లుగా ఆ చీకటి గదే ఆమె ప్రపంచమైంది. ఆహారం అందించడానికి మాత్రమే ఆ గది తలుపు తెరుచుకునేది. సుదీర్ఘకాలం కాంతికి దూరంగా ఉండటంతో ఆమె కంటిచూపు తిరిగి వచ్చే అవకాశాలు చాలా తక్కువని వైద్యులు తెలిపారు. మానసికంగా కూడా ఆమె ఎదుగు దల పూర్తిగా నిలిచిపోయింది. ప్రస్తుతం లీసాను ఘరౌండా ఆశ్రమంలో ఉంచి చికిత్స అందిస్తున్నారు. 'మాకు సమాచారం అందగానే ఆమెను రక్షి ంచాం. ఆమె ఇప్పుడు సురక్షితంగా ఉంది. మొదట్లో మనుషులను చూసి భయపడేది. ఇప్పుడు నెమ్మదిగా మాట్లాడుతోంది' అని సాంఘిక సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ సుచిత్రా లక్రా తెలిపారు.



# ఆ వ్యర్థాలు సంగం పిహెచ్‌సివి కావు

సంగం (నెల్లూరు), డిసెంబరు 5 ప్రభాతవార్త: సంగం కొండ సమీపంలో జాతీయ రహదారి పక్కన పొదలలో పడవేసిన వ్యర్థాలను సంగం పిహెచ్‌సి డాక్టర్ అశోక్ కుమార్ పరిశీలించారు. మెడికల్ వ్యర్థాలు సంగం ప్రాథమిక ఆరోగ్యకేంద్రానికి సంబంధించినవి కాదని స్పష్టం చేశారు. మెడికల్ వ్యర్థాలు ఎక్కడి నుండి వచ్చాయి అనే విషయాన్ని పూర్తి స్థాయిలో విచారించి ఉన్నతాధికారులకు తెలియజేస్తామని తెలిపారు. ఇతర ప్రాంతానికి సంబంధించిన వారు కొండకింద పారవేసి వెళ్ళి ఉండవచ్చునని వారు అనుమానం వ్యక్తం చేశారు.

# ఐబొమ్మ రవికి ఎలాంటి జాబ్ ఆఫర్ చేయలేదు

## సైబర్ క్రైం డిసిపి అరవిందబాబు వెల్లడి



**హైదరాబాద్, డిసెంబరు 5, ప్రభాతవార్త:** పైరసీ కేటుగాడు ఐ బొమ్మ రవికి తాము జాబ్ ఆఫర్ చేసినట్లు వచ్చిన వార్తలు అవాస్తవమని సైబర్ క్రైం డిసిపి అరవిందబాబు తెలిపారు. అతని నైపుణ్యాన్ని తాము గుర్తించి, సైబర్ క్రైం విభాగంలో ఉద్యోగం ఇచ్చేందుకు నిర్ణయించగా, అందుకు అత న తిరస్కరించినట్లు వస్తున్న ప్రచారం కూడా నిజం కాదని డిసిపి మీడియాతో మాట్లాడుతూ తెలిపారు. ఐబొమ్మ రవి ఎనిమిది రోజులపాటు పోలీసు కస్టడీలో వున్నా కొన్ని విషయాలనే వెల్లడించాడని, మరిన్ని విషయాలు వెలుగులోకి రావాల్సి వుందని ఆయన తెలిపారు. తాను తప్పు చేసిన ట్లు రవిలో ఎంతమాత్రం బాధ లేదని, అతను మూడు బెట్టింగ్ యాప్‌లకు ప్రమోషన్ చేశాడని డిసిపి తెలిపారు. ఆర్థిక లావాదేవీలకు సంబంధించిన విషయాలపై అతన్ని ప్రశ్నించాల్సి వుందని, వీటిపై వివరాలు వెలికి తీయాల్సి వుందని ఆయన తెలిపారు.

# నర్సంపేటకు ముఖ్యమంత్రి రేవంత్ వరాల జల్లు


మాధవరెడ్డిని పొగడ్తలతో ముంచెత్తిన సిఎం

**నర్సంపేట, డిసెంబరు 5, ప్రభాతవార్త:** ప్రజాపాలన విజయోత్సవాల కార్యక్రమంలో భాగంగా శుక్రవారం నర్సంపేటలో నిర్వహించిన సభ విజయవంతంగా ముగిసింది. ఈ సభకు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు అనుకున్న దానికంటే అంచనాలకు మించి జనం హాజరైయ్యారు. ఈ సభలో ముం దుగా ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అధ్యక్ష ఉపన్యాసం చేశారు. అనంతరం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధే ధ్యేయంగా ఆరు గ్యారెంటీలను అమలు చేస్తూ ముందుకు పోతున్నామన్నారు. అభివృద్ధిలో కాంగ్రెస్ ప్రభుత్వం దూసుకుపోతుందని నిస్వార్థం గా ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలు చేరవేస్తున్నామన్నారు. ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి దొంతి మాధవరెడ్డిని ఉద్దేశించి మాట్లాడుతూ మాధవన్న తనను అడగకుండానే అన్ని అడుగుతున్నాడని అన్నారు. ఒకింత రిక్వెస్ట్ చేసినట్టే చేసి నిధులు, ఇల్లు కావలంటూ ఆర్డర్ కూడా వేశాడని అనడంతో సభ గొల్లున నవ్వింది. మాధవన్న తన వ్యక్తిగత లాభాపేక్షకు కాకుండా నిరుపేదలకు మరో 3వేల ఇందిరమ్మ ఇల్లు అడగడని అన్నారు. ఇందుకు ముఖ్యమంత్రి వెంటనే తన కోటా నుంచి 3500 ఇందిరమ్మ ఇల్లు జారీ చేస్తున్నట్లు రెవెన్యూ, గృహనిర్మాణ శాఖ నుంచి పొంగులేటికి ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నర్సంపేటకు రూ.1000కోట్ల నిధులు మంజూరు చేశారని ఇందులో రూపాయలు 600కోట్ల పనులకు శంకుస్థాపనలు చేశారన్నారు. యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్‌కు రూ.200 కోట్లు, మెడికల్ కళాశాలను పూర్తి చేయడానికి రూ.150 కోట్లు మంజూరు చేశారని ఇదే కళాశాలకు అదనంగా రూ.12కోట్లు అవసరం ఉందని అన్నారు. నర్సింగ్ కళాశాల నిర్మా ణానికి రూ.26 కోట్లు, మున్సిపాలిటీ అభివృద్ధికి రూ.25కోట్లు కావాల న్నారు. 70వేల జనాభా కలిగిన నర్సంపేట పట్టణానికి రింగ్ రోడ్డు, అండర్ డ్రైనేజీకి నిధులు కావాలన్నారు. పాకాల సర స్సు కాల్వల అభివృద్ధికి రూ.140కోట్లు మంజూరు చేయాలన్నారు. అదేవిధం గా 133కేవీ సామర్థ్యం గల సబ్ స్టేషన్లు అవసరమన్నారు. పాకాల అభివృద్ధి కోసం రూ. 1000 కోట్లు కేటాయించా లన్నారు. ఈ సభలో మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, కొండా సురేఖ, సీతక్క, ఎమ్మెల్యేలు రేవూరి ప్రకాష్‌రెడ్డి, కడియం శ్రీహరి, నాయిని రాజేందర్ రెడ్డి, నాగరాజు, గండ్ర సత్యనారాయణ, రాం చందర్ నాయక్, ముఖ్యమంత్రి సలహాదారులు వేం నరేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# దుర్గమ్మ సేవలో కన్నడ హీరో శివరాజ్‌కుమార్



ఇంద్రకీలాద్రి, డిసెంబరు 5 ప్రభాతవార్త: దుర్గమ్మవారిని కన్నడ హీరో శివరాజ్‌కుమార్ శుక్రవారం దర్శించుకున్నారు. ఆయనకు ఛైర్మన్ బొర్రా రాధాకృష్ణ ఆయనకు దుర్గమ్మవారి ప్రసాదం, శేషవస్త్రం, మెమెంటోలు అందించారు. వేదపండితులు వేదాశీర్వచనం పలికారు. దుర్గమ్మవారి ఆలయంలో భక్తులకు అన్నప్రసాద వితరణ కోసం గుంటూరుకు చెందిన మట్ట శ్రీనివాస్, జయలక్ష్మి, పద్మావతి, వారి కుటుంబసభ్యులు రు.1,01,116ల విరాళం శుక్రవారం అందించారు. దాతలకు దుర్గమ్మవారి దర్శనం ఏర్పాటు చేసిన అనంతరం వారికి దుర్గమ్మవారి ప్రసాదం, శేషవస్త్రం, మెమెంటోలు అందించారు. వేదపండితులు వేదాశీర్వచనం పలికారు. దుర్గమ్మవారి ఆలయంలో భక్తులకు అందుతున్న సౌకర్యాలను ఇఓ వికె శీనానాయక్, ఛైర్మన్ బొర్రా రాధాకృష్ణలు శుక్రవారం పరిశీలించి అక్కడ పలు సూచనలను సిబ్బందికి చేశారు.

6-12pg10.qxd:6-12pg10.qxd 1/1/02 6:16 AM Page 1



# టి 20 వరల్డ్ కప్ రేసు నుంచి నలుగురు ఔట్


శ్రేయస్ అయ్యర్

ఆట


మొహమ్మద్ సిరాజ్


నితీష్ కుమార్


యశస్వి జైస్వాల్

## పునర్నిర్మించడంపై బిసిసిఐ దృష్టి

**న్యూఢిల్లీ:** గత యేడాది ఛాంపియన్‌గా నిలిచిన భారత జట్టు, డిఫెండింగ్ ఛాంపియన్ హోదాలో 2026 టి20 ప్రపంచ కప్‌లో అడుగుపెట్టనుంది. ఈ టోర్నీకి శ్రీలంకతో కలిసి భారత్ ఆతిథ్యం ఇస్తోంది ఫిబ్రవరి 7 నుంచి మార్చి 8 వరకు జరిగే ఈమెగాటోర్నీలోమొత్తం20జట్లు పాల్గొంటున్నాయి. గ్రూప్‌ఎలోఉన్న భారత్, అమెరికా, నమీబియా, పాకిస్థాన్, నెదర్లాండ్స్ జట్లతో తలపడనుంది. 17 ఏళ్ల సుదీర్ఘ నిరీక్షణ తర్వాత, రోహిత్ శర్మ నాయకత్వంలో భారత్ 2024లో టి20 ప్రపంచ కప్ సాధించింది. ఫైనల్‌లో దక్షిణాఫ్రికాను ఓడించి కప్పు గెలిచిన వెంటనే రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ, రవీంద్ర జడేజా రిటైర్మెంట్ ప్రకటించారు. దీంతో యువ ఆటగాళ్లతో జట్టును పునర్నిర్మించడంపై బిసిసిఐ దృష్టి సారించింది. హార్దిక్ పాండ్యా, అభిషేక్ శర్మ, జస్ప్రీత్ బుమ్రా వంటి నిలకడైన ఆటగాళ్లు సూర్యకుమార్ యాదవ్‌కు అండగా ఉన్నారు. 2026 టి20 ప్రపంచ కప్ స్వదేశంలో టైటిల్‌ను కాపాడుకోవాలనే పట్టుదలతో ఉన్న భారత జట్టుకు సూర్యకుమార్ నాయకత్వం వహించనున్నాడు. ప్రపంచ కప్ సమయానికి జట్టు ఎంపికలో కొందరు కీలక ఆటగాళ్లు రేసు నుంచి తప్పుకునే అవకాశం ఉంది. ఈ ఆటగాళ్లలో ఎడమచేతి వాటం బ్యాటర్ యశస్వి జైస్వాల్ ప్రస్తుతం టెస్ట్ ఫార్మాట్‌పైనే ఎక్కువగా దృష్టి పెట్టినట్లు కనిపిస్తోంది. ఇటీవల వన్డేల్లో ఆశించిన స్థాయి ప్రదర్శన చేయలేకపోవడం జైస్వాల్‌కు ఇబ్బందిగా మారింది. మరోవైపు అభిషేక్ శర్మ దూకుడుగా ఆడటం, ఓపెనర్‌గా శుభ్‌మన్ గిల్ వైపు మొగ్గు చూపడంతో జైస్వాల్ ప్రాధాన్యత తగ్గింది. దక్షిణాఫ్రికా సిరీస్‌లో అతనికి చోటు దక్కకపోవడం కూడా ఇందుకు నిదర్శనం. అలాగే వైజాగ్‌కు చెందిన నితీష్ కుమార్ ఐపిఎల్‌లో మంచి గుర్తింపు తెచ్చుకున్నప్పటికీ, టెస్ట్ ఫార్మాట్‌లో బిజీగా ఉండటం వల్ల టి20 ఎంపిక రాడార్‌లో వెనుకబడ్డాడు. జట్టులో శివమ్ దూబే, హార్దిక్ పాండ్యా వంటి బలమైన పేస్ ఆల్ రౌండర్లు ఉండటంతో, నితీష్‌కు టి20 ప్రపంచ కప్ జట్టులో చోటు దక్కడం దాదాపు అసాధ్యంగా కనిపిస్తోంది. మహ్మద్ సిరాజ్ 2024 టీ20 ప్రపంచ కప్ గెలిచిన జట్టులో సభ్యుడైనప్పటికీ, గౌతమ్ గంభీర్ కోచింగ్‌లో పొట్టి ఫార్మాట్‌కు దూరమయ్యాడు. హర్షిత్ రాణా, ప్రసిద్ధ్ కృష్ణ వంటి బౌలర్లకు సెలెక్టర్లు ప్రాధాన్యత ఇస్తుండటంతో, సిరాజ్ ప్రపంచ కప్ జట్టులో చోటు దక్కించుకునే అవకాశాలు చాలా తక్కువగా ఉన్నాయి. ఇక అక్టోబర్ 25, 2025న ఆస్ట్రేలియాతో జరిగిన మూడో వన్డేలో ఫీల్డింగ్ చేస్తూ శ్రేయస్ అయ్యర్ తీవ్రంగా గాయపడ్డాడు. అసలే టీ20 ఫార్మాట్‌లో రెగ్యులర్ సభ్యుడు కాని అయ్యర్, ఈ గాయం కారణంగా ప్రపంచ కప్ రేసుకు పూర్తిగా దూరమైనట్లే కనిపిస్తోంది. అతను గాయం నుంచి ఎప్పుడు కోలుకుంటాడనే దానిపైనే అతని అంతర్జాతీయ రీఎంట్రీ ఆధారపడి ఉంటుంది.



## సూపర్ కప్ ఫైనల్‌కు తూర్పు బెంగాల్

**న్యూఢిల్లీ:** సూపర్ కప్-2025లో పంజాబ్ ఫుట్‌బాల్ జట్టును 3-1 తేడాతో ఓడించి తూర్పు బెంగాల్ ఫైనల్‌కు చేరుకుంది. గోవాలో జరిగిన ఎఐఎఫ్ఎఫ్ సూపర్ కప్ మొదటి సెమీఫైనల్లో ఈస్ట్ బెంగాల్ పంజాబ్ ఎఫ్‌సిని ఓడించడంతో మొహమ్మద్ బాసిమ్ రషీద్, కెవిన్ సిబిల్లె మరియు సౌల్ క్రెస్పో ఒక్కొక్క గోల్ చేశారు. పంజాబ్‌కు చెందిన షేర్స్ కోసం డేనియల్ రామిరేజ్ ఏకైక గోల్ కోసం పెనాల్టీని మలిచారు. మోహన్ బగన్ సూపర్ జెయింట్ చేతిలో స్వల్ప తేడాతో ఓటమి తర్వాత, తూర్పు బెంగాల్ జట్టు 3 వ సూపర్ కప్ ఫైనల్‌కు చేరుకుంది. 12వ నిమిషంలో మొహమ్మద్ బాషిమ్ రషీద్ ద్వారా ఈస్ట్ బెంగాల్ ఆధిక్యంలోకి వెళ్లింది. ఆ తర్వాత డేనియల్ రామిరేజ్ పెనాల్టీ స్పాట్ ద్వారా గోల్ చేసి ఈక్వలైజర్‌ను గోల్‌గా మార్చాడు. కానీ 71వ నిమిషంలో కెప్టెన్ సౌల్ క్రెస్పో ఆస్కార్ బ్రూజోన్ జట్టుకు గోల్ చేశాడు. ప్రమ్వీర్ 10 నిమిషంలోనే క్రాస్ కొట్టడంతో పంజాబ్ తొలి పెద్ద అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంది. 12వ నిమిషంలో మొహమ్మద్ బాసిం రషీద్ కొట్టిన శక్తివంతమైన షాట్ గోల్ కీపర్‌ను దాటి గోల్ చేసింది. పంజాబ్ తొలి కార్నర్ కిక్‌ను క్లియర్ చేసిన తర్వాత మిడ్‌ఫీల్డర్ బంతిని బాక్స్ అంచున అందుకున్నాడు. కానీ పాలస్తీనియన్‌ను అడ్డుకోవడంలో డిఫెన్స్ నెమ్మదిగా ఉంది.డేనియల్ రామిరేజ్ ఫలితంగా వచ్చిన పెనాల్టీని సులభంగా గోల్‌గా మార్చాడు. ప్రభుసుఖన్ గిల్‌ను తప్పు మార్గంలో పంపి స్కోరును సమం చేశాడు. చివరికి, తూర్పు బెంగాల్ రెండు గోల్స్ ఆధిక్యాన్ని కొనసాగించి ఫైనల్‌కు చేరుకుంది.

### మహిళల జూనియర్ హాకీ ప్రపంచ కప్
## జర్మనీ చేతిలో భారత్ ఓటమి

**న్యూఢిల్లీ:** జూనియర్ మహిళల ప్రపంచ కప్ ప్రచారంలో భారత జూనియర్ మహిళల హాకీ జట్టు జర్మనీపై 1-3 తేడాతో ఓడిపోయింది. భారత్ తరపున హినా బానో (58వ నిముషం) ఏకైక గోల్ చేసింది. జర్మనీ తరపున లీనా ఫ్రెరిచ్స్ (5), అన్నికా స్కోన్‌హాఫ్ (52) మరియు మార్టినా రీసెనెగర (59) గోల్స్ చేశారు. ఈ పోటీలో జర్మనీ తొలి గోల్స్‌లో భారత్‌ను వెనక్కి నెట్టి ఐదవ నిమిషంలో పెనాల్టీ స్ట్రోక్‌ను సాధించింది. లీనా ఫ్రెరిచ్స్ (5) తన జట్టుకు 1-0 ఆధిక్యాన్ని అందించింది. ప్రారంభంలో ఎదురుదెబ్బ తగిలినప్పటికీ, భారత్ క్రమంగా అవకాశాలను సృష్టించుకోవడం ప్రారంభించింది. మొదటి క్వార్టర్‌లో సమం చేయడానికి అవసరమైన ముగింపు ఇవ్వలేకపోయారు. రెండవ క్వార్టర్‌లో మనీషా అత్యంత ముఖ్యమైన అవకాశాన్ని సృష్టించినా అది వృధాగా పోయింది. రెండవ అర్ధభాగం ముగిసే సమయానికి జర్మనీకి మరో పెనాల్టీ స్ట్రోక్‌తో ఆధిక్యం రెట్టింపు చేసుకునే అవకాశం లభించింది. ఆ సమయంలో లీనా ఫ్రెరిచ్స్ గోల్‌గా గోల్ చేయడంలో విఫలమవడంతో, మొదటి అర్ధభాగం 1-0తో ముగిసింది. రెండవ అర్ధభాగం చివరి క్వార్టర్‌లోకి వెళ్లేసరికి భారత్ ఇంకా ఒక గోల్ వెనుకబడి ఉంది. స్కోర్‌లను సమం చేసే గోల్ కోసం భారత ఆటగాళ్లు నిరంతరం ప్రయత్నించినా మరో పెనాల్టీ కార్నర్ నుండి దగ్గరగా వచ్చి గోల్ చేయలేకపోయారు. చివరికి అన్నికా స్కోన్‌హాఫ్ (52) ట్యాప్ఇన్ చేయడంతో జర్మనీ ఆధిక్యాన్ని రెట్టింపు చేసింది. చివరిలో భారతదేశం హీనా బానో (58) సహాయంతో పెనాల్టీ కార్నర్ నుండి సకాలంలో టచ్ ద్వారా గోల్‌ను గోల్‌గా మార్చింది. అయితే, జర్మనీ తరఫున మార్టినా రీసెనెగర (59) మూడో గోల్‌తో జర్మనీ గెలిచింది.

## గౌహాతి మాస్టర్స్.. సెమీఫైనల్‌కు తన్వి, అష్మిత





**న్యూఢిల్లీ:** గౌహతి మాస్టర్స్ 2025లో తన్వి శర్మ వరుసగా రెండో సెమీఫైనల్‌కు దూసుకెళ్లింది. మహిళల సింగిల్స్ విభాగంలో అష్మితా చలిహా కూడా సెమీ ఫైనల్‌కు దూసుకెళ్లింది. 16 ఏళ్ల తన్వి శర్మ వరల్డ్ టూర్ ఇండియా లెగ్‌లో తన మంచి ఫామ్‌ను కొనసాగించింది. శుక్రవారం గౌహతిలో వరుసగా రెండో సెమీఫైనల్‌కు చేరుకుంది. గౌహతి మాస్టర్స్ సూపర్ 100 టోర్నమెంట్‌లో ఆమె తన తోటి దేశస్థురాలు తాన్య హేమంత్‌ను 21-17, 27-25 రెండు గేమ్‌లతో ఓడించింది. తన్వి మ్యాచ్‌ను ఘనంగా ప్రారంభించి తొలి గేమ్‌ను సునాయాసంగా గెలుచుకుంది. ఆట అంతటా ఆధిక్యంలో ఉంది. అయితే, రెండవ గేమ్‌లో ఆమె ఒత్తిడిలో మ్యాచ్ గెలవడానికి ముందు 4 గేమ్ పాయింట్లను కాపాడుకోవలసి వచ్చింది. మరోవైపు, గాయం నుంచి చాలా కాలం విరామం తర్వాత రెండు నెలల క్రితం తిరిగి ఆటలోకి వచ్చిన అస్మిత చలిహా, ఈ సంవత్సరంలో తన రెండవ సెమీఫైనల్‌కు చేరుకుంది. క్వార్టర్ ఫైనల్స్‌లో, ఆమె తన తోటి దేశస్థురాలైన అనౌపమ ఉపాధ్యాయను 19-21, 21-6, 21-12 తేడాతో మూడు గేమ్‌లలో ఓడించి వెనుకబడిపోయింది. మిక్స్‌డ్ డబుల్స్‌లో భారత జోడీ రోహన్ కపూర్ మరియు రుత్విక గద్దే కూడా 21-8, 21-10 తేడాతో భవ్య మరియు విశాఖపై వరుస గేమ్‌లలో విజయం సాధించి సెమీఫైనల్‌కు చేరుకున్నారు.

### ఉమన్ ప్లేయర్ ఆఫ్ ది మంత్..
## అగ్రస్థానంలో షఫాలి



**న్యూఢిల్లీ:** మహిళల ప్రపంచ కప్ ఫైనల్‌లో అద్భుతమైన ప్రదర్శన ఇచ్చి జట్టును తొలి టైటిల్‌కు ప్రేరేపించిన భారత బ్యాట్స్‌మన్ షఫాలి వర్మ నవంబర్ నెలలో ఐసిసి మహిళల ప్లేయర్ ఆఫ్ ది మంత్ అవార్డుకు నామినేట్ అయ్యారు. నెలవారీ గౌరవానికి నామినీలలో షఫాలీతో పాటు, ఇటీవల ముగిసిన ప్రారంభ ఐసిసి ఉమెన్స్ ఎమర్జింగ్ నేషన్స్ ట్రోఫీ నుండి ఇద్దరు పోటీదారులు, యుఎఇకి చెందిన ఇషా ఓజా, థాయిలాండ్‌కు చెందిన తిపట్చా పుట్టావోంగ్ ఉన్నారు.చివరి నిమిషంలో భారత జట్టులోకి ఎంపికైన షఫాలి, భారత్ తొలి ఐసిసి టైటిల్‌ను గెలుచుకున్న ఫైనల్‌లో అత్యధిక స్కోరు సాధించింది. నవంబర్‌లో ఆమె ఒకే ఒక ఓడిఐ మ్యాచ్‌లో ఆమె 78 బంతుల్లో 87 పరుగులు చేసి, 111.53 సగటుతో స్ట్రైకింగ్ చేసింది. షఫాలి బంతితో అందించిన సహకారం కూడా అంతే విలువైనది. ఆమె ఏడు ఓవర్లలో 36 పరుగులకు సునే లూస్, మారిజాన్ కాప్ రెండు కీలక వికెట్లు పడగొట్టింది. కీలక సమయాల్లో కీలకమైన భాగస్వామ్యాలను బద్దలు కొట్టింది. ఫైనల్‌లో ఆమె ఆల్ రౌండ్ ప్రతిభ ఆ ఒత్తిడి క్షణాల్లో ఆమె పరాక్రమాన్ని ప్రదర్శించింది.


### దలాల్‌స్ట్రీట్‌కు ఆర్‌బిఐ బొనాంజా
## లాభాల దౌడు తీసిన సూచీలు




**ముంబయి, డిసెంబరు 5:** రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ) కీలకమైన రెపో రేటును తగ్గించడంతో శుక్రవారం దేశీయ స్టాక్ మార్కెట్లు లాభాలతో ముగిశాయి. ఆర్బీఐ అనూహ్యంగా తీసుకున్న ఈ నిర్ణయం సూచీలకు జోష్ ఇచ్చింది. ట్రేడింగ్ ముగిసే సమయానికి సెన్సెక్స్ 447.05 పాయింట్లు లాభపడి 85,712.37 వద్ద స్థిరపడింది. నిఫ్టీ 152.7 పాయింట్లు పెరిగి 26,186.45 వద్ద ముగిసింది. గవర్నర్ సంజయ్ మల్హోత్రా నేతృత్వంలోని ద్రవ్య పరపతి విధాన కమిటీ (ఎంపీసీ) సమావేశంలో రెపో రేటును 25 బేసిస్ పాయింట్లు తగ్గించి 5.25 శాతానికి చేర్చింది. పాలసీ వైఖరిని మాత్రం తటస్థంగానే కొనసాగించింది. దీంతో పాటు 2026 ఆర్థిక సంవత్సరానికి ద్రవ్యోల్బణం అంచనాను 2.6 శాతం నుంచి 2 శాతానికి భారీగా తగ్గించింది. అదే సమయంలో వృద్ధి అంచనాను 6.8 శాతం నుంచి 7.3 శాతానికి పెంచింది. నిఫ్టీ కీలకమైన 26,000 పాయింట్ల మార్కుపైన స్థిరంగా ముగియడం సానుకూల సంకేతం. 26,000-26,100 స్థాయి వద్ద మార్కెట్‌కు బలమైన మద్దతు ఉందని, మార్కెట్ మరింత పైకి వెళ్లాలంటే 26,300 స్థాయిని దాటాల్సి ఉంటుందని నిపుణులు అభిప్రాయపడ్డారు. రంగాల వారీగా చూస్తే, నిఫ్టీ పీఎస్‌యూ బ్యాంక్ ఇండెక్స్ 1.5 శాతం పెరుగుదలతో టాప్ గెయినర్‌గా నిలిచింది. బ్యాంకింగ్, ఆటో, ఐటీ, మెటల్, రియల్టీ, ఆయిల్ అండ్ గ్యాస్ షేర్లు లాభపడ్డాయి.

మరోవైపు మీడియా, ఫార్మా, ఎఫ్ఎంసీజీ సూచీలు నష్టపోయాయి. సెన్సెక్స్‌లో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, బజాజ్ ఫిన్‌సర్వ్, మారుతీ సుజుకీ, బజాజ్ ఫైనాన్స్, హెచ్‌సీఎల్ టెక్ షేర్లు ప్రధానంగా లాభపడగా హిందుస్థాన్ యూనిలీవర్, సన్ ఫార్మా, టాటా మోటార్స్ వంటి షేర్లు నష్టపోయాయి.

## అనిల్ అంబానికి ఇడి మరోషాక్, రూ.1120 కోట్ల ఆస్తులు జప్తు



**ముంబయి, డిసెంబరు 5:** ప్రముఖ పారిశ్రామికవేత్త అనిల్ అంబానీకి చెందిన రిలయన్స్‌కు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) గట్టి షాక్ ఇచ్చింది. యస్ బ్యాంక్ మనీలాండరింగ్ కేసులో దర్యాప్తును వేగవంతం చేసిన ఈడీ, శుక్రవారం రిలయన్స్ గ్రూప్‌లోని రూ.1,120 కోట్ల విలువైన ఆస్తులను జప్తు చేసింది. రిలయన్స్ హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్ (ఆర్‌హెచ్‌ఎఫ్‌ఎల్), రిలయన్స్ కమర్షియల్ ఫైనాన్స్ లిమిటెడ్ (ఆర్సీఎఫ్‌ఎల్)లలో జరిగిన నిధుల మళ్లింపు ఆరోపణల నేపథ్యంలో ఈ చర్యలు తీసుకుంది. మనీ లాండరింగ్ నిరోధక చట్టం (పిఎంఎల్‌ఎ) కింద ఈడీ జప్తు చేసిన ఆస్తులలో స్థిరాస్తులు, ఫిక్స్‌డ్ డిపాజిట్లు, బ్యాంక్ బ్యాలెన్స్‌లు, అన్‌కోటెడ్ ఇన్వెస్ట్‌మెంట్లు ఉన్నాయి. ఈ తాజా అటాచ్‌మెంట్‌తో ఈ కేసులో ఇప్పటివరకు స్వాధీనం చేసుకున్న మొత్తం ఆస్తుల విలువ దాదాపు రూ.9,000 కోట్లకు చేరింది. అక్టోబర్ నుంచి ఇప్పటివరకు రూ.7,800 కోట్లకు పైగా ఆస్తులను ఈడీ అటాచ్ చేసింది. రిలయన్స్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, రిలయన్స్ పవర్ సహా పలు గ్రూప్ కంపెనీలకు చెందిన ఆస్తులను ఈడీ జప్తు చేసింది. ముంబై, ఢిల్లీ, పుణె, చెన్నై వంటి నగరాల్లోని నివాస, వాణిజ్య భవనాలు, భూములు ఇందులో ఉన్నాయి. ఆర్‌హెచ్‌ఎఫ్‌ఎల్, ఆర్‌సీఎఫ్‌ఎల్ కంపెనీలు సేకరించిన ప్రజాధనాన్ని పక్కదారి పట్టించారన్న సీబీఐ ఎఫ్ఐఆర్ ఆధారంగా ఈడీ ఈ కేసులో దర్యాప్తు చేస్తోంది. 2017-19 మధ్య యస్ బ్యాంక్ ఈ రెండు సంస్థలలో వేల కోట్ల పెట్టుబడి పెట్టింది. అయితే, సెబీ నిబంధనలకు విరుద్ధంగా, తిరిగి ఈ నిధులను అంబానీ గ్రూప్ కంపెనీలకే మళ్లించి పాత అప్పులు తీర్చేందుకు (ఎవర్‌గ్రీనింగ్) వాడారని ఈడీ దర్యాప్తులో తేలింది. ఈ తాజా పరిణామాలపై అనిల్ అంబానీ గ్రూప్ నుంచి ఇంకా ఎలాంటి అధికారిక స్పందన రాలేదు.

## వార్నర్ బ్రదర్స్ కొనుగోలుకు నెట్‌ఫ్లిక్స్ భారీ డీల్..
### రూ.6.47లక్షల కోట్లకు బిడ్స్

**న్యూఢిల్లీ, డిసెంబరు 5:** వినోదరంగంలో గ్లోబల్‌స్థాయిలో భారీ డీల్ జరిగింది. వార్నర్ బ్రదర్స్ డిస్కవరీకి చెందిన స్టూడియోలు, స్ట్రీమింగ్ యూనిట్ కొనుగోలు చేసేందుకు నెట్‌ఫ్లిక్స్ భారీ డీల్ కుదుర్చుకుంది. సుమారు 72 బిలియన్ డాలర్లు అంటే భారత కరెన్సీలో రూ.6.47 లక్ష లకోట్ల డీల్ జరుగుతోంది. ఒక్కో వార్నర్ బ్రదర్స్ షేరుకు రూ.27.75 డాలర్లు చెల్లిం చేందుకు నెట్‌ఫ్లిక్స్ బిడ్‌వేసింది. సిఎన్ఎన్, టిబిఎస్, టిఎన్టీ వంటి కేబుల్ ఛానళ్లలో ప్రారంభించిన మార్పుల ప్రకియను వార్నర్‌బ్రదర్స్ పూర్తిచేయాలి. ఆ తర్వాతనే కొనుగోలుప్రక్రియను నెట్‌ఫ్లిక్స్ షురూ చేస్తుంది.

హాలీవుడ్‌లో ఎంతో విలువైన కంపెనీగా ఉన్న నెట్‌ఫ్లిక్స్ ఈస్థాయి కొను గోలు చేపట్టడం ఇదే తొలిసారి. లైబ్రరీ, స్టూడియో వంటివేవీ లేకుండానే ఈసంస్థ ఈస్థాయికి చేరుకుంది. ఇతరులనుంచి లైసెన్స్ ఉన్న ప్రోగ్రామ్స్ తీసుకుని వాటిని ఒరిజినల్ కంటెంట్‌కింద మార్చుకుంటూ వచ్చింది. ఈకొనుగోలుతో హెచ్‌బిఒకు నెట్‌ఫ్లిక్స్ యజమాని అవుతుంది. ది సొప్రా నోస్, దివైట్ లోటస్ వంటి హిట్‌షోల లైబ్రరీ కూడా నెట్‌ఫ్లిక్స్ సొంతం అవు తుంది. హ్యారీ పోటర్, ఫ్రెండ్స్ వంటి సిని మా, టివి ఆర్కైవ్స్ కూడా నెట్‌ఫ్లిక్స్ చేతుల్లోకి వెళ్లిపోతాయి.

## హోమ్‌లోన్ కస్టమర్లకు ఆర్బీఐ ఊరట..



**ముంబయి, డిసెంబరు 5:** భారత రిజర్వుబ్యాంకు రెపోరేటును 25 బేసిస్‌పాయింట్లు తగ్గించడంతో రెపోరేటు 5.25శాతానికి దిగివచ్చింది. దీనితో ఆర్బీఐ నాలుగుసార్లు వడ్డీరేట్లు సడలించడంతో ఈ ఏడాది 125 బేసిస్‌పాయింట్లు రెపోరేటు తగ్గింది. వీటివల్ల గృహరుణాలు తీసుకున్నవారికి పెద్ద మొత్తంలో ఆదా అవుతోంది. ఆర్బీఐ 100 బేసిస్‌పాయింట్లు రెపోరేటును తగ్గించడంతో వడ్డీ ప్రయోజనాన్ని ఇప్పటికే బ్యాంకులు రుణగ్రహీతలకు బదిలీచేసాయి. తాజాగా మరో 25 బేసిస్ పాయింట్లుకూడా తగ్గించడంతో బాహ్య బెంచ్ మార్క్ లెండింగ్‌రేట్(ఇబిఎల్ఆర్)తో ముడిపడిన గృహరుణాల ఈఎంఐ భారతం తగ్గుతుంది. గత ఏడాది వరకూ 9 శాం ఉన్న వడ్డీరేట్లు ఇపుడు 7.5శాతం కంటే తక్కువకే వసానతయి. దీనివల్ల దీర్ఘకాలంలో వినియోగందారులకు ఆదా అవుతుంది. రూ.50లక్షల రుణంపై 125 బేసిస్‌పాయింట్లు తగ్గింపువల్ల దీర్ఘకాలంలో సుమారు రూ.9 లక్షలమేర ఆదా అవుతుందని ఆర్థిక నిపుణులు చెపుతున్నారు. గృహరుణ వినియోగదారులకు లాభాలే అయినా డిపాజిటర్లకు మాత్రం నష్టమేనని చెపుతున్నారు. తాజా నిర్ణయంతో బ్యాంకులు, స్మాల్‌ఫైనాన్స్ బ్యాంకులు ఎఫ్‌డీ వడ్డీరేట్లను తగ్గిస్తాయి. ఇప్పటికే ఎఫ్‌డిచేసినవారిపై ప్రభావంలేకపోయినా కొత్తగా డిపాజిట్‌చేసేవారికి తక్కువ వడ్డీ వస్తుంది. దీర్ఘకాలిక ఎఫ్‌డిలపై కొన్ని బ్యాంకులు గరిష్టంగా 7 నుంచి 7.25 శాతం వడ్డీని ఇస్తున్నాయి. ఈమొత్తం మరింత తగ్గే సూచనలున్నాయి.

## భారత్ ఆర్థిక వ్యవస్థ వృద్ధికి ఆర్బీఐ కీలక నిర్ణయం

### రెపో రేటు 25 బేసిస్ పాయింట్లు తగ్గింపు



**ముంబయి, డిసెంబరు 5:** భారత ఆర్థిక వ్యవస్థ వృద్ధికి ఊతమిచ్చే దిశగా భారత రిజర్వ్ బ్యాంకు రెపోరేట్లపై కీలకనిర్ణయం తీసుకుంది. రెపో రేటును 25 బేసిస్ పాయింట్లు (0.25 ) తగ్గిస్తున్నట్లు ప్రకటించింది. ఆర్‌బిఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా అధ్యక్షతన జరిగిన ద్రవ్య పరపతి కమిటీ (ఎంపిసి) సమావేశంలో ఈ మేరకు ఏకగ్రీవంగా నిర్ణయం తీసుకున్నారు. ఈ తగ్గింపుతో రెపో రేటు 5.5 శాతం నుంచి 5.25 శాతానికి తగ్గింది. గవర్నర్ సంజయ్ మల్హోత్రా మాట్లాడుతూ ఆర్థిక వ్యవస్థలో నగదు లభ్యతను పెంచేందుకు మరిన్ని చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. ఓపెన్ మార్కెట్ ఆపరేషన్ల ద్వారా లక్ష కోట్ల రూపాయల విలువైన ప్రభుత్వ సెక్యూరిటీలను కొనుగోలు చేయనున్నట్లు వెల్లడించారు. దీనికి అదనంగా 5 బిలియన్ డాలర్ల విలువైన డాలర్‌రూపాయి స్వాప్ ఏర్పాటు చేయనున్నట్లు పేర్కొన్నారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం రెండో త్రైమాసికంలో ఆర్థిక వృద్ధి 8.2 శాతానికి చేరడం, ద్రవ్యోల్బణం 1.7 శాతానికి పడిపోవడం భారత ఆర్థిక వ్యవస్థకు గోల్డెన్ పీరియడ్ అని ఆయన అభివర్ణించారు. ద్రవ్యోల్బణం అదుపులో ఉండటం వల్లే వృద్ధికి మద్దతుగా వడ్డీ రేట్ల కోతకు అవకాశం లభించిందని వివరించారు. ఈ సానుకూల పరిణామాల నేపథ్యంలో దేశ జీడీపీ వృద్ధి అంచనాను కూడా 6.8 శాతం నుంచి 7.3 శాతానికి పెంచుతున్నట్లు ఆర్‌బీఐ ప్రకటించింది. ద్రవ్య విధానంలో తటస్థ వైఖరిని కొనసాగించాలని నిర్ణయించినట్లు మల్హోత్రా స్పష్టం చేశారు. ఆగస్టు, అక్టోబర్ నెలల్లో జరిగిన సమీక్షల్లో ద్రవ్యోల్బణాన్ని దృష్టిలో ఉంచుకుని వడ్డీ రేట్లలో ఎలాంటి మార్పు చేయలేదని గుర్తుచేశారు. దేశ విదేశీ మారక నిల్వలు 686 బిలియన్ డాలర్ల రికార్డు స్థాయికి చేరాయని, ఇది 11 నెలల దిగుమతులకు సరిపోతుందని తెలిపారు. అయితే, ప్రపంచ వాణిజ్య అనిశ్చితి, భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలు ఆర్థిక వ్యవస్థకు ప్రతికూల అంశాలుగా కొనసాగుతున్నాయని హెచ్చరించారు. ఆర్‌బీఐ వడ్డీ రేట్లను తగ్గించడం వల్ల బ్యాంకులు కూడా రుణాలపై వడ్డీ రేట్లను తగ్గించే అవకాశం ఉంది. అయితే, ఈ ప్రయోజనాలను వాణిజ్య బ్యాంకులు ఎంత వేగంగా వినియోగదారులకు అందిస్తాయన్న దానిపైనే అసలైన ఫలితం ఆధారపడి ఉంటుంది.

## పసిడి ధరల్లో స్వల్పమార్పులు..డాలర్ బలహీనం-రూపాయి పటిష్టం



**ముంబయి, డిసెంబరు 5:** భారత రిజర్వ్ బ్యాంక్ (ఆర్బీఐ) ద్రవ్య విధాన ప్రకటన వెల్లడించిన నేపథ్యంలో శుక్రవారం ట్రేడింగ్‌లో బంగారం ధరలు స్వల్పంగా తగ్గాయి. అయితే, బలహీనపడిన అమెరికా డాలర్, స్పాట్ మార్కెట్‌లో నిలకడగా ఉన్న డిమాండ్ కారణంగా పసిడి ధరల పతనం పరిమితంగానే ఉంది. మరోవైపు భారత రూపాయి విలువ కోలుకుంది. శుక్రవారం ఉదయం మల్టీ కమోడిటీ ఎక్స్ఛేంజ్ (ఎంసీఎక్స్)లో ఫిబ్రవరి గోల్డ్ ఫ్యూచర్స్ 0.14 శాతం తగ్గి 10 గ్రాములకు రూ. 1,29,892 వద్ద ట్రేడవుతోంది. అదే సమయంలో మార్చి సిల్వర్ కాంట్రాక్టులు 0.74 శాతం పెరిగి కేజీకి రూ. 1,79,461 పలికాయి. ఆర్బీఐ మానిటరీ పాలసీ కమిటీ (ఎంపీసీ) సమావేశంపై ఇన్వెస్టర్లు దృష్టి సారించారు. ఇటీవల వెలువడిన స్థూల ఆర్థిక గణాంకాలు మిశ్రమంగా ఉండటంతో కేంద్ర బ్యాంకు వడ్డీరేట్లను తగ్గిస్తుందా? లేక యథాతథంగా ఉంచుతుందా?అనే దానిపై నిపుణుల మధ్య భిన్నాభిప్రాయాలు వ్యక్తమయ్యాయి. అంతర్జాతీయంగా ఈరోజు వెలువడనున్న అమెరికా ద్రవ్యోల్బణ గణాంకాల కోసం ఇన్వెస్టర్లు ఎదురు చూసారు. ఈ డేటా ఆధారంగా అమెరికా ఫెడరల్ రిజర్వ్ తదుపరి నిర్ణయాలు తీసుకునే అవకాశం ఉంది. కరెన్సీ మార్కెట్‌లో తీవ్ర ఒడుదొడుకుల తర్వాత రూపాయి విలువ పుంజుకుంది. డాలర్‌తో పోలిస్తే రూపాయి 9 పైసలు బలపడి 89.80 వద్ద ప్రారంభమైంది. ముందరోజు కూడా రూపాయి 26 పైసలు బల పడి 89.89 వద్ద ముగిసింది. అంతకుముందు విదేశీ పెట్టుబడుల ఉపసంహరణ, ముడిచమురు ధరల పెరుగుదల వంటి కారణాలతో రూపాయి తొలిసారిగా 90 మార్కును దాటి 90.15 వద్ద ఆల్‌టైమ్ కనిష్ఠ స్థాయికి పడిపోయిన విషయం తెలిసిందే.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.

విశాఖపట్నం
అనకాపల్లి
అల్లూరి సీతారామరాజు
26
వార్త
శనివారం 6, డిసెంబర్ 2025




# అప్పన్న సన్నిధిలో భారత క్రికెట్ టీమ్ కోచ్ గౌతమ్ గంభీర్, సితాన్షు కోటక్

**గోపాలపట్నం, డిసెంబర్ 5, ప్రభాతవార్త**

ఉత్తరాంధ్ర ఆరాధ్య దైవం, శ్రీవరాహ లక్ష్మీనరసింహస్వామి వారిని శుక్రవారం భారత క్రికెట్ టీమ్ కోచ్ గౌతమ్ గంభీర్, కోటక్ స్వామివారిని దర్శించుకున్నారు. భారత క్రికెట్ జట్టు ప్రధాన కోచ్‌గా నియమితులైన మాజీ అంతర్జాతీయ క్రికెటర్ గౌతమ్ గంభీర్ రిటైర్డ్ ఫస్ట్-క్లాస్ క్రికెటర్, కోచ్ సితాన్షు కోటక్ బ్యాటింగ్ కోచ్ స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా 10వ పేజీలో

# పిల్లల భవిష్యత్తు కోసం తల్లిదండ్రులు సమయం కేటాయించండి..

## స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు





10లో

# ఇండియా-సౌతాఫ్రికా వన్ డే క్రికెట్ మ్యాచ్‌కు పటిష్ట బందోబస్తు



**(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)**

విశాఖ నగరంలో నేడు ప్రతిష్టాత్మకంగా జరగనున్న ఇండియా - సౌతాఫ్రికా వన్ డే క్రికెట్ మ్యాచ్‌కు పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసినట్లు పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చి తెలిపారు.. బందోబస్తు ఏర్పాట్లు ఇలా ఉన్నాయి. క్రీడాకారులు వచ్చే ఎయిర్పోర్ట్ వద్ద నుండి ఇరు జట్లు బస చేయు హోటళ్ల వద్ద, వారు నగరంలో ప్రయాణించు ప్రతీ మార్గాల వద్దా నిరంతర ఏ.ఎస్.సి, ఏ.సి, ఆర్.ఓ.పిలతో తనిఖీలు నిర్వహిస్తూ, రూట్ బందో బస్తులతో పటిష్ట భద్రత కల్పించారు.ఎటువంటి అపశ్రుతులూ జరగకుండా స్టేడియం చుట్టూ బారికేడింగ్ ఏర్పాటు చేసి,స్టేడియంలోనికి వెళ్లే అన్ని గేట్ల వద్దా ఏసిపి స్థాయి అధికారులను నియమించి, ప్రతి ఒక్కరినీ తనిఖీ చేస్తూ, వారి టికెట్స్‌ను పరిశీలించి, ఎటువంటి గుంపులూ ఏర్పడకుండా క్యూ లైన్ నందు లోపలకి ప్రవేసించే ఏర్పాట్లు చేయడం చేశారు. స్టేడియం వద్ద మూడు అంచల భద్రతతో పలు సెక్టార్లుగా విభజించి స్టేడియం లోపలా, వెలుపలా, చుట్టూ ఉన్న బహుళ అంతస్థుల పైన, రూఫ్ టాప్ లపైన పూర్తి భద్రత ఏర్పాటు చేసి, జన సామర్థ్యం ఎక్కువుగా ఉండే ప్రతి చోటా ఎటువంటి అవాంతరాలు లేకుండా బందో బస్తు ఏర్పాటు చేశారు. సుమారు 10 గంటలపై సమయం జరిగే ఈ అంతర్జాతీయ వన్ డే క్రికెట్ మ్యాచ్ నకు సుమారు 1500 మంది అధికారులు, సిబ్బందితో పూర్తి భద్రత, పర్యవేక్షణతో బందోబస్తూ ఏర్పాటు చేశారు.మ్యాచ్ జరుగుతున్న సమయంలో స్టేడియం నందు ఎటువంటి దొంగతనాలు ఇతర అపశృతులు లేకుండా ఉండేందుకు క్రైమ్ సిబ్బందితో పూర్తి నిఘా ఏర్పాటు చేయడం 10వ పేజీలో

# భవన నిర్మాణాల వద్ద భద్రతా ప్రమాణాలు పాటించాల్సిందే..

## కార్మికుల ప్రాణ రక్షణ, కనీస వసతుల కల్పనకు పెద్దపీట వేయాలి.. విశాఖలో పలు నిర్మాణ దశ భవనాలను పరిశీలించిన కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్



**విశాఖపట్నం, డిసెంబర్ 5, ప్రభాతవార్త:**

భవన నిర్మాణాల వద్ద అన్ని రకాల భద్రతా ప్రమాణాలు పాటించాల్సిందేనని, దీనిపై అధికారుల పూర్తి స్థాయి పర్యవేక్షణ ఉండాలని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ అన్నారు. కార్మికుల ప్రాణాలకు రక్షణ ఉండేలా, పనిచేసే చోట కనీస వసతులు ఉండేలా పక్కా చర్యలు చేపట్టాలని సూచించారు. ఫస్ట్ ఎయిడ్ కిట్లు, టాయిలెట్లు, విశ్రాంతి గదులు తప్పకుండా ఉండాలని, కార్మికులకు హెల్మెట్లు, మాస్కులు, బూట్లు, చేతులకు తొడుగులు ఇవ్వాలని సంబంధిత నిర్మాణ సంస్థల ప్రతినిధులను ఆదేశించారు. విశాఖపట్టణం నగర పరిధిలో జరుగుతున్న పలు భవన నిర్మాణ పనులను ఏపీ బిల్డింగ్ అండ్ అదర్ కన్స్ట్రక్షన్స్ వర్కర్స్ వెల్ఫేర్ బోర్డు ఛైర్మన్ వలవాల మల్లికార్జున రావు (బాబ్జీ), కార్మిక శాఖ అదనపు కార్యదర్శి గంధం చంద్రుడు ఇతర అధికారులతో కలిసి శుక్రవారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ క్రమంలో ముందుగా మధురవాడ ఐకానికా గ్రాండే వద్ద జరుగుతున్న విల్లాల నిర్మాణ పనులను పరిశీలించారు. ప్లాన్ ప్రకారం కడుతున్న సెస్ ఛార్జీలు, కార్మికుల రక్షణ కోసం తీసుకున్న చర్యలపై ఆరా తీశారు. ఇక్కడ సుమారు 15 ఎకరాల స్థలంలో 125 వరకు విల్లాలు నిర్మితమవుతుండగా, సుమారు 300 వరకు కార్మికులు పని చేస్తున్నారని స్థానిక నిర్మాణ సంస్థ ప్రతినిధులు మంత్రికి వివరించారు. అయితే వారందరికీ సరిపడా టాయిలెట్లు, ఫస్ట్ ఎయిడ్ కిట్లు లేకపోవడంపై మంత్రి అసంతృప్తి వ్యక్తం చేశారు. కార్మికులకు అన్ని రకాల వసతులు కల్పించాలని, సరిపడా టాయిలెట్లు, ఫస్ట్ ఎయిడ్ కిట్స్, ఉండటానికి వసతి సదుపాయం కల్పించాలని, పని చేసే సమయంలో హెల్మెట్లు, గ్లౌజులు అందించాలని నిర్మాణ సంస్థల ప్రతినిధులను ఈ క్రమంలో ఆదేశించారు. తర్వాత సమీపంలో ఉన్న వైశాఖి స్కైలాంజ్ సంస్థ ఆధ్వర్యంలో జరుగుతున్న ఇళ్ల నిర్మాణాలను పరిశీలించిన అక్కడి పనిచేసే కార్మికులు, ఇంజనీర్లు, నిర్మాణ సంస్థ ప్రతినిధులతో మాట్లాడారు. అక్కడ 10వ పేజీలో

# ఇండిగో గందరగోళం.. పర్యాటకంపై తీవ్ర ప్రభావం

## ఆందోళన వ్యక్తంచేసిన ఏపీ టూరిస్ట్స్ అండ్ ట్రావలర్స్ అసోసియేషన్ అధ్యక్షులు కె.విజయ్ మోహన్



**(ప్రభాతవార్త-విశాఖపట్నం)**

ఇటీవల విమానాల రద్దు కారణంగా పర్యాటకం తీవ్రంగా ప్రభావితమైంది. అయ్యప్ప భక్తుల దర్శనం, హార్న్‌బిల్ పండుగ, మధ్య, ఉత్తర భారతదేశంలో జరుగుతున్న వివాహాలు, రవాణా ప్రయాణికులు, అంతర్జాతీయ ప్రయాణికులతో ఇబ్బందులు అధికం గానే వున్నాయి. ఇప్పటికే ఇండిగో సంస్థ కనీసం 175 విమానాలను రద్దు చేసింది. దీంతో.. న్యూఢిల్లీ, ముంబై, హైదరాబాద్, పూణే, బెంగళూరు లోని ప్రధాన విమానాశ్రయాల్లో ప్రయాణికులు పడిగాపుల తో ఇబ్బందులు పడుతున్నారని 10వ పేజీలో

# అభివృద్ధే ముఖ్యం.. అదే కూటమి లక్ష్యం..

**విశాఖపట్నం, డిసెంబర్ 5 ప్రభాతవార్త**

విశాఖపట్నం ఎకనామిక్ రీజియన్‌పై వీఎంఆర్డీఏ సమావేశ మందిరంలో జరిగిన సమావేశం లో పలు అంశాలపై ముఖ్య కార్యనిర్వహక అధికారి డా.ఎన్ యువరాజ్, అధ్యక్షతన పలు కీలక అంశాలపై విస్తృతంగా చర్చించారు. నీతి ఆయోగ్ సిపార్సుల మేరకు విశాఖపట్నం, విజయ నగరం, శ్రీకాకుళం, అనకాపల్లి, కాకినాడ, తూర్పుగోదావరి, అల్లూరి సీతారామరాజు, పార్వతీ పురం మన్యం, డా.బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలతో కలిపి మొత్తం 21,880 చదరపు కి.మీ పరిధిలో విశాఖపట్నం ఎకనామిక్ రీజియన్ ప్రాజెక్టు ప్రతిపాదించబడినదని, దీని ప్రధానోద్దేశం 2032 నాటికి ఈ ప్రాంతం 120 బిలియన్ ఆర్దిక వ్యవస్థగా తీర్చిదిద్దడం, అదేవిదంగా 2047 నాటికి1.0 ట్రిలియన్ డాలర్ ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్ది తద్వారా ఆంధ్ర ప్రదేశ్‌ను 2.40 ట్రిలియన్ ఆర్థిక వ్యవస్థగా చేరుకోవాలనే లక్ష్యంగా కొన్ని ప్రధాన రంగాలపై దృష్టి పెట్టడం జరిగిందని, వాటిలో ప్రధానమైనవి పోర్టుల ద్వారా వాణిజ్యాన్ని ప్రోత్సహించడం, అండ్ హబ్స్, ఇన్నొవేషన్ సెంటర్ల అభివృద్ధి, వ్యవసాయం మరియు అనుబంధిత పరిశ్రమల అభివృద్ధి, పర్యాటక రంగాన్ని ప్రోత్సహించడం, ఆరోగ్యసదుపాయాల కల్పన, మౌళికవసతుల కల్పనకు ప్రణాళికలు రూపొందిచడం, రహదారులు, రైల్వే పోర్ట్‌లవంటి వాటిని అభివృద్ధి పరచడం. ఈ ప్రాంతాన్ని భవిష్యత్తులో దేశ ఆర్థిక శక్తిగా మార్చడం, 10వ పేజీలో



# యలమంచిలి కూటమిలో నాలుగు పార్టీలు?

## అధికారిక కార్యక్రమంలో వైఎస్సార్సీపీ నేత హాజరు వివాదం



10లో

# స్టీల్ ప్లాంట్‌కు కేటాయించిన భూములను పరిశీలించిన ముఖ్య కార్యదర్శి యువరాజ్



**(నక్కపల్లి, ప్రభాతవార్త)**

మండలంలోని పలు గ్రామాల ప్రధాన కూడళ్ళు అనుకొని ఆర్సిల్ మిట్టల్ స్టీల్ ప్లాంట్‌కు కేటాయించిన భూములను శుక్రవారం పరిశ్రమల శాఖ ముఖ్య కార్యదర్శి యువరాజ్ పరిశీలించారు. నక్కపల్లికి వచ్చిన ఆయన అమలాపురం, పాటిమీద, డిఎల్ పురం, వేంపాడు, బోయపాడు 10వ పేజీలో

# 10 శాతం మంది పేరెంట్స్ కూడా రాకపోతే ఎలా?

## పిల్లల విషయంలో ఇంత బాధ్యతా రాహిత్యమా? : ఎస్.ఎం.సి. ఛైర్మన్ ను మార్చండి: పి.టి.ఎం.లో గంటా



10లో

# 'గ్రేటర్' లో అక్రమ నిర్మాణాలను తొలగించండి..

## జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ ఆదేశం



**విశాఖపట్నం, డిసెంబర్ 5, ప్రభాతవార్త**

జీవీఎంసీ టౌన్ ప్లానింగ్ ఓపెన్ ఫోరమ్‌లో 20 వినతులు వచ్చాయని జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ తెలిపారు. శుక్రవారం ఆయన జీవీఎంసీ ప్రధాన కార్యాలయంలో సమావేశ మందిరంలో ముఖ్య పట్టణ ప్రణాళిక అధికారి ఎ.ప్రభాకర్ రావు, సిపిలు, డీసీపీలు, ఏసీపీలతో కలిసి ప్రత్యేకంగా టౌన్ ప్లానింగ్ ఓపెన్ ఫోరమ్ కార్యక్రమాన్ని నిర్వ హించారు. ఈ సందర్భంగా జీవీఎంసీ కమిషనర్ మాట్లాడుతూ జీవీఎంసీలో ప్రతి సోమవారం నిర్వహిస్తున్న పీజీఆర్ఎస్ కార్యక్రమంలో జివిఎంసి పట్టణ ప్రణాళికా 10వ పేజీలో

# ఆనందపురం జడ్పీ స్కూల్లో ఆటోమేటిక్ ఆర్ ఓ వాటర్ ప్యూరిఫైయర్ ప్లాంట్ ప్రారంభం

## కెనరా బ్యాంక్ సీఎస్సార్ నిధులతో ఏర్పాటు : బ్యాంక్ రీజినల్ హెడ్ ఎన్ మధుసూధన రెడ్డి





10లో

## రాష్ట్ర నాగవంశం కార్పొరేషన్ డైరెక్టర్ల ప్రమాణ స్వీకారం



ఆనందపురం, డిసెంబర్ 5, ప్రభాతవార్త

రాష్ట్ర నాగవంశం కార్పొరేషన్‌కు రాష్ట్ర ప్రభుత్వం నామినేటెడ్ చేసిన భీమిలి నియోజక వర్గానికి చెందిన నాయకులు డైరెక్టర్లుగా విజయవాడలో జరిగిన కార్యక్రమంలో పదవీ ప్రమాణ స్వీకారం చేశారు. రాష్ట్ర కార్పొరేషన్ చైర్మన్ ఎరుబోతు రమణారావుతో పాటు భీమిలి నియోజకవర్గం నుంచి నామినేటెడ్ కాబడిన బోని మాజీ సర్పంచ్, మండల టీడీపీ ఉపాధ్యక్షుడు సురాల సత్య వరప్రసాద్, అప్పికొండ అనంత కుమార్, గాడు సన్యాసినాయుడులతో విజయవాడలోని గొల్ల పూడిలో గల బీసీ సంక్షేమం భవనంలో ప్రభుత్వ విప్ బొండా ఉమా, విజయవాడ ఎంపీ కేసినేని నాని టిడిపి యువ నాయకులు గంటా రవితేజలు పదవీ ప్రమాణ స్వీకారం చేయించారు. డైరెక్టర్లు మాట్లాడుతూ నాగవం శీయులు సామాజికంగా, రాజకీయంగా, ఆర్థికంగా బలోపేతం చేసే విధంగా సేవలు అందిస్తామని చెప్పారు.

## మోడల్ స్కూల్‌గా కేజీబీవీ : పి.టి.ఎం.లో గంటా



ఆనందపురం, డిసెంబర్ 5, ప్రభాతవార్త

ఆనందపురం కస్తూరిబా గాంధీ బాలిక విద్యాలయాన్ని మోడల్ స్కూల్‌గా తీర్చిదిద్దుతానని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు చెప్పారు. స్కూల్ ఆవరణలో శుక్రవారం జరిగిన పేరెంట్– టీచర్స్ మీటింగ్‌లో ఆయన మాట్లాడుతూ భవిష్యత్‌లో ఏం కావాలనేది స్కూల్ దశలో నిర్ణయించుకుని ఆ లక్ష్యాన్ని చేరుకోవడానికి అహర్నిశలు శ్రమించాలని పిలుపునిచ్చారు. తల్లిదండ్రులు, గురువులు, స్కూల్, ఊరు, జిల్లా, రాష్ట్రం గర్వపడేలా ఉన్నత స్థానానికి చేరుకుని, మంచి పేరు తెచ్చుకోవాలని హితబోధ చేశారు. విద్యార్థినుల కు అవసరమైన మౌలిక సౌకర్యాలను సొంత ఖర్చులతో సమకూరుస్తున్న ఘట్టమనేని సుభాష్ చంద్రబోస్ ను గంటా అభినందించారు. కేజీబీవీ విద్యార్థిని మాట్లాడుతూ తాను బాగా చదువుకుని ఐ.ఎ.ఎస్. అవుతాన న్నారు. అంతకు ముందు స్కూల్ ప్రాంగణంలో బుద్ధుడు, మదర్ థెరిస్సా విగ్రహాలను ఆవిష్కరించారు. స్కూల్‌లో అభివృద్ధి పనులు పరిశీలించారు. హెడ్ మాస్టర్ నాగమణి, కూటమి నేతలు చిక్కాల విజయ్ బాబు, తాత్రాజు అప్పారావు, బి.ఆర్.బి.నాయుడు, గాడు వెంకటప్పుడు, కురుమిన లీలావతి, పాండ్రంగి అప్పలరాజు, గండ్రెడ్డి సోమినాయుడు, బలిరెడ్డి మల్లిఖర్జునరావు, మహంతి శివాజీ, అంగటి రాము పాల్గొన్నారు.

## గ్రీవెన్స్ నిర్వహించిన గంటా



విశాఖపట్నం, డిసెంబర్ 5, ప్రభాతవార్త

ప్రజా సమస్య పరిష్కారంలో అలసత్వం వద్దని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు అధికారులను ఆదేశించారు. భీమిలి జోనల్ కమిషనర్ కార్యాలయంలో శుక్రవారం గ్రీవెన్స్ నిర్వహించారు. వివిధ సమస్యలపై ప్రజలు ఇచ్చిన వినతులు స్వీకరించారు. షాదీఖానా, స్మశానం చుట్టూ ప్రహరీ నిర్మాణం, రోడ్లు, డ్రెయిన్లు కావాలని ఎమ్మెల్యేకు నివేదించగా సాధ్యమైనంత త్వరగా పనులు చేయించాలని సూచించారు. భీమిలి జోనల్ కమిషనర్ వి.అయ్యప్ప నాయుడు, ఎమ్మార్వో పి. రామారావు, కార్పొరేటర్ గాడు చిన్ని కుమారి లక్ష్మి, జెడ్పీటీసీ గాడు వెంకటప్పుడు, కూటమి నేతలు చిక్కాల విజయ్ బాబు, గంటా నూకరాజు, గాడు అప్పలనాయుడు, గొలగాని నరేంద్ర, జీవీఎంసీ అధికారులు పాల్గొన్నారు.

## విజయవంతంగా కేర్‌లో వెయ్యి రోబోటిక్ శస్త్ర చికిత్సలు



ఆరిలోవ, డిసెంబర్ 5, ప్రభాతవార్త

శస్త్ర చికిత్సలలో క్లిష్టమైన జీర్ణకోశ సర్జరీలను అత్యాధునిక రోబోటిక్ సాంకేతిక నైపుణ్యంతో అతి కచ్చితత్వంతో సురక్షితంగా జరిపినట్లు గ్యాస్ట్రోఎంటరాలజిస్ట్ అండ్ రోబోటిక్ సర్జన్ డా.బి బి దాస్ తెలిపారు. సహస్ర జీర్ణకోస రోబోటిక్ సర్జరీలు కేవలం రెండేళ్లలో విజయవంతంగా పూర్తి చేసుకున్న సందర్భంగా హెల్త్ సిటీ కేర్ హాస్పిటల్‌లో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి వివరాలు వెల్లడించింది. డా.బి.బి దాస్ మాట్లాడుతూ ఈ రోబోటిక్ సర్జరీ వలన రోగులు తక్కువ నొప్పి, త్వరితగతిన ఉపశమనము పొంది తొందరగా డిస్చార్జ్ అవడానికి వీలుపడుతుం దన్నారు. ముఖ్యంగా అడ్వాన్స్‌డ్ గ్యాస్ట్రో ఇంటెస్టినల్ వైద్యంకు కేర్ ప్రధాన కేంద్రంగా ఎదుగుతుందన్నారు.కేర్ వైద్య బృందం డాక్టర్ దుర్గా భవాని,కేర్ మెడికల్ సూపరిండెంట్ శోదన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## జనవరి 4న గీత కులాల వన సమారాధన..గీత కార్మికులు ఐక్యత వర్ధిల్లాలి

### గోడపత్రికను ఆవిష్కరించిన మంత్రి వాసం శెట్టి సుభాష్

విశాఖపట్నం, డిసెంబర్ 5, ప్రభాతవార్త:



వచ్చే నెల 4న జరగనున్న గీత కులాల వన సమారాధన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని రాష్ట్ర కార్మిక , ఫ్యాక్టరీల శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ విజ్ఞప్తి చేశారు. విశాఖ అర్బన్ గీత కులాల ఆహ్వానం కమిటీ ఆధ్వర్యంలో విశాఖ ఎంవిపి కాలనీ వివిఎంఆర్డిఏ కల్యాణ మండపంలో నిర్వహించిన సమావేశంలో ఆయన వన సమారాధన కార్యక్రమ గోడ పత్రిక ఆవిష్కరణ చేశారు. అనంతరం అయన మాట్లాడుతూ రాష్ట్రంలో ఇరవై ఐదు శాతం మంది గీత కులాల వారు ఉన్నారని, గీత కులస్తుల ఐక్యత కోసం, హక్కులు సాధించుకొనుటకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని పిలుపునిచ్చారు. అప్పారి గిరిబాబు, అత్తిలి శంకర రావు, సంపంగి శ్రీను, అప్పారి శ్రీ విద్య, అంగటి రాము, కట్టా మల్లేశ్వర రావు, రేఖల కృష్ణ గౌడ్, కొప్పిశెట్టి కనక శేఖర్, రవి గౌడ్, సుధాకర్ గౌడ్, బొమ్మిడి రమణ, దొడ్డి కన్నారావు, గుత్తుల వెంకటేశ్వర రావు, రాయుడు శివరామకృష్ణ, అప్పారి మరిడిశెట్టి, కొల్లి సింహాచలం, యల్లమిల్లి సురేష్, పెద్దింశెట్టి వెంకటేశ్వరరావు, చిట్టూరి సత్యనారాయణ, పరంశెట్టి దీప్తి, పాల్గొన్నారు.

## 'గ్రేటర్' లో అక్రమ నిర్మాణాలను తొలగించండి..

9వ పేజీ తరువాయి ..

విభాగానికి సంబంధించి ప్రజల నుండి అధికంగా ఫిర్యాదులు నమోదవుతున్నందున, జీవిఎంసి పట్టణ ప్రణాళికా విభాగానికి సంబంధించి ప్రజల నుండి ఫిర్యాదులు/ వినతులను స్వీకరించేదుకు గానూ ప్రత్యేకంగా ప్రతి శుక్రవారం టౌన్ ప్లానింగ్ ఓపెన్ ఫోరమ్ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందనన్నారు. శుక్రవారం టౌన్ ప్లానింగ్ ఓపెన్ ఫోరమ్ కార్యక్రమానికి సంబంధించి 20 వినతులు స్వీకరించడం జరిగినదని, అందులో ముఖ్యంగా 2వ జోన్ కు 01, 3వ జోన్ కు 08, 4వ జోన్ కు 02, 5వ జోన్ కు 03, 6వ జోన్ కు 04, 8వ జోన్ కు 02 వినతులు వచ్చాయని తెలిపారు. స్వీకరించిన వినతులను /ఫిర్యాదులను నిర్ణీత సమయంలో టౌన్ ప్లానింగు అధికారులు వెంటనే స్పందించి పరిష్కరించాలని కమిషనర్ ఆదేశించారు.

### అక్రమ నిర్మాణాలు తొలగించండి

రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఎల్ఆర్ఎస్, బిపిఎస్ స్కీం లో దరఖాస్తులు చేసుకున్న వాటికి తప్ప నగరం లో అనధికార నిర్మాణాలను గుర్తించి వాటిని వెంటనే తొలగించాలని జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ ఆదేశించారు. ప్రతి శుక్రవారం నిర్వహిస్తున్న టౌన్ ప్లానింగ్ ఓపెన్ ఫోరంకు టౌన్ ప్లానింగు అధికారులు, వార్డు సచివాలయం ప్లానింగ్ కార్యదర్శులు పాల్గొనాలని ఆదేశించారు. నగరంలో వాహనాల రాకపోకలకు, పాదచారులకు ట్రాఫిక్ కు ఇబ్బందులు కలుగకుండా ఫుట్పాత్ లు, రోడ్లు పై ఉన్న ఆక్రమణలు తొలగించాలని ఆదేశించారు. అధికారుల లాగిన్ లోకి వచ్చిన దరఖాస్తులను లాగిన్ లో ఎక్కువ కాలం ఉండడం పై అసహనం వ్యక్తం చేస్తూ ఫైల్స్ ను త్వరితగతిన పూర్తిచేయాలని ఆదేశించారు. పట్టణ ప్రణాళికా విభాగమునకు సంబంధించి ఫిర్యాదులు, అర్జీలు మొదలైనవి ప్రతి శుక్రవారం టౌన్ ప్లానింగ్ ఓపెన్ ఫోరం కార్యక్రమంలో ప్రజలు నమోదు చేసుకోవచ్చునని కమిషనరు తెలిపారు.

## ఇండిగో గందరగోళం.. పర్యాటకంపై తీవ్ర ప్రభావం

9వ పేజీ తరువాయి ..

ఏపీ టూరిస్ట్స్ అండ్ ట్రావలర్స్ అసోసియేషన్ అధ్యక్షులు కె.విజయ్ మోహన్ ఆందోళన వ్యక్తంచేశారు. అంతకుముందు రోజు, కనీసం 150 విమానాలు రద్దు అయ్యాయన్నారు. రాయిటర్స్ నివేదిక ప్రకారం, బెంగళూరు విమానాశ్రయంలో 73 విమానాలు రద్దు చేయబడ్డాయి. ఢిల్లీలో దాదాపు 30, హైదరాబాద్‌లో 68 విమానాలు రద్దు అయ్యాయని వివరించారు. ఇండిగో ఎయిర్‌లైన్స్ విస్తృతంగా విమానాలను రద్దు చేయడంతో పలువురి చాలా ఇబ్బందులకు గురయ్యారని, ఈ విషయంలో పౌర విమానయాన మంత్రిత్వ శాఖ, పౌర విమానయాన డైరెక్టరేట్ జనరల్ తక్షణ పరిష్కారం కోసం జోక్యం చేసుకోవడం అత్యవసరమని పేర్కొన్నారు. విమానాల రద్దుతో.. తీవ్రంగా ప్రభావితమైన నగరాలు, ప్రాంతాను అధికారులు గుర్తించాలని, ఈ మార్గాల్లో విమాన కార్యకలాపాలను పెంచేందుకు ఇతర విమానయాన సంస్థలతో సమన్వయం చేసుకోవాలని తెలిపారు. ఇది దేశవ్యాప్తంగా చిక్కుకుపోయిన ప్రయాణికుల భారీ బకాయిలను తొలగించ డానికి, వీలైనంత త్వరగా సాధారణ స్థితిని పునరుద్ధరించడానికి సహాయపడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. డీజీసీఏ నేతృత్వంలోని పర్యవేక్షణ బృందం ఇండిగో సంబంధించిన అంతర్గత నిర్వహణ ప్రయత్నా లను చురుకుగా పర్యవేక్షించాలని, ఈ సంక్షోభాన్ని ఎయిర్‌లైన్ త్వరగా, పారదర్శకంగా, బాధ్యతాయుతంగా పరిష్కరించేలా చూసుకోవాలన్నారు. ప్రస్తుతం రియల్–టైమ్ విమాన స్థితి వ్యవస్థలు దాదాపు పూర్తిగా కుప్పకూలిపోయాన్నారు. తీవ్రత దృష్ట్యా, ప్రయాణీకుల హక్కులను కాపాడేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు. ఇండిగో సమస్య పరిష్కారానికి, ప్రయాణికుల ఇబ్బందులను పరిష్కరించేందుకు కేంద్ర ప్రభుత్వం జోక్యం చేసుకోవాలని ఏపీ టూరిస్ట్స్ అండ్ ట్రావలర్స్ అసోసియేషన్ అధ్యక్షులు కె.విజయ్ మోహన్ కోరారు.

## అభివృద్ధే ముఖ్యం.. అదే కూటమి లక్ష్యం..

9వ పేజీ తరువాయి ..

గ్లోబల్ ఎకనామిక్ పవర్ హౌస్‌గా అభివృద్ధి చేయడం, సుమారు 100 నుంచి 150 బిలియన్ పెట్టుబడుల ను ఆకర్షించడం ప్రధాన లక్ష్యాలు. తద్వారా యువతకు సుమారు 20 లక్షల ఉద్యోగాలు కల్పించడం. విశాఖపట్నం ప్రస్తుత ఆర్థిక వ్యవస్థ ముఖ్యంగా పోర్టులు భారీ పరిశ్రమలు, ప్రత్యేక ఆర్థిక మండలాలు, సేవా రంగం, మత్స్య సంపదలపై ఆధారపడి ఉందని, దీనిని మరింత విస్తృత పరిచే దిశగా చర్యలు తీసుకోవడానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దిశానిర్దేశానికి అనుగుణంగా వివిధ ప్రాంతాల్లో చేపట్టబోయే అభివృద్ధి కార్యక్రమాలను ప్రణాళికాబద్ధంగా రూపొందించుకొని ముందుకు వెళ్తామన్నారు. విశ్రాంత ఐఏఎస్ అధికారి నీతిఆయోగ్ కిశోర్, జిల్లా కలెక్టర్ హరేందిర ప్రసాద్, విఎంఆర్డిఏ మెట్రోపాలిటన్ కమిషనర్ ఎన్. తేజ్ భరత్, జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్, జాయింట్ కమిషనర్ రమేష్, కార్యదర్శి మురళీకృష్ణ, ప్రధాన ప్రణాళిక అధికారిని శిల్పా, పర్యవేక్షక ఇంజనీర్లు భవానీ శంకర్, మధుసూదన రావు తదితరులు పాల్గొన్నారు.

## 10 శాతం మంది పేరెంట్స్ కూడా రాకపోతే ఎలా?

భీమిలి, డిసెంబర్ 5, ప్రభాతవార్త

విద్యా రంగంలో సానుకూల ఫలితాలు తీసుకురావాలని సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ ఎంతగానో తపన చెందుతున్నారు.. హైస్కూల్ లో 316 మంది, జూనియర్ కాలేజీలో 666 మంది విద్యార్థులుంటే 10 శాతం మంది తల్లిదండ్రులు కూడా రాకపోవడం విచారకరం. ఆ మాత్రం వారిలో చైతన్యం తీసుకు రాలేకపోతే ఎలా? గైర్హాజరైన స్కూల్ కమిటీ చైర్మన్ స్థానంలో బాధ్యత గల వ్యక్తిని తీసుకోండి.." అని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు అన్నారు. భీమిలి హైస్కూల్, జూనియర్ కాలేజీ ప్రాంగణంలో శుక్రవారం ఏర్పాటు చేసిన పేరెంట్స్ టీచర్స్ సమావేశంలో ఆయన పాల్గొన్నారు. తల్లిదండ్రుల హాజరు పలుచగా ఉండడం పట్ల తీవ్ర అసంతృప్తి.. ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థి తల్లి, తండ్రి ఇద్దరూ వచ్చిన వారు ఎంతమంది అని ప్రశ్నించగా, కేవలం ఒక జంట మాత్రమే నిలబడ్డారు. వెయ్యి మంది విద్యార్థులున్న క్యాంపస్‌లో 50 మంది తల్లిదండ్రులు రాలేదని, పిల్లల కోసం ఒక పూట కేటాయించకపోవడాన్ని ఏ రకంగా చూడాలి అని ప్రశ్నించారు. నిబద్ధతతో నడిపించాల్సిన కార్యక్రమాన్ని తూతూ మంత్రంగా చేయాలని చూస్తే సహించేది లేదని హెచ్చరించారు. స్టూడెంట్స్..టీచర్స్..పేరెంట్స్.. ముగ్గురి సమన్వయంతోనే మీటింగ్ ఆశ యం నెరవేరుతుందని చెప్పారు. ముఖ్యంగా తల్లిదండ్రులు స్కూల్‌కి వచ్చి పిల్లల చిన్నచిన్న విజయాలను మెచ్చుకుంటే వారు మరింత ఉత్సాహంగా చదువుతారని పేర్కొన్నారు. తన పిల్లలను దూరప్రాంతంలో చదివించినా, పేరెంట్స్– టీచర్స్ మీటింగ్‌ను ఎప్పుడూ మిస్ కాలేదన్నారు. లోకేష్ విద్యా శాఖ మంత్రిగా బాధ్యత తీసుకున్న తర్వాత కార్పొరేట్ స్కూల్స్‌కు ధీటుగా యూనిఫారాలను అందించడం జరిగిందని తెలిపారు.

### ఉత్తమ పౌరులను అందించే బాధ్యత గురువులదే

విద్యార్థులకు మంచి మార్కులు తీసుకురావడంతో పాటు సమాజానికి ఉత్తమ పౌరులను అందించే బాధ్యత కూడా గురువులదేనని గంటా పిలుపునిచ్చారు. స్కూల్లో పిల్లల నడవడిక.. ప్రవర్తన.. తెలుసుకోవడం ద్వారా వారు చెడు మార్గంలో వెళ్లకుండా జాగ్రత్త పడవచ్చన్నారు. వందేళ్ల చరిత్ర గల భీమిలి హైస్కూల్ ను ప్రభుత్వ నిధులు సహా సీఎస్ఆర్, దాతల సహాయం తీసుకుని మోడల్ స్కూల్‌గా అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. విద్యారంగాన్ని పటిష్టం చేయడంలో భాగంగా మెగా డీఎస్సీ ద్వారా 16,347 మంది టీచర్లను నియమించామని, ఏఐ ల్యాబ్స్.. నాణ్యమైన భోజనం.. మౌలిక వసతులు.. కల్పించామన్నారు. గూగుల్, టీసీఎస్, కాగ్నిజెంట్, యాక్సెంచర్ వంటి ప్రముఖ సంస్థలు విశాఖకు రావడం వల్ల భవిష్యత్ లో స్థానిక విద్యార్థుల ఉద్యోగ భద్రతకు భరోసాగా ఉంటుందని చెప్పారు. కార్యక్రమంలో భీమిలి జోనల్ కమిషనర్ వి.అయ్యప్ప నాయుడు, ఎమ్మార్వో పి.రామారావు, ప్రిన్సిపాల్ ప్రసాద్, హెడ్ మాస్టార్ పొన్నగంటి రమణ, కార్పొరేటర్ గాడు చిన్ని కుమారి లక్ష్మి, జెడ్పీటీసీ గాడు వెంకటప్పుడు, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి గంటా నూకరాజు, కూటమి నాయకులు చిక్కాల విజయ్ బాబు, గొలగాని నరేంద్ర, అనిల్ ప్రసాద్, గాడు అప్పలనాయుడు పాల్గొన్నారు.

## కార్మికుల సంక్షేమం.. అభ్యున్నతే ప్రభుత్వ ప్రధాన అజెండా

### రూ.70 కోట్లతో వారి కుటుంబ సభ్యులకు, పిల్లలకు నైపుణ్య శిక్షణ అందిస్తాం -గతంలో నిలిచిపోయిన పథకాలను కొనసాగిస్తాం : మంత్రి వాసంశెట్టి సుభాష్



విశాఖపట్నం, డిసెంబర్ 5, ప్రభాతవార్త:

భవన నిర్మాణ కార్మికుల సంక్షేమం, అభ్యున్నతే ప్రధాన అజెండాగా ప్రభుత్వం ప్రత్యేక కృషి చేస్తోందని, దానిలో భాగంగానే సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసిందని, గత ప్రభుత్వ హయాంలో నిలిపివేసిన కార్మిక సంబంధిత పథకాలను తిరిగి కొనసాగించేందుకు కూటమి ప్రభుత్వం పరిశీలిస్తోందని కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ పేర్కొన్నారు. వారికి అన్ని విధాలుగా న్యాయం జరిగేలా, కష్టాలను తీర్చేలా ప్రత్యేక కార్యాచరణతో ముందుకెళ్తోందని గుర్తు చేశారు. కార్మికుల కుటుంబ సభ్యులకు, పిల్లలకు మెరుగైన ఉపాధి నిమిత్తం నైపుణ్య శిక్షణ అందించేందుకు చర్యలు తీసుకుంటోందని, దీనికి కోసం రూ.70 కోట్లు వెచ్చించనుందని వివరించారు. శుక్రవారం జిల్లా పర్యటనలో భాగంగా పలు భవన నిర్మాణ ప్రాంతాలను పరిశీలించిన అనంతరం స్థానిక మేఘాలయా హోటల్లో జరిగిన కోనసీమ, ఉత్తరాంధ్ర భవన నిర్మాణ కార్మికుల అవగాహన సదస్సులో పాల్గొన్నారు. ఈ క్రమంలో ముందుగా వివిధ అంశాలపై మీడియాతో మాట్లాడారు. కార్మికుల పనిదినాలు పెంచేలా, ఆదాయం రెట్టింపు అయ్యేలా చర్యలు తీసుకుంటామని, ప్రత్యేకంగా లేబర్ అడ్డాలను ఏర్పాటు చేస్తామని చెప్పారు. ఆధునిక పరిక రాల వినియోగం, సాంకేతిక పరిజ్ఞానంపై శిక్షణలు అందిస్తామని, జీవన ప్రమాణాలు పెరిగేలా చర్యలు తీసు కుంటామని పేర్కొన్నారు. పనిదినాలు పెరిగేలా, ఉపాధి మెరుగు పడేలా జీఎస్టీ రేట్లను కూడా తగ్గించామని మంత్రి గుర్తు చేశారు. బాలకార్మిక వ్యవస్థను నిర్మూలించేలా, చదువును ప్రోత్సహించేలా ఇంటిలో ఎంతమంది ఉంటే అంతమందికీ తల్లికి వందనం వర్తించేలా చర్యలు చేపట్టామన్నారు. భద్రతా ప్రమాణాలు పాటించని యాజమాన్య సంస్థలపై చర్యలు తీసుకుంటామని చెప్పారు. విశాఖలో సుమారు రూ.106 కోట్ల వరకు సెస్ రావాల్సి ఉండగా, రూ.20 కోట్ల వరకు మాత్రమే వసూలయ్యిందన్నారు. బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనలో భాగంగా రాష్ట్రంలో నిబంధనలు పాటించని సంస్థలపై ఇప్పటి వరకు 160 కేసులు పెట్టామని వివరించారు.

### ప్రమాద బీమా, మట్టి ఖర్చులు వచ్చేలా చర్యలు : ఛైర్మన్ బాజ్జీ

కార్మికులకు రూ.10 లక్షల ప్రమాద భీమా వర్తించేలా, మట్టి ఖర్చులు వచ్చేలా చర్యలు తీసుకుంటామని ఏపీ బిల్డింగ్ అండ్ అదర్ కన్స్ట్రక్షన్స్ వర్కర్స్ వెల్ఫేర్ బోర్డు ఛైర్మన్ వలవాల మల్లికార్జున రావు (బాజ్జీ) పేర్కొన్నారు. సాధారణ సమయంలో చినిపోయిన కార్మికులకు ప్రభుత్వం నుంచి కొంత ఆర్థిక సాయం అందించాలని కార్మిక సంఘాల నుంచి ప్రతిపాదన ఉందని, ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి చర్యలు తీసుకుంటామని చెప్పారు. తెలంగాణలో రూ.1 లక్ష ఇస్తున్నారని, దీన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని అన్నారు. కార్మికులకు ఏటా ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించేలా, కార్మిక సంఘాల నుంచి వచ్చిన వినతులకు, విజ్ఞాపనలకు తగిన పరిష్కార మార్గాలు కనుగొంటామని పేర్కొన్నారు. ఆధునిక పరికరాల వినియోగం, నైపుణ్య శిక్షణపై ప్రత్యేక దృష్టి సారించి, కార్మికుల అన్ని విధాలుగా న్యాయం జరిగేలా కృషి చేస్తామన్నారు.

## భవన నిర్మాణాల వద్ద భద్రతా ప్రమాణాలు పాటించాల్సిందే..

9వ పేజీ తరువాయి ..

సేవలపై మంత్రి సంతృప్తి వ్యక్తం చేశారు.

### ఎంవీవీ బిల్డర్స్ సంస్థలో నిబంధనలకు తూట్లు

అనంతరం బక్కన్నపాలెం రోడ్డులో సాయిప్రియ ఎస్టేట్ పరిధిలో ఎంవీవీ జీవీ ది గ్రాండ్ సంస్థ ఆధ్వర్యంలో జరుగుతున్న ఇళ్ల నిర్మాణ పనులను మంత్రి పరిశీలించారు. ఇక్కడ 9.1 ఎకరాల స్థలంలో ఐదు బ్లాకుల్లో సుమారు 1,900 ఇళ్ల నిర్మాణాలు జరుగుతుండగా అక్కడి కార్మికులు, ఇంజనీర్లతో పలు అంశాలపై మాట్లాడారు. వారికి అందుతున్న సౌకర్యాలు, సంస్థ కల్పిస్తున్న వసతుల గురించి ఆరా తీశారు. నిర్మాణాలు జరుగుతున్న ప్రాంతంలో చుట్టూ బురద, పై భాగంలో ఎలాంటి భద్రతా ప్రమాణాలు పాటించకుండా జరుగుతున్న తీరును గమనించిన ఆయన అక్కడి నిర్మాణ సంస్థ ప్రతినిధులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. సెస్ ఛార్జీలు, ఇప్పటి వరకు ఉన్న బకాయిల గురించి నిర్మాణ సంస్థ ప్రతినిధులను, కార్మిక శాఖ అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఇక్కడ నిబంధనలకు విరుద్ధంగా కార్యకలాపాలు జరుగుతున్నాయని, కార్మికుల రక్షణ చర్యలు ఏమాత్రం తీసుకోలేదని, కార్మికులకు హెల్మెట్లు, బూట్లు లేకపోవటం శోచనీయమన్నారు. నిబంధనల ప్రకారం చెల్లించాల్సిన సెస్ ఛార్జీలు కట్టలేదని, సుమారు రూ.11 కోట్ల వరకు ఎంవీవీ జీవీ ది గ్రాండ్ సంస్థ బకాయిలు ఉందని, తక్షణమే నోటీసులు జారీ చేయాలని కార్మిక శాఖ అధికారులను ఆదేశించామని మంత్రి మీడియాతో మాట్లాడినప్పుడు చెప్పారు. ఎంవీవీ సత్యనారాయణ ఒక ప్రజాప్రతినిధి అయి ఉండి కనీస నిబంధనలు పాటించకపోవడం, ప్రభుత్వానికి కట్టాల్సిన సెస్ కట్టకపోవటం శోచనీయమని పేర్కొన్నారు. నగర పరిధిలో జరుగుతున్న అన్ని నిర్మాణాలను తనిఖీ చేస్తామని, అధికారులను అప్రమత్తం చేస్తామని ఈ సందర్భంగా మంత్రి చెప్పారు. క్షేత్రస్థాయి పర్యటనలో మంత్రితో పాటు కార్మిక శాఖ జాయింట్ కమిషనర్ రామారావు, విశాఖపట్నం జిల్లా కార్మిక శాఖ డిప్యూటీ కమిషనర్ సునీత, పలువురు అసిస్టెంట్ కమిషనర్లు, ఇతర అధికారులు తదితరులు ఉన్నారు.

## ఇండియా-సౌతాఫ్రికా వన్ డే క్రికెట్ మ్యాచ్‌కు..

9వ పేజీ తరువాయి ..

జరిగినది, మ్యాచ్ సందర్భంగా ఎక్కడా ట్రాఫిక్ నిలిచిపోకుండా పూర్తి ఏర్పాటు చేశారు. మ్యాచ్ టిక్కెట్‌పై వారు వెళ్ళవలసిన స్టాండ్, గేట్ నెంబర్లు, టికెట్ డినామినేషన్, సీట్ నెంబరు ఉంటుంది. వాటి ఆధారంగా ప్రేక్షకులు వారి వారి స్థానాలకు వెళ్ళవలెను. మ్యాచ్ సందర్భంగా కొంతమంది గుర్తు తెలియని వ్యక్తులు కలర్ జెరాక్స్ తీసిన టిక్కెట్స్‌ను అమ్మి మోసగిస్తారు. అటువంటి గుర్తు తెలియని వ్యక్తులు వద్ద కలర్ జెరాక్స్ తీసిన టిక్కెట్స్ కొనుక్కుని మోసపోవద్దని మనవి చేశారు. మ్యాచ్ సందర్భంగా బయట నుండి తీసుకువచ్చే ఎటువంటి తినుబండారాలు, వాటర్ బాటిల్స్ స్టేడియంలోకి అనుమతించబడవు. ప్రేక్షకులుకు కావాల్సిన తినుబండారాలు, వాటర్ బాటిల్స్ స్టేడియంలో లభ్యమవుతాయి. స్టేడియం మొత్తం సీసీ కెమెరాల పర్యవేక్షణలో ఉంటుంది. ప్రేక్షకులు ఎవరైనా ఎటువంటి చట్టవ్యతిరేక చార్యలకు పాల్పడినా, పరిధి దాటి ఆటగాళ్లతో సెల్ఫీలు తీసుకున్నా, సెల్ఫీలు తీసుకోవటానికి ప్రయత్నించినా చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోబడును. క్రికెట్ మ్యాచ్ వేళలు మధ్యాహ్నం పీఎం నుండి రాత్రి11 వరకూ ప్రేక్షకులు సుమారు మూడు గంటల ముందు నుండి స్టేడియంలోకి అనుమతించబడతారు. నగర ప్రజలు, మ్యాచ్‌ను వీక్షించడానికి వచ్చే ప్రేక్షకులు పోలీసు వారికి సహకరించాలని, మ్యాచ్ వీక్షించడానికి సరైన టికెట్స్ లేదా ఎంట్రీ పాస్ కలిగి ఉండి మాత్రమే రావాలని, తమ టికెట్స్‌తో తమకు నిర్దేశించిన గేట్ల ద్వారా రెండు గంటల ముందుగా స్టేడియంలోనికి ప్రవేశించాలని పోలీస్ కమిషనర్ విజ్ఞప్తి చేశారు.

## ఆనందపురం జడ్పీ స్కూల్లో ఆటోమేటిక్ ఆర్ ఓ వాటర్ ప్యూరిఫైయర్ ప్లాంట్ ప్రారంభం

విశాఖపట్నం, డిసెంబర్ 5, ప్రభాతవార్త

కార్పొరేట్ సోషల్ రెస్పాన్సబెలిటీ (సీఎస్సార్)లో భాగంగా కెనరా బ్యాంక్ 1000ఎల్ పి హెచ్ పూర్తి ఆటోమేటిక్ ఆర్ ఓ వాటర్ ప్యూరిఫైయర్ ప్లాంట్ ను ఆనందపురం జెడ్.పి. హైస్కూల్‌కి ఏర్పాటు చేయడం జరిగింది. భారతదేశంలోని అతి పెద్ద ప్రభుత్వ రంగ బ్యాంకులలో ఒకటైన కెనరా బ్యాంక్, సీఎస్సార్ కార్యకలాపాలలో భాగంగా, ఆనందపురం, జడ్పీ స్కూల్‌లో 1000 ఎల్‌పి హెచ్ పూర్తి ఆటోమేటిక్ ఆర్ఓ వాటర్ ప్యూరిఫైయర్ ప్లాంట్ను ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి విశాఖపట్నం రీజినల్ హెడ్ ఎన్ మధుసూధన రెడ్డి విచ్చేశారు. ఆనందపురం జెడ్పి స్కూల్ హెడ్ మాస్టర్ కె కామేశ్వరరావు, డివిజనల్ మేనేజర్ హెచ్ ప్రతాప్ కుమార్, రీజినల్ ఆఫీస్, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు. 700 మంది విద్యార్థులు మరియు ఉపాధ్యాయులతో కూడిన సమావేశంలో ఎన్ మధుసూధన రెడ్డి మాట్లాడుతూ, ఆర్థిక అక్షరాస్యత ప్రాముఖ్యతను, విద్యార్థి దశ నుండే ఆర్థిక క్రమశిక్షణను పెంపొందించాల్సిన అవసరం ఉందని తెలియజేసారు. విద్యార్థుల మెరుగైన కెరీర్ అవకాశాల కోసం బ్యాంకు అందించే వివిధ చేరిక కార్యక్రమాల గురించి కూడా ఆయన ప్రస్తావించారు. విద్యా జ్యోతి పథకం కింద స్కాలర్షిప్లు ప్రతిభావంతులైన బాలికలను గుర్తించడానికి కెనరా బ్యాంక్ రూపొందించిన పథకం– ఈ పథకం క్రింద బ్యాంకు 10,000ం శాఖలలో దాదాపు 40 కోట్లు ప్రతిభావంతులైన బాలికలకు స్కాలర్షిప్ల కోసం ఖర్చు చేస్తుందని తెలిపారు.

## అప్పన్న సన్నిధిలో భారత క్రికెట్ టీమ్

9వ పేజీ తరువాయి ..

భారత క్రికెట్ జట్టు మాజీ మేనేజర్ పి.వెంకట రామ ప్రశాంత్ కూడా పాల్గొన్నారు. పవిత్ర సింహగిరిపైకి విచ్చేసిన క్రీడా ప్రముఖులకు దేవస్థానం ఆలయ మర్యాదలతో ఘనంగా స్వాగతం పలికింది. ఆలయ సహాయ కార్య నిర్వహణ అధికారి కె.తిరుమలేశ్వరావు పర్యవేక్షణ అధికారి బి.సత్య శ్రీనివాస్ ఆలయ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రామరాజు పర్యవేక్షణాధికారి పాల్గొన్నారు. కప్ప స్తంభాన్ని ఆలింగనం చేసుకొన్నారు. అనంతరం, వీరు స్వామివారి అంతరాలయంలోకి ప్రవేశించి, చందన కవచంలో ఉన్న శ్రీ వరాహ లక్ష్మీనరసింహస్వామి వారి దివ్య దర్శనం చేసుకుని, ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా, తమ జాతీయ జట్టుకు విజయం చేకూర్చాలని, దేశ కీర్తిని పెంచాలని శ్రీ స్వామివారిని ప్రార్థించినట్లు గంభీర్ తెలిపారు. స్వామివారి దర్శనం పూర్తైన అనంతరం ఆలయ వేద పండితులు వీరిని ఆలయ ప్రాంగణంలో వేద ఆశీర్వచనము అందించారు. ఆలయ సహాయ కార్య నిర్వహణ, ఇతర అధికారులు గౌతమ్ గంభీర్, సితాన్షు కోటక్ స్వామివారి శేష వస్త్రంతో సత్కరించి, జప్తిక ప్రసాదాలను అందజేశారు.

## యలమంచిలి కూటమిలో నాలుగు పార్టీలు?

యలమంచిలి, డిసెంబర్ 5, ప్రభాతవార్త

నియోజకవర్గంలో కూటమికి చెందిన నాయకులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. నిన్న మునగపాక హైస్కూల్‌లో జరిగిన మెగా పేరెంట్స్ మీటింగ్‌కు వైఎస్సార్సీపీ రాష్ట్ర కార్యదర్శి బొడ్డేడ ప్రసాద్ హాజరుకావడం స్థానికంగా పెద్ద చర్చకు దారి తీసింది. అధికారిక కార్యక్రమానికి వైసీపీ నాయకుణ్ని ఆహ్వానించినందుకు ఆ పాఠశాల హెడ్‌మాస్టర్‌పై కూటమి నాయకులు మండిపడ్డారు. ప్రభుత్వ ఆధ్వర్యంలో జరిగే అధికారిక కార్యక్రమాలకు సాధారణంగా పాలక పక్షానికి చెందిన ప్రజాప్రతినిధులు లేదా సంబంధిత శాఖాధికారులను మాత్రమే ఆహ్వానించడం పరిపాటి. అయితే ఈ ప్రమాణాలను పక్కన పెట్టి వైఎస్సార్సీపీ నేతను వేదికపైకి ఆహ్వానించడం కూటమి వర్గాల్లో తీవ్ర అసమ్మతికి కారణమైంది. కూటమికి చెందిన ప్రధాన నాయకులు ఈ అంశంపై మౌనంగా ఉన్నప్పటికీ, స్థానిక నాయకులు మాత్రం గట్టిగా అభ్యంతరం వ్యక్తం చేశారు. హెడ్‌మాస్టర్ ప్రవర్తనపై విచారణ చేపట్టాలని కోరుతూ డీఈఓకు అధికారిక ఫిర్యాదు చేసినట్లు వారు తెలిపారు. యలమంచిలి రాజకీయాల్లో ఈ ఘటన కొత్త చర్చకు దారితీస్తూ, కూటమి వర్గాల్లో అసహనం మరింత పెరిగినట్లుగా పరిశీలకులు అభిప్రాయపడుతున్నారు.

## స్టీల్ ప్లాంట్‌కు కేటాయించిన భూములను పరిశీలించిన..

9వ పేజీ తరువాయి ..

ప్రాంతాల్లో స్టీల్ ప్లాంట్‌కు కేటాయించిన భూములను క్షుణ్ణంగా పరిశీలించారు. ప్రధానంగా స్టీల్ ప్లాంట్ కు ఏర్పాటు చేసుకున్న సరిహద్దులను మ్యాప్‌లో ఆధారంగా పరిశీలించి పలు సూచనలు చేశారు. అనంతరం డిఎల్ పురం ప్రాంతంలో ఆయన పర్యటించారు. ఈ మేరకు సబ్ స్టేషన్‌కు అవసరమైన భూములను వేంపాడు వద్ద ఆయన పరిశీలన చేశారు. ఇప్పటివరకు స్టీల్ ప్లాంట్‌కు సంబంధించిన పనులు విషయమై సంబంధిత ఏపీఐఐసీ అధికారులతో పాటు తాసిల్దార్ ఆర్. నరసింహమూర్తి ముఖ్య కార్యదర్శి యువరాజుకు తెలియజేశారు. ఆయనతోపాటు డిప్యూటీ కలెక్టర్ అనిత ఏపీఐఐసీ జడ్ ఎం ఆ గ్రామాల వీఆర్వోలు ఉన్నారు. ముఖ్య కార్యదర్శి యువరాజ్‌ను మండలంలోని డిఎల్ పురం మాజీ ఎంపీటీసీ గింజల వెంకటరమణ మర్యాదపూర్వకంగా కలిసి స్టీల్ ప్లాంట్ కు కేటాయించిన భూములకు సంబంధించి మండలంలోని డిఎల్ పురం, వేంపాడు, చందనాడ, బుచ్చిరాజుపేట ప్రాంతాలకు చెందిన సుమారు 3000 మంది డి–ఫారం సాగుదారులకు పరిహారం ఇప్పించి న్యాయం చేయాలని కోరారు. స్పందించిన యువరాజ్ ఇప్పటికే ఈ విషయాన్ని జిల్లా కలెక్టర్ కు తెలియజేయడం జరిగిందని న్యాయం జరుగుతుందని ఆయన చెప్పారు..

## పిల్లల భవిష్యత్తు కోసం తల్లిదండ్రులు సమయం కేటాయించండి..

గోలుగొండ, డిసెంబర్ 5, ప్రభాతవార్త

విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు కోసం తల్లిదండ్రులు తమ బిజీలైఫ్‌లో కూడా కనీసం రోజుకు పది నిమిషాల సమయాన్ని పిల్లల కోసం కేటాయించాలని ఆంధ్రప్రదేశ్ శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు హితవు పలికారు. శుక్రవారం అనకాపల్లి జిల్లా, గోలుగొండ మండలం, జోగంపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగిన "మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ (మెగా పీటీఎం 3.0) కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. స్పీకర్ అయ్యన్నపాత్రుడు మాట్లాడుతూ మనిషి జీవితంలో విద్య చాలా ముఖ్యమని, చదువు ఉన్నవాడికి, లేనివాడికి ఆలోచనా విధానంలో చాలా తేడా ఉంటుందని అన్నారు. ఈ ప్రాంత బిడ్డలు చదువులో రాణించాలన్నదే తన తపన అని, అందుకే నర్సీపట్నంలో 1983 నుండే హైస్కూళ్లు, డిగ్రీ, పాలిటెక్నిక్, ఇంజనీరింగ్ వంటి విద్యాసంస్థలను తీసుకువచ్చినట్లు గుర్తు చేశారు. పిల్లల చదువు బాధ్యత కేవలం టీచర్లదే కాదని, టీచర్లు 50 శాతం విద్యాబుద్ధులు నేర్పిస్తే, మిగతా 50 శాతం బాధ్యత తల్లిదండ్రుల దేనని ఆయన స్పష్టం చేశారు. చాలామంది తల్లిదండ్రులు పిల్లలను స్కూల్‌కు పంపించి తమ బాధ్యత తీరిపోయిందని అనుకుంటున్నారని, అది సరైన పద్ధతి కాదన్నారు. నేటి విద్యార్థులు అమెరికా, లండన్ వంటి దేశాల్లో రాణిస్తున్నారని, మన పిల్లలు కూడా ప్రపంచ స్థాయికి ఎదగాలని ఆయన ఆకాంక్షించారు. అంతకుముందు పాఠశాల విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలను స్పీకర్ ఆసక్తిగా తిలకించారు. ఈ కార్యక్రమంలో జనసేన ఇన్చార్జ్ సూర్యచంద్ర, ఎమ్మార్వో రామారావు, టిడిపి పార్టీ సీనియర్ నాయకులు అడిగర్ల నాని బాబు, మండల పార్టీ ప్రెసిడెంట్ వేణు, స్థానిక ప్రజాప్రతినిధులు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## పరాకామణి చోరీలో దొంగలను వెనకేసుకొస్తున్న జగన్మోహనరెడ్డిని హిందువులు క్షమించరు

### ఏపీటీడీపి అధ్యక్షులు,గాజువాక ఎమ్మెల్యే పల్లాశ్రీనివాసరావు



గాజువాక,డిసెంబర్05,ప్రభాతవార్త

పరాకామనిలో చోరికి పాల్పడిన దొంగలని వెనకేసుసుకోస్తున్న జగన్మోహన్ రెడ్డిని హిందువులు క్షమించరని, కలియుగ వెంకటేశ్వర హుండీ దొంగల్ని వెనుకేసుకొని రావడం మాజీ సి ఎం జగన్ మోహన్ రెడ్డి దుర్మాగమైన చర్య అని పల్లా ఏపీటీడీపి అధ్యక్షులు,గాజువాక ఎమ్మెల్యే శ్రీనివాసరావు అన్నారు. శుక్రవారం గాజు వాక కార్యాలయంలో అత్యవసర మీడియా సమావేశం నిర్వహించి, జగన్ మోహన్ రెడ్డి తీరును ఖండించారు. ఆంధ్రప్రదేశ్ చరిత్రలో సమైఖ్య రాష్ట్రానికి అనేక ముఖ్యమంత్రులు పనిచేశారని ఏ ముఖ్యమంత్రి పైన లేని ఆరోపణలు జగన్మోహన్ రెడ్డికి తిరుపతి విషయంలో ఎందుకు వస్తున్నాయో ప్రజలకి సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. మాజీముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి కూటమి నాయకులపైన, అధికారులపైన నిందలు వేయడం సభ్య సమాజానికి సిగ్గుచేటని అన్నారు. నియోజకవర్గ సామానవ్య కర్త ప్రసాదుల శ్రీనివాస్, టీడీపీ నాయకులు మనపురం గణపతి, కోయిలాడ శంకర్‌రావు, దేముడు, తమిరె శివప్రసాద్, బలివాడ సత్యారావు, పాల్గొన్నారు.

## 8 నుంచి గీతంలో "స్మార్ట్ ఇండియా హ్యాకథాన్" : వర్చ్యువల్ గా ప్రారంభించనున్న ప్రధాని నరేంద్రమోడి

విశాఖపట్నం, డిసెంబర్05,ప్రభాతవార్త

దేశంలోని యువతలో వినూత్న ఆలోచనలను ప్రోత్సహించడానికి కేంద్ర ప్రభుత్వ విద్యా మంత్రిత్వ శాఖ ఇన్నోవేషన్ సెల్, అఖిల భారత సాంకేతిక విద్యా మండలి (ఎఐసిటిఇ) జాతీయ స్థాయిలో ఈ నెల 8 నుంచి 12వ తేదీ వరకు నిర్వహించనున్న "స్మార్ట్ ఇండియా హ్యాకథాన్" ఫైనల్ పోటీలకు ఆంధ్రప్రదేశ్‌లో గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం ఆతిధ్యం ఇవ్వనున్నది. గీతంతో పాటు దేశంలోని వివిధ రాష్ట్రాలలో గల మరో 50 విద్యాలయాలలో, ఐఐటిలలో జరిగే ఈ స్మార్ట్‌ఇండియా హ్యాకథాన్‌ను దేశ ప్రధాన మంత్రి నరేంద్రమోడి ఈ నెల 8వ తేదీన ఉదయం వర్చ్యువల్‌గా ప్రారంభించనున్నారు. గీతంలో జరిగే స్మార్ట్‌ఇండియా హ్యాకథాన్ లో దేశంలోని వివిధ రాష్ట్రాల నుంచి 25 విద్యార్థి బృందాలు పాల్గొనున్నాయని, 171 యువతీ యువకులు ఫైనల్ పోటీలకు హాజరవుతున్నారని విశాఖ పర్యవేక్షకుడిగా వ్యవహరిస్తున్న గీతం విడిసి కోచ్ బి.రాజ్‌కుమార్ తెలిపారు. స్మార్ట్‌ఇండియా హ్యాకథాన్‌లో 271అంశాలపై విద్యార్థుల నుంచి నూతన పరిష్కారాలను, ఆలోచనలను ఆహ్వానించగా గీతం పోటీలలో పాల్గొనే జట్లు నేషనల్ డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్ (ఎన్‌డిఆర్ఎఫ్),ఇండోటిబెటన్ బోర్డర్ పోలీస్ (ఐటిబిపి)కి సంబంధించిన 5 అంశాలపై పరిష్కార మార్గాలు సూచించవలసి ఉంటుందన్నారు.


వార్త VAARTHA CLASSIFIEDS — CLASSIFIEDS — వార్త VAARTHA CLASSIFIEDS

CHANGE OF NAME

★ I, SRIDEVI SINGINTHAM W/O SRIRAM SINGINTHAM previously called SINGITHAM SRIDEVI R/O 31-56-9/12, FNO.101, SLK PLAZA, MG ROAD, SIMON NAGAR, KURMANNAPALEM, VIZAG now changed my name from SINGITHAM SRIDEVI to SRIDEVI SINGINTHAM Hence forth I will be called as **SRIDEVI SINGINTHAM** for all purposes.
(Ro.No.33153)

★ I, SRIRAM SINGINTHAM S/O SINGINTHAM JAGANNADHA RAO, previously called SINGITHAM SRIRAM R/O 31-56-9/12, FNO.101, SLK PLAZA, MG ROAD, SIMON NAGAR, KURMANNAPALEM, VIZAG now changed my name from SINGITHAM SRIRAM to SRIRAM SINGINTHAM Henceforth I will be called as **SRIRAM SINGINTHAM** for all purposes
(Ro.No.33156)

★ I, JANNI LAKSHMI W/O GOPAL PUJARI previously called SUJATHA PUJARI R/O PEDDA VEEDHI, GANGARAJAPURAM, MELIAPUTTI, SRIKAKULAM, now changed my name from SUJATHA PUJARI to JANNI LAKSHMI Henceforth I will be called as **JANNI LAKSHMI** for all purposes.
(Ro.No.33170)

★ I, KALLURI PYDIRAJU S/O KALLURI BHEEMA, previously called KALLURU PYDIRAJU R/O 6-132, GARA STREET, KOTTAKKI, RAMA BHADRAPURAM, VIZIANAGARAM, now changed my name from KALLURU PYDIRAJU to KALLURI PYDIRAJU Henceforth I will be called as **KALLURI PYDIRAJU** for all purposes.
(Ro.No.33176)

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగినరీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో "వార్త" దినపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు.




# విద్యార్థుల భవిష్యవానికి తల్లిదండ్రులే మొదటి గురువుకావాలి

- విద్యతోపాటు ఆటలు..యోగ నేర్పించాలి.. - మెగా పేరెంట్ సమావేశంలో స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు










**గొలుగొండ డిసెంబర్ 5 ప్రభాతవార్త**

విద్యార్థుల భవిష్యత్తుకు భవిష్యవానిగా నిలిచే విద్యకు తల్లిదండ్రులే మొదటి గురువుగా మారాలని బడిలో జరుగుతున్న విషయాలపై ప్రతి విద్యార్థితో తల్లిదండ్రులు మమేకం కావాలని స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యను మరింత ప్రోత్సహించేందుకు ప్రవేశపెట్టిన మెగా పేరెంట్ డే ను జోగుంపేట హైస్కూల్లో ప్రత్యేక అతిథి స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థులు బడిలో నేర్చుకునే అంశాలను తల్లిదండ్రులు ప్రతిరోజు చర్చించుకోని తమ పిల్లలతో కొంతసేపు గడపాలన్నారు.బడిలో నేర్చుకునేది సగం అయితే ఇంటిదగ్గర తల్లిదండ్రులను నేర్పేది మరో సంఘం భాగంగా నిలవాలన్నారు. అప్పుడే బడికి వెళ్లే విద్యార్థులంతా ఉత్తమ విద్యార్థులుగా ఉన్నత శిఖరాలకు ఎదిగే భవిష్యవానిలుగా తయారు అవుతారన్నారు. పాఠశాలల్లో విద్యుత్ తో పాటు ఆటలు, యోగ తప్పనిసరి చేయాలని దీంతో మానసిక ఉల్లాసం ఉత్సాహం పెంపొంది కానీ ఏమి కావాలో నిర్ణయించుకునే స్థితి విద్యార్థిని విద్యార్థులకు అవగాహన కలుగుతుందన్నారు. మండలంలో ఉన్న అన్ని హైస్కూల్‌కు ఆటలకు కావలసిన ఆట వస్తువులను సమకూరుస్తానని స్పీకర్ అన్నారు. ఎందుకు అవసరమయ్యే ప్రణాళికతో రావాలని విద్యాశాఖ అధికారులకు సూచించారు. అనంతరం పాఠశాల విద్యార్థులు ప్రదర్శించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలను తిలకించి విద్యార్థులను అభినందించారు. అలాగే ఇటీవలే జిల్లా స్థాయిలో ప్రతిభ కనబరిచి ప్రశంసలు పొందిన విద్యార్థులకు షీల్డ్‌ను స్పీకర్ ఆన్ చేశారు. ముందుగా స్పీకర్‌కు ప్రధాన ఉపాధ్యాయులు నాగభూషణం, విద్యా కమిటీ చైర్మన్ గుడివాడ మురళి ఘన స్వాగతం పలికారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు చిటికెల తారక వేణుగోపాల్, మాజీ అధ్యక్షులు అడిగర్ల అప్పలనాయుడు, బిజెపి రాష్ట్ర నాయకులు గాదె శ్రీనివాసరావు, పిఏసిఎస్ అధ్యక్షులు చిటికెల సాంబమూర్తి, బీసీ కార్పొరేషన్ డైరెక్టర్ పుల్లేటికుర్తి రమేష్,జనసేన ఇంచార్జ్ రంజాన సూర్య చంద్ర,మండలపార్టీ అధ్యక్షుడు గండెం దొరబాబు, ప్రధానోపాధ్యాయులు నాగభూషణం, సర్పంచ్ జువ్వల లక్ష్మి, విద్యా కమిటీ చైర్మన్ గుడివాడ మురళి, ఎంఈఓ లు సత్యనారాయణ,కృష్ణ ప్రసాద్,ఎంపీడీవో శ్రీనివాసరావు, తహసిల్దార్ రామారావు, డిప్యూటీ ఎంపీడీవో శ్రీనివాస్, మాజీ సర్పంచ్ సుర్ల బాబ్జి ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు, నాయకులు పాల్గొన్నారు.

## పండగ వాతావరణంలో పెదబోదుగల్లం ఉన్నత పాఠశాల..

- తల్లిదండ్రుల సమావేశానికి విశేష స్పందన.!

**నక్కపల్లి, ప్రభాతవార్త**





ప్రభుత్వం ఎంతో ప్రతిష్ఠాత్మకంగా తలపెట్టిన మెగా పేరెంట్స్ మీటింగ్ 3.0 కు విశేషస్పందన లభిస్తుంది. మండలంలో పెదబోదుగల్లం హైస్కూలులో శుక్రవారం హెచ్.ఎమ్.జయశ్రీ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ప్రభుత్వం నిర్దేశించిన షెడ్యూల్ మేరకు చక్కటి ప్రణాళికలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. స్థానిక గ్రామ సర్పంచ్ ఫాతిమున్నీషా బేగం, యంఇఓ కే.నరేష్‌లు పాల్గొన్నారు. ఉపాధ్యాయులు ముందుగా తల్లిదండ్రులు, ఎస్.ఎం.సీ సభ్యులకు, గ్రామపెద్దలకు ఘనంగా స్వాగతం పలికారు.పాఠశాల ఆవరణమంతా మామిడితోరణాలతో సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు. తరగతి ఉపాధ్యాయులు, విద్యార్థులకు అందిస్తున్న హోలిస్టిక్ ప్రోగ్రెస్ కార్డులు,గురించి,అసెస్ మెంట్, బుక్ లెట్ ల గురించి లీప్ యాప్ గురించి అవగాహన కల్పించారు. తరగతులవారీగా ఉపాధ్యాయులు సమావేశాలు ఏర్పాటు చేసి ప్రగతిపై చర్చించారు.రుచికరరుచికరమైన భోజనం అందించారు.

**ఆకట్టుకున్న పుస్తక ప్రదర్శన**

ఈ సందర్భంగా పాఠశాల ఆవరణలో ఏర్పాటుచేసిన గ్రంధాలయ పుస్తకప్రదర్శన పలువురు తల్లిదండ్రులకు ఆకర్షణగా నిలిచింది.వివిధ అంశాలకు సంబంధించిన 1500 పుస్తకాల తో కూడిన ప్రదర్శనను తిలకించి తల్లిదండ్రులు ఆనందం వ్యక్తం చేశారు. తెలుగు కవులు, బోధనాభ్యసన ప్రక్రియలకు సంబంధించిన అంశాలను, చిత్రాలను చూసి తల్లిదండ్రులు ఆశ్చర్యచకితులయ్యారు. ఈ ప్రదర్శనలను పరిశీలించి ఉపాధ్యాయులను అభినందించారు. కార్యక్రమంలో తెలుగు ఉపాధ్యాయుడు ఎన్.వి ఎస్ ఆచార్యులు, ఎస్.ఫాల్గుణరావు, ఎ.వి ఎల్ కుమారి, వి.పద్మావతి,శ్రీదేవి, నాగేశ్వరరావు తదితరులు పాల్గన్నారు.

## మెగా పేరెంట్స్‌డే కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే రాజు

**చోడవరం, డిసెంబర్ 5, ప్రభాతవార్త**



చోడవరం నియోజకవర్గంలో చోడవరం బాలిక ఉన్నత పాఠశాల, గవర్నమెంట్ హై స్కూల్, జూనియర్ కాలేజీ, వడ్డాది హై స్కూల్ లలో కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మెగా పేరెంట్స్ డే కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే కే ఎస్ ఎన్ ఎస్ రాజు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి విద్యార్థి క్రమశిక్షణతో ఉన్నట్లయితే ఉన్నత శిఖరాల అధిరోహించవచ్చునని అలాగే తల్లిదండ్రులు పిల్లల కోసం కొంత సమయం కేటాయించి నట్లు అయితే వారి భవిష్యత్తు కోసం ప్రణాళికలు తయారు చేసుకోవచ్చని తెలిపారు తల్లిదండ్రులు ఉపాధ్యాయులు బాల్యవివాహాలపై పిల్లలకు అవగాహన కల్పించాలని లేనిపక్షంలో చట్టరీత్యా శిక్షార్హులు కాగలరని తెలిపారు మన కూటమి ప్రభుత్వం ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు పనిచేస్తున్నాయని పాఠశాలలలో టీచర్లు కొరత లేకుండా డీఎస్సీ నిర్వహించి ఉపాధ్యాయుల నియామకం చేశారని ఈ సందర్భంగా గుర్తు చేశారు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, ఐటీ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర తెలుగు రైతు ఉపాధ్యక్షుడు మల్లు నాయుడు, ఎంపీపీ పెదబాబు, టౌన్ ప్రెసిడెంట్ ఎర్రంశెట్టి చిన్న, హాస్పిటల్ కమిటీ చైర్మన్ దేవరపల్లి వెంకట అప్పారావు, టిడిపి యువసేన సకురు కోటేశ్వరరావు, ఎస్సీ సెల్ అధ్యక్షుడు మల్లిబాబు, స్కూల్ కమిటీ చైర్మన్ గుమ్మడి సత్య సత్తిబాబు, పప్పు శ్రీను, పెద్ద అచ్చిబాబు, గొర్లె సుధాకర్, వార్డు మెంబర్లు పట్నాల సంతోష్, రొంగలి దివ్య, చిటికెల నగేష్, ప్రధానోపాధ్యాయులు రామిరెడ్డి, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## వైసీపీ నుండి జనసేనలో కి భారీగా చేరికలు

**ఎలమంచిలి, డిసెంబర్ 5, ప్రభాతవార్త**



నియోజకవర్గం అచ్చుతాపురం మండలంలో ఎస్ టి బి ఎల్ ఎమ్మెల్యే నివాసం వద్ద జనసేన పార్టీ నూకన్నదొర ఆధ్వర్యంలో రాంబిల్లి మండలం వెల్చూరు సంతపాలెం గ్రామానికి చెందిన వైకాపాకి చెందిన శ్రీనివాసరావు, శేషు ,చంటి అప్పలరాజు,రమణ పలువురు 50 మంది నాయకులు జనసేనలో చేరారు. వీరికి ఎమ్మెల్యే కండువాలు వేసి పార్టీలోకి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సుందరపు విజయకుమార్ మాట్లాడుతూ ప్రజలు దెబ్బతీసినా జగన్, వైకాపా నాయకుల మాటతీరు మారలేదన్నారు.కార్యక్రమంలో జనసేన నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## తల్లిదండ్రులు, ఉపాధ్యాయులే మార్గదర్శకులు

**మాకవరపాలెం, డిసెంబర్ 5, ప్రభాతవార్త**



విద్యార్థులకు తల్లిదండ్రులు ఉపాధ్యాయులే మార్గదర్శకంగా నిలవాలని తాసిల్దార్ బి.వెంకటరమణ అన్నారు. ఈమేరకు శుక్రవారం ప్రభుత్వ ఆదేశాలు మేరకు పేరెంట్స్ టీచర్ మేనేజ్మెంట్3 మండలంలో ప్రతి పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. మాకవరపాలెం జూనియర్ కళాశాలలో జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న తాసిల్దార్ ఉపాధ్యాయులు తల్లిదండ్రులు, విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. ప్రతి పిల్లవానికి తొలి గురువులు తల్లిదండ్రులు అయితే, అనంతరం ఉపాధ్యాయుల ఆభూమిక పోషించాలన్నారు. కార్యక్రమంలో భాగంగా మాకవరపాలెం ఉపసర్పంచ్ లాలం రాము ప్రథమ సంవత్సర ఇంటర్ లో ఎంపీసీ బైపీసీ, సీఈసీ, హెచ్ ఈసి, విభాగాల్లో ప్రథమ స్థానంలో నిలిచిన విద్యార్థులకు నగదు ప్రోత్సాహం అందజేశారు. కె.మోనిక, పి,యామిని కె. సమస్రిత,పి.రామదుర్గలకు ఒక్కొక్కరికి రూ,2000 నగదు చొప్పున ప్రోత్సాహం తహసీల్దార్ చేతుల మీదుగా అందజేశారు. కళాశాల ప్రిన్సిపల్ భారతశ్రీ మాట్లాడుతూ ఇంటర్ ప్రథమ సంవత్సరంలో ప్రథమ స్థానంలో నిలిచిన విద్యార్థులకు నగదు ప్రోత్సాహం అందించిన ఉపసర్పంచ్ లాలం రాముకు కళాశాల తరపున ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు రుత్తల జమ్మిలు,బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నియోజకవర్గంలో సమస్యలను పరిష్కరించడానికి ప్రజాదర్బార్

**ఎలమంచిలి డిసెంబర్ 5, ప్రభాతవార్త**



పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ప్రజా దర్బార్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ పార్లమెంట్ సభ్యులు సీనియర్ తెలుగుదేశం నాయకులు పప్పల చలపతిరావు పాల్గొని అర్జీలను స్వీకరించారు. ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి రాంబిల్లి మండలం రాజు కోడూరు గ్రామానికి చెందిన లాలం త్రిమూర్తులు కుటుంబానికి 56441 రూపాయలు చెప్పిన అందజేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు గొర్లె నానాజీ, మండల పార్టీ అధ్యక్షుడు ఇత్తంశెట్టి సన్యాసినాయుడు, లాలం భరత్, దాడి రమేష్, వార్డు అధ్యక్షులు కరెడ్ల మల్లికార్జునరావు, సేనాపతి తులసిరాం, గొర్లె బాబురావు, రాజ మహేష్, పాల్గొన్నారు.

## విద్యాభివృద్ధికి కూటమి ప్రభుత్వం ఎనలేని కృషి చేస్తుంది

- మాజీ ఎంపీ పప్పల చలపతిరావు

**ఎలమంచిలి డిసెంబర్ 5, ప్రభాతవార్త**



విద్యాభివృద్ధికి కూటమి ప్రభుత్వం ఎనలేని కృషి చేస్తోందని మాజీ ఎంపీ పప్పల చలపతిరావు అన్నారు. శుక్రవారం మున్సిపాలిటీ పరిధిలో కొత్తపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశా లలో మెగా పేరెంట్స్ కార్యక్రమాన్ని పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు వై.వి. రమణ అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ ఎంపీ పప్పల చలపతిరావు హాజరయ్యారు. ఈ సందర్భంగా పప్పల చలపతిరావు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, విద్యాశాఖమంత్రి నారా లోకేష్ నేతృత్వంలో కూటమి ప్రభుత్వం విద్యార్థుల పట్ల ఒక దృఢ సంకల్పంతో పనిచేస్తుందని అన్నారు. రాష్ట్ర విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు మధ్య ఇటువంటి సమావేశాలు నిర్వహించడం వల్ల విద్యార్థులు భవిష్యత్తుకు ఒక దిశానిర్దేశం చేసిన వాళ్ళము అవుతామని తెలిపారు. పాఠశాలలో విద్యార్థులకు అవసరమైన సదుపాయాలయన్ని కూటమి ప్రభుత్వం కల్పిస్తుందని, స్వాతంత్ర సమరయోధులను మార్గదర్శనం చేసుకుంటూ ముందుకు వెళ్లాలని అన్నారు. విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు కలగాలని తెలిపారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్సీ పప్పల చలపతిరావు విద్యార్థినులతో కలిసి డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనం చేశారు.ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు గొర్లె శివన్నారాయణ మూర్తి, పిఎసిఎస్ చైర్మన్ గోపీనాథ్,క్లస్టర్ ఇంచార్జ్ బొద్దపు శ్రీనివాసరావు, కరణం రవి కుమార్, సేనాపతి తులసి రామ్,దాడి రమేష్, రాజమహేష్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## మెగా పేరెంట్స్‌డే కార్యక్రమంలో పాల్గొన్న సీనియర్ మెంబర్ టి శ్రీనివాస్

**చోడవరం, నవంబర్ 5, ప్రభాతవార్త**



కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మెగా పేరెంట్స్ డే కార్యక్రమంలో మహాత్మా గాంధీ జ్యోతిరావు పూలే పాంశాల, ఎంపీపీ స్కూల్ ద్వారకా నగర్, కె కాలనీ స్కూల్ లలో పంచాయతీ సీనియర్ మెంబర్ టి శ్రీనివాస్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులందరూ క్రమశిక్షణతో మెలగాలని, అలాగే ఉపాధ్యాయులు తల్లిదండ్రులు పిల్లల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించి వారికి కొంత సమయం కేటాయించి శ్రద్ధ తీసుకున్నట్లయితే విద్యార్థులకు దశ దిశ నిర్దేశం చేయవచ్చునని తెలియజేశారు. అలాగే ఉపాధ్యాయులు తల్లిదండ్రులు బాల్యవివాహాలు చేయవద్దని సూచించారు అలా చేసినట్లయితే భవిష్యత్తులో అనేక అనారోగ్య సమస్యలతొ పాటు శిక్షలకు పాల్పడతారని తెలిపారు అలాగే రెసిడెన్షియల్ స్కూల్లో ఉన్న విద్యార్థులు పట్ల మరింత శ్రద్ధ ఉపాధ్యాయులు చూపాలని లేనిచో అంటువ్యాధులకు గురికాక తప్పదని తెలియజేశారు ఈ విషయాలన్నీ పరిగణలోకి తీసుకున్నట్లయితే విద్యార్థులకు బంగారు భవిష్యత్తు ఏర్పడుతుందని గుర్తు చేశారు ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ రామలక్ష్మీ నాయుడు, గూనూరు ప్రభాకర్, స్కూల్ కమిటీ చైర్మన్ నేమాలహరి, ద్వారపురెడ్డి శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో చింతూరులో పోలవరం గ్రామసభ

- ఆర్అండ్ఆర్ పెండింగు పూర్తి చేయకుండానే గ్రామ సభపై గ్రామస్తుల ఆగ్రహం

**చింతూరు డిసెంబర్ 5 ప్రభాతవార్త**

పోలవరం ప్రాజెక్ట్ ఆంధ్ర ప్రదేశ్ ప్రజలకు జీవనాడి. అయితే పోలవరం ప్రాజెక్టు నిర్మాణం వల్ల సర్వం కోల్పోతున్న నిర్వాసితులకు మాత్రం ఇది ప్రాణ సంకటమే.ఇది జగమెరిగిన సత్యం. ప్రాజెక్టు నిర్మాణం కోసం సర్వాన్ని త్యాగం చేస్తున్న నిర్వాసితులకు పూర్తిస్థాయిలో న్యాయం చేయటానికి ప్రభుత్వం కానీ అధికారులు కానీ సరైన చర్యలు చేపట్టకపోవడం వల్ల ఎంతో కొంత మంది నిలువునా మునిగి పూర్తి స్థాయిలో నష్టపోయే పరిస్థితి నెలకొంది. చింతూరు మండల కేంద్రాన్ని పోలవరం ప్రాజెక్టు నిర్వాసితుల జాబితాలో చేర్చడంతో ఇక్కడ ఉన్న నిర్వాసితులను వేరే ప్రాంతానికి తరలించడం కోసం ఆర్ అండ్ ఆర్ కాలనీ కోసం కేటాయించిన ప్రాంతంలో నిర్వాసితులకు స్థలం కేటాయించి ఇంటి నిర్మాణం చేసి ఇవ్వటం అనేది ముఖ్యమైన అంశం. అయితే కొందరు తమకు స్థలం మాత్రమే కావాలని, ఇంటికి సంబంధించిన నిర్మాణ సొమ్ములు రూ 285000 రూపాయలు తమకే చెల్లించాలని కోరుతున్నారు. మరికొందరు తమకు స్థలం కేటాయించి అందులో ఇల్లు నిర్మించాలని కోరుతున్నారు దీనిపై ఎవరు ఏం కోరుకుంటున్నారు అనేది దరఖాస్తులో స్పష్టం చేస్తే దాన్నిబట్టి తాము చర్యలు చేపడతాం అనేది అధికారుల వాదన దానికోసమే ఈ గ్రామ సభను రెవిన్యూ అధికారులు నిర్వహించారు. అయితే ఆర్ అండ్ ఆర్ జాబితాలో సుమారు 250 మంది పేర్లు లేవు. కొంతమంది పేర్లు పిడిఎఫ్ లిస్టులో లేవు, తమ పేర్లను పిడిఎఫ్, ఆర్ అండ్ ఆర్ లిస్టులో చేర్చాలని వందల మంది దరఖాస్తులు చేసుకొని ఏడాది గడుస్తుంది. దానిపై ఏ అధికారి సర్వే చేపట్టిన దాఖలాలు లేవు. అంటే గ్రామంలో ఉన్న 90 జనాలకి న్యాయం చేసి మిగిలిన 10 జనాలను నట్టేట ముంచుతారా?అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ఇప్పటికైనా ప్రజల ఆవేదనను అధికారులు అర్థం చేసుకొని ఎవరి పేర్లు అయితే పెండింగ్లో ఉన్నాయో వాళ్లని రెవెన్యూ శాఖ ద్వారా పూర్తిస్థాయిలో సర్వేలు చేయించి వారిని కూడా ఆర్ఎ నఅండ్ ఆర్ జాబితా, పిడిఎఫ్ జాబితాలో చేర్చిన తర్వాతే ఎటువంటి నిర్ణయాలు అయినా తీసుకోవాలి అనేది ఇక్కడి ప్రజల వాదన. ఈ ఒక్క లాజిక్కును పట్టించుకోని అధికారులు హడావుడిగా ఏదో చేసేయాలని ప్రయత్నాలు చేస్తే కొందరి జీవితాలు చిన్న భిన్నం అయ్యే పరిస్థితి ఉంది.కాబట్టి పోలవరం నిర్మాణం కోసం సర్వాన్ని త్యాగం చేస్తున్న నిర్వాసితులకు ఏ ఒక్కరికి కూడా అన్యాయం జరగకుండా పూర్తిగా న్యాయం చేయడానికి ఉన్నతాధికారులు కూడా కింది స్థాయిలో ఉన్న అధికారులకు సలహాలు సూచనలు ఇచ్చి ఆ సమస్యను పరిష్కారం చేయాల్సిన అవసరం ఉంది. అలాకాకుండా తోచిందే తడువుగా మీరు తాడ్వాయి వెళ్ళండి మీకు అక్కడ స్థలాలు కేటాయిస్తామని లిస్టులో ఉన్న వారి దరఖాస్తు తీసుకుంటే లిస్టులో లేని వారి సంగతేంటి అనేది ప్రశ్నార్థకంగా మారింది. కాబట్టి అధికారులు స్పందించి పెండింగ్లో ఉన్న వారిని కూడా పూర్తిస్థాయిలో సర్వేలు చేపట్టి వారిని కూడా జాబితా చేర్చడానికి కృషిచేసి అందరికి న్యాయం చేయాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు. శుక్రవారం జరిగిన ఈ గ్రామ సభకు ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి శుభం లోకల్, చింతూరు తాసిల్దార్ హుస్సేన్ ఎంపీడీవో శ్రీనివాస్ వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



## తల్లిదండ్రులు పిల్లల కోసం సమయం కేటాయించాలి: "కొప్పిశెట్టి"

**నక్కపల్లి, ప్రభాతవార్త**



తల్లిదండ్రులు పిల్లల కోసం కొంత సమయం ఎప్పుడైతే కేటాయిస్తారో అప్పుడు వారు ఆలోచించి నా తల్లి దండ్రులు నాకోసం ఇంతగా ఆలోచిస్తున్నారా.. అన్ని ఆశలు ఉన్నాయా.. అనే పర్యవేక్షణతో ఉన్నత చదువులకు వెళ్లేందుకు ఉపయోగాలు ఉంటాయని పాయకరావుపేట నియోజకవర్గ టిడిపి కన్వీనర్ కొప్పిశెట్టి వెంకటేష్ తల్లిదండ్రులకు పిలుపునిచ్చారు. శుక్రవారం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన మెగా తల్లిదండ్రుల సమావేశంలో భాగంగా ఎంపీడీవో చైతన్యతో పాటు వెంకటేష్ స్థానిక అంబేద్కర్ గురుకుల పాఠశాల, కేజీబీవీ పాఠశాల తోపాటు పలు పాఠశాలల్లో జరిగే కార్యక్రమంలో పాల్గొన్నారు. ప్రిన్సిపాల్ ఉషారాణి ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి చైతన్య, వెంకటేష్ లు పూలమాలు వేసి నివాళులర్పించారు. ఈ మేరకు నక్కపల్లి జూనియర్ కళాశాల తో పాటు మండలంలోని చిన దొడ్డిగల్లు, దేవవరం, వేంపాడు, ఉద్దండ పురం, నక్కపల్లి బాలికల, డిఎల్ పురం, జానకయ్యపేట ఉన్నత పాఠశాలలతో పాటు ఎలిమెంటరీ పాఠశాలల్లో ఆయా పాఠశాలలో ఎంఈఓ లు నరేష్, నాగన్న దొరలు పర్యవేక్షణలో ప్రధానోపాధ్యాయులు ఆధ్వర్యంలో మెగా తల్లిదండ్రుల సమావేశం పండగ వాతావరణం లో జరిగింది. ఆటపాటలతో ఆనందంగా వారి పిల్లలతో కలిసి తల్లిదండ్రులు సంతోషంగా గడిపారు. ఈ మెగా తల్లిదండ్రుల సమావేశంలో ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు,స్కూల్ కమిటీ చైర్మన్ తోపాటు మార్కెట్ చైర్మన్ దేవర సత్యనారాయణ, పిఏసిఎస్ అధ్యక్షులు వెలగ శ్రీనివాసరావు, మాజీ జడ్పిటిసి కురందాసు నూకరాజు, జనసేన నాయకులు అప్పలరాజు, బిజెపి జిల్లా నాయకులు కోసూరు శ్రీనివాసరావు, ఆర్టిఐ నిర్వహకులు పోలినాటి వీరబాబు, అధ్యాపకులు సువర్ణ లతోపాటు నక్కపల్లి జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ శ్రీదేవి లు పాల్గొన్నారు.

## మెగా పేరెంట్స్ డే కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే సుందరపు

- ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు..

**ఎలమంచిలి, డిసెంబర్ 5, ప్రభాతవార్త**



మండలంలోని ఏటికొప్పాక గ్రామంలో ప్రభుత్వ పాఠశాలలో నిర్వహించిన మెగా పేరెంట్స్ డే కార్యక్రమంలో ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ మాట్లాడుతూ తల్లిదండ్రులు విద్యార్థులతో మాట్లాడుతూ ఏటికొప్పాక ప్రపంచంలోనే లక్కబొమ్మలకు ప్రసిద్ధి చెందినదిగా మంచి పేరు పెట్టారు ఉన్నాయని విద్యార్థులు కూడా పాఠశాలలో మంచి వ్యక్తితో పాటు విద్యార్థులు నేర్చుకొని మంచి పేరు తెచ్చుకోవాలని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా మెగా టీచర్స్ కరెంట్స్ మీటింగ్ పండుగ వాతావరణం లో నిర్వహిస్తున్నారని, విద్యార్థులు బంగారు భవిష్యత్తుకు బాటలు వేయడానికి ఈ కార్యక్రమం ఎంతో పడుతుందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలంటే గుర్తు వచ్చేది తల్లిదండ్రులు చదువుకున్న పాఠశాలలోనే పిల్లలు చదువుకోవడం ఎంతో అదృష్టం ఉండాలని ప్రభుత్వ పాఠశాలలో మెరుగైన వసతులు చేసి తల్లిదండ్రులు ముందుకు వస్తున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అభివృద్ధి అధికారి సందీప్, ఎంపీడీవో కొండలరావు ఎంపీపీ రాజాన శేషు, తెలుగుదేశం పార్టీ నాయకులు కాండ్రకోట చిరంజీవి ఎంఈఓ అధికారులు కూటమి నాయకులు పాల్గొన్నారు.

## సి హెచ్ ఆర్ ఎస్ ఎన్ రాజు పుట్టినరోజు వేడుకలు

**నక్కపల్లి, ప్రభాతవార్త**



ఉపమాక దేవస్థానం మాజీ చైర్మన్ టిడిపి నాయకులు సిహెచ్ఆర్ఎస్ఎన్ రాజు (పెంకుల రాజు) పుట్టినరోజు వేడుకలను అభిమానులు పార్టీ కార్యకర్తలు నిర్వహించారు. ఆయన పుట్టినరోజు సందర్భంగా పాయకరావుపేట నియోజకవర్గం టిడిపి కన్వీనర్ కొప్పిశెట్టి వెంకటేష్ కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఆయనతోపాటు పట్టణానికి చెందిన పలువురు టిడిపి నాయకులు శుభాకాంక్షలు తెలిపారు. శుభాకాంక్షలు తెలిపిన వారిలో పట్టణ దేశం అధ్యక్షులు అద్దూరి లోవరాజు, మాజీ సర్పంచ్ మీసాల ఉమా మహేశ్వర రావు( బాబులు) సత్తిబాబు, కర్రి సత్యనారాయణ, పెద్దిరెడ్డి రమేష్, కోసూరు తాతబాబు ,కోసూరు శ్రీను ,అల్లాడ తాతారావు, నున్న సత్తిపండు, బండారు అయ్యప్ప (మణికంఠ) దేవరపు లోవరాజు, కొప్పుశెట్టి వీరబాబు, న్యాయవాది కర్రి ఆంజనేయులు, ప్రముఖ వ్యాపారవేత్త కక్కిరాల సురేష్, తదితరులు ఉన్నారు.

## ఘనంగా ముకుందరాజుపేటలో మెగా తల్లిదండ్రుల సమావేశం.!

**నక్కపల్లి, ప్రభాతవార్త**



మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ముకుందరాజుపేట లో మెగా తల్లిదండ్రుల సమావేశం 3.0 ఘనంగా శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ వైబోయిన హరికృష్ణ ,చైర్మన్ దార్ల కృష్ణ లు మాట్లాడారు. విద్యార్థులు ప్రదర్శించిన వివిధ రూపాలను చూసి సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యా యులు నాగరాజు ఆధ్వర్యంలో సహపంక్తి బోజనాలు విద్యార్థులతో కలిసి తల్లిదండ్రులు ప్రజాప్రతినిధులు చేశారు. ఉపాధ్యాయుల రంగబాబు ఉన్నారు.

## పాఠశాలకు మైకులు వితరణ.!

**నక్కపల్లి, ప్రభాతవార్త**



పూర్వ విద్యార్థి చింతలపాటి మణిరాజు మండలంలోని పెద్ద గుమ్ములూరు ఉన్నత పాఠశాలకు 4 వేల రూపాయల విలువైన 2 మైక్ లను విరాళంగా అందించారు. ఆదర్శవంతమైన సమాజం నిర్మించవచ్చని పాఠశాల పూర్వ విద్యార్థులు, దాతల సహాయ సహకారాలు ఎల్లప్పుడూ పాఠశాలకు అందించాలని ప్రధానోపాధ్యాయిని సుధామాధురి ఆకాంక్షించారు. పాఠశాల ఉపాధ్యాయ బృందం ఉత్తమ దాత మణి రాజు ని అభినందించి ప్రశంసించారు.

vsp - 12_vsp - 12.qxd 12/5/2025 11:15 PM Page 1






# విద్యార్థులు క్రమశిక్షణతో చదివినప్పుడే ప్రయోజకులవుతారు: కలెక్టర్

**- జిల్లాలో 2948 స్కూల్లో తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశం..**

**పాడేరు, డిసెంబర్ 5, ప్రభాతవార్త**

గురువులను తల్లిదండ్రులను గౌరవించి క్రమశిక్షణతో చదువుకున్న విద్యార్థి మాత్రమే ప్రయోజకులు అవుతారని జిల్లా కలెక్టర్ ఏ ఎస్ దినేష్ కుమార్ అన్నారు. లగేశపల్లి కేజీబీవీ స్కూల్లో జరిగిన తల్లిదండ్రుల ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశంలో జిల్లా కలెక్టర్, జిల్లా పరిషత్ చైర్పర్సన్, డీఈవో, ఉపాధ్యాయులు ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఇప్పటివరకు మూడు తల్లిదండ్రుల ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశాలు నిర్వహించమన్నారు. "చదువు అంటే టీచర్స్ టీచర్స్ అంటే చదువు" అని చెప్తూ విద్యార్థులకు భవిష్యత్తు నో తీర్చిదిద్దేవారే ఉపాధ్యాయులని అన్నారు. అందుకు అనుగుణంగా పిల్లలను తీర్చిదిద్దాలని పేర్కొన్నారు. మెగా డీఎస్సీ లో 290మందిని సెలక్షన్ అయినవారిని వారికి కావలసిన తర్ఫీదు ఇచ్చి అవసరం ఉన్న స్కూళ్లలో ఉపాధ్యాయులుగా నియమించి మంచి విద్య బోధనలను అందించగలుగుతున్నామని అన్నారు. ఉపాధ్యాయుడు సరైన, సమర్థవంతమైన విద్యావంతుడు అయినప్పుడే విద్యార్థులకు సరైన సమర్థవంతమైన విద్యను అందించడం జరగదని అన్నారు. పిల్లలు తల్లిదండ్రుల దగ్గర కంటే స్కూలు, ఉపాధ్యాయుల మధ్యలో ఎక్కువ సమయం ఉంటారని కనుక వారి భవిష్యత్తు




ఉపాధ్యాయులపై ఆధారపడి ఉంటుందని వారి విద్యా బోధనకు సంబంధించిన ప్రణాళిక తో విద్యను బోధించినప్పుడు ప్రతి విద్యార్థి వారి యొక్క ప్రతిభను బట్టి ఉపాధ్యాయులు విద్యార్థులకు తరిఫీది ఇవ్వాలని చెప్పారు. ప్రైవేట్ స్కూలుకు దీటుగా ఏ విషయంలోనూ తీసుపోని విధంగా విద్యార్థులు ముందుకు వెళ్తున్నారన్నారు. పిల్లలకు జరిగే బేస్ లైన్ పరీక్షలు నిర్వహించి వారి ప్రతిభను బట్టి, విద్యార్థికి వచ్చిన మార్కులను బట్టి ఎబిసి గ్రేడ్లుగా నిర్దేశించి బిసి గ్రేడ్స్ వచ్చిన విద్యార్థులకు ప్రత్యేక శిక్షణ ఇస్తున్నామన్నారు. జిల్లా పరిషత్ చైర్పర్సన్ జల్లిపల్లి సుభద్ర మాట్లాడుతు విద్యార్థులు క్రమశిక్షణ ఉన్నప్పుడే విద్యాభ్యాసిస్తుందని, తల్లిదండ్రులను క్రమశిక్షణ అలవేర్చినప్పుడే, చదువులోమంచి విద్యార్థిగా చదువులోగుర్తింపు వస్తుందని, తల్లిదండ్రులు మొదటి గురువాని, ఉపాధ్యాయులు రెండవ గురువని, గురుదేవో మహేశ్వరః గురు సాక్షాత్ పరబ్రహ్మఃపరబ్రహ్మః తస్మై శ్రీ గురువే నమః అని పెద్దలు చెప్పారు. పేరెంట్ కమిటీ చైర్మన్ పాంగి అప్పారావు మాట్లాడుతూ ప్రాథమిక దశ నుండే పిల్లలకు మంచి ఆచార అలవాటులతోపాటు విద్యాబోధన అందిస్తుందని గురువులకు, విద్యాశాఖ మంత్రికి, ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలుపుతూ ఇలాంటి పేరెంట్ మీటింగ్ వల్ల పిల్లలు తల్లిదండ్రుల, ఉపాధ్యాయుల సమస్యలు నివృత్తించుకోవచ్చు అన్నారు. మాజీ శాసనసభ్యులు గిడ్డి ఈశ్వరి ప్రసంగించారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పార్వతి, మాజీ ఎంపీపీ బొర్రావిజయ రాణి, డీఈవోలు జాన్, సరస్వతి, ఉపాధ్యాయులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## పండగ వాతావరణంలో మెగా పేరెంట్స్ మీటింగ్

**ముంచంగిపుట్టు, డిసెంబర్ 5, ప్రభాతవార్త**



అల్లూరి సీతారామరాజు జిల్లా ముంచంగిపుట్టు మండలం కించయిపుట్టు పంచాయతీ ధారపల్లి ఎంపీపీ పాఠశాలలో నిర్వహించిన మెగా పేరెంట్స్టీచర్ మీటింగ్ లో ముఖ్యఅతిథిగా ముంచంగిపుట్టు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షురాలు కిల్లో సన్యాసమ్మ సంధ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలో వచ్చిన తర్వాత విద్య వ్యవస్థలో అనేక మార్పులు తీసుకువచ్చిందని,ప్రతి బిడ్డ చదువుకునేలా ఆర్థిక ఇబ్బందులు లేకుండా ఎంతమంది పిల్లలు చదువుకుంటే అంతమందికి తల్లికి వందనం తల్లి బ్యాంకు ఖాతాలో వేయడం జరిగిందని, పిల్లలు బాగా చదివించండి వారికి మీరు అందించే గొప్ప ఆస్తి చదువే అని తల్లి తండ్రులకు సంధ్య తల్లిదండ్రులకు సూచించారు. ఈ కార్యక్రమం లో ఉపాధ్యాయులు, పిఎసిఎస్ చైర్మన్ సాయల. బాబూజీ, జనసేన సీనియర్ నాయకుడు గంపరాయి జోహార్, మాచ్చేరాజు. మహిళా అధ్యక్షురాలు విజయ,తల్లితండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థినులు చదువుపై దృష్టి సారించాలి: సి.ఐ గౌరీశంకర్

**రాజవొమ్మంగి, డిసెంబరు 5, ప్రభాతవార్త**



రాజవొమ్మంగిలో ఉన్న విద్యార్థినులు చదువుపై దృష్టిసారించి ఉన్నత స్థాయికి ఎదగాలని రాజవొమ్మంగి సి. ఐ గౌరీశంకర్ అన్నారు. రాజవొమ్మంగి గిరిజన సంక్షేమ గురుకుల బాలికల కళాశాలలో శుక్రవారం మెగా పేరెంట్స్, టీచర్స్ 3.0 సమావేశం ప్రిన్సిపాల్ పీలా అధ్యక్షతన జరిగింది. ఈసందర్భంగా ఎంపిపి గోము వెంకటలక్ష్మి మాట్లాడుతూ విద్యార్థినులు విద్యతో బాటు ఆరోగ్యంపై దృష్టి సారించాలన్నారు. ఎంపిపి జి.వెంకటలక్ష్మి, ఎంపిటిసి కనిగిరి గంగాదుర్గ, ఎంపిడిఓ ఎల్. యాదగిరీశ్వరరావు, తహసీల్దారు ఏ. సత్యనారాయణ, ఏ. టి. డబ్ల్యు ఓ కృష్ణమోహన్, ఎస్. ఐ శివకుమార్, దాట్ల వెంకటేష్ రాజు, కనిగిరి వీరబాబు,విద్యార్థినుల తల్లిదండ్రులు పాల్గొన్నారు. రాజవొమ్మంగి గిరిజన సంక్షేమ బాలుర ఆశ్రమోన్నత పాఠశాలలో హెచ్. యం రాంబాబు అధ్యక్షతన సమావేశం జరిగింది. రాజవొమ్మంగి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో హెచ్. యం ఆదిలక్ష్మి అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈసందర్భంగా ఏ. పి. ఐ. ఎ. సి డైరెక్టర్ గొల్లపూడి పెద్దిరాజు మాట్లాడుతూ విద్యార్థులు పాఠశాలకు వచ్చేటప్పుడు పాటించాల్సిన జాగ్రత్తలు, పాఠశాల పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ఎస్. ఐ శివకుమార్ మాట్లాడుతూ విద్యార్థులు లక్ష్యంతో చదవాలన్నారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ గొల్లపూడి రమణి, గొల్లపూడి పెద్దిరాజు, విద్యాకమిటీ చైర్మన్ మరిచర్ల శ్రీనివాస్, ముప్పన సావిత్రి, ఎస్. ఐ శివకుమార్, రిటైర్డ్ టీచర్ కృష్ణవర్మ, ఉదయ్, బొజ్జయ్య, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు

## విద్యార్థుల ఉన్నతాభివృద్ధిలో ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల పాత్రకీలకం : పీఓ శ్రీపూజ

**అరకులోయ, డిసెంబర్ 5, ప్రభాతవార్త**



విద్యార్థుల ఉన్నతాభివృద్ధిలో ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల పాత్ర కీలకమని పాడేరు ఐటిడీఏ పీఓ, ఇన్చార్జి జాయింట్ కలెక్టర్ తిరుమణి శ్రీ పూజ అన్నారు. శుక్రవారం రవ్వలగడ గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలలో ఆహ్లాదకర వాతావరణం లో జరిగిన తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల సమావేశం 3.0 లో పి ఓ తిరుమల శ్రీపూజ పాల్గొని మాట్లాడారు. విద్యార్థుల్లో నైతిక విలువలు పెంచే బాధ్యత తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల దేనని చెప్పారు. ప్రతి విద్యార్థి పాఠశాలకు వెళ్లేలా తల్లిదండ్రులు బాధ్యత తీసుకోవాలన్నారు. విద్యార్థుల అభ్యాస పురోగతి, పాఠశాల కార్యకలాపాలు, వారి సమగ్ర అభివృద్ధి గురించి ఈ సందర్భంగా తల్లిదండ్రులకు పిఓ వివరించారు. అలాగే మెగా పేరెంట్స్ మీటింగ్ యొక్క ప్రాముఖ్యతను, పిల్లల భవిష్యత్తు మరియు తల్లిదండ్రులకు, టీచర్కు సమాజంలో ఎంత ప్రాధాన్యత ఉందో తెలియపరిచారు.అదేవిధంగా నెలవారీ పరీక్షలు, ఫలితాలు, పాఠశాల కార్య క్రమాల్లో పిల్లల పని తీరు వంటి పి ఓ తిరుమణి శ్రీ పూజ వాటి పై ప్రధానంగా చర్చించారు. పిటిఎం సందర్భంగా గతంలో ఇదే పాఠశాలలో విద్యనభ్యసించిన పూర్వ విద్యార్థులను పిఓ ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో సి ఐ హిమగిరి, తహసీల్దార్ కుమారస్వామి,ఏ టి డబ్ల్యూ ఓ వెంకటరమణ, ఎంఈఓ 2 భారతీరత్నం, పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ పాపారావు, పాఠశాల హెచ్ఎం నాగేశ్వరరావు, పాఠశాల పూర్వ విద్యార్థులైన ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ పట్టాసి చలపతిరావు, ఏఎస్పి అధ్యక్షులు చట్టు మోహన్, అడ్వకేట్ బుజ్జి బాబు, డిగ్రీ కళాశాల బాటని లెక్చరర్ డాక్టర్ చండా మురళి, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## విద్యార్థుల క్రమశిక్షణతో మెలగాలి: నరేంద్ర


**అనంతగిరి డిసెంబర్ 5 ప్రభాతవార్త**




విద్యార్థులు క్రమశిక్షణతో మెలిగినప్పుడే ఉన్నత శిఖరాల్లో ఆవారోధిస్తారని తెలుగుదేశం పార్టీ మండల ప్రధాన కార్యదర్శి గాలి నరేంద్ర అన్నారు. మండలం లో శివలింగపురం బాలుర ఆశ్రమ పాఠశాలలో ఉపాధ్యాయుల తల్లిదండ్రుల సమావేశం ఘనంగా నిర్వహించారు. విద్య, పాఠశాల అభివృద్ధి, విద్యార్థుల భవిష్యత్ లక్ష్యాలపై చర్చించేందుకు ఏర్పాటు చేసిన ఈ సమావేశానికి టిడిపి మండల ప్రధాన కార్యదర్శి గాలి నరేంద్ర ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల సమగ్రాభివృద్ధి కోసం పాఠశాల-తల్లిదండ్రుల మధ్య సమన్వయం అత్యంత అవసరమని ఆయన తెలిపారు. ప్రభుత్వ, అందించే విద్యా సదుపాయాలను సద్వినియోగం చేసుకుంటూ గిరిజన ప్రాంతాల పిల్లలు కూడా ఉన్నత లక్ష్యాలు చేరుకోవాలని పిలుపునిచ్చారు. పాఠశాల నిర్వహణ, మౌలిక వసతులు, విద్యార్థుల వ్యక్తిత్వ వికాసం కోసం తల్లిదండ్రుల చురుకైన పాత్ర ఎంతో కీలకమని ఆయన చెప్పారు. గ్రామ అభివృద్ధి లో విద్యకు ప్రత్యేక స్థానం ఉందని గుర్తుచేశారు. ఈ సందర్భంగా పాఠశాల పెయింటింగ్ కొరకు 5000 రూపాయలను ఆయన అందించారుఈ కార్యక్రమంలో హెచ్ఎం శెట్టి సుబ్బారావు, అరకు నియోజవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ శెట్టి గంగాధర స్వామి, టిడిపి నాయకులు డుంబారి నాగేశ్వరావు కృష్ణ, ఈశ్వరమ్మ ఉపాధ్యాయులు విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## డింబుగూడ గ్రామంలో రచ్చబండ ప్రారంభించిన దారేల సర్పంచ్ పాంగి పాండురంగ స్వామి

**ముంచంగిపుట్టు, డిసెంబర్ 5, ప్రభాతవార్త**



అల్లూరి సీతారామరాజు జిల్లా ముం చంగిపుట్టు మండలం దారేల పంచాయతీ డింబుగూడ, తలింబ గ్రామ సమీపంలో రచ్చబండను స్థానిక సర్పంచ్ టిడిపి డివిజన్ నాయకులు పాంగి.పాండురంగ స్వామి శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల సౌకర్యానికి ప్రజల కోరిక మేరకు డింబుగూడ, తలింబ గ్రామస్థుల కోరిక మేరకు రచ్చబండను నిర్మించమని ఈ రచ్చబండ వల్ల పొలం పండించే రైతులకు పనులు చేసిన అనంతరం అలసటగా ఉన్న ప్రతి రైతు విశ్రాంతి తీసుకోవడానికి అనువుగా ఉంటుందని ప్రతి ఒక్కరూ ఈ రచ్చబండ ను సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా సర్పంచ్ టిడిపి డివిజన్ నాయకులు పాండురంగ స్వామి ప్రజలను కోరారు ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి భాస్కర్, పిసా కార్యదర్శి సాధురం, పీసా ఉపాధ్యక్షులు సిద్ధూ, వార్డ్ నెంబర్ కేశవరావు, టిడిపి నాయకులు మధు, కర్జా అచ్చి బాబు తదితరులు పాల్గొన్నారు.

## పార్టీలుమారే నాయకులతో వైకాపాకు నష్టం లేదు

**: వైసీపీ అధ్యక్షులు కొర్రా సూర్యనారాయణ**

**అనంతగిరి, డిసెంబర్ 5, ప్రభాతవార్త**



తమ సొంత లాభం కోసం ఏ పార్టీ అధికారం లో ఉంటే ఆ పార్టీ వైపు మారుతున్న నాయకులు వల్ల వైసీపీ పార్టీ కి ఎటువంటి నష్టం లేదని అనంతగిరి వైఎస్ఆర్సిపి మండల అధ్యక్షులు కొర్రా సూర్యనారాయణ అన్నారు. కొత్తూరు పంచాయతీలో కొంతమంది వైఎస్ఆర్సిపి నాయకులు టిడిపిలో చేరినట్లు, ఆ కార్యక్రమంలో వారు మాట్లాడిన అంశాలపై శుక్రవారం అనంతగిరి మండల కేంద్రంలో నిర్వహించిన పాత్రికేయుల సమావేశంలో కొర్ర సూర్యనారాయణ స్పష్టం చేశారు.అయన తో పాటు ఎంపీపీ శెట్టి నీలవేణి సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు పాగి అప్పారావు, కొత్తూరు గ్రామ కమిటీ అధ్యక్షులు శివాజీ, మండల ప్రధాన కార్యదర్శి గుజ్జల మధుసూదన్ రావు, తదితరులు విలేకరులతో మాట్లాడుతూ కొత్తూరు పంచాయతీలో వైసిపి నాయకులుగా చెప్పుకునే కొంతమంది వ్యక్తులు రెండు రోజుల క్రితం టిడిపిలో చేరడం వల్ల వైఎస్ఆర్సిపికి వచ్చిన నష్టమేమీ లేదని వారి స్పష్టం చేశారు.జె సి ఎస్ జిల్లా కన్వీనర్ గా ఎన్నికల ముందు వ్యవహరించిన భీమవరపు గంగులు పార్టీ నిర్ణయించిన అభ్యర్థికి ఎన్నికలలో మద్దతు ఇవ్వకుండా తన వ్యక్తిగత స్వార్థంతో పార్టీకి పనిచేయకుండా రెండేళ్లుగా వైఎస్ఆర్ సీపీకి దూరంగా ఉన్నారని ఈ సందర్భంగా వారు గుర్తు చేశారు. వారి స్వలాభం కోసం అధికారం ఎటుఉంటే అటు వెళ్లే నాయకులు మండలాన్ని తీసుకొని వెళ్లి అప్పగిస్తామని ప్రకటనలు చేయడం హాస్యాస్పదమన్నారు. నాయకులు మారిన జగన్పై గిరిజనుల్లో ఉండే అభిమానం చెరిగిపోదని ఆ విషయాన్ని పార్టీని విడాలనుకున్న నాయకులు గుర్తించాలని సూచించారు.

## అట్టహాసంగా అరకు వ్యాలీ ఐక్య క్రిస్మస్ వేడుకలు

**అరకులోయ, డిసెంబర్ 5, ప్రభాతవార్త**



అరలోయ వాలీబాల్ క్రీడా మైదానంలో ఐక్యవేదిక ఆధ్వర్యంలో నిర్వహించిన ఐక్య క్రిస్మస్ వేడుకలు ఘనంగా సాగాయి. ఏజెన్సీ నలుమూలల నుంచి భారీ సంఖ్యలో విశ్వాసులు కార్యక్రమానికి తరలివచ్చారు. ఈ సభకు విశాఖ విశాలాక్షి నగర్ కేంద్రంగా నిర్వహిస్తున్న, తొమ్మిది వేల మందికి పైగా విశ్వాసులు గల మిరాకిల్ సెంటర్ చర్చ్ పాస్టర్ సామ్యూల్ కర్మోజి ముఖ్య అతిథిగా హాజరై దైవ వర్తమానం అందించారు. కార్యక్రమంలో భాగంగా ఐక్యవేదిక 2026 క్యాలెండర్ విడుదల, క్రిస్మస్ కేక్ కటింగ్, క్యాండిల్ సాంగ్ ప్రదర్శన వంటి అనేక ఆధ్యాత్మిక, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా పాస్టర్ కర్మోజి మాట్లాడుతూ తన చిన్ననాటి జీవితం అరకు లో గడిచిందని, అందుకే అరకు పైన తనకు ప్రత్యేకమైన అభిమానం ఉందని పేర్కొన్నారు. ఈ ఏడాది మొదటి క్రిస్మస్ వేడుకను అరకులోయ లో ప్రారంభించడం ఎంతో ఆనందంగా ఉంది" అని ఆయన తెలిపారు. పాస్టర్ కర్మోజి సతీమణి సుస్మిత కర్మోజి క్రైస్తవ సంఘాలకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. కుమార్తె శ్రేష్ట కర్మోజి ప్రత్యేక క్రిస్మస్ గీతాలతో సభను ఆకట్టుకుంది.అదే విధంగా శ్రేష్ట కర్మోజి భర్త, కాకినాడకు చెందిన పాస్టర్ నిశ్చల్ కూడా ఈ సమావేశంలో పాల్గొని క్రిస్మస్ సందేశం అందించారు. ఇక స్థానిక సిబీఎం ఫీల్డ్ డైరెక్టర్ వెయిన్ జోసెఫ్ అతిథిగా విచ్చేసి క్రిస్మస్ గ్రీటింగ్స్ అందజేశారు. సమావేశం విజయవంతంగా నిర్వహించిన ఐక్యవేదిక నాయకత్వాన్ని సంఘ పెద్దలు మరియు విశ్వాసులు అభినందించారు.

## కూనవరం, టేకులబోరు నిర్వాసితులకు తాడ్వాయిలోనే పునరావాసం

**- ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి శుభం నోక్వాల్**

**కూనవరం, డిసెంబర్ 5, ప్రభాతవార్త**



కూనవరం పంచాయతీ పరిధిలోని కూనవరం, టేకుల బోరు గ్రామాల పోలవరం నిర్వాసితులకు ఏలూరు జిల్లా తాడ్వాయిలోనే పునరావాసం ఏర్పాటు చేయడం జరుగుతుందని, వేరేచోట పునరావాసం కల్పించే అవకాశాలు తక్కువగా ఉన్నాయని చింతూరు ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి శుభం నోక్వాల్ స్పష్టం చేశారు. స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో శుక్రవారం రాజకీయ పక్షాల నాయకులతోనూ, మీడియాతో ఏర్పాటు చేసిన సమావేశంలో పై విధంగా అన్నారు. కొందరు నిర్వాసితులు కొయ్యలగూడెం లో పునరావాసం ఏర్పాటు చేయాలని కోరటం జరిగిందని, ఆ భూములలో కొన్ని సమస్యలు ఉన్నాయని, వాటిని అనుమతించడం లేదని కూడా ఆయన అన్నారు. అలాగే కూనవరంలో 1348 నిర్వాసిత కుటుంబాలు, టేకులబోరులో 822 మంది నిర్వాసిత కుటుంబాలు ఉన్నాయన్నారు. ఇప్పటికే మెజారిటీ శాతం 51 శాతం పైగా నిర్వాసితులు తాడ్వాయిలో పునరావాసం కోసం అనుమతించడం జరిగిందని తెలిపారు. సమావేశంలో తహసిల్దార్ ధర్మేంద్ర, ఎస్సై లతాశ్రీ, తెలుగుదేశం పార్టీ నాయకులు ఎడవల్లి భాస్కరరావు, పారి సోమయ్య, జనసేన నాయకులు సాంబశివరావు, నరేంద్ర, సిపిఎం నాయకులు మేకల నాగేశ్వరరావు, తాళ్లూరి శ్రీనివాసరావు, సిపిఐ నాయకులు లంబు శ్రీనివాసరావు, పుర ప్రముఖులు పాల్గొన్నారు.

## కాకవాడ పాఠశాలలో ఘనంగా మెగా పేరెంట్స్ మీటింగ్

**రంపచోడవరం. డిసెంబర్ 5, ప్రభాతవార్త**



ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, నారా లోకేష్ ఐటి మరియు విద్యాశాఖ మంత్రులు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు మెగా పేరెంట్స్ మీటింగ్ తల్లిదండ్రులు ఉపాధ్యాయులు ఆత్మీయ సమావేశం రంపచోడవరం మండలం కాకవాడలో ప్రభుత్వ ఆశ్రమ బాలికల పాఠశాల లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రంపచోడవరం మండలం ఏ టి డబ్ల్యూ శంభుడు పాల్గొన్నారు. మన పిల్లలు ఏ విధంగా చదువుతున్నది అదేవిధంగా ఉపాధ్యాయులు ఏ విధంగా పిల్లలకు చదువు చెబుతున్నది ఎప్పటికప్పుడు విద్యార్థుల తల్లిదండ్రులు పర్యవేక్షించాలని ఆయన అన్నారు. పేరెంట్ మీటింగ్ అనేది చాలా ముఖ్యమైనదని విద్యార్థులు ఎలా చదువుతున్నారు అనేది పేరెంట్ మీటింగులో చర్చించవచ్చు అని అన్నారు. అనంతరం మధ్యాహ్న భోజన పథకాన్ని తనిఖీ చేశారు. విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన ఆహారం పెట్టాలని సూచించారు.

## మృతిచెందిన విద్యార్థినికి కుటుంబానికి ఆర్థిక సహాయం

**రంపచోడవరం, డిసెంబర్ 5, ప్రభాతవార్త**



రంపచోడవరం మండలం తామరపల్లి గిరిజన ప్రాథమిక పాఠశాల లో జిపిఎస్ నాలుగో తరగతి చదువుతున్న విద్యార్థిని కుంజం జాను శ్రీ ఫిట్స్తో గురువారం మృతి చెందింది. పాఠశాలలో ఆడుకునే సమయంలో ఫిట్స్ వచ్చి పడిపోవడంతో ఉపాధ్యాయులు వెంటనే తల్లిదండ్రులకు సమాచారం ఇచ్చి రంపచోడవరం ప్రాంత ఆసుపత్రికి తీసుకువచ్చారు. పరీక్షించిన వైద్యులు అప్పటికే విద్యార్థిని మృతి చెందినట్లు ధృవీకరించారు. శుక్రవారం రంపచోడవరం ఏరియా ఆసుపత్రిలో మృతి చెందిన విద్యార్థిని కుటుంబ సభ్యులను రాష్ట్ర ఎస్టీ చైర్మన్ పరామర్శించారు. మృతిచెందిన విద్యార్థినికి కుటుంబ సభ్యులకు రాష్ట్ర ఎస్టీ కమిషన్ చైర్మన్ సోల్ల బుజ్జిరెడ్డి ఆర్థిక అందించారు.

## గుడివాడ పాఠశాలలో ఘనంగా మెగా పేరెంట్స్ మీటింగ్

**పాడేరు,డిసెంబర్5, ప్రభాతవార్త**



ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, నారా లోకేష్ ఐటి మరియు విద్యాశాఖ మంత్రులు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు మెగా పేరెంట్స్ మీటింగ్ తల్లిదండ్రులు ఉపాధ్యాయులు ఆత్మీయ సమావేశం పాడేరు మేజర్ పంచాయతీ పాత పాడేరు ప్రైమరీ స్కూల్, గుడివాడ అప్పర్ ప్రైమరీ స్కూల్, గవర్నమెంట్ హై స్కూల్ పాల్గొన్న తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి కొట్టగుల్లి సుబ్బారావు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ విద్యా వ్యవస్థ గవర్నమెంట్ స్కూల్లో పటిష్టం చేయాలని మంచి విద్య మంచి భోజనం మంచి ఆరోగ్యం పిల్లలకు సంబంధించినటువంటి అన్ని వసతులు కల్పించినటువంటి నాయకుడు నారా చంద్రబాబు నాయుడు ని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధులు మాజీ మంత్రి మత్స్యరాస మణికుమారి, టూరిజం డైరెక్టర్ రమేష్ నాయుడు, ప్రధాన ఉపాధ్యాయులు, ఫుడ్ కమిటీ ప్రతినిధులు, పేరెంట్స్ కమిటీ మెంబర్లు, తల్లిదండ్రులు, గ్రామ పెద్దలందరూ అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఆర్చరీ పోటీలకు ఎంపికైన క్రీడాకారులకు ఆర్థిక సాయం

**పాడేరు, డిసెంబర్ 5, ప్రభాతవార్త:**



జిల్లా క్రీడాకారులను ప్రోత్సహించడంలో భాగంగా, అల్లూరి జిల్లా కలెక్టర్ ఎఎస్. దినేష్ కుమార్ శుక్రవారం తన ఛాంబర్ లో అంతర్రాష్ట్ర సీనియర్ ఆర్చరీ పోటీలకు ఎంపికైన క్రీడాకారులకు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. రాష్ట్రానికి ప్రాతినిధ్యం వహించనున్న క్రీడాకారులకు ఈ సాయం అందించడం ద్వారా, వారిలో ఆత్మవిశ్వాసాన్ని నింపడానికి కలెక్టర్ చొరవ చూపారు. ఈ అంతర్రాష్ట్ర సీనియర్ ఆర్చరీ పోటీలు ఈ నెల 11 మరియు 12 తేదీలలో తెలంగాణ రాష్ట్ర రాజధానియైన హైదరాబాదులో నిర్వహించబడతాయి. జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ మాట్లాడుతూజిల్లా క్రీడాకారులు జాతీయ స్థాయిలో మంచి ప్రతిభ కనబరచి, జిల్లాకు, రాష్ట్రానికి కీర్తి తీసుకురావాలి అని ఆకాంక్షించారు. ఆర్థిక సహాయం అందుకున్న క్రీడాకారులను జిల్లా కలెక్టర్ తో పాటు, డిఎస్డిఓ, ఇతర ఉన్నతాధికారులు అభినందించారు. ఈ ప్రోత్సాహం క్రీడాకారులకు మరింత ఉత్తేజాన్ని ఇస్తుందని అధికారులు తెలియజేశారు.

## 3 కోట్ల 35 లక్షలు చెక్ అందజేత

**పాడేరు,డిసెంబర్5, ప్రభాతవార్త**




ఐ టి టి ఏ సమావేశ మందిరంలో శుక్రవారం చింతపల్లి మండలం, చింతపల్లి ఏపీజీవీ బ్రాంచ్ నుండి 27 స్వయం సహాయక పొదుపు సంఘాల లబ్ధిదారులకు బ్యాంకు ద్వారా 3 కోట్ల 35 లక్షలు రుణాలు మంజూరు చెక్కును అందజేసిన జిల్లా కలెక్టర్ ఏ ఎస్ దినేష్ కుమార్. ఈ బ్యాంకు చుక్కు పంపిణి కార్యక్రమంలో అసిస్టెంట్ కలెక్టర్ కె. చిరంజీవి నాగ వెంకట సాహిత్, ఇంచార్జ్ ఆర్డిఓ, స్పెషల్ డిబేట్ కలెక్టర్ ఏం వి ఎస్ లోకేశ్వరరావు,పి డి డి ఆర్ డి ఏ వి మురళి, సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## గంజాయి వ్యసనం విద్యార్థుల భవిష్యత్తు చీకటి కోణం

**హుకుంపేట, డిసెంబర్ 5, ప్రభాతవార్త**




ఏజెన్సీ ప్రాంతాల్లో విద్యార్థుల్లో పెరుగుతున్న గంజాయి వ్యసనం భవిష్యత్తును చీకటికోణంలోకి నెడుతుందని అరకు నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్, ఆర్టీసీ విజయనగరం ప్రాంతీయ చైర్మన్ సియ్యారి దొన్నుదొరఆందోళన వ్యక్తం చేశారు. శుక్రవారం హుకుంపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన తల్లితండ్రుల ఆత్మీయ సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. ఆశ్రమవిద్యార్థులు, విద్యార్థులు కళాశాల విద్యార్థులు మత్తుపదార్థాలకు బానిసవ్వడానికి కారణం పాఠశాల పర్యవేక్షణలోపం, ఇంట్లో తల్లిదండ్రుల దృష్టి తగ్గడమేని అదేకాకుండా సమాజంలో ఏర్పడుతున్న దుష్ప్రభావం, పెద్దల తప్పుదారి చూపించే అలవాట్లు వంటి అంశాలేనని ఆయన స్పష్టం చేశారు. గంజాయి తాగితే పిల్లల భవిష్యత్తు పూర్తిగా అంధకారమవుతుందని, ఒకసారి వ్యసనం పట్టుకుంటే చదువు, లక్ష్యం, వ్యక్తిత్వం అన్నీ కోల్పోతారని హెచ్చరించారు. కార్యక్రమంలో ఎంఈఓ చెల్లయ్య, ఈశ్వరరావు, తెదేప మండల అధ్యక్షులు శతక బొంజు బాబు, ఎంపీటీసీ కుమ్మరమ, మండల కార్యదర్శి సూర్యకాంతం,నాయకులు బొడ్డ శ్యామ్,కామేష్,నగేష్,నాగబాబు, శంకర్,హెచ్ ఎం సువర్ణ రాజు సిబ్బంది పాల్గొన్నారు.

## పండగ వాతావరణంలో సాగిన పేరెంట్స్, టీచర్స్ ఆత్మీయ సమావేశం

**కొయ్యూరు, డిసెంబర్ 5 ప్రభాతవార్త**



శుక్రవారం మండలంలోని పలు టి డబ్ల్యూ ఆశ్రమ పాఠశాలలు, గురుకుల పాఠశాల, గురుకుల కళాశాల, మర్రిపాలెం మహిళా డిగ్రీ కళాశాల రాజేంద్రపాలెం కేజీబీవీ, పలు ప్రాథమిక పాఠశాలల్లో పేరెంట్స్, టీచర్స్ ఆత్మీయ సమావేశాలు ఆత్మీయంగా, ఆహ్లాదకరంగా, ఆసక్తిగాసాగాయి. కొయ్యూరు గురుకుల పాఠశాలలో ప్రిన్సిపాల్ నరసింహమూర్తి, కొయ్యూరు బాయ్స్ 1 ఆశ్రమ పాఠశాలలో హెచ్ఎం సిహెచ్. శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు అంబటి రామారావు, జె.గణబాబు, వార్డెన్ అంబటి నూకరాజు, జూనియర్ అసిస్టెంట్ సుదర్శన్,బాయ్స్ 2 ఆశ్రమలో హెచ్ఎం దట్టెం మురళి, ఉపాధ్యాయులు గంగాధర్, గోపాల్ రాజేంద్రపాలెం బాలికల ఆశ్రమలో హెచ్ఎం గోపాల్, కాకరపాడు గురుకుల కళాశాలలో ప్రిన్సిపాల్ ఆధ్వర్యంలోనూ, కొయ్యూరు హైస్కూల్లోనూ, బాలారం జడ్పిహెచ్ఎస్లోను, అలాగే మండలంలోని అన్ని ప్రాథమిక పాఠశాలల్లోనూ స్థానిక ఉపాధ్యాయుల సహకారంతో ఈ ఆత్మీయ సమావేశాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో పలు పాఠశాలల్లో జిసిసి మాజీ చైర్మన్ ఎం వి వి ప్రసాద్, ఎంపీపీ బడుగు రమేష్ బాబు, వైస్ ఎంపీపీ అంబటి నూకాలమ్మ, స్థానిక సర్పంచులు, ఎంపీటీసీలు ఇతర ప్రజాప్రతినిధులు పాల్గొని పేరెంట్స్ మీటింగ్ యొక్క ప్రాముఖ్యతను, అవసరతను వివరించారు. కాగా మండలంలోని గింజర్తి ప్రాథమిక పాఠశాలలో ఈ కార్యక్రమాన్ని విద్యార్థుల తల్లిదండ్రులు బహిష్కరించారు. 28మంది విద్యార్థులు గల కొత్తపల్లి ఎంపీపీఎస్కు మరొక ఉపాధ్యాయుడ్ని నియమించాలని తల్లిదండ్రులు సర్పంచ్ సుర్ల చంద్రరావును, ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చారు. నియమించాలంటూ బాయ్స్ టు ఆశ్రమ పాఠశాలలోను, పలు పాఠశాలల్లో విద్యార్థుల సందేశాత్మక నాటికలు, నృత్య ప్రదర్శనలు పలువురిని ఆకట్టుకున్నాయి. ఈ ఆత్మీయ సమావేశాల సందర్భంగా పాఠశాలల్లో పండుగ వాతావరణం నెలకొంది.

## చిత్తులాట ఆడుతున్న నలుగురు అరెస్టు..!

**కొయ్యూరు,డిసెంబర్ 5, ప్రభాతవార్త**

శుక్రవారం కొయ్యూరు ఎస్సై కిషోర్ వర్మకు వచ్చిన ముందస్తు సమాచారం మేరకు చింతవానిపాలెం గ్రామ శివారు జీడితోటలో చిత్తులాట ఆడుతున్న నలుగురు వ్యక్తులను పట్టుకున్నారు. వీర్దివ వద్ద నుండి రూ.14, 500 స్వాధీనం చేసుకుని, సీజ్ చేసినట్టు ఎస్సై వివరించారు. పట్టుబడిన నలుగురు జూదరులపై కేసు నమోదు చేసినట్టు తెలియజేశారు.

## అంతర విశ్వవిద్యాలయాల క్రీడా పోటీలకు మిమ్స్ విద్యార్థిని

నెల్లిమర్ల, డిసెంబర్ 5, ప్రభాతవార్త



సౌత్ జోన్ అంతర విశ్వవిద్యాలయ టేబుల్ టెన్నిస్ పోటీలకు మిమ్స్ హెూమియోపతి కళాశాల రెండవ సంవత్సరం విద్యార్థిని కళ్యాణి ఎంపికైనట్లు కళాశాల ఫిజికల్ డైరెక్టర్ కె. కళా వెంకట్రావు శుక్రవారం తెలిపారు. ఏలూరులోని ఆశ్రం మెడికల్ కళాశాలలో ఇటీవల జరిగిన ఎంపిక పోటీల్లో ఈ విద్యార్థిని ప్రతిభ కనబరిచారని చెప్పారు. ఈనెల 9వ తేదీ నుంచి నాలుగు రోజులు పాటు విశాఖపట్నం గీతం యూనివర్సిటీ ఆధ్వర్యంలో జరగనున్న సౌత్ జోన్ పోటీల్లో కళ్యాణి పాల్గొంటుందని తెలిపారు. ఈ సందర్భంగా కళ్యాణి ని మిమ్స్ చైర్మన్ అల్లూరి సత్యనారాయణ రాజు, మేనేజింగ్ ట్రస్ట్ డాక్టర్ ప్రవీణ్ వర్మ , లైఫ్ ట్రస్ట్ రామకృష్ణ రాజు, వర్మ ,కళాశాల డీన్ డాక్టర్ లక్ష్మీ కుమార్ ,మిమ్స్ డైరెక్టర్ డాక్టర్ వేణుగోపాలరావు, మెడికల్ డైరెక్టర్ డాక్టర్ రఘురాం ,మెడికల్ సూపరింటెంట్ డాక్టర్ నాయక్ , హెూమియోపతి కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ శ్రీధర్ ,అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ గణేష్ ,తదితరులు అభినందించారు.

## అర్హులైన లబ్ధిదారుల ఇళ్ల పట్టాలు దరఖాస్తులు పరిగణనలోకి తీసుకోండి

### హౌసింగ్ అధికారులకు జెడ్పి చైర్మన్ మజ్జి శ్రీనివాసరావుసూచన

గరివిడి డిసెంబర్,5 ప్రభాతవార్త



ప్రభుత్వం ఇళ్ల మంజూరుకి సంభందించి అర్హులైన లబ్ధిదారుల దరఖాస్తులన్ని పరిగణనలోకి తీసుకొని అప్ లోడ్ చేయాలని జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు హౌసింగ్ అధికారులకు సూచించారు. గరివిడి ఎంపిపి మీసాల విజయలక్ష్మి అధ్యక్షతన గరివిడి మండల సర్వ సభ్య సమావేశం గరివిడి మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో జరిగింది. సమావేశంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ ఇళ్ల లబ్ధిదారుల దరఖాస్తులను ప్రాధమిక స్థాయిలో తిరస్కరించవద్దన్నారు.ఉపాది హామీ జాబ్ కార్డు దారులు విధి గా ఈ కేవైసి చేసుకోవాలని సూచించారు. సమావేశంలో ఎంపిడిఓ ఎం.వి.బి.సుబ్రహ్మణ్యం, తహసీల్దార్ చింత బంగార్రాజు, జెడ్పిటిసి సభ్యులు వాకాడ శ్రీనివాసరావు, వైస్ ఎంపీపీ లు గుడివాడ వెంకట శ్రీరాములు నాయుడు, గణపతిరాజు రామకృష్ణ రాజు, చీపురుపల్లి ఏ ఎం సి చైర్మన్ రేగాన రామారావు ,మండల కో ఆప్షన్ సభ్యులు ఇక్బాల్ షరీఫ్ వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## తల్లిదండ్రులు ఉపాధ్యాయుల సమన్వయ సమావేశం 3.0 విజయవంతం

బలిజిపేట డిసెంబర్ 5 ప్రభాతవార్త



మండలం బలిజిపేట మండలం వివిధ విద్యాసంస్థల ను శుక్రవారం తల్లిదండ్రులు మరియు ఉపాధ్యాయుల సమన్వయ సమావేశం విజయం చేసినట్లు స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ మాధవి మరియు ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకట్ నాయుడు తెలిపారు ముందుగా విద్యార్థుల యొక్క తల్లిదండ్రులు స్వాగతం పలుకుతూ సమావేశం తల్లిదండ్రులకు విద్యార్థుల యొక్క స్థితిగతులను విద్యార్థి యొక్క విద్య పాఠశాలలో ఏ విధంగా ఉంటుందో తల్లిదండ్రులకు తెలియపరిచారు ప్రజా ప్రతినిధులు విద్యార్థులు తల్లిదండ్రులు మరియు ఉపాధ్యాయులు కళాశాల, పాల్గొన్నారు

## ఉత్తమ వైద్యాధికారి రాజేశ్వరికి జెడ్పిచైర్మన్ మజ్జి సత్కారం

గరివిడి డిసెంబర్,5 ప్రభాతవార్త



గరివిడి ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి గా విధులు నిర్వహిస్తున్న డాక్టర్ కే.రాజేశ్వరి కి రాష్ట్ర స్థాయిలో ఉత్తమ వైద్యాధికారి గా అవార్డు లభించింది,ఈ నేపథ్యంలో శుక్రవారం గరివిడి మండల పరిషత్ కార్యాలయంలో జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు ఆమెను దుస్సాలువ తో సత్కరించి ఆమె సేవలను కొనియాడారు. గరివిడి కి వన్నె తెచ్చే అధికారిగా నిలవడం పట్ల మండల అధికారులు ప్రజాప్రతినిధులు వైద్యాధికారి రాజేశ్వరిని అభినందించారు. సత్కార కార్యక్రమంలో ఎంపిపి మీసాల విజయలక్ష్మి, జెడ్పిటిసి వాకాడ శ్రీనివాసరావు, ఎఎంసి చైర్మన్ రేగాన రామారావు, ఎంపిడిఓ ఎం.వి.బి.సుబ్రహ్మణ్యం, తహశీల్దార్ చింత బంగార్రాజు ,మీసాల విశ్వేశ్వర రావు, గుడివాడ శ్రీరాములు నాయుడు, గణపతిరాజు కృష్ణంరాజు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల కృషితోనే విజయం : మార్క్ ఫెడ్ చైర్మన్ బంగార్రాజు

నెల్లిమర్ల, డిసెంబర్ 5, ప్రభాతవార్త



ఉపాధ్యాయుల కృషి, తల్లిదండ్రుల శ్రద్ధ లతోనే విద్యార్థులకు బంగారు భవిష్యత్తు సిద్ధిస్తుందని ఏపీ మార్క్ ఫెడ్ చైర్మన్, టిడిపి నెల్లిమర్ల నియోజకవర్గం ఇంచార్జ్ కర్రోతు బంగార్రాజు అన్నారు. మండలంలోని సతివాడ ఆదర్శ పాఠశాలలో శుక్రవారం జరిగిన మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ 3.0 కార్యక్రమానికి బంగారు రాజు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా బంగార్రాజు మాట్లాడుతూ “ మనందరం ఒకే లక్ష్యంతో ఇక్కడికి వచ్చామని, మన పిల్లల భవిష్యత్తును మరింత ప్రకాశవంతం చేయడమే మనందరి లక్ష్యమని అన్నారు. ఎమ్మెల్సీ గాదె శ్రీనివాసులు నాయుడు ముఖ్య అతిథిగా హాజరయ్యారు, సీకేఎం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జరిగిన కార్యక్రమానికి డివి ఈవో తవిటి నాయుడు, టిడిపి నాయకుడు సువ్వాడ రవి శేఖర్, ప్రిన్సిపాల్ మజ్జి సత్యనారాయణ పాల్గొన్నారు.

## విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు కోసమే ...మెగా పేరెంట్స్టీచర్స్ 3.0 సమావేశం

గరివిడి డిసెంబర్ 5, ప్రభాతవార్త



విద్యార్థుల ఉజ్వల భవిష్యత్ కోసమే మెగా పేరెంట్స్, టీచర్స్ 3.0 సమావేశ ఉద్దేశ్యమని వక్తలన్నారు. కొండపాలెం ఉన్నత పాఠశాల ప్రాంగణంలో మెగా పేరెంట్స్ ..టీచర్స్ సమావేశం నిర్వహించారు. సమావేశంలో వక్తలు మాట్లాడుతూ విద్యార్థుల విద్యాభివృద్ధి బాధ్యత కేవలం ఉపాధ్యాయులదే కాకుండా తలిదండ్రులది కూడా ఉందని మండల విద్యాశాఖాధికారి 2 అప్పన్న తదితరులు అన్నారు. కొండపాలెం సర్పంచ్ పి.ప్రమీల,ఇతర ప్రజాప్రతినిధులు, నాయకులు బొంపల్లి వెంకట రావు, పి.కుమార్, తూట శ్రీను, దొర, పాకలపాటి వర్మ రాజు, ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఏ వి ఏ ఎస్ ఎన్ శర్మ, సిరియాల ఈశ్వర రావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. కాగా వేర్వేరు పాఠశాలల్లో జరిగిన మెగా పేరెంట్స్, టీచర్స్ డే కార్యక్రమంలో మండల విద్యాశాఖాధికారి పి.రామారావు పాల్గొని పలు అంశాలను వివరించారు.

## క్రీడలతో మానసిక ఉల్లాసం: జేఎన్టీయూ గురజాడ వీసీ వెంకట సుబ్బారావు

విజయనగరం, డిసెంబర్ 5, ప్రభాతవార్త ప్రతినిధి



క్రీడలతో మానసిక ఉల్లాసం, శారీరక దారుఢ్యం లభిస్తుందని జేఎన్టీయూ గురజాడ విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ వి.వెంకట సుబ్బారావు అన్నారు. ఎం.వి.జి.ఆర్ కళాశాలలో జే.ఎన్.టి.యూ గురజాడ విశ్వవిద్యాలయం 3వ ఇంటర్ కాలేజియేట్ టోర్నమెంట్ కమ్ యూనివర్సిటీ వాలీబాల్ మెన్ టీమ్ ఎంపికలను శుక్రవారం ఆయన లాంఛనంగా ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ 2025–26 విద్యా సంవత్సరానికి యూనివర్సిటీ వాలీబాల్ పురుషుల జట్టును ఎంపిక చేయడానికి ఈ పోటీలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఎం.వి.జి.ఆర్ ప్రిన్సిపాల్ డా. వై.ఎం.సి శేఖర్ ముఖ్య అతిథి, జె.ఎన్.టి.యు గురజాడ విశ్వవిద్యాలయం ఉపకులపతి ప్రొఫెసర్ వి.వి సుబ్బారావు సత్కరించారు. ఈ టోర్నమెంట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ ఫిజికల్ డైరెక్టర్ రామచంద్రరాజు విశ్వవిద్యాలయ క్రీడ సమన్వయకర్త డా. జి.అప్పల నాయుడు, విశ్వవిద్యాలయ పరిశీలకుడు కె.నాగరాజు అన్ని కళాశాల జట్టు పీడీలు, కోచ్లు, రిఫరీలు, ఎం.వి.జి.ఆర్ డీన్లు అండ్ హెచ్.ఓ.డీలు, అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

## మెడికల్ కళాశాలలు ప్రైవేటీకరణపై వైకాపా కోటిసంతకాలు సేకరణ

గరివిడి డిసెంబర్,5 ప్రభాతవార్త



గరివిడి మండల కేంద్రం శ్రీ వేద జూనియర్ కళాశాలలో వైకాపా మండల అధ్యక్షుడు మీసాల విశ్వేశ్వరరావు ఆధ్వర్యం లో మెడికల్ కళాశాలలు ప్రైవేటీకరణను నిరాకరనగా కోటి సంతకాల కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో వైకాపా యువ నేత బొత్స అనూష విద్యార్థులతో సంతకాలు చేపట్టారు. ఎంపిపి మీసాల విజయలక్ష్మి, జెడ్పిటిసి సభ్యులు వాకాడ శ్రీను, మాజీ ఎంపిపి కొనిసెట్టి సూర్యం నాయుడు, వైకాపా నాయకులు లెంక శ్రీరాములు నాయుడు, యడ్ల అప్పారావు, పి.పైడిరాజు, గుడివాడ తమ్మినాయుడు, బూడి శ్రీరాములు నాయుడు, పి.ప్రమీల, బమ్మిడి కార్తీక్, యలకల అప్పలనాయుడు, పి.కుమార్,కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ మక్క రమేష్ నాయుడు పాల్గొన్నారు.

## రైల్వే వంతెన నిర్మాణానికి స్థల పరిశీలన చేసిన ఆర్డీవో రామ్మోహన్

దత్తరాజేరు డిసెంబర్ 5 ప్రభాతవార్త



మండలంలోని కోమటిపల్లి రైల్వే గేట్ వద్ద వంతెన నిర్మాణ కొరకు రెవెన్యూ డివిజనల్ అధికారి రామ్మోహన్ రైల్వే సీనియర్ ఇంజనీర్ సర్వేంగారావుతో కలిసి శుక్రవారం స్థలాన్ని పరిశీలించారు. మండల తాసిల్దార్ హరిరంజ్ సర్వేర్ అప్పలస్వామిస్తు వివరాలనుమ్యాప్ ద్వారా ఆర్డీఓకి వివరించారు. ఇక్కడ వంతెన నిర్మాణం సుమారు కిలోమీటర్ పొడవు 12 మీటర్ల వెడల్పు వేయడం జరుగుతుందన్నారు. గ్రామ పెద్దలు రౌంగారి వెంకన్న సరత్ అప్పలనాయుడు కువైట్ రాము పెట్టమనేని కేశవరావు వీఆర్ఓ భాను సచివాలయసేర్వేరు పాల్గొన్నారు.

## నవోదయ పూర్వ విద్యార్థులకు ఆహ్వానం

శృంగవరపుకోట,డిసెంబర్,5,ప్రభాతవార్త

మండలంలోని కిల్తంపాలెం జవహర్ నవోదయ విద్యాలయంలో చదువుకున్న పూర్వ విద్యార్థుల సమ్మేళనం కార్యక్రమం ఈనెల ఏడవ తేదీన విద్యాలయంలో ఘనంగా నిర్వహించనున్నట్లు ప్రిన్సిపాల్ దుర్గాప్రసాద్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. పూర్వ విద్యార్థులందరూ సమ్మేళనం కార్యక్రమంలో పాల్గొనాలని ప్రిన్సిపాల్ దుర్గాప్రసాద్ విజ్ఞప్తి చేశారు.

## మైనర్ బాలికపై అత్యాచార యత్నం.. కేసు నమోదు చేసిన పోలీసులు

నెల్లిమర్ల, డిసెంబర్ 5, ప్రభాతవార్త



విజయనగరం బీసీ కాలనీ ప్రాంతానికి చెందిన ఓ మైనర్ బాలిక (17)ను అయ్యన్నపేట ప్రాంతానికి చెందిన మజ్జి కృష్ణ వర్ధన్(21) అనే యువకుడు వంచించి, మాయ మాటలు చెప్పి నెల్లిమర్ల శివారు సారిపల్లి టిడ్ కో కాలనీకి తీసుకొచ్చి ఓ ఇంటిలో అత్యాచార యత్నం చేశాడు. బాధితురాలు ఇచ్చిన ఫిర్యాదు మేరకు నెల్లిమర్ల పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ సంఘటన ఈనెల రెండవ తేదీ రాత్రి జరిగిందని, వెంటనే కేసు నమోదు చేసినట్లు నెల్లిమర్ల ఎస్ఐ బి.గణేష్ తెలిపారు. సారిపల్లి టిడ్కో కాలనీలోని సీ 2 బ్లాక్లోని ఓ గృహంలో ఈ సంఘటన జరిగినట్లు పోలీసులు గుర్తించారు. ఈ సంఘటనపై విచారణ చేస్తున్నారు. ఆ బ్లాక్ లోని ఇళ్లన్నీ ఖాళీగా ఉన్నట్లు స్థానికులు చెబుతున్నారు. అయితే నిందితుడు సరాసరి ఆ బాలికను ఆ ఖాళీ ఇంటికి తీసుకు వచ్చాడా, లేదంటే ఆ ఇంటి యజమాని నిందితునికి సహకరించాడా అన్న విషయం తేలాల్సి ఉంది. సంఘటనపై దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు. నిందితుడి కోసం గాలింపు చర్యలు చేపడుతున్నట్లు ఎస్సై గణేష్ వివరించారు.

## విద్యారంగానికి అధిక ప్రాధాన్యం : ఎమ్మెల్సీ చిరంజీవి రావు, మార్క్ఫెడ్ చైర్మన్ బంగారు రాజు

నెల్లిమర్ల, డిసెంబర్ 5, ప్రభాతవార్త



ప్రభుత్వం విద్యారంగం పట్ల అత్యంత శ్రద్ధ చూపుతోందని, ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు అన్ని రంగాల్లో ముందుంచెందుకు తమ కూటమి ప్రభుత్వం కృషి చేస్తున్నదని ఎమ్మెల్సీ వేపాడ చిరంజీవి రావు అన్నారు. పూసపాటిరేగ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శుక్రవారం జరిగిన మెగా పేరెంట్ టీచర్స్ మీటింగ్ కు ఎమ్మెల్సీ చిరంజీవి రావు, మార్క్ఫెడ్ చైర్మన్ కర్రోతు బంగారు రాజు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ప్రిన్సిపాల్ హనుమంతరావుతో పాటు, పేరాపురం సర్పంచ్, రెల్లివలస సర్పంచ్ మహంతి శంకర్రావు, కళాశాల సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ హనుమంతరావు పారా అథ్లెటిక్ పోటీల విజేత కంది వలస సంతోష్ అనే విద్యార్థికి నూతన వస్త్రాలను అతిధుల చేతుల మీదుగా అందించారు.

## బాడంగి ఎంపీడీవో కార్యాలయంలో గ్రీవెన్స్ నిర్వహించిన ఎమ్మెల్యే బేబీనాయన

### ప్రజా సమస్యల పరిష్కారానికే మొదటి ప్రాధాన్యత: ఎమ్మెల్యే శ్రీ బేబీనాయన

బొబ్బిలి, ప్రభాతవార్త



నియోజకవర్గం, బాడంగి మండలం ఎంపీడీవో కార్యాలయం లో శాసనసభ్యులు ఆర్.వీ.ఎస్.కె.కె.రంగారావు (బేబీ నాయన) వివిధ శాఖల అధికారులతో కలిసి గ్రీవెన్స్ నిర్వహించారు. ఎమ్మెల్యే బేబీనాయన మాట్లాడుతూ, ప్రజాసమస్యల పరిష్కారానికి తాను అనునిత్యం కోటలో అందుబాటులో ఉంటానని, అయినప్పటికీ ఇలా మండల హెడ్ క్వార్టర్లలో అన్ని శాఖల అధికారులతో కలిసి గ్రీవెన్స్ నిర్వహించడం వలన కొన్ని సమస్యలను తొందరగా పరిష్కరించవచ్చు అని అన్నారు. ఈ గ్రీవెన్స్లో రెవెన్యూ, పంచాయితీ రాజ్ ప్రాజెక్ట్స్, ఆర్ అండ్ బీ, ఆర్డబ్ల్యుఎస్, ఇరిగేషన్, డ్వాక్రా, ఆరోగ్య శాఖ, ఐసిడిఎస్, విద్యుత్ శాఖ, హౌసింగ్, వ్యవసాయ శాఖ, విద్యాశాఖ, ఎన్ఆర్ఈజిఎస్ పశుసంవర్ధక శాఖ, ఎంపీడీవో, గ్రంథాలయ శాఖ, బీసీ వెల్ఫేర్ మొదలగు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## పిల్లల్లో నైతిక విలువలు పెంచి ఉత్తమ ఫలితాలు సాధనకు ప్రభుత్వ కృషి - చింతల రామకృష్ణ

రామభద్రపురం, డిసెంబర్ 5, ప్రభాతవార్త



విద్యార్థి దశ నుంచి పిల్లల్లో నైతిక విలువలు పెంచి, సంస్కారవంతమైన విద్యను అందించి ఉత్తమ ఫలితాలు సాధనకు ప్రభుత్వం క్రుషి చేస్తుందని రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి,స్థానిక మేజర్ పంచాయతీ ఉప సర్పంచ్ చింతల రామక్రిష్ణ అన్నారు.శుక్రవారం ఉదయం స్థానిక మండల కేంద్రం లో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో జరిగిన మెగా పిటియమ్-3 తల్లిదండ్రుల, ఉపాధ్యాయుల, విద్యార్థుల సంయుక్త సమావేశంలో ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా పేదలకు నాణ్యమైన విద్య అందించడానికి ప్రభుత్వం క్రుషి చేస్తుందని, విద్యాశాఖామాత్యులు లోకేష్బాబు అభినందనీయుడని తెలిపారు. మండల విద్యాశాఖాధికారి ఏ.తిరుమలప్రసాద్ మాట్లాడుతూ ఉత్తమ ఫలితాలు సాధనకు తల్లిదండ్రుల ఉపాధ్యాయుల పాత్ర, పరీక్షల కోసం సన్నద్ధం కావడానికి 100రోజుల ప్రణాళికపై వివరించారు. స్థానిక సర్పంచ్ రవ్వా ఈశ్వరరావు,యస్ఐ వెలమల ప్రసాద్, విశ్రాంత ఉపాధ్యాయుడు చింతల చిన్నమ్మతల్లి, విద్యార్థి ప్రతినిధులు మాట్లాడారు. యస్సీ బాలుర వసతి గృహం వార్డెన్ జి.వేంకట రావు, పాఠశాల యాజమాన్య కమిటీ ఛైర్మన్ గొర్లె అప్పారావు, పిఏసియస్ ఛైర్మన్ చొక్కాపు విజయలక్ష్మి, పెద్దగెడ్డ ఛానల్ ఛైర్మన్ పూడి రామినాయుడు, మార్కెటింగ్ కమిటీ సభ్యుడు మూడడ్ల క్రిష్ణ స్థానిక పంచాయతీ వార్డు మెంబర్ మజ్జి రమేష్, గ్రామ పెద్దలు కనిమెరక వెంకటి, కనిమెరక నాగేశ్వరరావు, పెదపల్లి సూరి,నల్ల భాస్కరరావు, గనివాడ సత్యం, ఉపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది, తల్లిదండ్రులు హాజరయ్యారు.

## సంఘాలు ఐక్యంగా సామాజిక బాధ్యతలు నెరవేర్చాలి... ఏపీఎం ఎన్ అప్పలనాయుడు

చీపురుపల్లి డిసెంబర్ 5 ప్రభాతవార్త




మండలంలోని గ్రామ ఐక్య సంఘాలన్నీ గ్రామాల అభివృద్ధికి సామాజిక బాధ్యతగా తీసుకొని ప్రణాళికలు సిద్ధం చేయాలని చీపురుపల్లి వెలుగు ఏపిఎం ఎన్ అప్పలనాయుడు కోరారు. శుక్రవారం చీపురుపల్లి మండల సమాఖ్య కార్యాలయంలో విజన్ బిల్డింగ్ పైన చివరి రోజు శిక్షణ కార్యక్రమం ముగిసింది.ప్రధానంగా మహిళా సంఘాల సభ్యులు వారి చిన్న చిన్న సంఘాలలోనూ గ్రామ సంఘాలలోనూ రాబోయే ఐదు సంవత్సరాలకు సంబంధించి అభివృద్ధి ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని శిక్షణ కాలంలో వివరించమన్నారు.. మండల వ్యవసాయ అధికారి సూర్యకుమారి మాట్లాడుతూ సేంద్రియ వ్యవసాయం చేయుటకు అవసరం అయిన సహకారం అందించడం జరుగుతుంది అని ఆమె సభ్యులకు తెలిపారు. సి సి లు, వివో ఏ లు, మహిళా సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## కర్లాంని ట్రైనింగ్ సెంటర్గా తీర్చిదిద్దాలి. డిడి ఓ హేమ సుందర్

చీపురుపల్లి డిసెంబర్ 5, ప్రభాతవార్త



చీపురుపల్లి మండలం కర్లాం గ్రామంలో తడి చెత్త పొడి చెత్త నిల్వల కేంద్రాన్ని శిక్షణ కేంద్రంగా ఏర్పాటు చేయాలని చీపురుపల్లి డి డి ఓ కే హేమ సుందర్ అన్నారు. శుక్రవారం నాడు కర్లాం గ్రామపంచాయతీలో గల తడి చెత్త పొడి చెత్త సంపద తయారీ కేంద్రాన్ని ఆయన సందర్శించారు. గ్రామాలలో వీధుల వారీగా సేకరిస్తున్న తడి చెత్త పొడి చెత నిల్వలను వేరుచేసి సంపద తయారీ కేంద్రాలుగా మార్చాలని ఆయన కోరారు. గ్రామ పెద్దలు శ్రీనివాసరావు, గ్రామ సర్పంచ్, డిప్యూటీ ఎంపీడీవో అప్పల నాయుడు, స్థానిక సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## నాణ్యమైన విద్య ప్రభుత్వ బడుల్లోనే సాధ్యం..

### మరో 30 తరగతి గదులు నిర్మిస్తాం : మంత్రి కొండపల్లి శ్రీనివాస్

గజపతినగరం,డిసెంబర్ 05,ప్రభాతవార్త

వినయం, విధేయత,సత్య పూర్వకమైన ఆలోచన మనిషికి అసలైన ఆభరణాలని, అటువంటి సౌశీల్యమైన లక్షణాలతో కూడిన నాణ్యమైన విద్య ప్రభుత్వ బడుల్లో మాత్రమే సాధ్యమని రాష్ట్ర సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమలు, గ్రామీణ పేదరిక నిర్మూలన, ప్రవాసాంధ్రుల సాధికారత సంబంధాల శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల, జూనియర్ కళాశాల సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన మెగా పేరెంట్స్ డే కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ, విలువలతో కూడిన చదువు గురించి మాట్లాడే రోజులు వచ్చాయని, ఈ రకమైన చర్చ జరగటం శుభ పరిణామం అన్నారు. రాష్ట్రంలో కూటమి పాలన ప్రారంభమైన తర్వాత విద్యావ్యవస్థలో సమూలమైన మార్పులకు శ్రీకారం చుట్టామన్నారు. సమగ్ర శిక్ష ఏపీసి ఏ.రామారావు, ఏఎంసీ చైర్మన్ పి.వి.వి గోపాలరాజు, పిఏసిఎస్ చైర్మన్ బంగారునాయుడు, టీడీపీ మండల అధ్యక్షురాలు గంట్యాడ శ్రీదేవి, డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ సత్యనారాయణ, ప్రిన్సిపాల్ ప్రకాష్ పట్నాయక్, ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వరరావు, ఎంఈఓలు యస్. విమలమ్మ, బి. సాయి చక్రధర్, పలువురు ప్రజా ప్రతినిధులు, అధికారులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయులు తల్లిదండ్రులు సమన్వయంతో విద్యార్థుల భవితవ్యం

పాచిపెంట, డిసెంబర్ 5, ప్రభాతవార్త



ఉపాధ్యాయుల కృషితో పాటు తల్లిదండ్రులు విద్యార్థులపై చూపుతున్న శ్రద్ధ విద్యార్థుల భవిత్యవ్యం ఆధారపడి ఉంటుందని ఏఎంసీ చైర్మన్ ముఖి సూర్యనారాయణ అన్నారు. మండలంలో పికోనవలస గిరిజన గురుకుల బాలుర ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయుల తల్లిదండ్రుల ఆత్మీయ సమావేశానికి ముఖ్య అతిథిగా ఏఎంసీ చైర్మన్ హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ రాష్ట్రమంతటా ప్రాథమిక పాఠశాల నుండి విశ్వవిద్యాలయాల్లో నిర్వహిస్తున్న ఉపాధ్యాయులు తల్లిదండ్రులు ఆత్మీయ సమావేశంలో పండగ వాతావరణం కనిపిస్తుందన్నారు. గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ పి శ్రీనివాసరావు, స్థానిక దేశం పార్టీ నాయకులు కె సత్యనారాయణ విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## మంచినీరు బోరింగుకు భూమి పూజ చేసిన ఎంపీపీ

దత్తరాజేరు, డిసెంబర్ 5, ప్రభాతవార్త



మండల కేంద్రం మైన జిల్లా పరిషత్ హైస్కూల్లో హెచ్ఎం శశికళ ఆధ్వర్యంలో మంచినీరు బోరింగ్ ను ఎంపీపీ సింహాద్రి అప్పలనాయుడు వైస్ ఎంపీపీ మిత్తిరెడ్డి రమేష్ నాయుడు శుక్రవారం కొబ్బరికాయ కొట్టి భూమిపూజ చేశారు. లక్ష యాభై వేలు రూపాయలుతో మండల పరిషత్తు నిధుల నుండి మంచినీరుబోరింగ్ మంజూరు చేసామన్నారు ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ విద్యార్థులుకు మంచినీరు కోసం ఎటువంటి ఇబ్బందులు రాకుండా ఉండేందుకు గ్రామ పెద్దలు సహకారంతో బోరింగ్ వేయడం జరిగిందన్నారు ఆయన వెంట వైసీపీ నాయకుడు మహాదేవ పనింద్ర గర్భాపు శ్రీనివాస్ రెడ్డి సింహాచలం జమ్ము నారాయణరావు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

విజయనగరం పార్వతీపురం మన్యం

వార్త

25



## ఘనంగా పేరెంట్స్ మీటింగ్..

చీపురుపల్లి డిసెంబర్ 5 ప్రభాతవార్త

చీపురుపల్లి మండలంలోని పలు పాఠశాలలో శుక్రవారం పేరెంట్స్ మీటింగ్లను ఘనంగా నిర్వహించారు. ప్రత్యేకించి చీపురుపల్లి పట్టణ ప్రధాన కేంద్రం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బాలికల పాఠశాల అంబేద్కర్ గురుకుల పాఠశాలలతో పాటు మెట్టపల్లిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఘనంగా విద్యార్థుల తల్లిదండ్రులతో సమావేశాలు నిర్వహించారు. స్థానిక బాలుర ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు ఉమామహేశ్వరి, కమిటీ చైర్మన్ గవిడి సురేష్, గురుకుల ఉన్నత పాఠశాలలో ప్రిన్సిపల్ రాణిశ్రీ, మెట్టపల్లి పాఠశాలలో ఎంఈఓ విజయ్కుమార్ పాల్గొని సమావేశాలను నిర్వహించారు. ఈ సమావేశాలలో పలు పాఠశాల ఉపాధ్యాయులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## తల్లిదండ్రుల శ్రద్ధతోనే విద్యార్థులకు భవిష్యత్తు

కొమరాడ డిసెంబర్ 5 ప్రభాతవార్త



ఉపాధ్యాయుల కృషితో పాటు విద్యార్థుల తల్లిదండ్రుల శ్రద్ధ తోనే విద్యార్థులకు బంగారు భవిష్యత్తు లభిస్తుందని కొమరాడ మండల విద్యాశాఖ అధికారి 2 సిహెచ్ తిరుపతిరావు అన్నారు శుక్రవారం కొమరాడ మండల కేంద్రంలో ఉన్న గిరిజన సంక్షేమ పాఠశాలలో జరిగిన పేరెంట్స్ సమావేశం లో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. పాఠశాలలో ఉపాధ్యాయులు చెప్పిన పాఠాలను ఇంటివద్ద శ్రద్ధగా తల్లిదండ్రులు చదివించిన నాడే ఆ విద్యార్థి భవిష్యత్తు బంగారు భవిష్యత్తు అవుతుందన్నారు.

## వేడుకగా మెగా పేరెంట్ టీచర్స్ మీటింగ్ : హెచ్.ఎం జ్యోతి

సాలూరు డిశంబర్ 5 ప్రభాతవార్త



సాలూరు పట్టణ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఏపి సర్కార్ విద్యా శాఖ ఆదేశాల మేరకు మెగా పేరెంట్ టీచర్స్ మీటింగ్ హెచ్ఎం ఎన్ జ్యోతి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. దీనికి ముఖ్య అతిథిగా హాజరైన ఎంఈఓ వెంకట్రావు మాట్లాడుతు ప్రభుత్వం అందిస్తున్న విద్యాఫలాలు విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. హెచ్ఎం జ్యోతి మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మోర్నింగ్ ముస్తాబు ప్రోగ్రాం ఇంకా ఈవినింగ్ ఆనందలహరి, విద్యాశిక్షణ ఆటలు వంటి ప్రోగ్రామ్స్ నిర్వహిస్తున్నామని క్లారిటీ ఇచ్చారు. డొక్కాసీతమ్మ మధ్యాహ్నభోజన కార్యక్రమంలో అందరూ కలిసి భోజనం చేసారు.

## అభ్యుదయ సైకిల్ యాత్రకు ఘనస్వాగతం పలికిన ఎస్సై సింహాచలం

బలిజిపేట డిసెంబర్ 5 ప్రభాతవార్త



మండలం స్థానిక ఎస్సై వై సింహాచలం అభ్యుదయ సైకిల్ యాత్ర పిఠాపురం నుంచి ఇచ్చాపురం వరకు జరిగిన యాత్రలో బలిజిపేట స్థానిక ఎస్సై కేజీబీవీ స్కూలు దగ్గర వారికి స్వాగతం పలికి స్కూల్లో ఈ సైకిల్ యాత్ర ప్రోగ్రాం ముఖ్య ఉద్దేశం డ్రగ్ మాదక ద్రవ్యాలు వ్యతిరేకంగా ఈ యాత్ర సాగిస్తున్నట్లు విద్యార్థులకు అవగాహన సదస్సును కలిగించారు. ట్రైన్ ఎస్సై బురాడ రవికుమార్ వెలిది సుబ్బారావు బండా రాగలత ఎంఈఓ అండ్ సింహాచలం ప్రధానోపాధ్యాయులు వంగపండు వెంకట్ నాయుడు పాల్గొన్నారు.

## అట్టహాసంగా మెగా పేరెంట్స్ మీటింగ్

మక్కువ డిసెంబర్ 5 ప్రభాతవార్త:



మండలంలో గవర్నమెంట్ జూనియర్ కళాశాలలో మెగా పేరెంట్స్ మీటింగ్ 3.0ను కళాశాల ప్రిన్సిపల్ మంజుల వీణ సిబ్బంది అట్టహాసంగా నిర్వహించారు. సమావేశంలో విద్యార్థుల నిర్దేశించి ప్రిన్సిపల్, మాజీ డివి ఈవోడి మంజుల వీణా మాట్లాడుతూ మక్కువ గవర్నమెంట్ కళాశాలలో చదువుతున్న విద్యార్థులు మన్యం జిల్లాలో ఉత్తీర్ణతలో రెండవ మూడవ స్థానాలలో నిలవడం ఎంతో గర్వకారణం అన్నారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన డాక్టర్ మల్లేశ్వరరావు మాట్లాడుతూ విద్యార్థుల విద్యా ప్రమాణాలు అభివృద్ధి గురించి విద్యార్థులు తల్లిదండ్రులు ఉపాధ్యాయులు చర్చించుకునేందుకు మంచి అవకాశాన్ని ప్రభుత్వం కల్పించిందన్నారు. మండల టిడిపి నాయకులు మావుడి ప్రసాదరావు నాయుడు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## సౌశీల్యంతో కూడిన విద్యే మనిషికి అసలైన ఆభరణం : రాష్ట్ర మంత్రి కొండపల్లి శ్రీనివాస్

గజపతినగరం,డిసెంబర్ 05, ప్రభాతవార్త



వినయం, విధేయత, సత్య పూర్వకమైన ఆలోచన మనిషికి అసలైన ఆభరణాలని అటువంటి సౌశీల్యమైన లక్షణాలతో కూడిన విద్యను అందించేది ప్రభుత్వ విద్యాలయాలని రాష్ట్ర సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమలు, గ్రామీణ పేదరిక నిర్మూలన, ప్రవాసాంధ్రుల సాధికారత సంబంధాల శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ అన్నారు. గజపతినగరం పట్టణంలోని ప్రభుత్వ విద్యాలయాల సముదాయంలో సర్వ శిక్ష అభియాన్ ఏపీసి రామారావు అధ్యక్షతన జరిగిన మెగా పేరెంట్స్ అండ్ టీచర్స్ మీట్కు మంత్రి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ప్రభుత్వ విద్యాలయాల్లోని ఉపాధ్యాయులు బాధ్యతాయుతంగా విద్యార్థులను అభివృద్ధిలోకి తీసుకొచ్చేందుకు కంకణ బద్దులు కావడం అభినందనీయమని మంత్రి కొండపల్లి శ్రీనివాస్ అన్నారు. ఏఎంసీ చైర్మన్ గోపాలరాజు, పిఏసిఎస్ చైర్మన్ బంగారు నాయుడు, టీడీపీ మండల అధ్యక్షురాలు గంట్యాడ శ్రీదేవి,డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ సత్యనారాయణ, జూనియర్ కాలేజీ ప్రిన్సిపాల్ ప్రకాష్ పట్నాయక్, ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వరరావు ఎంఈఓలు యస్ విమలమ్మ, బి.సాయి చక్రధర్, తోపాటు పలువురు ప్రజా ప్రతినిధులు అధికారులు విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొని ప్రసంగించారు.

## గురుదేవ చారిటబుల్ ట్రస్ట్- డా.విజయశ్రీ ఉప్పలపాటి మెమోరియల్ క్యాన్సర్ ఆస్పత్రిని సందర్శించిన హెూం మంత్రి వంగలపూడి అనిత, ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి

కొత్తవలస, డిసెంబర్ 5, ప్రభాతవార్త




అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవాన్ని పురస్కరించుకొని విజయనగరం జిల్లా కొత్తవలస మండలం మంగళపాలెంలో గురుదేవ చారిటబుల్ ట్రస్ట్ డా.విజయశ్రీ ఉప్పలపాటి మెమోరియల్ క్యాన్సర్ ఆస్పత్రిని రాష్ట్ర హెూం మంత్రి వంగలపూడి అనిత, ఎస్.కోట శాసనసభ్యురాలు కోళ్ల లలిత కుమారి సందర్శించడం జరిగింది. పేదలకు దివ్యాంగులకు ఉచిత సేవలు అందిస్తున్న దేవాలయం లాంటి ప్రాంతానికి రావడం సంతోషంగా ఉంది. క్యాన్సర్ వంటి దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న పేదలకు అందిస్తున్న వైద్యసాయం ఎంతోమందికి స్ఫూర్తినిస్తోంది. ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు, ట్రస్ట్ ఛైర్మన్ రాంపర్తి జగదీష్ కుమార్, విభిన్న ప్రతిభావంతుల కార్పొరేషన్ ఛైర్మన్ నారాయణస్వామి, దాసరి కార్పొరేషన్ ఛైర్మన్ రత్నాజీ, విశాఖపట్నం డిప్యూటీ మేయర్ గోవిందరావు పాల్గొన్నారు.

## పిల్లలు ప్రయోజకులై తల్లిదండ్రులకు పేరు తేవాలి

దత్తిరాజేరు డిసెంబర్ 5 ప్రభాతవార్త




విద్యార్థులు బాగా చదివి ప్రయోజకులై తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలని ఎంపీపీ సింహాద్రి అప్పల నాయుడు జడ్పిటిసి సభ్యురాలు రౌతు రాజేశ్వరి అన్నారు. శుక్రవారం కేజీబీవీ హై స్కూల్లో జరిగిన మెగా టీచర్స్ పేరెంట్స్ డే మూడో సమావేశానికి ముఖ్యఅతిథిగా ఎంపీపీ పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయుల పిల్లలకి మంచి విద్యాబోధన అందించి పిల్లలకు ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా చదువులు నేర్పించాలని వైస్ ఎంపీపీలు బమ్మిడి అప్పలనాయుడు మిత్తి రెడ్డి రమేష్ నాయుడు మాజీ జెడ్పిటిసి మిత్తిరెడ్డి లక్ష్మి టిడిపి నాయకుడు బండి కృష్ణ వైసీపీ నాయకులు మహాదేవ ఫణీంద్ర గర్భాపు శ్రీనివాసరావు రెడ్డి సింహాచలం ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఎంపీడీఓ కార్యాలయంలో ప్రజాదర్బార్ పాల్గొనున్న ఎమ్మెల్యే కోళ్ల

లక్కవరపుకోట,డిసెంబర్ 5 ప్రభాతవార్త

మండల కేంద్రం లోని ఎంపీడీఓ కార్యాలయం లో ఎల్ కోట మండలం లోని ప్రజల సమస్యల పరిష్కారం శనివారం ఉదయం ప్రజాదర్బార్ నిర్వహించడం జరుగుతుంది అని ఎంపీడీఓ ఎస్ అప్పారావు తెలిపారు ఈ కార్యక్రమం లో ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి పాల్గొని ప్రజల నుంచి వినతులు స్వీకరించి సమస్య పరిష్కారం సంబంధిత అధికారుల ద్వారా జరిగేలా ఆదేశిస్తారు అని ఎంపీడీఓ తెలిపారు ఈ కార్యక్రమం లో అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

**CHANGE OF NAME**

I, SWATHI JALAMADULA D/o Satyanarayana Kella, Residing at 5-74, Yetapeta Pusapatirega, Vizianagaram - 535204. I have Changed SWATI KELLA (New Name) Here after my name known as SWATI KELLA (New Name) for all purpose.

**CHANGE OF NAME**

I, SARASWATHI JALAMADULA (Old Name) D/o Mahanthi Ramulu Residing at 5-74, Yetapeta, Pusapatirega, Vizianagaram - 535204. I have Changed SARASWATHI JALAMADALA (New Name) Here after my name known as SARASWATHI JALAMADALA (New Name) for all purpose.

**CHANGE OF NAME**

I, RAMANA JALAMADULA (OldName) S/o Chinthappadu Jamadula Residing at 5-74, Yetapeta, Pusapatirega, Vizianagaram - 535204. I have Changed RAMANA JALAMADALA (New Name) Here after my name is known as RAMANA JALAMADALA (New Name) for all purpose.

శ్రీకాకుళం వార్త



## విద్యార్థుల ఉన్నతి కోసం ప్రభుత్వ పాఠశాలల్లో మెగా పేరెంట్-టీచర్స్ మీటింగ్

### -పాఠశాలకు అవసరమైన అన్ని మౌలిక సదుపాయాలు కల్పిస్తాం



**టెక్కలి, డిసెంబర్ 5 ప్రభాతవార్త:** పిల్లల చదువు ఎలా సాగుతోంది? తరగతి గదిలో, పాఠశాలలో వారి నడవడిక ఎలా ఉంది? ఇంట్లో ఎలా ఉంటున్నారు? వారి బంగారు భవిష్యత్తుకు ఏమి చేస్తే బాగుంటుందో చర్చించేందుకు మెగా పేరెంట్-టీచర్స్ మీటింగ్ (పీటీఎం) సరైన వేదికగా నిలుస్తోందని మంత్రి అచ్చెన్నాయుడు అన్నారు. శుక్రవారం టెక్కలి ప్రభుత్వ బాలికల పాఠశాల ప్రాంగణంలో నిర్వహించిన మెగా పేరెంట్-టీచర్స్ మీటింగ్ కార్యక్రమానికి మంత్రి ప్రధాన అతిథిగా హాజరయ్యారు. కూటమి ప్రభుత్వం ఏర్పడ్డ తర్వాత రెండుసార్లు నిర్వహించిన పీటీఎంలు విజయవంతమయ్యాయని, ఇప్పుడు మూడోసారి నిర్వహిస్తున్నామని చెప్పారు. రాష్ట్రంలో విద్యా ప్రమాణాల పెంపుకు విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ప్రత్యేక చర్యలు చేపడుతున్నారని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలలు, జూనియర్ కళాశాలల్లో పీటీఎం-3.0 నిర్వహించడం ఆనందదాయకమని అన్నారు. విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేందుకు ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటోందని తెలిపారు. మధ్యాహ్న భోజన పథకం ద్వారా పిల్లలకు పోషక విలువలు, రుచి, శుచీ కలిగిన ఆహారం అందిస్తున్నామని చెప్పారు. విద్యార్థులు, దాతలు ఈ కార్యక్రమంలో పాల్గొని విద్యార్థులతో, తల్లిదండ్రులతో మమేకమయ్యారు. పాఠశాలలో వసతులు, విద్యా ప్రమాణాలు, మధ్యాహ్న భోజనం తదితర అంశాలపై చర్చించారు. మంత్రికి అధికారులు ఘనస్వాగతం పలికారు. విద్యార్థులతో ముఖాముఖి నిర్వహించి, వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థుల భద్రతకు తల్లిదండ్రుల బాధ్యత ఎంతో ముఖ్యమని చెప్పారు.




### ప్రైవేట్ పాఠశాలలకు ధీటుగా మౌలిక సదుపాయాలు:

రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలను ప్రైవేట్ పాఠశాలలకు ధీటుగా అభివృద్ధి చేయడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి తెలిపారు. ఇందుకోసం రాష్ట్ర ప్రభుత్వం రూ.4 వేల కోట్లు కేటాయించి మౌలిక వసతులు కల్పిస్తున్నామని చెప్పారు. భవిష్యత్తులో ప్రభుత్వ పాఠశాలలో ప్రవేశం పొందడానికి ప్రజా ప్రతినిధుల సిఫార్సు తీసుకురావాల్సిన పరిస్థితి వచ్చేలా పాఠశాలను అభివృద్ధి చేస్తామని అన్నారు. డొక్కా సీతమ్మ పేరుతో విద్యార్థులకు భోజనం అందిస్తున్నట్లు, పాఠశాలకు వచ్చే విద్యార్థులకు అవసరమైనవి అన్నీ ఉచితంగా అందిస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, ఆర్డీవో కృష్ణమూర్తి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, విద్యార్థులు,పాల్గొన్నారు.

## చదువుకున్న బడి రుణం తీర్చుకున్న గోవిందరావు




**సంతబొమ్మాళి, డిసెంబర్ 5 ప్రభాతవార్త** సంతబొమ్మాళి మండలం లక్ష్మీపురం ప్రాథమిక పాఠశాలలో చదువుకున్న పూర్వ విద్యార్థి తంగి గోవిందరావు ఇటీవల జరిగిన డీఎస్సీలో ఉపాధ్యాయ ఉద్యోగం సంపాదించి తాను చదువుకున్న పాఠశాలకు ఒక స్మార్ట్ టీవీ కొరకు 25 వేల రూపాయలు అందించడం జరిగింది. మెగా పేరెంట్ టీచర్ మీటింగ్ 3.0 కార్యక్రమంలో భాగంగా గ్రామ పెద్దలు తంగి రమణమూర్తి, పాఠశాల ఉపాధ్యాయులు రెడ్డి సూరిబాబు, సావిత్రమ్మ పాఠశాల యాజమాన్య కమిటీ చైర్మన్ కింజరాపు జగ్గారావుకు 25 వేల రూపాయల నగదును గోవిందరావు తండ్రి శంకయ్య అందించారు. ఈ సందర్భంగా గోవిందరావుకు గ్రామ పెద్దలు ప్రజలు విద్యార్థుల తల్లిదండ్రులు అభినందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు పాఠశాల యాజమాన్య కమిటీ సభ్యులు, విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## విద్యార్థుల భవిష్యత్తు కోసం తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు కలిసి పని చేయాలి



**పలాస, డిసెంబర్ 5 ప్రభాతవార్త** ఎమ్మెల్యే గౌతు శిరీష పలాస మండలం బ్రాహ్మణతర్ల గ్రామంలో మెగా పేరెంట్ టీచర్ మీటింగ్‌కి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్తు కోసం తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు కలిసి పనిచేయాలని ఆమె పిలుపునిచ్చారు. విద్యార్థుల సమస్యలు, పాఠశాల అభివృద్ధి, ఉపాధ్యాయుల పనితీరు వంటి అంశాలపై చర్చించారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు కలిసి పనిచేస్తే విద్యార్థుల భవిష్యత్తు మెరుగుపడుతుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. సమావేశంలో విద్యార్థులకు మెరుగైన విద్యను అందించేందుకు పాఠశాలలో సౌకర్యాలను మెరుగుపరచాలని, ఉపాధ్యాయులు విద్యార్థులకు మెరుగైన పాఠాలు బోధించాలని ఆమె సూచించారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు కలిసి పనిచేస్తే విద్యార్థుల భవిష్యత్తు మెరుగుపడుతుందని, ఈ లక్ష్యం సాధించేందుకు కలిసి పనిచేద్దామని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో దువ్వాడ కృష్ణమూర్తి, మల్ల శ్రీనివాస్, కుత్తం లక్ష్మణ్, వంకల కూర్మారావు, పార్వతి, అవగాన దశరథ, ఆనంద్, సుదర్శన్ రావు, మురళీకృష్ణ, కుర్మారావు, యాదగిరి, సింహాచలం, అప్పారావు, ఎంపీడీఓ, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, పాల్గొన్నారు.

## విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించాలి : ఎచ్చెర్ల ఎమ్మెల్యే ఎన్ఇఆర్



**రణస్థలం, డిసెంబర్ 5 ప్రభాతవార్త:** విద్యార్థులు ఉన్నత చదువులు చదివి తల్లిదండ్రుల కలలు సాకారం చేయాలని ఎచ్చెర్ల ఎమ్మెల్యే నడుకుదిటి ఈశ్వరరావు సూచించారు. శుక్రవారం పాతర్లపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పేరెంట్స్ టీచర్స్ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన తొలిత ప్రముఖ దేశ నాయకుల విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులంతా సత్ప్రవర్తనతో మెలగాలని సూచించారు. ఉపాధ్యాయులు విద్యార్థులకు విలువలతో కూడిన విద్యను అందించాలని సూచించారు. అలాగే పిల్లల చదువుల విషయంలో, నడవడిక విషయంలో తల్లిదండ్రులు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. సంకల్ప బలం ఉంటే సాధించలేనిది ఏదీ లేదని, అదిశగా తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు విద్యార్థులకు ప్రోత్సాహం అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ ఎస్.కిరణ్ కుమార్, ఎంపీడీఓ ఈశ్వరరావు, ఎంఇఒ త్రినాధరావు, డిసిఎంఎస్ చైర్మన్ అవినాష్, రాష్ట్ర బీసీ కార్పొరేషన్ డైరెక్టర్ గురజాపు రాము, కూటమి నాయకులు పిన్నింటి బానోజీ నాయుడు, జనసేన గోవిందరెడ్డి, అనంత్ మహంతి, దన్నాన రవీంద్ర, మైలపల్లి పోలీస్, సుంకర ధనుంజయ్, గొర్లె సాయిలచ్, మీసాల మాళ్లీశ్వరరావు, మీసాల చిన్నప్పయ్య, కరుటే లక్ష్మణ్, సూరాడ రాముడు తదితరులు పాల్గొన్నారు.

## రైతుల నుంచి ఎటువంటి ఫిర్యాదులు రాకుండా తగిన చర్యలు చేపట్టాలి



**రణస్థలం, డిసెంబర్ 5 ప్రభాతవార్త** ధాన్యం సేకరణ కేంద్రాల ద్వారానే రైతులు మిల్లర్లకు ధాన్యం అందించాలని జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ ఖాన్ సూచించారు. శుక్రవారం మండలంలోని పైడిభీమవరంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నిర్వహించిన మెగా పేరెంట్స్ టీచర్స్ సమావేశానికి ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల ప్రవర్తన పట్ల ఉపాధ్యాయులతో పాటు తల్లిదండ్రులు కూడా బాధ్యత వహించాలని సూచించారు. పాఠశాలలో ఏర్పాటు చేసిన ఎగ్జిబిషన్‌ను పరిశీలించారు. అనంతరం మండలంలోని వల్లభరావుపేట, సంచాం, కొండములగాం సచివాలయం పరిధిలో ఏర్పాటు చేసిన ధాన్యం సేకరణ కేంద్రాలను సందర్శించారు. ఆయా కేంద్రాల సిబ్బందితో ధాన్యం సేకరణపై వివరాలను అడిగి తెలుసుకున్నారు. స్థానిక రైతులతో మాట్లాడి ధాన్యం సేకరణ కేంద్రాల ద్వారానే రైతులు మిల్లర్లకు ధాన్యం అందించాలని, ప్రభుత్వం వెంటనే ధాన్యం డబ్బులు రైతుల ఖాతాల్లో జమ చేస్తుందని తెలిపారు. కొండములగాంలో యూరియా పంపిణీపై రైతులతో మాట్లాడి అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ ఎస్.కిరణ్ కుమార్, వ్యవసాయాధికారి విజయ భాస్కర్, రైతులు పాల్గొన్నారు.

## విద్యార్థుల ఉన్నతి కోసమే మెగా పేరెంట్ మీటింగ్



**కోటబొమ్మాళి, డిసెంబర్ 5 ప్రభాతవార్త:** పిల్లల చదువులు, పాఠశాలలో వారి నడవడిక ఎలా వుంది, ఇంట్లో ఎలా ఉంటున్నారు, వారి బంగారు భవిష్యత్తుకు ఏమి చేస్తే బాగుంటుందో చర్చించేదేకే మెగా ఫేరెంట్, టిచర్స్ మీటింగ్ (పీటీఎం) అని రాష్ట్ర కళింగవైశ్య వెల్ఫేర్ అండ్ డెవలప్‌మెంట్ కార్పోరేషన్ చైర్మన్ బోయిన గోవిందరాజులు అన్నారు. ఆయన శుక్రవారం స్థానిక జిల్లా పరిషత్ బాలికల పాఠశాల (బిజీఆర్ఎస్ పాఠశాల), స్థానిక జూనియర్ ప్రభుత్వ కళాశాలలో జరిగిన పీటీఎం కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం విద్యకు ప్రాధాన్య ఇస్తుందని, విద్యార్థులు అది వినియోగించు కోవాలని ఆయన సూచించారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆలోచన మేరకు విద్య అభ్యసించిన అనంతరం ఉపాధి అవకాశాలు కల్పించాలనే ఆలోచనతో విశాఖపట్నంలో రూ.7లక్షల కోట్లు పెట్టుబడులతో వివిధ కంపెనీలు ప్రారంభించేందుకు సిద్ధం చేయటం జరిగిందన్నారు. అదే దిశలో వ్యవసాయశాఖామంత్రి అచ్చెన్నాయుడు, కేంద్ర మంత్రి రామ్మోహన్నాయుడులు కృషి చేయటం జరుగుతుందని ఆయన తెలిపారు. విద్యార్థులు కేవలం చదువులే కాకుండా సమాజానికి ఉపయోగపడే విధంగా తీర్చుదిద కోవాలని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ అరంగి అప్పన్న మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్తు వారి తల్లిదండ్రులపైన కూడా ఉందన్నారు. మొబైల్ ఫోన్లకు వారి నుంచి దూరం చేయాలన్నారు. ఇక్కడ చదువుకున్న వారు సివిల్, గ్రూప్ వన్, జూనియర్ మరియు డిగ్రీ కళాశాల ఉపాధ్యాయులుగా వృత్తిలో ఉన్నారన్నారు. విద్యార్థులకు అందిస్తున్న పౌష్టికాహారం వినియోగించుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు బోయిన రమేష్, పట్టణ అధ్యక్షుడు కోరాడ గోవిందరావు, మాజీ సర్పంచ్ దేవాది సింహాద్రమ్మ, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ విద్యాలయాల్లో 'మెగా పేరెంట్ టీచర్స్ మీటింగ్ 3.0



**సరుబుజ్జిలి, డిసెంబర్ 5 ప్రభాతవార్త:** మండలంలో గల ప్రభుత్వ జూనియర్ కళాశాల సరుబుజ్జిలి, జడ్పీహెచ్ స్కూల్ సరుబుజ్జిలి, జడ్పీహెచ్ స్కూల్ గోనెపాడు విద్యాలయాల్లో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న 'తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు ఆత్మీయ సమావేశాలు 3.0' ఘనంగా జరిపారు. ఈ సందర్భంగా సరుబుజ్జిలి ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ పైడి పద్మావతి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న పేరెంట్ టీచర్స్ మీటింగ్ చాలా గొప్ప ఆలోచనగా అభివర్ణించారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలకు లక్ష్యాలను నిర్దేశించుకుని మండల జడ్పిటిసి సభ్యులు ఎస్.నాగేశ్వరరావు హాజరై ఆయన మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నతమైన లక్ష్యాలను నిర్దేశించుకుని వాటి సాధనకు నిరంతరం కృషి చేయాలన్నారు. అలాగే సరుబుజ్జిలి జడ్పీహెచ్ స్కూల్లో ఎంపీడీవో ఎం.పావని హాజరై తల్లిదండ్రుల ముందు విద్యార్థుల ప్రోగ్రెస్ కార్డుల స్థితిగతులను పరిశీలించి పిల్లల ప్రగతిని వారి తల్లిదండ్రులకు వివరించారు. విద్యాశాఖ అధికారి 2 కే.శ్రీనివాసరావు హాజరై విద్యార్థులు చదువుతోపాటు మంచి బుద్ధులు అలవాట్లు కలిగి ఉజ్వలమైన భవిష్యత్తును అందిపుచ్చుకోవాలని తెలియజేశారు. విద్యా కమిటీ చైర్మన్ ఇల్లాకుల ప్రభాకర్ రావు, టిడిపి మండల యువత అధ్యక్షుడు దవల సింహాచలం ఉపాధ్యాయ బృందం, విద్యాశాఖ అధికారులు కలిసి ల్యాబ్ మరియు పుస్తక సమూహం, మౌలిక వసతులన్నీ పరిశీలించారు. గోనెపాడు జడ్పీ హైస్కూల్లో ప్రధానోపాధ్యాయులు మామిడి దామోదర్ రావు మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ కార్యదక్షతలతో విద్యాలయాల్లో వినూత్న కార్యక్రమాలు అమలు చేయడం జరుగుతుందన్నారు. విద్యార్థులు చదువుతోపాటు మంచి బుద్ధులు మంచి అలవాట్లును కలిగి ఉజ్వలమైన భవిష్యత్తును అందిపుచ్చుకోవాలని విద్య ఉన్నతాధికారుల సూచనల మేరకు విద్యాలయంలో సమావేశం ఆహ్లాదకరమైన వాతావరణంలో జరిగిందన్నారు. తదానంతరం సాంఘిక నృత్య కళా ప్రదర్శన, ఈ కార్యక్రమ రూపకల్పన నాటిక, వేమన, సుమతి, నీతి పద్యాల తాత్పర్యాలు విద్యార్థులచే అలపించారు. ఈ కార్యక్రమంలో హై స్కూల్ ఉపాధ్యాయులు, పంచాయతీ సర్పంచ్ బిర్లంగి నాగేశ్వరరావు, విద్యా కమిటీ చైర్మన్ మొదలవలస చంద్రశేఖర్ ఎస్ఎంసి సభ్యులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## విద్య ద్వారా సమాజంలో మార్పు



**జలుమూరు, డిసెంబర్ 5 ప్రభాతవార్త:** విద్య ద్వారానే సమాజంలో మార్పు వస్తుందని ఎంఈఓలు బమ్మిడి మాధరావు, ఎంవిఆర్ఎస్ ప్రసాదరావులు అన్నారు. ఈ మేరకు జలుమూరు కేజీబీవీ పాఠశాలలో విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశం 3.0 జరిగింది. ఈ సమావేశంలో మండల విద్యాశాఖ అధికారులు బమ్మిడి మాధవరావు, ఎం వి ఆర్ ఎస్ ప్రసాదరావు హాజరైనట్లు కేజీబీవీ ప్రిన్సిపాల్ ఏ.యశోద శుక్రవారం పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో విద్యా కమిటీ చైర్మన్ పి.లక్ష్మి, విద్యార్థులు,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## సీతాపురంలో ప్రత్యేక పారిశుద్ధ్యం



**సంతబొమ్మాళి, డిసెంబర్ 5 ప్రభాతవార్త** మండలంలోని హెచ్ఎన్ పేట గ్రామ పంచాయతీ పరిధిలోని సీతాపురం గ్రామంలో శుక్రవారం ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహించారు. పంచాయతీ కార్యదర్శి అనిల్ కుమార్ ఆధ్వర్యంలో పారిశుధ్య కార్మికులతో సీసీ డ్రైనేజీలో పేరుకుపోయిన పూడిక తొలగించారు. అలాగే వీధులను శుభ్రపరిచి మురికి కాలువల్లో చెత్తను తొలగించారు. అలాగే బ్లీచింగ్ పౌడర్ చల్లారు. ఈ సందర్భంగా చెత్తను వీధులలో పారవేయవద్దని గ్రామస్తులకు కార్యదర్శి సూచించారు.

## మండలంలో 102 ప్రభుత్వ పాఠశాలల్లో మెగా పీటీఎం 3.0



**కంచిలి, డిసెంబర్ 5 ప్రభాతవార్త** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఆదేశాల మేరకు కంచిలి మండలంలో 102 ప్రభుత్వ పాఠశాలల్లో శుక్రవారం మెగా పీటీఎం 3.0 సమావేశాలను నిర్వహించారు. ఈ సమావేశాల్లో ప్రభుత్వం ప్రాథమిక విద్యకు అందిస్తున్న తోడ్పాటు, ఆయా పాఠశాలల్లో అవలంభిస్తున్న పద్ధతులు, విద్యార్థుల ప్రగతి నివేదికలు ప్రదర్శించడం జరిగింది. జాడుపూడి కేజీబీవీలో నిర్వహించిన మెగా పీటీఎం 3.0 సమావేశానికి కంచిలి తహశీల్దార్ ఎన్.రమేష్, ఎంపీడీఓ వి.త్రినాధరావు, ఎంఈఓ 1 శివరాంప్రసాద్, డిప్యూటీ ఎంపీడీఓ బి.వీరభద్రస్వామి హాజరయ్యారు. ఈ సమాఏశంలో ఎంపీడీఓ, ఎంఈఓ, కెజిబివి ఎస్ఓ వాణి మాట్లాడుతూ ఈ మెగా పీటీఎం 3.0 సమావేశం ప్రాధాన్యతను తల్లిదండ్రులకు వివరించారు. అదేవిధంగా విద్యార్థులను ఉద్దేశించి ప్రభుత్వ పాఠశాలలో ప్రభుత్వం అందిస్తున్న సదుపాయాలను అందిపుచ్చుకుని తమ బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని వక్తలు సూచించారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలను తిలకించారు.

## మంచినీటి ప్రాజెక్టులను పాఠశాలలకు అంకితం చేసిన రిత్విక గోల్డ్




**ఇచ్ఛాపురం, డిసెంబర్ 5 ప్రభాతవార్త** ప్రముఖ రిత్విక గోల్డ్ ప్రైవేట్ లిమిటెడ్ ఆధ్వర్యంలో రెండు మంచినీటి ప్రాజెక్టులను ప్రభుత్వ పాఠశాలలకు అంకితం చేశారు. శ్రీనివాస జ్యూయలర్స్ ఫౌండర్ దివంగత పైడిశెట్టి రవికుమార్ జ్ఞాపకార్థం కార్పోరేట్ సోషల్ రెస్పాన్స్‌బులిటీ ప్రాజెక్ట్ కింద పురుషోత్తపురం ఏపీ మోడల్ స్కూల్‌లో బోర్‌వెల్ ప్రాజెక్టును నిర్మించారు. ఈ ప్రాజెక్ట్‌ను ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే బెందాళం అశోక్ ప్రారంభించారు. అలాగే ధర్మపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 250 లీటర్ల ఆర్ఓ వాటర్ ప్లాంట్‌ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పైడిశెట్టి పూర్ణిమ, పైడిశెట్టి దినేష్, పైడిశెట్టి స్నిగ్ధ, కె.బద్రినారాయణ సుబుద్ధి, ప్రిన్సిపాల్ వైకుంఠరావు, తహశీల్దార్ వెంకటరావు, ఎంఈఓ విశ్వనాథం, రెడ్డిక కార్పోరేషన్ చైర్మన్ కొండ శంకర్‌రెడ్డి, పట్టణ తెలుగుదేశం అధ్యక్షులు పత్రి తవిటయ్య, కౌన్సిలర్లు ఆశి లీలారాణి, తదితరులు పాల్గొన్నారు.

## అన్ని పాఠశాలల్లో మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్



**ఇచ్ఛాపురం, డిసెంబర్ 5 ప్రభాతవార్త** అన్ని ప్రభుత్వ మరియు ప్రైవేట్ పాఠశాలల్లో మెగా పేరెంట్స్ టీచర్ మీటింగ్ జరిగింది. మోడల్ స్కూల్‌లో ప్రిన్సిపాల్ వైకుంఠరావు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో విద్యా కమిటీ చైర్మన్ తిప్పన దుర్యోధనరెడ్డి పాల్గొన్నారు. టి.బరంపురం, కె.శాసనాం గ్రామాల్లో జరిగిన సమావేశాల్లో ఎంపీపీ బోర పుష్ప, పీఏసీఎస్ చైర్మన్ పెదిని బాబ్జీ సర్పంచ్ కారంగి త్రినాధరెడ్డి పాల్గొన్నారు. శాంతినికేతన్ ఇంగ్లీష్‌మీడియం స్కూల్‌లో స్కూల్ చైర్మన్ దక్కత కృష్ణమూర్తి రెడ్డి ఆధ్వర్యంలో విద్యార్థుల తల్లిదండ్రులకు పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పూరి, శంకర్ రోజా, తదితరులు పాల్గొన్నారు. ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో హెచ్ఎం సూర్యారావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో వైస్‌చైర్‌పర్సన్ ఉలాల భారతిదివ్య, జనసేన నాయకులు దాసరి రాజు, విద్యాకమిటీ చైర్మన్ ఆశి లత పాల్గొన్నారు. జ్ఞానభారతి ఇంగ్లీష్ మీడియం స్కూల్‌లో సెక్రటరీ జోహార్‌ఖాన్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ట్రస్టీ రమణమూర్తి, ప్రిన్సిపాల్ పండా, మేనేజర్ ప్రమోద్‌కుమార్ పాల్గొన్నారు. బాలుర జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ చింతాడ శరత్‌బాబు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో కాళ్ల శ్రీనివాస్ పాల్గొన్నారు. లాలాపేట పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో 21వ వార్డు కౌన్సిలర్ ప్రతినిధి కాళ్ల జయదేవ్ యాదవ్ పాల్గొన్నారు. ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ నవ్యశ్రీ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఎంపీడీఓ ప్రభాకరరావు, సుధాకర్ పాల్గొన్నారు.

## ఘనంగా మెగా పేరెంట్స్ టీచర్స్ 3.0 సమావేశం



**పాతపట్నం, డిసెంబర్ 5 ప్రభాతవార్త:** మండలంలోని తెంబూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మెగా పేరెంట్స్ 3.0 సమావేశం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, ఉపాధ్యాయు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బిజేపి కిషన్ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, పెద్దలక్ష్మీపురం సర్పంచ్ ప్రతినిధి అన్నెపు ఉమామహేశ్వరరావు, తెంబూరు సర్పంచ్ బెనియా వెంకటరమణ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థిని, విద్యార్థులకు ఉత్తమ విద్య, క్రమశిక్షణ, అత్యుత్తమ బోధన అందజేయాలన్నారు. స్కూల్‌లో జరిగిన వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు, పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు, సర్టిఫికెట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు చదువుల విశ్వనాథం, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## ఎలైట్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ లోగోను ఆవిష్కరించిన ఎమ్మెల్యే ఎన్ఇఆర్




**రణస్థలం, డిసెంబర్ 5 ప్రభాతవార్త** మండల కేంద్రం జే ఆర్ పురంలో 2026-27 విద్యా సంవత్సరం నుంచి నూతనంగా ఏర్పాటు చేయనున్న ఎలైట్ ఇంగ్లీష్ మీడియం స్కూల్‌కు సంబంధిచిన లోగోను ఎచ్చెర్ల ఎమ్మెల్యే నడుకుదిటి ఈశ్వరరావు శుక్రవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా స్కూల్ చైర్మన్, ఫౌండర్ యామాల తవిటయ్య (వైటీవీ)ని అభినందించారు. అనంతరం స్కూల్ చైర్మన్ తవిటయ్య మాట్లాడుతూ విద్యా రంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చి విద్యార్థుల ఉన్నత భవిష్యత్‌కు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ బాలి శ్రీనివాసరావు, బీసీ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ గురజాపు రాము తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో పలు పాఠశాలల్లో మెగా పీటీఎం 3.0 సమావేశాలు



**మెళయాపుట్టి, డిసెంబర్ 5 ప్రభాతవార్త:** రాష్ట్రవ్యాప్తంగా అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న మెగా పేరెంట్స్ డే 3.0 సమావేశాలలో భాగంగా ఎమ్మెల్యే మామిడి గోవిందరావు ఆదేశానుసారం మెళియాపుట్టి మండల కేంద్రంలో గల మండల పరిషత్ ఉన్నత పాఠశాల, నలంద ఎడ్యుకేషన్ సొసైటీ మరియు కేజీబీవీ పాఠశాల, గవర్నమెంట్ జూనియర్ కళాశాలలో మెగా పేరెంట్స్ డే సమావేశాలను సంబంధిత పాఠశాల ఉపాధ్యాయ సిబ్బంది విద్యార్థినీ విద్యార్థులు, వారి తల్లిదండ్రులు గ్రామ పెద్దలతో కలిసి అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించారు. ఈ పీటీఎం 3.0 సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులు చదువుకోవడానికి వీలుగా గతంలో ఎన్నడూ లేని విధంగా విద్య పట్ల అనేక నూతన సంస్కరణలను తీసుకుని వచ్చి విద్యార్థుల అభివృద్ధికి అన్ని విధాలుగా కృషి చేస్తుందని వివరించడం జరిగింది. మెళియాపుట్టి కేజీబీవీ పాఠశాల ఎస్ఓ రమ్య, ప్రధానోపాధ్యాయులు బి.గోవిందరావు, నలంద పబ్లిక్ స్కూల్ ప్రిన్సిపల్ జెజెఎస్ ప్రతాప్ మాస్టర్, మాజీ మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు అనపాన. రాజశేఖర్ రెడ్డి, సర్పంచ్ ప్రతినిధి రేఖాన వాసు, యువ టీడీపీ నాయకులు బస్వ పరమేశ్ రెడ్డి, ఎస్.ఎం.సి చైర్మన్ మల్లిపెద్ది శ్రావణి, వైస్ చైర్మన్ కోట నూకరాజు, మెళియాపుట్టి బూత్ కమిటీ కో కన్వీనర్ దుక్క శంకర్ రెడ్డి, గాలి రామకృష్ణ విద్యార్థులు, తల్లిదండ్రులు గ్రామ పెద్దలు ఉపాధ్యాయ సిబ్బంది తదితరులు పాల్గొని మెగా పేరెంట్స్ డే 3.0 కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## ఈ నెల 9న బడ్జెట్ సమావేశం

**వీరఘట్టం, డిసెంబరు 5 ప్రభాతవార్త** స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఈ నెల 9 వ తేదీ ఉదయం 10:30 గంటలకు ఎంపీపీ దమలపాటి వెంకటరమణనాయుడు అధ్యక్షతన మండల పరిషత్ బడ్జెట్ సమావేశాన్ని నిర్వహించనున్నట్లు ఎంపీడీవో బి.వెంకటరమణ తెలిపారు. ఈ సమావేశానికి జిల్లా మండల పరిషత్ సభ్యులు సర్పంచులు హాజరు కావాలని ఆయన కోరారు.

## విద్యాభివృద్ధికి కూటమి ప్రభుత్వం కృషి : మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ తమ్మినేని గీత



**ఆమదాలవలస, డిసెంబర్ 5 (ప్రభాతవార్త)** విద్యాభివృద్ధి కోసం కూటమి ప్రభుత్వం తగిన ప్రోత్సాహకాన్ని అందజేస్తుందని మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ తమ్మినేని గీత అన్నారు. ఆమదాలవలస ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రాంగణంలో శుక్రవారం కళాశాల ప్రిన్సిపాల్ శ్యాంసుందర్ అధ్యక్షతన మెగా పేరెంట్స్ 3.0 సమావేశాన్ని నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం ప్రతి విద్యార్థికి ప్రభుత్వం తల్లికి వందనం పథకం ద్వారా ప్రతి విద్యార్థికి 15 వేల రూపాయలు అందిస్తుందన్నారు. డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం కింద ప్రతిరోజు భోజనం అమలు చేస్తుందని, విద్యార్థిని విద్యార్థులకు ఉచితంగా పాఠ్యపుస్తకాలు, నోట్ పుస్తకాలు, రికార్డు మెటీరియల్, ఎంసెట్ ఎగ్జామ్‌కు కూడా ట్రైనింగ్ ఇవ్వడమే కాకుండా పుస్తకాలు కూడా ఇస్తుందని తెలిపారు. భవిష్యత్తులో ఇంకా మంచి మంచి పథకాలతో ముందుకు వస్తామని చెప్పారు. నేటి యువత చెడు దారిన పడకుండా వారి భవిష్యత్తును వారే చక్క దిద్దుకోవాలని, వీటికి కావలసిన పూర్తి సహాయ సహకారాలు ప్రభుత్వం, కళాశాల అధ్యాపకులు అందిస్తున్నారని అందరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కళాశాల ప్రాంగణంలో అమర్చిన సైన్స్ ఎగ్జిబిషన్, మెటీరియల్, బుక్స్, ల్యాబ్స్, వృత్తి విద్యా శిక్షణ కార్యక్రమాల ఫోటో స్టాల్ తల్లిదండ్రులు సందర్శించారు. అనంతరం పర్యావరణ పరిరక్షణ కోసం మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు పాల్గొన్నారు.

## రెల్లివీధి యువకుల ఏళ్ల నాటి 'రచ్చబండ' కల సాకారం చేసిన సర్పంచ్ కృష్ణవేణి



**కొత్తూరు, డిసెంబరు 5 ప్రభాతవార్త :** మండల కేంద్రంలోని కొత్తూరు పంచాయతీలోని రెల్లి వీధి యువత సుదీర్ఘ కాలంగా కోరుతున్న రచ్చబండ నిర్మాణంకు ఎట్టకేలకు శుక్రవారం శ్రీకారం చుట్టారు. రెల్లి వీధి యువకుల చిరకాల కలను గుర్తించిన సర్పంచ్ పడాల కృష్ణవేణి వెంటనే స్పందించి, పంచాయతీ నిధుల నుండి రూ.1.50 లక్షల వ్యయంతో నిర్మాణ పనులను లాంఛనంగా ప్రారంభించారు. రెల్లి వీధి యువకులు గత కొంతకాలంగా రచ్చబండ నిర్మాణం కోసం పలు మార్లు అధికారులు, స్థానిక, మండల నాయకులను కలిసి వినతులు సమర్పించారు. అయితే, సరైన స్పందన రాక నిరాశ చెందారు. యువత ఆవేదనను ప్రత్యక్షంగా తెలుసుకున్న సర్పంచ్ కృష్ణవేణి, వారి సమస్యను పరిష్కరించాలని తక్షణమే నిర్ణయం తీసుకున్నారు. రచ్చబండ నిర్మాణం పూర్తయితే గ్రామంలోని సామాజిక చర్చలకు, సమస్యల పరిష్కారానికి ఒక వేదిక ఏర్పడుతుందని స్థానికులు ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ ప్రతినిధి లోతుగెడ్డ జనార్దనరావు, యువ నాయకులు పప్పల కేశవరావుతో పాటు రెల్లి వీధికి చెందిన అనేక మంది యువకులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

## అమ్మవారికి శతమానం బహుకరణ



**పాతపట్నం, డిసెంబర్ 5 ప్రభాతవార్త:** ఉత్కళాంధ్రుల ఇలవేల్పు శ్రీ నీలమణి దుర్గా అమ్మవారికి పాతపట్నం మండలం గంగువాడ గ్రామానికి చెందిన సిరిపురం రామారావు, ఏకాసమ్మ దంపతులు మరియు వారి కుమారులు దివాకర్, గంగాధర్ కోడళ్ళు రాణి, దివ్య శుక్రవారం అమ్మవారికి సుమారు 03.210 మిల్లీ గ్రాముల (రూ.39,805లు) శతిమానం కానుకగా సమర్పించారు. అమ్మవారికి వస్తువులు, ముడుపులు ఇచ్చే భక్తులు సంబంధిత అధికారి దగ్గర రసీదు తీసుకోవాలని, అవి అమ్మవారికి చెందుతాయని ఆలయ కమిటీ చైర్మన్ అక్కంద్ర సన్యాసిరావు కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది సుధాకర్, భక్తులు రమేష్, మధు, తదితరులు పాల్గొన్నారు.

## బిజెపిలోకి విక్రమపురం సర్పంచ్ మహేష్?

### మంతనాలు జరిపిన జిల్లా అధ్యక్షులు శ్రీనివాసరావు




**వీరఘట్టం, డిసెంబరు 5, ప్రభాతవార్త** మండలంలోని విక్రమపురం గ్రామ సర్పంచ్ మాచర్ల మహేష్ బిజెపి పార్టీలోకి ఆహ్వానిస్తూ పార్వతీపురం మన్యం జిల్లా అధ్యక్షులు ద్వారపు రెడ్డి శ్రీనివాసరావు మంతనాలు జరిపారు. ఈ మేరకు శుక్రవారం సర్పంచ్ మహేష్ విక్రమపురంలోని స్వగృహానికి వెళ్లి పార్టీకి సంబంధించిన పలు విషయాలు ఆయనతో ప్రస్తావించి చర్చించారు. ఈ సందర్భంగా మీరు పార్టీలోకి వస్తే పార్టీ బలోపేతంతో పాటు ఈ ప్రాంతం కూడా ఎంతో అభివృద్ధి జరుగుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. మండలంలో ఎంతో పేరుగాంచిన వ్యక్తిగా, అందరి మన్ననలు పొందిన మంచి మనసున్న అందరివాడిగా ఉన్న మహేష్ పార్టీలోకి వస్తే ఈ ప్రాంతంలో బిజెపి పార్టీ ఎంతో పుంజుకుంటుంది అనడంలో ఎటువంటి సందేహం లేదు. మహేష్ బీజేపీ పార్టీలోకి వెళ్తారన్న దుమారం ఈ ప్రాంతంలో పెద్ద చర్చనీయాంశంగా మారింది. బిజెపి అధిష్టానం ఆహ్వానంతో మహేష్ బిజెపి పార్టీలోకి వెళ్తారా లేదా అన్నది మరి కొద్ది రోజుల్లో చిక్కుముడి వీడనున్నది.

## జేఆర్ పురం చెత్త సంపద కేంద్రాన్ని పరిశీలించిన డీపీఓ



**రణస్థలం, డిసెంబర్ 5 ప్రభాతవార్త** మండల కేంద్రం జే ఆర్ పురం చెత్త సంపద కేంద్రాన్ని శుక్రవారం జిల్లా పంచాయతీ అధికారి భారతి సౌజన్య సందర్శించారు. ఇంటింటికి వెళ్లి సేకరించిన చెత్తను సంపద కేంద్రం వద్ద వేరు చేసి తడి చెత్తను వర్మీ కంపోస్టుగా తయారు చేయాలని ఆమె సిబ్బందికి సూచించారు. ఈ పరిశీలనలో డీఎల్పీవో గోపి బాల, పంచాయతీ కార్యదర్శులు ఆదినారాయణ, లక్ష్మణరావు, శానిటేషన్ మేస్త్రి వి.పాణికుమార్ ఉన్నారు.

## నౌపడలో విద్యార్థుల క్రీడాభివృద్ధికి 'స్వరూప్' ఆర్థిక సాయం




**సంతబొమ్మాళి, డిసెంబర్ 5 ప్రభాతవార్త :** సంతబొమ్మాళి మండలం నౌపడ హై స్కూల్ విద్యార్థుల క్రీడాభివృద్ధి కోసం తెలుగుదేశం పార్టీ నాయకులు సుగ్గు శాంతి స్వరూప్ రెడ్డి 20000 రూపాయలు ఆర్థిక సాయం అందించారు. శుక్రవారం పాఠశాలలో జరిగిన మెగా పేరెంట్స్ కమిటీ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో బాగా రాణించాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు, గ్రామస్తులు, విద్యార్థులు ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు.

## ఆరోగ్య భద్రత పథకంపై సోషల్ మీడియాలో పుకార్లు

### అవి అవాస్తవాలు.. పోలీసు సంక్షేమ విభాగం

**హైదరాబాద్, డిసెంబరు 5, ప్రభాతవార్త:** పోలీసులకు లభిస్తున్న ఆరోగ్య భద్రతకు సంబంధించి సోషల్ మీడియాలో వస్తున్న పుకార్లన్నీ అవాస్తవాలని పోలీసు సంక్షేమ విభాగం తెలిపింది. ఈ మేరకు డిఎస్‌పి శ్రీనివాస్ రెడ్డి శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఆరోగ్య భద్రతలో భా గంగా ఇకముందు పోలీసులకు లభించే ఉచిత వైద్యం కేవలం నిమ్స్‌కే పరిమితని సోషల్ మీడియాలో వస్తున్న వార్తలు నిరాధారమని ఆయన తెలి పారు. కార్పొరేట్ ఆసుపత్రుల్లో ఇప్పుడున్నట్లుగా వైద్య సేవలు యథా ప్రకారం కొనసాగుతాయని ఆయన తెలిపారు. అంతకు మించిన వైద్యం అయి తే ఇప్పుడున్నట్లుగానే నిమ్స్‌లో వుంటాయని ఆయన వెల్లడించారు. దీంతో పాటు ప్రైవేటు ఆస్పత్రుల్లో వున్న ఏయిల్మెంట్స్ కవరేజ్‌లో లేని వాటికి కూడా నిమ్స్‌లో వైద్య సేవలు అందుతాయని డిఎస్‌పి తెలిపారు. పోలీసు అధికారులు కార్పొరేట్ ఆసుపత్రుల్లో ఐదు లక్షల నుంచి ఏడున్నర లక్షల రూపాయల వరకు చికిత్స పొందవచ్చని, వారి కుటుంబ సభ్యులకు లక్ష రూపాయల నుంచి రెండు లక్షల రూపాయల వరకు చికిత్స పొందవచ్చని ఆయన తెలిపారు. అంతకు మించిన సేవలు అయితే నిమ్స్‌లో ఉచితంగా పొందవచ్చని ఆయన తెలిపారు.

## ఎఐ ఎక్సలెన్స్ సెంటర్ ఏర్పాటుకు ఆస్ట్రేలియాతో కీలక ఒప్పందం

### ఐటి, పరిశ్రమల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు



**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, డిసెంబరు 5:** ఆస్ట్రేలియాకు చెందిన డీకిన్ యూనివర్సిటీ భాగస్వామ్యంతో రాష్ట్రంలో కృత్రిమ మేధకు సంబంధించిన సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌ను ఏర్పాటు చేయడానికి తెలంగాణా ప్రభుత్వం శుక్రవారం నాడు కీలక ఒప్పందం చేసుకుంది. దేశంలోనే ఈ తరహా నైపుణ్య శిక్షణ కేంద్రం (సెంటర్ ఆఫ్ ఎక్స లెన్స్) మొట్టమొదటిది. ఆస్ట్రేలియా అంతర్జాతీయ విద్యామంత్రి జూలియన్ హిల్ తో కలిసి సచివాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఐటీ, పరిశ్రమల మంత్రి దుద్దిళ్ల బాబు ఎంఒయు వివరాలను వెల్లడించారు. ఫ్యూచర్ సిటీలో ఏర్పాటు చేయనున్న ఏఐ యూనివర్సిటీలో ఈ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌ను నెలకొల్పనున్నట్లు శ్రీధర్ బాబు తెలిపారు. డికిన్ అప్లయిడ్ ఆర్టిఫిషియల్ ఇన్ స్టిట్యూట్ ఈ ఎక్సలెన్స్ సెంటర్‌ను రాష్ట్ర ప్రభుత్వంతో కలిసి నిర్వహిస్తుందని ఆయన వివరించారు. కాలేజిల నుంచి అకడమిక్ గ్రాడ్యుయేట్లను కాకుండా ప్రపంచ స్థాయి నైపుణ్యాలతో కూడిన ప్రతిభావంతులను తయారు చేయాలన్న లక్ష్యంతోనే ఆస్ట్రేలియా ప్రభుత్వంతో ఈ భాగస్వామ్య ఒప్పందం చేసుకున్నట్లు ఆయన చెప్పారు. విదేశీ విశ్వవిద్యాలయాలను రాష్ట్రానికి తీసుకురావడానికి సిఎం రేవంత్ రెడ్డి చేస్తున్న ప్రయత్నాల్లో భాగంగానే ఈ ఒప్పందం జరిగిందని ఆయన వెల్లడించారు. ప్రభుత్వ పాలన, ఆరోగ్యం, విద్య, ఐటీ, లైఫ్ సైన్సెస్, వ్యవసాయం, క్రిటికల్ మినరల్స్, రేర్ ఎర్త్ మెటల్స్ రంగాల్లో పరిశోధన, నైపుణ్య శిక్షణ అందజేయడానికి ఈ సెంటర్ ఎక్సలెన్స్ ఉపయోగపడుతుంది. డిజిటల్ ఇండియా భవిష్యత్తుకు తెలంగాణా ముఖ ద్వారం కానుందని శ్రీధర్ బాబు పేర్కొన్నారు. రాష్ట్రంలోని ప్రముఖ విద్యాసంస్థల్లో కూడా నైపుణ్య శిక్షణ ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఇటీవల ఆస్ట్రేలియాను సందర్శించిన సందర్భంగా డీకిన్ యూనివర్సిటీని రాష్ట్రంలో క్యాంపస్ ఏర్పాటు చేయాల్సిందిగా ఆహ్వానించాం. తెలంగాణాలో నూతన ఆవిష్కరణలకు అనుకూలమైన ఎకోసిస్టం ఉంది. దీనికి ఈ ఎక్సలెన్స్ సెంటర్ సేవలు మరింత ఉపయోగపడతాయి. ఇప్పటికే ఉద్యోగాల్లో ఉన్న వృత్తి నిపుణులకు తమ దేశంలో ఉన్నత స్థాయి నైపుణ్యాల్లో శిక్షణ అందించడానికి కూడా ఆస్ట్రేలియా అంగీకరించిందని తెలిపారు. ఎంఒయు కార్యక్రమంలో ప్రభుత్వ ఐటీ సలహాదారు ఐ. సాయికృష్ణ, ఆస్ట్రేలియా ప్రతినిధులు క్యామ్ గ్రీన్, కరేన్ సాండర్ కాక్, నథానియెల్ వెబ్, స్టీవెన్ బిడిల్, హిల్లరీ మెక్ గీచి, స్టీవెన్ కానోలీ, విక్రం సింగ్, ఐటీ శాఖ చీఫ్ స్ట్రాటెజిస్ట్ శ్రీకాంత్ లంకా తదితరులు పాల్గొన్నారు.

## అక్రమంగా నిర్బంధించిన ఒయు, కెయు విద్యార్థులను విడుదల చేయాలి

### సిపిఐ ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం

**హైదరాబాద్, డిసెంబరు 5, ప్రభాతవార్త:** మారేడుమిల్లి ఎన్‌కౌంటర్‌పై నిజ నిర్ధారణకు వెళ్లిన ఉస్మానియా, కాకతీయ యూనివర్సిటీ విద్యార్థులను అక్రమ నిర్బంధించారని.. వారిని వెంటనే విడుదల చేయాలని సిపిఐ ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం డిమాండ్ చేశారు. అక్రమంగా యూనివర్సిటీ విద్యార్థులను నిర్బంధించడాన్ని ఎమ్మెల్సీ తీవ్రంగా ఖండించారు. హైదరాబాదులో మీడియాతో మాట్లాడుతూ ప్రపంచంలో ఎక్కడ అన్యాయం జరిగినా ఉస్మానియా యూనివర్సిటీ విద్యార్థులు స్పందిస్తూనే ఉంటారని.. అదే విధంగా మారేడుమిల్లి ఎన్‌కౌంటర్‌పై వాస్తవాలను ప్రజలకు తెలియ జేయడం కోసం వారు ముందుగానే మావోయిస్టులకు, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రికి, ఆంధ్రప్రదేశ్ డీజీపీకి బహిరంగంగానే లేఖలు రాశారని సత్యం గుర్తు చేశారు. ఈ నేపథ్యంలోనే శుక్రవారం ఉదయం చింతూరు పోలీస్ స్టేషన్ పరిధిలో వారు వెళుతున్న వాహనాలను ఆపి విద్యార్థులను అల్లూరి సీతారామరాజు జిల్లా చింతూరు పోలీస్ స్టేషన్‌లో అక్రమంగా నిర్బంధించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్టు తెలిపారు. వెంటనే ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులను ఎలాంటి ఇబ్బందులకు గురిచేయకుండా విడుదల చేయాలని ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం డిమాండ్ చేశారు.

## ఉస్మానియా వర్సిటీ పనుల్లో విద్యార్థుల అభిప్రాయాలకు ప్రాధాన్యం

చారిత్రక భవనాలను రక్షిస్తూనే కొత్త భవనాల నిర్మాణం
నెలాఖరుకు అభివృద్ధి పనులపై తుదినిర్ణయం
పనులపై సమీక్షలో సిఎం రేవంత్‌రెడ్డి
10న వర్సిటీని సందర్శించనున్న ముఖ్యమంత్రి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, డిసెంబరు 5:** ఉస్మానియా యూనివర్సిటీలో (ఓయూ) చేపట్టనున్న అభివృద్ధి పనుల్లో విద్యార్థులు, బోధన సిబ్బంది అభిప్రాయాలకు ప్రాధాన్యం ఇవ్వాలని ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి సూచించారు. ఓయూ అభివృద్ధి పనులపై జూబ్లీహిల్స్‌లోని తన నివాసంలో ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి శుక్రవారం సమీక్ష నిర్వహించారు. ఉస్మానియా యూనివర్సిటీలో చేపట్టాల్సిన అభివృద్ధి పనులపై తొలుత అధికారులు సీఎంకు వివరించారు. అనంతరం పనులకు సంబంధించిన వివిధ మోడళ్ల పవర్‌పాయింట్‌ప్రజంటేషన్స్‌ను సీఎం వీక్షించారు. హాస్టల్ భవనాలు, రహదారులు, అకడమిక్ బ్లాక్స్, ఆడిటోరియం నిర్మాణాలకు సంబంధించి పలు మార్పులు చేర్పులను సీఎం సూచించారు. యూనివర్సిటీ పరిధిలోని అటవీ ప్రాంతంలో పనులకు అర్బన్ ఫారెస్ట్రీ నిధులు వినియోగించే అంశాన్ని పరిశీలించాలని అధికారులను సీఎం సూచించారు. యూనివర్సిటీ పరిధిలో ఇప్పటికే ఉన్న జలవనరుల సంరక్షిస్తూనే నూతన జలవనరుల ఏర్పాటుకు ఉన్న అవకాశాలను పరిశీలించాలని సీఎం సూచించారు. హాస్టల్, అకడమిక్ భవనాల నిర్మాణం విషయంలో వంద మంది విద్యార్థులుంటే అదనంగా మరో పది శాతం విద్యార్థులకు వసతులు ఉండేలా చూడాలని సీఎం తెలిపారు. విద్యార్థులు, సిబ్బంది భవిష్యత్తులో నూఎటువంటి అసౌకర్యానికి గురికాకుండా నిర్మాణాలుఉండాలనిసీఎం అన్నారు. ఉస్మానియాయూనివర్సిటీఅభివృద్ధిపనులకు సంబంధించి ఎంత మొత్తమైనా ఖర్చు చేసేందుకు వెనుకాడమనిముఖ్యమంత్రిఎ. రేవంత్ రెడ్డి తెలిపారు. యూనివర్సిటీ పరిధిలోని చారిత్రక, వారసత్వ భవనాలను సంరక్షించాలని సీఎం సూచించారు. చారిత్రక ప్రాధాన్యం లేని పురాతన భవనాలకుభారీ మొత్తాలు వెచ్చించి మరమ్మతులకు చేసే బదులు నూతన భవనాల నిర్మాణానికి ప్రాధాన్యం ఇవ్వాలని సీఎం సూచించారు. సైకిల్ ట్రాక్‌లు, వాకింగ్ పాత్‌లతో పాటు ప్రతి పనిపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని సీఎం తెలిపారు. ఉస్మానియా విద్యార్థుల పోరాట ప్రతిమను ప్రతిబింబించే చిహ్నాలు ఏర్పాటు చేయాలని సీఎం సూచించారు. ఉస్మానియా యూనివర్సిటీని ఈ నెల 10వ తేదీన సందర్శించనున్నట్లు సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. అకడమిక్ బ్లాక్‌లు, హాస్టళ్లను పరిశీలిస్తానని సీఎం తెలిపారు. యూనివర్సిటీ అభివృద్ధి పనులకు సంబంధించి విద్యార్థులు, బోధనా సిబ్బంది అభిప్రాయాలు స్వీకరించాలని సీఎం అధికారులకు సూచించారు. తొలుత అభివృద్ధి నమూనాలు వారి ముందుఉంచాలని.. తర్వాత వారి అభిప్రాయాలు తెలిపేందుకు డ్రాప్ బాక్స్‌లు ఏర్పాటు చేయడంతో పాటు ప్రత్యేక వెబ్‌సైట్‌ను ఏర్పాటు చేయాలని సీఎంసూచించారు. వారిఅభిప్రాయాలకు ప్రాధాన్యమిస్తూ ఈ నెలాఖరు నాటికి అభివృద్ధి ప్రణాళికలపై తుది నిర్ణయం ఖరారు కావాలని సీఎంతెలిపారు. సమీక్షలోముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు కేశవరావు, సీఎం ప్రత్యేక కార్యదర్శి అజిత్ రెడ్డి, విద్యా శాఖ ముఖ్య కార్యదర్శి యోగితా రాణా, సాంకేతిక విద్యా శాఖ కమిషనర్ శ్రీదేవసేన, ఉస్మానియా విశ్వ విద్యాలయం వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ మొలుగారం కుమార్, ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ కాశీం తదితరులు పాల్గొన్నారు.

## ఈగల్ పోలీసులకు పట్టుబడిన అంతర్రాష్ట్ర గంజాయి స్మగ్లర్లు

**హైదరాబాద్, డిసెంబరు 5, ప్రభాతవార్త:** ఈగల్ పోలీసులు రైళ్లలో జరిసిన ఆకస్మిక తనిఖీలలో రెండు వేర్వేరు ఘటనల్లో ముగ్గురు గంజాయి స్మగ్లర్లు పట్టుబడ్డారు. ఈ సందర్భంగా వీరి వద్ద నుంచి 11 కిలోల గంజాయిని జప్తు చేశారు. దీనికి సంబంధించిన వివరాలను ఈగల్ డైరెక్టర్ సందీప్ శాండిల్యా శుక్రవారం మీడియాకు వెల్లడించారు. ఒడిషాలోని గంజాం జిల్లాకు చెందిన మున్నా ప్రుస్టి, తికాష్ బారిక్ అనే ఇద్దరు అంతరాష్ట్ర గంజాయి స్మగ్లర్లు కోనార్క్ ఎక్స్‌ప్రెస్‌లో ఏడు కిలోల గంజాయిని తీసుకుని ఒడిషాలోని బహరంపూర్ నుంచి ముంబాయి వస్తుండగా సికింద్రాబాద్‌లో ఈగల్ పోలీసులు, రైల్వే పోలీసులతో కలిసి తనిఖీ నిర్వహించగా ఇద్దరు పట్టుబడ్డారు. వీరి వద్ద నుంచి ఏడు కిలోల గంజాయిని జప్తు చేశారు. ఇద్దరిని అరెస్టు చేసి కోర్టులో హాజరుపరిచి రిమాండుకు తరలించారు. ముంబయిలో గంజాయిని అమ్మేందుకు వీరిద్దరు ఒడిశా నుంచి తీసుకువెళుతు న్నట్లు తేలింది. వీరిద్దరు అంతరాష్ట్ర డ్రగ్స్ స్మగ్లర్లుగా తేలింది. వీరిపై ఇంతకుముందు కూడా అనేక కేసులున్నాయి. మరో ఘటనలో సికిందరాబాద్‌లోనే లోక్‌మాన్యతిలక్ ఎక్స్‌ప్రెస్‌లో ఈగల్, రైల్వే పోలీసుల తనిఖీలో మోహన్ కుమార్ విజయ్ అనే వ్యక్తి 1.1 కిలోల గంజాయిని తరలిస్తుండ గా పట్టుబడ్డాడు. ఇతను ఒడిశాలోని రాయగడ జిల్లా లక్ష్మీపూర్‌కు చెందిన వాడుగా తేలింది. పటాన్ చెరులో ఇతను ఉద్యోగం చేస్తున్నట్లు, తన సొంత అవసరాలకు గంజాయిని తరలిస్తున్నట్లు తేలింది. ఇతన్ని కూడా రిమాండుకు తరలించారు. కాగా డ్రగ్స్‌కు సంబంధించిన ఎలాంటి సమాచారమున్నా 8712671111 నంబర్‌కు తెలపాలని ఈగల్ డైరెక్టర్ సందీప్ శాండిల్య కోరారు.



విలేకర్ల సమావేశంలో మాట్లాడుతున్న ఉత్తర మండలం డిసిపి రష్మీపెరుమాల్, అడిషనల్ డిసిపి అశోక్ తదితరులు

## రూ. 4 కోట్ల హవాలా సొమ్ము స్వాధీనం

### ఇద్దరి నిందితుల అరెస్ట్

**హైదరాబాద్ (కంటోన్మెంట్), డిసెంబరు 5, ప్రభాతవార్త:** హవాలా సొమ్మును గుట్టు చప్పుడు కాకుండా రూ. 4 కోట్ల 5 లక్షలను కారులో తరలిస్తున్న ఓ హవాలా ముఠాను బోయిన్‌పల్లి పోలీసులు అరెస్టు చేశారు. ఈ సందర్భంగా శుక్రవారం సాయంత్రం ఉత్తర మండలం డిసిపి సాధనరష్మీ పెరుమాల్ ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ గుజరాత్‌కు చెందిన ప్రకాశ్ మోతీబాయ్ ప్రజాపతి (30), ప్రగ్నేస్ కీర్తిబాయ్ ప్రజాపతి(28) క్రేటా కారు నెం ఎం. హెచ్.49సీఎల్ 2496 డిక్కీలో, బ్యానెట్, సీట్లలో బయటకు కనిపించకుండా రూ.4 కోట్ల 5 లక్షలను అక్రమంగా తరలిస్తున్నారు. రూ. 50 లక్షలు ఇస్తే మరో రూ.10 లక్షల రూపాయలు ఆన్‌లైన్ ద్వారా అందిస్తానంటూ మోసం చేసి తప్పిం చుకుంటున్న గ్యాంగ్‌పై గత యేడాది డిసెంబర్‌లో బోయిన్‌పల్లి పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదు అయింది. ఓ వ్యాపారి తనకు అధిక డబ్బులు ఇస్తానని రూ.50 లక్షలతో ఉడాయించగా కిందటేడాది డిసెంబరులో బోయిన్‌పల్లి పోలీసులకు ఫిర్యాదు చేయగా అప్పట్లో కేసు నమోదు చేసుకొని వాహనాలను తనిఖీ చేస్తు న్నారు. ఆ ముఠా మహబూబ్‌నగర్‌లో ఉన్నట్లు గుర్తించారు. వెంటనే అక్కడి పోలీసులకు సమాచారం అందించారు. శుక్రవారం బోయిన్‌పల్లి చెక్‌పోస్టు వద్ద కార్లను తనిఖీ చేస్తుండగా ఆ కారులో రూ. 4 కోట్ల 5 లక్షలను గుర్తించారు. ఆ డబ్బును ఎక్కడి నుంచి తెస్తున్నారు. ఎక్కడికి చేరవేస్తున్నారని వివిధ కోణాల్లో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. అక్రమంగా డబ్బులు తరలిస్తున్న కారును, నగ దును పోలీసులు స్వాధీనం చేసుకొని నిందితులను అరెస్టు చేశారు. అధిక డబ్బు లు, అధికవడ్డీ ఇస్తామని మాయమాటలు చెప్పేవారి మాటలకు మోసపోకుండా ప్రజల అప్రమత్తంగా ఉండాలని డిసిపి రష్మీపెరుమాల్ విజ్ఞప్తి చేశారు.

## హైకోర్టుకు క్షమాపణలు: హైడ్రా కమిషనర్ రంగనాథ్

### బతుకమ్మకుంట కేసు విచారణ 18కి వాయిదా

**హైదరాబాద్, డిసెంబరు 5, ప్రభాతవార్త:** అంబర్‌పేటలో బతుకమ్మ కుంట కేసు విచారణకు శుక్రవారం హైడ్రా కమిషనర్ రంగనాథ్ హైకోర్టుకు హాజరయ్యారు..గత నెల 27న ఇదే కేసు విచారణకు ఎందుకు హాజరు కాలేకపోయోనో హైకోర్టుకు వివరించారు. బాచుపల్లి ప్రాంతంలో నివాస ప్రాంతాలు ముంపునకు గురైతే అక్కడకు వెళ్లాల్సి వచ్చిందని .. అందుకే హాజరు కాలేక పోయాననని కోర్టుకు క్షమాపణలు చెప్పారు. హైడ్రా కమిషనర్ వివరణను స్వీకరించినట్టు పేర్కొన్న హైకోర్టు తదుపరి విచారణకు కమిషనర్ హాజరు కావాల్సినవసరం లేదంటూ మినహాయింపును ఇచ్చింది. కోర్టు ఉత్తర్వుల ప్రకారం చెరువును హైడ్రా తవ్విందని చుట్టుపక్కల ప్రాంతాలు నీట మునిగే ప్రమాదముండడంతోనే బండ్ నిర్మించినట్టు స్పెషల్ జీపీ స్వరూప్ ఊరెళ్ల కోర్టుకు వివరణ ఇచ్చారు. ఇరుపక్షాల వాదనలు విన్న కోర్టు ఈ నెల 18కి విచారణను వాయిదా వేసింది.

**అసలేం జరిగిందంటే..**

ఈకేసుకు సంబంధించి. అంబర్‌పేటలోని బతుకమ్మకుంట పరిధిలోని ప్రైవేటు స్థలానికి సంబంధించి యథాతథస్థితిని కొనసాగించాలని జూన్ 12న ఇచ్చిన ఉత్తర్వులను ఉల్లంఘించిన హైడ్రా కమిషనర్ రంగనాథ్‌పై కోర్టు ధిక్కరణ కింద చర్యలు తీసుకోవాలంటూ అంబర్‌పేట్ బిఆర్ఎస్ ఇంచార్జ్ ఎడ్ల సుధాకర్‌రెడ్డి హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై అక్టోబరు 31న విచారించిన హైకోర్టు ధిక్కరణ చర్యలు ఎందుకు తీసుకోరాదో నవంబరు 27న వ్యక్తిగతంగా హాజరై వివరణ ఇవ్వాలంటూ హైడ్రా కమిషనర్‌కు ఆదేశాలు జారీ చేసింది. బాచుపల్లి ప్రాంతంలో నివాస ప్రాంతాలు ముంపునకు గురైనందున లక్కడ వెళ్లాల్సి వస్తున్నందున వ్యక్తిగతంగా హాజరు కాలేకపోతున్నానని మినహాయింపు నివ్వాలని హైకోర్టులో మధ్యంతర పిటిషన్ దాఖలు చేశారు.

## ఎసిబికి పట్టుబడిన అడిషనల్ కలెక్టర్

**హన్మకొండ బ్యూరో, డిసెంబరు 5, ప్రభాతవార్త:** హనుమకొండ జిల్లా కలెక్టరేట్‌లో గురువారం జరిగిన ఏసీబీ దాడుల్లో ముగ్గురిని అధికారులు రెడ్‌హ్యాడెడ్గా అదుపులోకి తీసుకున్నారు. పాఠశాల అనుమతులకు సంబంధించి రూపాయలు ఒక లక్ష లంచం డిమాండ్ చేసి, అందులో అరవై వేలు తీసుకుంటున్న సమయంలో జిల్లా అదనపు కలెక్టర్ వెంకటరెడ్డి (డిఈఓ ఇన్చార్జిగా కూడా పనిచేస్తున్నారు)ను వారి అదనపు కలెక్టర్ కార్యాలయంలోనే ఏసీబీ అధికారులు పట్టుకున్నారు. ఈ కేసులో విద్యాశాఖకు చెందిన ఇద్దరు సిబ్బంది గౌస్, మనోజ్ ను కూడా ఏసీబీ అదుపులోకి తీసుకుంది. ప్రస్తుతం ముగ్గురినీ ఏసీబీ అధికారులు కలెక్టరేట్లోని అదనపు కలెక్టర్ కార్యాలయంలో విచారిస్తున్నారు.

## 9లోపుగా ఆర్‌టిసిలో యూనియన్లను పునరుద్ధరించాలి

### ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి ఆర్‌టిసి ఎస్‌డబ్ల్యూయు లేఖ

**హైదరాబాద్, డిసెంబరు 5, ప్రభాతవార్త:** రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ(ఆర్‌టిసి) కార్మికులకు ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు ఈ నెల 9లోపుగా యూనియన్లను పునరుద్ధరించాలని ఆర్‌టిసి స్టాఫ్ అండ్ వర్కర్స్ యూనియన్(ఎస్‌డబ్ల్యూయూ) ఐన్‌టియుసి డిమాండ్ చేసింది. 9లోపుగా సమస్యను పరిష్కరించకపోతే ప్రజా పాలన సంబరాలను బహిష్కరిస్తామని దాంతోపాటు నిరవధిక నిరహార దీక్ష చేస్తామని యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొమిరెల్లి రాజిరెడ్డి స్పష్టం చేశారు. గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే ఆర్టీసీలో యూనియన్లను పునరుద్ధరణ చేస్తామని, ఆర్టీసీ కార్మికులను ప్రభుత్వంలో విలీనం ప్రక్రియ పూర్తి చేస్తామని, రాబోవు పి.ఆర్.సి.పరిధిలోకి టి.ఎస్.ఆర్.టి.సీ కార్మికులను చేరుస్తామని, పెండింగ్ బకాయిలను చెల్లిస్తామని, కాంగ్రెస్ పార్టీ అభయ హస్తం మేనిఫెస్టోలో పెట్టీ హామీ ఇచ్చిందని గుర్తు చేశారు. కాంగ్రేసు అధికారంలో రావడానికి ఆర్టీసీ కార్మికులు, వారి కుటుంబ సభ్యులు విశేష కృషి చేశారు. స్వయంగా తాను కేసిఆర్‌ను ఓడించాలనే కసితో ఉద్యోగం పోతుందని తెలిసి కూడా కాంగ్రేస్ పార్టీలో చేరి కాంగ్రెస్ పార్టీ గెలుపునకు జీప్ జాత ద్వారా వివిధ డిపోలు తిరిగి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపుకు కృషి చేశానని, ఆ తర్వాత ఏఐటీయూసీ అనుబంధ సంఘమైన ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ ప్రధాన కార్యదర్శి పదవికి, ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేసి ఐఎన్టీయుసీ అనుబంధ సంఘమైన స్టాఫ్ అండ్ వర్కర్స్ యూనియన్ లో తనతో పాటు వేలాది మంది కార్మికులను కూడా జాయిన్ చేయించానని రాజిరెడ్డి తెలిపారు.

## జూబ్లీహిల్స్ ఉపఎన్నికకు ఇసి ఖర్చుపై ఆడిటింగ్ చేయాలి

### చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్‌కు ఫోరం ఫర్ గుడ్ గవర్నెన్స్ లేఖ

**హైదరాబాద్, డిసెంబరు 5, ప్రభాతవార్త:** గత నెలలో జరిగిన జూబ్లీహిల్స్ శాసనసభ ఉప ఎన్నిక కోసం ఎన్నికల సంఘం ఐదు కోట్ల 91 లక్షల రూపాయలు ఖర్చు పెట్టడంపై ఆడిటింగ్ జరపాలని ఫోరం ఫర్ గుడ్ గవర్నెన్స్ డిమాండ్ చేసింది. సమస్యాత్మక ప్రాంతాలు లేని, అదనపు బలగాల తరలింపు అవకాశంలేని చోట ఇంత పెద్ద మొత్తంలో ఎందుకు ఖర్చు చేయాల్సి వచ్చిందనే దానిపై ఎన్నికల సంఘం ప్రజలకు సమాధానం చెప్పాలని ఫోరం ఫర్ గుడ్ గవర్నెన్స్ కోరింది. ఈ మేరకు సంస్థ కార్యదర్శి పద్మనాభ రెడ్డి రాష్ట్ర చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్‌కు శుక్రవారం లేఖ రాశారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక కోసం ఎన్నికల సంఘం చేసిన ఖర్చుపై సమాచార హక్కు చట్టం కింద వివరాలు తీసుకోగా రూ. 5.91 కోట్ల వ్యయం అయినట్లు తేలిందని ఆయన తెలిపారు. ఈ ఎన్నికల కోసం కొత్తగా సిబ్బందిని నియమించలేదని, ఇతర ప్రాంతాల నుంచి పోలీసులతోపాటు ఇతర విభాగాల సిబ్బందిని తరలించలేదని, ఈ సెగ్మెంట్‌లో సమస్యాత్మక ప్రాంతాలు కూడా లేవని, పారా మిలటరీ బలగాల మొహరింపు కూడా లేదని అటువంటి పరిస్థితుల్లో ఇంత పెద్దమొత్తంలో డబ్బులు ఎందుకు ఖర్చుచేయాల్సి వచ్చిందని పద్మనాభరెడ్డి ప్రశ్నించారు. ఎన్నికల కమిషన్ రాజ్యాంగబద్ధంగావున్న సంస్థ అయినప్పటికీ, ఎన్నికల కోసం ఆ సంస్థ చేసిన ఖర్చు చేసిన డబ్బులు తెలంగాణ ప్రజలు పన్నుల రూపంలో చెల్లించి నవని ఆయన గుర్తు చేశారు. ఈ నేపథ్యంలో దీనిపై పూర్తిస్థాయిలో ఆడిటింగ్ చేసి, అన్ని వివరాలు ప్రజలముందు పెట్టాలని, దీనిపై ప్రజలకున్న అనుమానాలను నివృత్తి చేయాలని పద్మనాభరెడ్డి రాష్ట్ర చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్‌ను కోరారు.

## గృహారుణదారులకు ఆర్బీఐ నిర్ణయం ఎంతో మేలు

### ఆర్బీఐ రెపోరేట్ల తగ్గింపుపై క్రెడాయ్ అధ్యక్ష కార్యదర్శులు జగన్నాథరావు, క్రాంతికిరణ్‌రెడ్డి





**హైదరాబాద్, డిసెంబరు 5: భారతీయ** రిజర్వుబ్యాంకు 25 బేసిస్ పాయింట్లరెపోరేటు తగ్గింపునిర్ణయాన్ని క్రెడాయ్‌ప్రతినిధులు స్వాగతించారు. ఆర్‌బిఐ నిర్ణయం వల్ల అందుబాటుధరల్లో పక్కా గృహాలు లభిస్తాయని, అలాగే గృహరుణాలపై వడ్డీరేట్లు తగ్గుతాయని వెల్లడించారు. ఓపెన్ మార్కెట్ ఆపరేషన్స్‌ద్వారా లక్షకోట్లను సమీకరించాలన్న నిర్ణయంతో హోం బయర్లకు ఎంతోమేలుచేస్తుందని క్రెడాయ్ అధ్యక్షుడు బి.జగన్నాథరావు పేర్కొన్నారు.నగరంలో సగటు ఇంటిఖరీదు 75 లక్షలుగా ఉందని, ఈమొత్తం రుణం 30 ఏళ్లపాటు కొనసాగితే కొనుగోలుదారులు వడ్డీరూపేణా రూ.4.76 లక్షలు ఆదా చేసుకోగలుగుతారని ఆయన అన్నారు. ఈ ఏడాదిలోనే 125 బేసిస్‌పాయింట్లను ఆర్‌బిఐ కుదించిందని దీనివల్ల 50 లక్షల రూపాయల రుణాలపై నెలకు రూ.800 నుంచి రూ.1000వరకూ ఆదా కలుగుతుందని ఆయన అన్నారు. అలాగే క్రెడాయ్ కార్యదర్శి క్రాంతికిరణ్‌రెడ్డి మాట్లాడుతూ తక్కువ వడ్డీరేట్లు నిర్ణయం వల్ల ఇళ్ల కొనుగోలు దారుల్లో కొనుగోలుశక్తిని పెంచుతుందని అంతేకాకుండా బయ్యర్లు భారీ మొత్తం రుణాలు తీసుకునేందుకు ముందుకువస్తారనితద్వారా గృహకొనుగోళ్ల రంగం మరింత పటిష్టం కావడంతోపాటు ప్రజల్లో కొనుగోలుశక్తిని కూడా పెంచుతుందని క్రాంతికిరణ్‌రెడ్డి అన్నారు ఈఎంఐల భారం తగ్గుతుందని, ప్రీమియం లోకేషన్లలో మంచి నాణ్యతాప్రమాణాలతో నిర్మించే ఇళ్లను కొనుగోలుచేసుకోగలుగుతారని నరకాంతికిరణ్ అంచనావేసారు.

## కెటిఆర్‌ది విషపూరితమైన ఆలోచన

### హిల్ట్ పాలసీపై కెటిఆర్ వ్యాఖ్యలకు మంత్రి పొంగులేటి కౌంటర్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, డిసెంబరు 5:** హిల్ట్ పాలసీపై బిఆర్ఎస్ విమర్శలను మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తిప్పికొట్టారు. శుక్రవారం సచివాలయంలో జరిగిన పాత్రికేయుల సమావేశంలో హిల్ట్ పాలసీపై బిఆర్ఎస్ ఆరోపణలపై విలేకరులు అడిగిన పలు ప్రశ్నలకు మంత్రి పొంగులేటి సమాధానమిచ్చారు. హిల్ట్ పాలసీలో రెండు అంశాలు బిఆర్ఎస్ పాలనలో వచ్చినవే, ఆ ఫైల్‌పై మంత్రిగా కేటీఆర్ సంతకం చేసిన సంగతి మరిచారా? గత ప్రభుత్వంలో కోకాపేట, నియోపోలిస్ ప్లాట్లు వేలం వేశారు, హిల్ట్‌ను దోపిడీ పాలసీ అంటున్న కేటీఆర్‌కు ఇవి గుర్తులేవా? ఓఆర్ఆర్ నిర్వహణను కూడా వేలం వేశారు. అయ్య ముఖ్యమంత్రిగా కొడుకు పరిశ్రమల శాఖ మంత్రిగా కావలసిన వారి దగ్గర ముడుపులు తీసుకొని భూములను కన్వర్షన్ చేశారు. ప్రభుత్వ భూములు వేలం వేశారు. పరోక్షంగా, ప్రత్యక్షంగా వేలాది ఎకరాలు వేలం వేశారు. ఆనాడు కాంగ్రెస్ ప్రభుత్వం ఎల్‌బి నగర్‌లోని దాదాపు 40 ఎకరాల స్థలాన్ని పివి రాజు ఫార్మా కంపెనీకి లీజుకు ఇవ్వడం జరిగింది. అక్కడ కెమికల్ ఫ్యాక్టరీ తోటి భూగర్భ జలాలు కలుషితం అవుతున్నాయని అక్కడి ప్రజలు ఆందోళన కూడా చేశారు. ఈ కెమికల్ ఇండస్ట్రీని రెసిడెన్షియల్ జోన్‌గా మార్చింది బిఆర్ఎస్ కాదా? ఈ ఫైలుపై అయ్య కొడుకులు సంతకాలు చేయలేదా? ఏ పాలసీతో ఈ కన్వర్షన్ చేశారు. ఐడిపిఎల్ లో కూడా ఇదే విధంగా చేశారు. కేటీఆర్ కడుపునిండా విషమేఉంది. విషం కక్కడానికి కూడా ఒక హద్దు, అదుపు, పద్ధతి ఉంటుంది. కేటీఆర్ ది కడుపుమంట. విషపూరితమైన ఆలోచన. హిల్ట్ పాలసీపై బిజేపీ, బిఆర్ఎస్‌ది ఒకే డ్రామా. స్క్రిప్ట్ రాసేది ఒకరు. డెలివరీ చేసేది మరొకరు అని వ్యాఖ్యానించారు.

**నా కొడుకు తప్పు చేస్తే శిక్ష తప్పదు: మంత్రి పొంగులేటి**

తప్పు చేస్తే తన కుమారుడైనా శిక్షకు అర్హుడేనని, చట్టం ముందు అందరూ సమానమేనని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి స్పష్టం చేశారు. తన కుటుంబానికి చెందిన రాఘవ కన్‌స్ట్రక్షన్స్ సంస్థపై నమోదైన భూ వివాదం కేసుకు సంబం ధించి ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. కొంతకాలం క్రితం,ప్రైవేట్ వ్యక్తులకు చెందిన భూమిలోకి జేసీబీలతో ప్రవేశించిన కూల్చివేతలకు పాల్పడ్డారనే ఆరోపణలతో రాఘవ కన్‌స్ట్రక్షన్స్‌పై బాధితులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. సాక్ష్యాధారాలతో కూడిన ఫిర్యాదు ఆధారంగా పోలీసులు దాడి,దౌర్జన్యం కింద కేసు నమోదు చేశారు.



సిఎం ప్రజావాణిలో దరఖాస్తులు స్వీకరిస్తున్న డా.చిన్నారెడ్డి దివ్య

## సిఎం ప్రజావాణికి అందిన దరఖాస్తులు 367

**హైదరాబాద్(బేగంపేట), డిసెంబరు 5, ప్రభాతవార్త:** మహాత్మా జ్యోతిబా ఫూలే ప్రజా భవన్‌లో శుక్రవారం నిర్వహించిన సిఎం ప్రజావాణికార్యక్రమంలో మొత్తం 367 దరఖాస్తులు అందాయి. వీటిలో పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖకు సంబంధించి 144 దరఖాస్తులు, రెవెన్యూ శాఖకు సంబంధించి 23 దరఖా స్తులు, ఇందిరమ్మ ఇళ్ల కోసం 83 దరఖాస్తులు, మున్సిపల్ శాఖకు సంబంధించి 18 దరఖాస్తులు, పౌర సరఫరా శాఖకు సంబంధించి 30 దరఖాస్తులు వచ్చాయి. ఇతర శాఖలకు సంబంధించి 69 దరఖాస్తులు అందినట్లు అధికారులు తెలిపారు. సిఎం ప్రజావాణి ఇన్‌చార్జి రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ ఛైర్మన్ డా.జీ.చిన్నారెడ్డి, స్టేట్ నోడల్ అధికారి దివ్య దేవరాజన్ దరఖాస్తులు స్వీకరించి ప్రజల సమస్యలు విని సంబంధిత అధికారులతో ఫోన్‌లో మాట్లాడి పలు సమస్యలు పరిష్కరించారు.

**త్వరలో గ్రూప్-3 అభ్యర్థులకు పోస్టింగ్స్..**

పోటీ పరీక్షల ద్వారా రాష్ట్రవ్యాప్తంగా ఎంపికైన 1,388 మంది పబ్లిక్ సర్వీస్ కమీషన్ గ్రూప్-3 అభ్యర్థులకు త్వరలో పోస్టింగ్స్ ఇవ్వనున్నట్లు రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ ఛైర్మన్ డా.జీ.చిన్నారెడ్డి తెలిపారు. శుక్రవారం మహాత్మా జ్యోతిబా పూలే ప్రజాభవన్‌లో జరిగిన సీఎం ప్రజాభవన్‌కు పెద్ద ఎత్తున గ్రూప్-3 అభ్యర్థులు తరలి వచ్చారు. తమకు పోస్టింగ్స్ త్వరగా ఇప్పించాలని కోరారు.

## ఇన్‌సర్వీస్ ఉపాధ్యాయులకు టెట్ నుంచి మినహాయింపు ఇవ్వాలి

### 10న ఢిల్లీలో ఉపాధ్యాయ సంఘాలతో ఎస్‌టిఎఫ్‌ఐ రౌండ్‌టేబుల్ సమావేశం

**హైదరాబాద్, డిసెంబరు 5, ప్రభాతవార్త:** ఇన్‌సర్వీస్ ఉపాధ్యాయులకు టెట్ నుంచి మినహాయింపు ఇవ్వాలని స్కూల్ టీచర్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా(ఎస్‌టిఎఫ్‌ఐ) డిమాండ్ చేసింది. ఇదే అంశంపై ఈ నెల 10న ఢిల్లీలో ఉపాధ్యాయ సంఘాలతో రౌండ్‌టేబుల్ సమావేశం నిర్వహించనున్నట్టు సంఘం జాతీయ అధ్యక్షుడు సిఎన్ భార్తి, జాతీయ ప్రధాన కార్యదర్శి చావ రవి తెలిపారు. సర్వీసులో ఉన్న ఉపాధ్యాయులకు ఉపాధ్యాయ అర్హత పరీక్షను తప్పనిసరి చేస్తూ సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు నేపథ్యంలో సీనియర్ ఉపాధ్యాయుల ఉద్యోగాల రక్షణతోపాటు విద్యా రంగంలో సంక్షోభం నివారణకు కేంద్ర ప్రభుత్వం తీసు కోవాల్సిన చర్యలపై చర్చించి తగిన ఐక్య కార్యాచరణను రూపొందించనున్నట్టు తెలిపారు. ఈ నెల 10న ఉదయం 11 గంటలకు న్యూఢిల్లీ రైల్వే స్టేషన్ సమీపంలోని హెచ్‌కెఎస్ సూర్జిత్ భవన్ నందు జాతీయ స్థాయి ఉపాధ్యాయ సంఘా లతో రౌండ్‌టేబుల్ సమావేశం ఏర్పాటు చేస్తున్నట్టు తెలిపారు.

ఉద్యోగ విరమణకు 5 సంవత్స రాల పైబడిన సర్వీసు ఉన్న ఉపాధ్యాయులందరూ రెండేళ్లలో టెట్ ఉత్తీర్ణులు కావాలని లేదా ఉద్యోగాలనుండి తొలగించాలని సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు కారణంగా దేశవ్యాప్తంగా 25 లక్షల మంది ఉపాధ్యాయుల ఉద్యోగాలకు ముప్పు ఏర్పడిందన్నారు.

ఇంత పెద్ద సంఖ్యలో ఉపాధ్యా యులను తొలగిస్తే ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యా యుల కొరతతో విద్యారంగంలో తీవ్రమైన సంక్షోభం ఏర్పడుతుందన్నారు. జాతీయ స్థాయిలో పని చేస్తున్న అన్ని ఉపాధ్యాయ సంఘాల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులతో టెట్‌సమస్యపై చర్చించి ఏకాభిప్రాయం ద్వారా తదుపరి కార్యాచరణను రూపొందించే దిశగా రౌండ్‌టేబుల్ సమావేశం నిర్వహిస్తున్నామన్నారు.

# చీరెకి తోడు.. వెచ్చని బ్లౌజ్!



ఉన్నపళంగా చలి చుట్టు ముట్టేసింది. చలికోటులోనో, వెచ్చగా దుప్పటిలోనో దాక్కోవాలి అనిపిస్తోంది కదూ! ఓవైపు వేడుకలు, మరోవైపు ఉంటాయి పెళ్లి పిలుపులు...

కొన్నింటిని దాటవేసినా తప్పనిసరివి అంటూ కొన్ని అక్కడికి ఏ స్వెటర్లోనో శాలువా కప్పుకొనో ఏం వెళతాం? పైగా ముఖ్యమైన వేడుకలంటే చీర కట్టేయాల్సిందే! అబ్బబ్బా ఎన్ని తిప్పలో. అందుకె శీతకాలంలో వేడుకలు మనకి పెద్ద సవాలులా తోస్తాయి. స్టైలిష్ లుక్ ఇస్తూనే మేనికి వెచ్చదనాన్ని ఇస్తే ఎంత బాగుంటుందో కదా! అయితే 'ఉలెన్ బ్లౌజ్'లకు ఓటేయండి లంగాఓణీ, లెహెంగా, చీర... వేటికైనా ఇవి చక్కగా నప్పుతాయి.

ఫ్యాషన్ ఫ్యాషన్



# గ్రామీణ విద్యార్థులకు టెక్నాలజీపై ఆసక్తి..



ప్రపంచమంతా టెక్నాలజీ దిశగా పరుగెడుతోంది. కానీ ఇప్పటికీ గ్రామీణ ప్రాంతాల విద్యార్థులకు దాని ఓనమాలూ తెలియకపోవడం గమనించింది నయనాలఅశ్రిత. అందుకే 'ఆత్మీయ క్లబ్' ప్రారంభించి వారికి సాయపడుతోంది.

అశ్రిత వాళ్లది డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసిమ జిల్లాలోని మామిడికుదురు. అమ్మా నాన్నలు బిందుప్రియ, వెంకట్ సాఫ్ట్‌వేర్ ఇంజినీర్లు. వీళ్ల కుటుంబం అమెరికాలో స్థిరపడింది. ప్రస్తుతం టెన్త్ గ్రేడ్ చేదువుతోంది అశ్రిత. తమ గర్ల్ స్కౌట్ హార్ట్ ఆఫ్ న్యూజెర్సీలో సభ్యురాలు. ఒకరకంగా ఇది మన ఎన్‌సిసి లాంటిదే. దీనిలో బ్రౌన్, సిల్వర్, గోల్డ్ అనే 3 దశలుంటాయి. వీటిలో భాగంగా విద్యార్థులు కొన్ని ప్రాజెక్టులు చేయాలి. అయితే వీళ్ల ప్రమేయం లేకుండా అవి కొనసాగేలానూ చూడాలి. అలా అశ్రిత తన అయిదో తరగతిలో పార్కులో 'లిటిల్ లైబ్రరీ' ప్రారంభించింది. పార్క్‌కి వెళ్లినవారు అందు లోని పుస్తకాలను చదువుకోవచ్చు. వెళ్లేట ప్పుడు తిరిగి పెట్టేయాలి. ఎవరైనా ఇంట్లో పనికిరాని పుస్తకాలనూ అక్కడ పెట్టొచ్చు. రెండో ప్రాజెక్టుగా అరుదైన పక్షి రకాలకు గూళ్లు కట్టించి ఇచ్చింది. వాటి నిర్వహణ బాధ్యత స్థానిక మున్సిపల్ సంస్థ తీసుకునేలా చేసింది.

ఇవి రెండూ బృందంతో కలిసి చేసింది.

మూడో దాన్ని ఒంటరిగా, అంతర్జాతీయ స్థాయిలో చేయాలి. అశ్రితకి రోబోటిక్స్ అంటే ఇష్టం నాలుగో తరగతి నుంచే సంబంధత కోర్సులు చదువుతోంది. అలాంటిది భారత్‌లోని గ్రామీణ విద్యార్థులకు హైస్కూలు స్థాయికి చేరినా పరిచయం కాకపోవడం అశ్రితను ఆశ్చర్యపరిచింది. అందుకే వాళ్లకు దాన్ని పరిచయం చేయాలన్న ఉద్దేశంతో 'ఆత్మీయ కోడ్ క్లబ్' ప్రారంభించింది. దీన్నే తన గోల్డ్ అవార్డు ప్రాజెక్టుగానూ మార్చుకుంది. తన ఆలోచనను గర్ల్ స్కౌట్‌తో పంచుకుని అంగీకారాన్నీ అందుకుంది. దీనికోసం కొందరు వలంటీర్లను నియమించుకుంది. సంకురాత్రి, ఆత్మీయ ఒక యూకె ఆధారిత ఎన్‌జిఓలతో ఒప్పందం చేసుకుంది. వాళ్ల తరగతులకు అవసరమైన సామగ్రితోపాటు కొన్ని నిధుల్నీ అందించారు. వాటతో రోబోటిక్ కిట్స్‌ని సమకూర్చింది. కాకినాడలోని పెనుమర్తిలో ఒక పాఠశాలను ఎంచుకుని.. ఇటీవల అక్కడి విద్యార్థులకు రోబోటిక్స్‌పై అవగాహన, వాటి గురించి నేర్చుకోవడం ద్వారా వచ్చే ఉద్యోగావకాశాలు వంటివాటిపై తరగతులు తీసుకుంది. ఆసక్తి ఉన్న 8,9,10 తరగతుల విద్యార్థులను ఎంపిక చేసి, వారానికి రెండు చొప్పున ఆన్‌లైన్ తరగతులు తీసుకుంటోంది. భారత్‌కి వచ్చే ముందే నేను సొంతంగా కొన్ని ప్రొటోటైప్‌లను



చేసుకుని తీసు కొచ్చా. అవి ఇక్కడి విద్యార్థులని ఆకర్షించాయి. తరగుతుల్లో భాగంగా ఒకరోజు కాన్సెప్టు చెబుతాం. వారం చివర్లో దాని ఆధారంగా నచ్చిన ప్రాజెక్టు చేసి చూపించేలా ప్రోత్స హిస్తున్నాం. ఇందుకు కావాల్సిన రోబోటిక్ కిట్‌లనీ అందించాం. గ్రామీణ విద్యార్థులకూ టెక్నాలజీపై ఆసక్తి కలగాలన్నదే నా తాపత్రయం' అంటోంది అశ్రిత. ◻

# గోవిందుని భజించు!

ఆదిశంకరాచార్యుల వారిని సాక్షాత్తు పరమేశ్వరుడే అంటారు. భజగోవిందం లో అద్భుత తాత్విక సూత్రాలను అందరికీ అర్థమయ్యేలా చెప్పారాయన. ఆ శ్లోకాల్లో కొన్ని ముఖ్యాంశాలను గుర్తుచేసుకుందాం.. అవసాన కాలంలో నీ వ్యాకరణ సూత్రాలు నిన్ను రక్షించలేవని గ్రహించి, గోవిందుణ్ణి భజించు మూర్ఖుడా! అంటూ ఒక వ్యాకరణ పండితుడికి శంకరులు చేసిన హితోపదేశం అమూల్యమైంది. దేహంలో ఊపిరి ఉన్నంత వరకు నీ యోగక్షేమాలు తెలుసుకుంటారు. తర్వాత చెంతకు చేరారు. సంపాదించే శక్తి ఉన్నంతవరకూ అంతా బాగానే చూస్తారు. తర్వాత ఆ గౌరవం ఉండదు. కనుక ధనంపై ఆశ వదిలేసి సదాలోచనలకు చోటివ్వు ఇంకా డబ్బు కావాలంటూ అత్యాశపడకు. ధనం గొప్పదని ఎన్నడూ తలవకు. దానివల్ల ఏ మాత్రమూ సుఖం ఉండదు. ధనికులకు కన్న కొడుకును చూసినా భయంగానే ఉంటుంది.



మనసులోని మాలిన్యాలను తొలగించే గోవిందుణ్ణి భజించు శరీరాన్ని చూసుకుని మోహానికి లోనవకు. అది కేవలం నెత్తుటితో నిండిన మాంసపుముద్ద. జనమంతా రోగపీడితులై, దేహాభిమానం విడిచిపెట్టకుండా దుఃఖంలో పడి కొట్టుకుపోతున్నారే కానీ సుఖపడేవారు ఎవరూ లేరు. వయసు పెరిగే కొద్దీ బంధాలు పెరుగుతాయి. రాత్రి, పగలు, శిశిరం, వసంతం.. ఒకదాని వెంట ఒకటిగా కాలచక్రం పరిభ్రమిస్తూనే ఉంటుంది. ఆశ అనే పెనుగాలి నిన్ను సంసారబంధంలోకి ఈడ్చుకెళ్తుంది. కర్మలు, బంధాల నుంచి విముక్తం అయ్యేందుకు గోవిందుని భజించు అంటూ ఆశామోహాలను వివరించారు. బాల్యంలో ఆటలు, యవ్వనంలో స్త్రీవ్యామోహం, వృద్ధాప్యంలో వ్యాకులం ఇలా ప్రతి దశలోనూ లౌకిక విషయాలే తప్ప పరమాత్మునిపై ఆసక్తి ఉండదు. బ్రహ్మ జ్ఞానం కలిగించే గోవిందుని స్మరించు అంటూ మాయాప్రపంచం గురించి తెలియజేసారు. ◻

# కొబ్బరి పీచు పారేస్తున్నారా?

కొబ్బరికాయలతోపాటే వచ్చే పీచుని పారేస్తున్నారా? పాత్రలు తోమడానికి స్టీల్ స్క్రబ్బర్ కన్నా కొబ్బరి మీచు సౌకర్యంగా ఉంటుంది. ప్లాస్టిక్ స్క్రబ్బర్‌తో పోలిస్తే పర్యావరణహితం కూడా.

- ఇత్తడి పాత్రలో కొబ్బరి పీచును ప్రొట్టులా చేసి వేసి అందులో కొద్దిగా కర్పూరం వేసి మండిస్తే ఇంట్లో దుదర్వా సనలు దూరమవుతాయి. దోమల బెడద కూడా ఉండదు.
- నరిసిన జుట్టుకు ఇది డైలా కూడా ఉపయోగపడుతుంది. ఒక పాత్రలో కొబ్బరి పీచు వేసి నల్లగా మరేంతవరకూ వేయించుకోవాలి. తర్వాత దాన్ని మెత్తగా పొడిగా చేసుకుని అందులో కొబ్బరి నూనె ఆవనూనె వేసి ప్లేస్ట్‌గా చేసుకుని రంగు మారుతుంది.
- కొంతమంది ఆర్థరైటిస్ కారణంగా బాధపడుతుంటారు. అలాంటి వారికి కొబ్బరి ఔషధంలా పనిచేస్తుంది. ఈ పీచుతో టీ తయారు చేసుకొని తాగడం వల్ల దీనిలో ఇన్‌ప్లమేటరీ గుణాలు నొప్పులను నయం చేస్తాయి. ◻



# చెంచలాకు ప్రయోజనం

ఆరోగ్య భాగ్యం



డాక్టర్ కె.ఉమాదేవి
తిరుపతి

ఇది తేమగల ప్రాంతాల్లో, బీడు భూముల్లో పొలం గట్ల వెంట వాటంతట అదే పెరగడం వల్ల గ్రామీణ ప్రాంతాల్లో ఎక్కువగా పెరగడం వల్ల వీటిని గ్రామీణ ఆహారంగా ఉపయోగిస్తారు. ఇది అనేక ఔషధ గుణాలు కల్గిన కలుపు మొక్క దీన్ని కలుపు మొక్కగా భావించి చాలా మంది పీకి పారేస్తుంటారు. దీనిలో ఔషధ గుణాలెక్కువగా ఉండడం వల్ల సర్వ ఔషధిగా సంప్రదాయ వైద్యంలో ఉపయోగిస్తారు. వీటిని ప్రత్యేకంగా ఎవరూ పెంచరు. వర్షాకాలంలో దానంతట అదే ఎక్కువగా పెరుగుతుంది. ఈ సన్నని ఏకవార్షిక మొక్క చూడడానికి తోటకూరలాగా ఉండి పింక్ కలర్ పూలు, గింజలతో ఉండడం వల్ల దీన్ని ఫాల్స్ అనురాంథస్ అంటారు. దీని పూల మకరంధాన్ని పిల్లలు ఆడుకోవడానికి నోట్లో పెట్టుకోని పీలుస్తారు. ఇది ఇండియా, ఇండోనేషియా, ఆఫ్రికా మలేసియా, ఆసియా దేశాల్లో 8,000 సంవత్సరాలకు పూర్వమే ఉండే పురాతన సూపర్ పంట అని చెప్పాలి. మనల్ని రక్షించే మొక్కగా గుర్తించి దీని గుండ్రని బూడిద రంగు విత్తనాలతో ఉష్ణమండల దేశాల్లో సాగుచేయడమైంది. దీన్ని కరువు ప్రాంతాల్లో వాడే పౌష్టికాహార మొక్కగా గుర్తించడమైంది. దీన్ని కరువు మొక్క అని పిలుస్తారు. ఇది ఆషాడమాసంలో సెప్టెంబర్ నుండి డిసెంబరు వరకు దొరికే బహు ముఖ ఔషధ మొక్క. ఇది అడవుల్లో అరణ్యాల్లో, కొండప్రాంతాల్లో గింజనులు, జానపదులు, గ్రామీణులు ఎక్కువగా వాడే ఆకుకూర. ఇది ఎండాకాలంలో కాయకష్టం చేసేవారి శరీరంలో ఉన్న వేడిని తగ్గించి చలువ చేసే శీతలీకరణి అని చెప్పవచ్చు శరీర ఉష్ణోగ్రతని న్యూట్రలైజ్ చేసి అవయవాల్ని ఉత్తేజం చేసే పెద్దలకూర అని చెప్పాలి.

దీన్ని చెంచలాకు, చెంచలి. చెంపలాకు, చెంచలిసొప్పు, కట్టుచీర, కుంజర్, అరణ్య, అరణ్యవస్తుక, చుక్రికాంచం, కురంజర, కరిగాంధారి, లాట్‌మహర్మై, గెట్నా, కెకనీ, తుయిల్‌కీర్తె, కుణాన్, లతావకారి, కంజారో, తాండులా, కుంరదా, కబరి, లోలరు లేస్వా, ఘుంద్రో, తొయ్యకిరాయి అని వివిధ ప్రాంతాల్లో వివిధ పేర్లతో పిలుస్తారు. దీని శాస్త్రనఈ తయనామం డిగేరా మూరియకాటా. ఇది అనురాంథేసి ఫ్యామిలీకి చెందినది. 75 జాతుల రకాల్లో ఇది ఒకటి అమరాంథస్ అంటే వాడిపోని పువ్వు అని అర్థం, దీన్ని ఆహారంలో ఒక భాగంగా తీసుకుంటే ఏలాంటి రోగాలు లేకుండా 100 ఏళ్ళు జీవించవచ్చని గ్రామీణుల నమ్మకం. ◻

# సందడి చేస్తోన్న 'అమరకావ్యం'



ధనుష్, కృతి సనన్ సూపర్బ్ కెమిస్ట్రీతో ఆకట్టుకుంటోన్న 'అమరకావ్యం' (తేరే ఇష్క్ మై) ట్రైలర్.. హిందీతో పాటు తమిళ, తెలుగు లోనూ థియేటర్స్‌లో సందడి చేస్తోన్నసినిమా ధనుష్, కృతి సనన్ హీరో హీరోయిన్లుగా ఆనంద్ ఎల్.రాయ్ దర్శకత్వంలో భూషణ్ కుమార్ నిర్మించిన చిత్రం తేరే ఇష్క్ మైకు ప్రేక్షకుల నుంచి అద్భుతమైన ఆదరణ దక్కుతోంది. ఇప్పటికే సినిమా బాక్సాఫీస్ దగ్గర దూసుకెళ్తోంది. ధనుష్, కృతి నటనకు ప్రేక్షకులు ఫిదా అయ్యి వారిని ప్రశంసిస్తున్నారు. సినిమాలోని పాత్రలు, వాటి మధ్య ఉన్న ఎమోషన్స్, ఎ.ఆర్.రెహ్మాన్ సంగీతం ఇలా అన్నీ కలిసి ప్రేక్షకులను మెప్పిస్తున్నాయి. హీరో హీరోయిన్ మధ్య ప్రేమ, కొన్ని పరిస్థితుల్లో హీరో ప్రేమను కోల్పోవటం, ఆ బాధ నుంచి బయటకు రావటం వంటి ఫీలింగ్స్‌ను ట్రైలర్‌లో చాలా చక్కగా చూపించారు. కథలోని డెప్త్, ప్రేమలోని తెలియని బాధలను కూడా ప్రేక్షకులు మెచ్చే రీతిలో తెరకెక్కించారు. గుల్షన్ కుమార్, టి సిరీస్, కలర్ ఎల్లో సమర్పణలో రూపొందిన తేరే ఇష్క్ మై సినిమాను ఆనంద్ ఎల్.రాయ్, హిమాన్షు శర్మ, భూషణ్ కుమార్, కృష్ణ కుమార్ నిర్మించారు.

# థ్రిల్లర్ మూవీ 'డ్రైవ్' టీజర్ రిలీజ్



ఆది పినిశెట్టి హీరోగా నటిస్తున్న థ్రిల్లర్ మూవీ "డ్రైవ్". ఈ చిత్రంలో మడోన్నా సెబాస్టియన్ హీరోయిన్ గా కనిపించనుంది. "డ్రైవ్" సినిమాను భవ్య క్రియేషన్స్ బ్యానర్ పై ప్రొడ్యూసర్ వి. ఆనంద్ ప్రసాద్ నిర్మించారు. జెనూస్ మొహమద్ దర్శకత్వం వహించారు. ఈ నెల 12న "డ్రైవ్" సినిమా గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రాబోతోంది. ఈ రోజు ఈ సినిమా టీజర్ ను రిలీజ్ చేశారు. "డ్రైవ్" సినిమా టీజర్ ఎలా ఉందో చూస్తే తన తండ్రి స్థాపించిన ప్రజా మీడియా కార్పొరేషన్ వారసుడిగా సంస్థను విజయవంతంగా నిర్వహిస్తుంటాడు హీరో ఆది పినిశెట్టి. సౌత్ ఇండియాలో పేరున్న ఈ సంస్థ అకౌంట్స్ ను ఒక హ్యాకర్ హ్యాక్ చేస్తాడు. ఈ హ్యాక్ తో ప్రజా మీడియా కార్పొరేషన్ గౌరవం, క్రెడిబిలిటీ ప్రశ్నార్థకంలో పడతాయి. ఈ హ్యాకర్ ఎవరు ?, ప్రజా మీడియా కార్పొరేషన్ తో పాటు హీరో పర్సనల్ లైఫ్ ను ఎందుకు టార్గెట్ చేశాడు ?. ఆ హ్యాకర్ ను హీరో పట్టుకోగలిగాడా ? లేదా ? అనేది టీజర్ లో ఆసక్తి కలిగిస్తోంది.

# తెర

# చిరు, నయన శశిరేఖ పాటతో..



మెగాస్టార్ చిరంజీవి మోస్ట్ ఎవైటెడ్ మాస్ అండ్‌ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ మన శంకర వర ప్రసాద్ గారులో నయనతార కథానాయికగా నటించింది. హిట్ మెషిన్ అనిల్ రావిపూడి దర్శకత్వం వహిస్తు న్నారు. షైన్ స్క్రీన్స్ , గోల్డ్ బాక్స్ ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్స్ పై శ్రీమతి అర్చన సమర్పణలో సాహు గారపాటి, సుష్మిత కొణిదెల నిర్మిస్తున్నారు. ఈ సినిమా సంగీత ప్రయాణం ఫస్ట్ సింగిల్ మీసాల పిల్లతో అద్భుతంగా ప్రారంభమైంది. ఇది 75 మిలియన్ల+ వ్యూస్‌ను సాధించింది. ఫస్ట్ సింగిల్ చార్ట్ బస్టర్ హిట్ తర్వాత, మేకర్స్ ఇప్పుడు సెకండ్ సింగిల్ అప్‌డేట్‌తో వచ్చారు. సెకండ్ పోస్టర్ సూచించినట్లుగా, ఫుట్‌ట్యాపింగ్ బీట్‌లతో నిండిన మరో మెలోడియస్ ట్రాక్ అవుతుందని హామీ ఇస్తుంది. భీమ్స్ సిసిరోలియో సంగీతం సమకూర్చిన ఈ పాట ప్రోమో డిసెంబర్ 6న విడుదల అవుతుంది. లిరికల్ వీడియో డిసెంబర్ 8న విడుదల అవుతుంది. ఈ చిత్రంలో కీలక పాత్ర పోషిస్తున్న విక్టరీ వెంకటేష్ తన షూటింగ్ పార్ట్ పూర్తి చేసుకున్నారు. ప్రొడక్షన్ పూర్తయ్యే దశకు చేరుకుంది. చిరంజీవి, వెంకటేష్ ఇద్దరూ కలిసి నటించిన మాస్ డ్యాన్స్ నంబర్ మరో మెయిన్ హైలైట్‌గా ఉండబోతోంది. 2026 సంక్రాంతికి మన శంకర వరప్రసాద్‌గారు బిగ్గెస్ట్ ఎట్రాక్షన్‌గా ప్రేక్షకులు ముందుకు రానుంది.

# 'బ్యాడ్ బాయ్ కార్తీక్' సాంగ్ రిలీజ్

నాగ శౌర్య, శ్రీదేవి విజయ్ కుమార్, రామ్ దేశినా, శ్రీనివాస రావు చింతలపూడి, శ్రీ వైష్ణవి ఫిల్మ్స్ 'బ్యాడ్ బాయ్ కార్తీక్' నుంచి ఎమోషనల్ సాంగ్ పొమ్మంటే రిలీజ్ హీరో నాగ శౌర్య యాక్షన్ ఎంటర్టైనర్ 'బ్యాడ్ బాయ్ కార్తీక్' తో అలరించబోతున్నారు. నూతన దర్శకుడు రామ్ దేశినా (రమేష్) దర్శకత్వం వహించారు. శ్రీ వైష్ణవి ఫిల్మ్స్ బ్యానర్ పై శ్రీనివాస రావు చింతలపూడి నిర్మించారు. ఇప్పటివరకు విడుదలైన పాటలు సూపర్ హిట్ అయ్యాయి, టీజర్ కూడా అద్భుతమైన స్పందన అందుకుంది. ఈరోజు, సినిమాలోని పొమ్మంటే అనే ఎమోషనల్ పాటను విడుదల చేశారు. హారిస్ జయరాజ్ స్వరపరిచిన పొమ్మంటే, మెలోడీ, ఎమోషన్ ఆకట్టుకుంది. విడిపోవడం వల్ల కలిగే బాధను, తోబుట్టువుల అనుబంధాన్ని అందంగా ప్రజెంట్ చేసింది. రచయిత చంద్రబోస్ మనసుకి హత్తుకునే సాహిత్యం రాశారు, గాయకులు విజయ్ యేసుదాస్, శక్తిశ్రీ గోపాలన్ తమ వోకల్స్ తో మరింత హార్ట్ టచ్చింగ్‌గా మలిచారు. ఈ పాట చాలా కాలం పాటు నిలిచిపోతుంది.



# 'సైక్ సిద్ధార్థ'లో విమెన్ క్యారెక్టర్

యామిని భాస్కర్



యంగ్ హీరో శ్రీ నందు తన అప్ కమింగ్ మూవీ 'సైక్ సిదార'కు రానా దగ్గుబాటి స్పిరిట్ మీడియా బ్యాకింగ్ తో వస్తున్నారు. ఈ చిత్రానికి వరుణ్ రెడ్డి దర్శకత్వం వహించారు. స్పిరిట్ మీడియా, నందునెస్ కీప్ రోలింగ్ పిక్చర్స్ బ్యానర్లపై శ్రీ నందు, శ్యామ్ సుందర్ రెడ్డి తుడి సంయుక్తంగా నిర్మించారు. మ్యాడ్ మాక్స్ స్టైల్ మ్యాడ్‌నెస్‌తో యూత్‌ఫుల్ ఎంటర్‌టైనర్‌గా రూపొందిన సైక్ సిద్ధార్థలో హై ఎనర్జీ ఎంటర్టైన్మెంట్ వుండబోతుంది.

**ఈ ప్రాజెక్టు ఎలా వచ్చింది? కథ విన్నప్పుడు ఎలా అనిపించింది?**

నర్తనశాల తర్వాత రెండేళ్లు గ్యాప్ వచ్చింది. కోవిడ్ తర్వాత ఏం సినిమా, క్యారెక్టర్ చేయాలని ఆలోచిస్తున్నప్పుడు, డైరెక్టర్ వరుణ్ ఫ్రెండ్ మా కమ్యూనిటీ లోనే ఉంటాడు. మేము కలిసి వాకింగ్ చేస్తుంటాము. అప్పుడు ఈ కథ చెప్పాడు. తర్వాత డైరెక్టర్ వరుణ్ ని కలిశాను. ఆయన కథ చెప్పిన విధానం నాకు చాలా నచ్చింది. వెరీ స్ట్రాంగ్ ఇండిపెండెంట్ విమెన్ క్యారెక్టర్ చేశాను.

**ఈ సినిమా టీజర్ ట్రైలర్ బయటకు వచ్చిన తర్వాత అర్జున్ రెడ్డి తో పోలికలు వచ్చాయి కదా?**

పోస్టర్ లుక్కు అలా ఉంటుందేమో కానీ ఈ కథకు అర్జున్ రెడ్డికి సంబంధం లేదు. అర్జున్ రెడ్డి, సిద్ధార్థ ఈ రెండు క్యారెక్టర్ లో టోటల్ డిఫరెంట్.

**ఈ సినిమాలో హీరోతో మీ జర్నీ ఎలా ఉండబోతుంది?**

ఇందులో నా క్యారెక్టర్ పేరు శ్రావ్య. ఒక హానికరమైన రిలేషన్ నుంచి బయటకు వచ్చి స్వతహాగా బ్రతకాలనుకుంటుంది.

**నందు గారితో వర్క్ చేయడం ఎలా అనిపించింది?**

నందు మహిళల పట్ల చాలా గౌరవంగా ఉంటాడు. చాలా జెన్యూన్ పర్సన్. చాలా మంచి మనిషి. నందుతో వర్క్ చేయడం చాలా ఆనందంగా అనిపించింది. సురేష్ బాబు గారు ఈ సినిమాని తీసుకోవడం మా అందరికీ పెద్ద సర్ప్రైజ్. రామానాయుడు స్టూడియోలో మా సినిమా పోస్టర్ చూసుకోవడం చాలా ఆనందాన్ని ఇచ్చింది.

# 'దిల్ వాలే దుల్హనియా లే జాయేంగే'కు 30 వసంతాలు పూర్తి



లండన్ లీసెస్టర్ స్క్వేర్‌లో రాజ్, సిమ్రాన్ కాంస్య విగ్రహాన్ని ఆవిష్కరించిన షారూఖ్ ఖాన్, కాజోల్ లండన్ లీసెస్టర్ స్క్వేర్‌లో షారూఖ్ ఖాన్, కాజోల్ విగ్రహావిష్కరణతో తొలి భారతీయ సినిమాగా గుర్తింపు పొందిన దిల్ వాలే దుల్హనియా లే జాయేంగే ఆదిత్య చోప్రా దర్శకత్వం వహించిన దిల్‌వాలే దుల్హనియా లేజాయెంగే సినిమా ఎక్కువ కాలం థియేటర్స్‌లో ప్రదర్శింపబడ్డ చిత్రం లోని ఓ సన్నివేశాన్ని ప్రతిబింబిస్తోన్న విగ్రహంబాలీవుడ్ స్టార్స్ షారూఖ్ ఖాన్, కాజోల్ ఈరోజు లీసెస్టర్ స్క్వేర్‌లో కొత్త కంచు విగ్రహాన్ని ఆవిష్కరించారు. యష్ రాజ్ ఫిల్మ్స్‌లో 30 సంత్సరాలను పూర్తి చేసుకున్న ఈ బ్లాక్ బస్టర్ మూవీలోని రాజ్, సిమ్రాన్ పాత్రలకు సంబంధించిన ఐకానిక్ స్టిల్‌ను కాంస్య విగ్రహంగా రూపొందించారు. ఈ విగ్రహం వరల్డ్ వైడ్‌గా దక్షిణాసియాలో ఈ చిత్రానికి ఉన్న శాశ్వతమైన పాప్ కల్చర్‌ను ప్రభావితం చేసేలా సెలబ్రేట్ చేస్తోంది. లండన్ లీసెస్టర్‌లో విగ్రహ రూపంలో ఆవిష్కరింపబడ్డ తొలి ఇండియన్ సినిమా ఇదే.